సంపుటము–XXIII
సమావేశము–XI - 14వ శాసన సభ
సంబరు. 2

వెల : రూ. 36–00
06 ఏప్రిల్, 2018
శుక్రవారము (20వ రోజు)
(శక సంవత్సరము–1940
చైత్రము – 20)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ సం.
1.	సభ సమావేశం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–44
3.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	44–45
4.	నిబంధన 344 క్రింద ప్రకటన – చర్చ (రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గురించి)	....	45–77
5.	గౌరవ సభాపతిచే ప్రకటన (క్రీడల్లో గెలుపొందిన సభ్యులకు బహుమతులు అందజేయుట గురించి)	....	77–77
6.	జీరో అవర్ (శూన్యగంట)	....	77–99
7.	ప్రభుత్వ బిల్లు సభలో ప్రవేశపెట్టుట, చర్చ మరియు ఆమోదం **(THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION (AMENDMENT) BILL, 2018)**	....	99–100
8.	ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంకి సంబంధించి సభలో తీర్మానం ప్రవేశ పెట్టుట, చర్చ మరియు ఆమోదం	....	100–125
9.	ప్రత్యేక హోదా, విభజన చట్టం, రాజ్యసభలో ఇచ్చిన హామీల అమలుపై తక్షణ చర్చకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏర్పాటు కోరుతూ సభలో తీర్మానం ప్రవేశపెట్టుట, చర్చ మరియు ఆమోదం	....	125–154
10.	గౌ. సభాపతిచే ప్రకటనలు	....	154–156
11.	సభ నిరవధిక వాయిదా (సాయంత్రం గం. 4.41 ని.లకు)	....	156–160
అనుబంధం :			
	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు మరియు సమాధానాలు సభా సమక్షంలో ఉంచబడినవి	....	161–290

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	ః	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శి	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
		శ్రీమతి కె. భారతి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, తేది 06 ఏప్రిల్, 2018

* * *

(ఉ.9.00 గంటలకు సభ ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Now, the Question Hour. Question No.3624 Minister for Health.

ప్రశ్న నెం.3624 (184) మూత్రపిండాల దానానికి సంబంధించి నియమాలను సరళీకరించుట

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి – ఎమ్మెల్యే

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మూత్రపిండాన్ని దానం చేయడానికి సంబంధించిన నియమాల ప్రక్రియను సరళం చేయడంకోసం ప్రభుత్వం ఏవేని మార్గదర్శకాలను జారీ చేసిందా; అయితే, ఆ వివరాలేమిటి;

ఆ) మూత్రపిండ వైఫల్య రోగుల సంఖ్య ఏటేటా పెరుగుతున్నదా; అయితే, మార్పిడికోసం కిడ్నీల లభ్యత చాలా తక్కువగా ఉన్నదా; అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) కాడైవర్ మార్పిడి మరియు అవయవాల దానాన్ని ప్రోత్సహించేందుకు సెలబ్రిటీల ద్వారా ప్రోత్సాహక ప్రచారం నిర్వహిస్తూ ఈ అంతరాన్ని పూరించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

గౌ. ముఖ్యమంత్రిగారి తరఫున గౌ.ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి **(శ్రీ యనమల రామకృష్ణుడు)** గారి సమాధానం

అ) లేదండీ, ప్రస్తుతమున్న నియమాలు సరళీకృతంగానే ఉన్నాయి. అయితే, నియమాలు మరింత సరళీకరణకు పరిశీలించడమవుతుంది.

ఆ) అవునండీ, గత సంవత్సరం అంటే 2017లో కంటే స్వల్ప పెరుగుదల నమోదైనది. 215 కేసులను ఆమోదించి అవయవ మార్పిడిని నిర్వహించడమయింది. 2018 సంవత్సరంలో ఇప్పటివరకు అవయవ మార్పిడికోసం 370 కేసులు నమోదయ్యాయి. అవయవ మార్పిడి చికిత్సకు ఇప్పటికే 196 కేసులను ఆమోదించడమైనది. అవయవాల కోసం 174 కేసులు వేచియున్నాయి.

జాబితాలో చేర్చిన నెట్‌వర్క్ ఆసుపత్రులలో గుర్తించిన లబ్ధిదారులకు నిరంతరాయంగా నగదు రహిత ఆరోగ్య సంరక్షణా సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డా.ఎన్.టి.ఆర్.వైద్య సేవా పథకాన్ని అమలుచేస్తున్నది.

ఇ) అవునండీ.

శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి (గుంటూరు పశ్చిమం)ః అధ్యక్షా, మంత్రిగారు ర్యాండమ్‌గా సమాధానం ఇచ్చారు కానీ కిడ్నీ సమస్యలు రాష్ట్రంలో రోజురోజుకూ బాగా ఎక్కువై పోతున్నాయి. మీద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే నాన్-ట్రాన్స్‌ప్లాంట్ హార్వెస్టింగ్ సెంటర్లలో రిజిస్టర్ చేసుకొన్నవారికి సిటిఏఈ కాడైవర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అడ్వైజరీ కమిటీలో దాదాపు 14మంది సభ్యులుండాల్సి ఉండగా ఆ కమిటీలో ఇప్పటివరకు స్వచ్ఛంద సంస్థలను, సీనియర్ పోలీసు అధికారులను ఎందుకు సభ్యులుగా నియమించలేదు. మన రాష్ట్రానికి సంబంధం లేని, తెలంగాణలోని ప్రొఫెసర్లను, డాక్టర్లను తొమ్మిది మందిని ఈ అడ్వైజరీ కమిటీలో ఆంధ్రప్రదేశ్‌లో ఎలా పనిచేస్తారు? అసలు వారు పనిచేస్తున్నారా, లేదా? అడ్వైజరీ కమిటీ లేకపోవడంతో హాస్పిటల్స్‌తో, డాక్టర్లతో ఎవరు సమన్వయం చేస్తున్నారు? కాడైవర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అడ్వైజరీ కమిటీని వేయదలచుకున్నారా, వేయదలచుకోలేదా అని స్పష్టంగా తెలియజేయాలి. ఈ కమిటీలో ఉస్మానియా వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్, ఉస్మానియా వైద్య కళాశాలలోని గ్యాస్ట్రోఎంటరాజీ ప్రొఫెసర్, ఉస్మానియా మెడికల్ కాలేజీ నెఫ్రాలజీ ప్రొఫెసర్ ఉన్నారు. వారందరూ మన రాష్ట్రానికి ఎలా సంబంధించినవారవుతారు? ఈ రాష్ట్రంలో కిడ్నీ రోగులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ఆ తరవాత అప్రాప్రియేట్ అథారిటీ ఆఫ్ కాడైవర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో ముగ్గురు సభ్యులతోబాటు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో నిపుణులైన ఒకరిని ఆ ముగ్గురూ ఎంపికచేసుకోవచ్చు. ఆవిధంగా ముగ్గురు సభ్యుల కమిటీని కూడా వేయకపోవడంవలన దానిలో లోటుపాట్లు మీకెలా తెలుస్తాయి? ఆరోగ్యశాఖ ద్వారా ముందు జాగ్రత్త చర్యలు ఏవిధంగా తీసుకుంటున్నారు? కిడ్నీ వ్యాధులను నివారించడానికి ఆరోగ్యశాఖ లేదా పౌరసరఫరాల శాఖద్వారా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఉద్దానంలో కిడ్నీ రోగులకు నెలకు రూ.2500లు ఇస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా తేలితే వారికి కూడా రూ.2500లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా? కిడ్నీ రోగులు రోజురోజుకూ పెరుగుతున్నందున ఇంకా తాత్సారం పనికిరాదు కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. లివింగ్ డోనర్స్ కానీ, బంధువులు, బంధువులు కానివారి నుంచి కిడ్నీలు తీసుకుంటున్నప్పుడు జీవన్‌దాన్‌కు వ్యతిరేకం గా చేస్తున్న కార్యక్రమాలు చాలా వెలుగులోకి వచ్చాయి. అలాంటి వారి మీద ఏమైనా క్రిమినల్ కేసులు బుక్ చేశారా? పేదవారి కిడ్నీలు అక్రమంగా తీసుకొంటున్నవారిపై ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారు? కొరడా జులిపిస్తున్నారా అని మీద్వారా మంత్రిగారిని స్పష్టం చేయమని కోరుతున్నాను. టైంబౌండ్ కార్యక్రమం పెట్టుకొని ఆ రెండు కమిటీలు వేయకపోతే there could be a very long gap between the patient and hospitals and donors అందువలన అవగాహనా కార్యక్రమాలు పెంపొందించేందుకు ముగ్గురు సభ్యుల కమిటీని

వేయాల్సిన బాధ్యత ఉందని మీద్వారా ఈ సభకు, మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మీరు కూడా వైద్యవృత్తిలో ఉన్నారు కాబట్టి ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న కాబట్టి ఈ ప్రశ్నకు మంచి సమాధానం ఇచ్చి సరైన చర్యలు తీసుకోవాలని, రాబోయే రోజులలో కిడ్నీ రోగులు లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రశ్నిస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం సరైన సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి)ः అధ్యక్షా, ఇందాక కొన్ని వివరాలిచ్చాను. గౌరవసభ్యులు మరికొన్ని ప్రశ్నలు అడిగారు. 2015-16లో 9012 మంది రీనల్ రోగులకు చికిత్స అందించగా, కాగా ట్రాన్స్‌ప్లాంట్ చేసిన రోగులు 138 మంది, 2016-17లో 10,181 మంది రీనల్ రోగులకు చికిత్స అందించగా, కాగా ట్రాన్స్‌ప్లాంట్ చేసిన రోగులు 204, 2017-18లో 8715 రీనల్ రోగులకు చికిత్స అందించగా, కాగా, ట్రాన్స్‌ప్లాంట్ చేసిన రోగులు 129 మంది. మొత్తం 27,908 రోగులకు చికిత్స అందించగా, కాగా ట్రాన్స్‌ప్లాంట్ చేసిన రోగులు 471 మంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డుల కింద రీనల్ రోగులు 1906 కాగా, విశాఖపట్నం, గుంటూరులలో ఉచితంగా అవయవాలు మారుస్తున్నారు. గౌరవసభ్యులు అడ్వైజరీ కమిటీల ఏర్పాటు గురించి, ఆ కమిటీలలో తెలంగాణ డాక్టర్లు ఉండడం గురించి మాట్లాడారు. దానిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి మన రాష్ట్రంలో కూడా నిపుణులైన డాక్టర్లు విశాఖపట్నం, గుంటూరులలో ఉన్నారు కాబట్టి వారిని ఆ కమిటీలలో నియమించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డిः అధ్యక్షా, టైంబౌండ్ పెట్టుకొని ముగ్గురు సభ్యుల కమిటీని నియమిస్తారనే భావనతో మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను.

మిస్టర్ స్పీకర్ः మీరు సమాధానం చెప్పేముందు మీకు కొన్ని విషయాలు తెలియజేస్తాను. మెడికల్ రంగంలో కొత్త టెక్నాలజీ వచ్చిన తరవాత ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చాలా ముఖ్యమైన, అతి ప్రాధాన్యత కలిగిన అంశం. గవర్నింగ్ కౌన్సిల్ కావచ్చు, అడ్వైజరీ బోర్డు కావచ్చు, మన రాష్ట్రానికి సంబంధించి వేసుకోవాల్సిన అవసరముంది. మన రాష్ట్రంలో అనేక వ్యాధులు అనగా కార్నియా, కిడ్నీ, లివర్, లంగ్స్, హార్ట్ కావచ్చు, వాటిలో ట్రాన్స్‌ప్లాంటేషన్ చాలా ప్రాధాన్యత కలిగినది. అవయవాలు మారిస్తే ప్రాణం కాపాడవచ్చు. ఉద్దానంతోబాటు ఇతర ప్రాంతాలలో కిడ్నీ సమస్యలకు డయాలసిస్ చేస్తున్నారు. డయాలసిస్ శాశ్వత పరిష్కారం కాదు. కొద్దిమందికి మాత్రమే శాశ్వత పరిష్కారం. కానీ చాలా మంది కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరమైన నేపథ్యంలో తగిన సంఖ్యలో కిడ్నీలు దొరకడంలేదు, రూల్స్ కూడా చాలా కఠినంగా ఉన్నాయి. ప్రభుత్వరంగంలో జీవన్‌దాన్ అనే సంస్థ ఉంది. దానిని పటిష్టం చేసి, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ రూల్స్ కేవలం బ్రెయిన్ డెడ్‌కు మాత్రమే ఉంది. బ్రెయిన్ డెడ్ కేసులలో కూడా కుటుంబ సభ్యులు ఒప్పుకుంటేనే డొనేట్ చేయడానికి అవకాశం ఉంది.

బ్రెయిన్ డెడ్ అయిన వాళ్ల వాళ్లను కన్‌విన్స్ చేసో, కౌన్సిలింగ్ చేసో, ఇంకో పద్ధతిలోనో ఆర్గాన్స్ ఎక్కువగా తీసుకున్నట్లయితే ఒక బ్రెయిన డెడ్ పేషెంటు దగ్గరి నుంచి సుమారుగా ఆరుగురికి కొత్త జీవితాన్ని ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. డయాలసిస్‌కు చాలా ఖరీదైన చికిత్స ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన అవసరముంది. నర్సరావుపేటలో మేము ఈ ఆర్గాన్ డొనేషన్స్‌కి ప్లెడ్జ్ ఫార్మ్ పెడితే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డుల్లోకి వెళ్లాం. ఆ విధంగా inspire the society and convince the people to donate organs in the cases of brain dead people. అలాంటిది చేస్తే చాలా బాగుంటుంది. దీనిని సివియర్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వంతో కూడా చర్చలు చేసి నిర్ణయం తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, మీరు చెప్పినట్లుగానే జీవన్‌దాన్ అనేది ఆల్‌రెడి పెట్టారు. దీనికి వెబ్‌సైటు ఒకటి క్రియేట్ చేశారు. ఆ వెబ్‌సైటులో ఎవరైనా డోనర్స్ ఉంటే పేషెంట్లు కూడా ఎంటర్ కావచ్చు. పేషెంట్లు మరియు డోనర్స్‌కి సంబంధించి రెండూ మ్యాచ్ అయితే కచ్చితంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడానికి అవకాశం ఉంటుంది. మీరు చెప్పిన సలహా, సభ్యులు చెప్పిన సలహా తప్పకుండా పాటించి వీలైనంత తొందరలో ఈ కౌన్సిల్ కూడా ఏర్పాటు చేస్తాం.

MR.SPEAKER: Question No.3902 (181) Minister for Municipal Administration.

ప్రశ్న నెం.3902(181) రాష్ట్రంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమం

డా. ఆకుల సత్యనారాయణ –ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మునిసిపల్ కార్పొరేషన్‌లు / పురపాలక సంఘాలలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి; మరియు

ఆ) వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, ఇతర సదుపాయాలు కల్పించడమవుతున్నదా?

గౌరవ పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి.నారాయణ) గారి సమాధానం ఃఃః

అ) రెగ్యులర్ పారిశుద్ధ్య కార్మికులకు పట్టణ స్థానిక సంస్థలు ఏకరూప దుస్తులు, రేడియం జాకెట్స్, మాస్కులు, గ్లోవ్స్, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె మొదలైనటువంటి వ్యక్తిగత రక్షణ సాధనాలను అందిస్తున్నాయి.

ఔట్‌సోర్సింగ్ / ఒప్పంద ప్రాతిపదికపై నియమించబడిన పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని పరిరక్షించడానికి ఒకేవిధమైన నిర్వాహణ మార్గదర్శకాలలో అవసరమైన నిబంధనలు రూపొందించడమయింది.

శ్రీ పంచకర్ల రమేష్ బాబు (ఎలమంచిలి)ః ధన్యవాదాలు అధ్యక్ష. మునిసిపాలిటీల్లో గతంలో కన్నా మన ప్రభుత్వం వచ్చిన తరువాత అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను నియమించుకోవడంలో గానీ, రోజువారీ మెయింటినెన్స్‌లో గానీ చాలా పురోగతి సాధించాం. అందుకు మునిసిపల్ శాఖా మంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అయితే ఇంత చక్కగా నిర్వహిస్తున్నప్పటికీ కార్మికులను కూడా మనం జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. వారు రోజువారీ వేతనాలకు సంబంధించి అప్పుడప్పుడు మమ్మల్ని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతోంది. మంత్రిగారు చెప్పినట్లు వాళ్లకిస్తున్న డే టు డే ఏకరూప దుస్తులు గానీ, రేడియం జాకెట్లు, మాస్కులు, గ్లోవ్స్, కొబ్బరినూనె, సబ్బులతో పాటు వాళ్ల కుటుంబాలకు వైద్య సదుపాయాలు గానీ, వాళ్ల పిల్లలకు ప్రభుత్వ స్కూలులో గానీ, ప్రైవేటు స్కూలులో గానీ ప్రాధాన్యత వారీగా ఫీజు రీయింబర్స్‌మెంటు కల్పించడంలో గానీ, వారికి వేజెస్ పెంచడంలో గానీ ప్రభుత్వం కొద్దిగా చొరవ తీసుకుంటే ఇంకా వాళ్లను వాడుకోవచ్చనేది నా భావన. కాబట్టి వారికి ఆ వసతులన్నీ కల్పించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కాకినాడ నగరం)ః ధన్యవాదాలు అధ్యక్ష. పురపాలక సంఘంలో కార్మికులు ఎవరైతే ఉన్నారో వాళ్లకు గతంలోకి, ఇప్పటికీ చూసుకున్నట్లైతే చాలా సదుపాయాలు కల్పించారు. గతంలో పారిశుధ్య కార్మికులు ఎవరో కూడా తెలిసేది కాదు. ప్రజల్లోకి వెళితే వారు కార్మికులో కాదో కూడా తెలిసే పరిస్థితి ఉండేది కాదు. మామూలు దుస్తుల్లో వచ్చేవారు. ఈరోజున వారికి యూనిఫామ్స్ ఇవ్వడం గానీ, గ్లౌసెస్ ఇవ్వడం గానీ, వాళ్లకు సదుపాయాలు కల్పించడంలో చాలా బాగా చేశారు. అందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అయితే ఆయా ఏరియాల్లో పెరుగుతున్న జనాభాను బట్టి కార్మికులను 279 జి.ఒ. ప్రకారంగా, ప్రైవేటుగా నియమించుకోవచ్చని ఆదేశాలిచ్చారు. అయితే ప్రైవేటుపరంగా పెట్టుకునే వ్యక్తులకు కూడా ఈ సదుపాయాలన్ని కల్పిస్తారా, వాళ్లకు కూడా అప్పుడప్పుడూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇన్స్యూరెన్స్ కవరేజీ లాంటివి చేస్తారా అని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, మునిసిపాలిటీలు గాని, కార్పోరేషన్లు గానీ చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉండాలన్నా, మురుగు నీరు రోడ్ల మీదకు పోకుండా ఉండాలన్నా, డ్రైనేజీని సక్రమంగా చూడాలన్నా కూడా ప్రధానమైన పాత్రను ఈ శానిటేషన్ వర్కర్లు పోషిస్తున్నారు. వాళ్ల సంక్షేమాన్ని కూడా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికుంది. మంత్రి గారి సమాధానంలో యూనిఫామ్ గానీ, కొబ్బరి నూనె గానీ, సబ్బులు గానీ, రేడియం జాకెట్లు గానీ, గ్లౌసులు గానీ, మాస్కులు గానీ, చెప్పులు గానీ ఇవన్నీ మేము సరఫరా చేస్తామని చెబుతున్నారు. నాకు తెలిసీ పుట్టపర్తి మునిసిపాలిటీలో జన్మభూమి కార్యక్రమానికి వెళ్లినప్పుడు మాకు యూనిఫామ్ ఇవ్వడం లేదు, కొబ్బరి నూనె, సబ్బులు ఇవ్వడం లేదు, కనీస మౌలిక సదుపాయాలు మాకు కల్పించడం లేదు అని చెప్పడం జరిగింది. దయచేసి మంత్రి గారు అన్ని నగర పంచాయతీల్లోనూ, గ్రేడ్.1 మునిసిపాలిటీల్లోనూ, కార్పోరేషన్‌లోనూ, ఇవి సరిగా ఇస్తున్నారా లేదా అనేది సమాచారం తెప్పించుకోవాలని తమరిద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, రెండవది ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఉంది. ఎంప్లాయిస్ ఇన్స్యూరెన్స్ స్కీము ఒకటి ఉంది. ఇవి కూడా కొన్ని మునిసిపాలిటీల్లో అవలంబిస్తున్నారు. కొన్ని మునిసిపాలిటీల్లో ఈపిఎఫ్ స్కీము గానీ, ఈఎస్ఐ స్కీములు గానీ ఉన్నట్లు లేదు. దీనిమీద కూడా శ్రద్ధ వహించాలి. ఏదైనా ప్రమాదం సంభవించినా, లేదా వాళ్లకేదైనా అవసర నిమిత్తం ఈ రెండు పథకాలు ఉపయోగపడతాయి కాబట్టి దీనిమీద కూడా మంత్రి గారు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను.

మూడవది, మెడికల్ ఫెసిలిటీస్. అందరికీ ఎన్‌టిఆర్ వైద్యసేవ ఇస్తున్నాం. అదే విధంగా చంద్రన్న బీమా కూడా కొంత మందికి వర్తింపజేస్తున్నాం. ఇక్కడ మునిసిపాలిటీల్లో పనిచేసే శానిటరీ వర్కర్స్‌కు హెల్తు కార్డులు ఇస్తున్నట్లు లేదు. దీనిమీద కూడా మంత్రి గారు దృష్టి కేంద్రీకరించాలి. ఎందుకంటే వాళ్లు ఎక్కువ పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నారు కాబట్టి ఆరోగ్య సమస్యలు రావడానికి ఎక్కువగా అవకాశం ఉంది కాబట్టి హెల్తు కార్డులు అన్ని చోట్లా ఇవ్వాలని మంత్రి గారిని తమరిద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వీళ్లు కోరుతున్నారు. అదే కాకుండా ముఖ్యంగా యూనిఫామ్డ్ శాలరీస్ ఇవ్వాలని కోరుతున్నారు. ఎందుకంటే చేసే పని మొత్తం ఒకటే. కార్పోరేషన్‌లో చేసినా, గ్రేడ్.1 మునిసిపాలిటీలో చేసినా వారికి ఒక విధమైన శాలరీ ఇస్తున్నారు. గ్రేడ్.2 లో నగర పంచాయతీలో ఒక విధమైన శాలరీ ఇస్తున్నారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కూడా ఇంక్రిమెంట్లు ఏమీ ఇవ్వడం లేదు. వారికి జీతం రూ.10 వేలో, రూ.12 వేలో పెట్టారు. దానిమీద కూడా మంత్రి గారు దృష్టి కేంద్రీకరించి ఈ శానిటరీ వర్కర్స్ అడిగే కోరికలు మాత్రం చాలా న్యాయబద్ధమైనవి, ధర్మబద్ధమైనవి, సమంజసమైనవి కాబట్టి మంత్రి గారు దృష్టి కేంద్రీకరించి ఈ కోరికలన్నీ స్టెప్ బై స్టెప్ నెరవేర్చాలని నేను కోరుతున్నాను.

డా.పి.నారాయణ (పురపాలన శాఖా మంత్రి)ः అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొత్తం 110 మునిసిపాలిటీలున్నాయి. మునిసిపల్ కార్పోరేషన్లు గానీ, మునిసిపాలిటీలు గానీ, నగర పంచాయతీలు గానీ మొత్తం 110 ఉన్నాయి. అందులో ఈరోజు 8308 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 25072 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారు. అయితే అన్నిచోట్లా ఒక ఫిర్యాదు వచ్చింది. ఒకచోట 50 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుంటే రోజూ దాదాపు 20 నుంచి 30 శాతం మంది విధులకు హాజరుకాకపోవడం వలన వర్క్ చాలా ఇబ్బంది అవుతోంది. అందుకని ప్రభుత్వం ఏరియా కాంట్రాక్టు కింద నిర్ణయం చేసి జి.ఓ.నెం.279, తేది.31.12.2015 ఇవ్వడం జరిగింది. అయితే దీంట్లో చాలా స్పష్టంగా సభ్యులు ఏదైతే అడిగారో పారిశుధ్య కార్మికుల క్షేమం కోసం జీ.ఓ.నెం.279 లో .3.35 ఆపరేషనల్ గైడ్‌లైన్సులో చాలా స్పష్టంగా ఆర్టికల్ 6.11 సర్వీసు అగ్రిమెంటులో చాలా స్పష్టంగా ఇచ్చాం. ఇప్పుడు ఎవరైతే కార్మికులున్నారో వాళ్లందర్నీ ఎంగేజ్ చేయాలని ఒక షరతు విధించాం. 0.3.36 ఆపరేషనల్ గైడ్‌లైన్సు, ఆర్టికల్ 6.18 సర్వీసు అగ్రిమెంటులో పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. తప్పనిసరిగా కట్టాలని రెగ్యులర్ పేమెంట్స్ చేయాలని కండిషన్ పెట్టాము. ఆర్టికల్ 6.18 సర్వీసు అగ్రిమెంటులో ఆధార్ లింక్డ్ వేజెస్ అకౌంట్ ద్వారా చేయాలని చెప్పాము. ఆర్టికల్ 6.1.13 సర్వీసు అగ్రిమెంటులో యూనిఫామ్స్, సేఫ్టీవేర్స్, రేడియం జాకెట్స్, రెయిన్ కోట్స్ ఈ విధంగా వాళ్లకేదైతే ఉన్నాయో అవన్నీ ఇవ్వాలని దాంట్లో చాలా క్లియర్‌గా అగ్రిమెంటులో, జీ.ఒ.లో పెట్టాము. ఏదైనా అనుకోని కారణంగా వాళ్లకు ఏదైనా జరిగితే వాళ్ల కుటుంబంలో ఎవరైనా అర్హులుంటే వాళ్లకు ఉద్యోగం ఇవ్వాలని పెట్టాం. ఆర్టికల్ 6.1.10 లో వారానికి ఒకసారి సెలవు ఇవ్వాలని, మూడు నెలలకు ఒకసారి హెల్తు చెకప్ చేయాలని ఉంది. రెగ్యులర్ ఉద్యోగులకు హెల్తు కార్డులు ఇస్యూ చేస్తున్నాం. మెడికల్ రీఇంబర్స్‌మెంటు కూడా వాళ్లకు ఇస్తున్నాం. స్టేట్ ఇన్స్యూరెన్స్ స్కీము ఏదైతే ఉందో దానిని అమలు చేస్తున్నాం. ఈ విధంగా కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా జి.ఒ.నెం.279లో చాలా క్లియర్‌గా మెన్షన్ చేశాము. దానిని కచ్చితంగా అమలు చేస్తాము.

MR.SPEAKER: Question No.3591 (182) is postponed at the request of the Member.

Question No.3910 (183) Minister for Transport & B.C.Welfare.

ప్రశ్న నెం.3910 (183) ధర్మవరం పట్టణంలో బీ.సీ. ఆశ్రమ పాఠశాల మరియు వసతి గృహం

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ– ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ధర్మవరం పట్టణంలో 2000 మంది విద్యార్థులతో బిసి నైవాసిక పాఠశాల మరియు హాస్టల్‌ను ప్రభుత్వం మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఎప్పటిలోగా ఆ పనులను పూర్తి చేయడమవుతుంది?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు)ః

అ) అవునండీ.

ఆ) ఈ విషయం పరిపాలక మంజూరు కోసం పరిశీలనలో ఉంది.

9.20 AM

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి)ః ధన్యవాదాలు అధ్యక్షా ఆనాడు స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు పిల్లల చదువుతోనే భవిష్యత్తు అని ఆశించి ఏవిధంగా అయితే ఎస్సీ గురుకుల సంక్షేమ పాఠశాలలను ప్రారంభోత్సవం చేసి ఆ పాఠశాలల్లో, ఆ కళాశాలల్లో చదివిన విద్యార్థులు ఈరోజు ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారై మంచి ఉన్నత స్థానంలో ఉన్నారు. అదే ఆశయంతో ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా బీసీల సంక్షేమం కోసం, బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమైన విషయం. ఈరోజు నా నియోజకవర్గంలో కూడా బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఆనాడు స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు నా నియోజకవర్గంలో ఎస్సీ రెడిడెన్షియల్ కళాశాలను ప్రారంభోత్సవం చేశారు. ఆ కళాశాలలో వేల మంది పిల్లలు చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉన్నారు. ఈరోజు కదిరి నియోజకవర్గంలో బీసీల పిల్లలు చాలా పెద్దఎత్తున ఉన్నారు కాబట్టి వాళ్లు దూర ప్రాంతాలకు వెళ్లి రెసిడెన్షియల్ కళాశాలల్లో లక్షల రూపాయలను వెచ్చించి కార్పొరేట్ కళాశాలల్లో చదివించలేని పరిస్థితిలో ఉన్నారు. నేను గౌరవ మంత్రి అచ్చెన్నాయుడు అన్నగారికి గతంలోనే వివరించడం జరిగింది. నా నియోజకవర్గంలో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఒకటి ప్రారంభించాలి. ఎందుకంటే నా నియోజకవర్గం చుట్టు ప్రక్కల పది మండలాలు ఉన్నాయి. ఆ పిల్లలందరూ అక్కడ ఉన్నత చదువులను చదువుకోవడానికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి ఈ ప్రభుత్వం అన్ని కులాలకు అన్ని వర్గాలకు అన్ని ప్రాంతాలకు సమానంగా ప్రాధాన్యతనిస్తూ అంతా అభివృద్ధి చేస్తున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం కాబట్టి బీసీ రెసిడెన్షియల్ కళాశాల/పాఠశాలను కూడా నా నియోజకవర్గంలో ఇవ్వాలని ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తూ, అదేవిధంగా బీసీల కోసం బీసీ భవనాలను కూడా ఈ ప్రభుత్వం కట్టిస్తుందని మొన్న మంత్రిగారు చెప్పారు. నియోజకవర్గంలో కట్టుకుంటే రూ.50 లక్షలు, మండల

కేంద్రంలో కట్టుకుంటే రూ.15 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. కానీ స్థలం కేటాయించలేమని చెప్పారు. అది బీసీ సంఘాల వారు ఆ స్థలం కొని ఇవ్వాలంటే కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితి కాబట్టి ఆ స్థలం కూడా ప్రభుత్వం తరపున కేటాయించి ప్రతి నియోజకవర్గంలోనూ, అన్ని మండలాల్లోనూ, బీసీ భవనాలను కట్టించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదవాడు రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్నాడంటే దానికి మూలకారణం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు కారణమనే విషయం మనందరం గుర్తు చేసుకోవాలి. అయితే రాష్ట్రంలో 41 బీసీ గురుకుల పాఠశాలలను ఇప్పుడు నిర్వహించబడుతున్నాయి. 21మంది బాలుర గురించి, 20 బాలికల గురించి. 2014వ సంవత్సరంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అదనంగా 10 గురుకుల పాఠశాలలను మంజూరు చేశాము. ఈ పదిలో ప్రత్యేకంగా ఆరు పాఠశాలలు మత్స్యకారుల గురించే కేటాయించడం జరిగిందని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. అదే విధంగా బీసీలకు కేవలం పాఠశాల స్థాయి వరకే ఉండేది. అయితే నూతనంగా రెసిడెన్షియల్ కళాశాలలు కూడా కావాలని ఎప్పటి నుంచో చాలా మంది అడిగినప్పటికీ గతంలో ఎప్పుడు మంజూరు చేయలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి రెండు గురుకుల జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేశాము. అయితే ఇప్పుడే గౌరవ సభ్యులు శ్రీ అత్తర్ చాంద్ బాషా గారు చెప్పారు. అదే విధంగా ధర్మవరం ఎమ్మెల్యేగారు ప్రస్తుతం సభలో లేరు గానీ, ధర్మవరంలో కూడా ఒక స్కూల్ పెట్టమని కోరారు. చాలా మంది శాసనసభ్యులు వారి నియోజకవర్గాల్లో కొత్తగా రెసిడెన్షియల్ స్కూల్స్ కావాలని అడుగుతున్నారు. అందుకే ఈ సంవత్సరం గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నారు. రానున్న అయిదు సంవత్సరాల్లో అంటే నాలుగు సంవత్సరాలు అయిపోయింది. ప్రస్తుత సంవత్సరంలో తప్పనిసరిగా ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఉండాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం, అందులో భాగంగా ఈ సంవత్సరం 65 రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేశాము. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అవి ప్రారంభించబడతాయి. ఈ 65 రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కదిరిలో ఒకటి, ధర్మవరంలో ఒకటి ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇంతవరకు రెండు జూనియర్ కళాశాలలు ఉంటే ఈ సంవత్సరం మరో 12 జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తున్నాము. అందులో ఆరు బాలురు గురించి, మరో ఆరు బాలికల గురించి మంజూరు చేస్తున్నాము. ఈ సంవత్సరం రెసిడెన్షియల్ స్కూల్ భవనాలను నిర్మించడానికి బడ్జెట్‌లో చాలా ఎక్కువ నిధులను కేటాయించడం జరిగింది. కాబట్టి

తప్పనిసరిగా ముందు పాపులేషన్ ప్రకారం బీసీ జనాభా ఎక్కడ ఎక్కువ ఉంటే ఆ నియోజకవర్గాలకు ఇవ్వడం, అలాగున మొత్తం తీసుకుని 175 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Question No.3780 (185) is postponed at the request of the Member.

Question No. 3713 (186), Minister for Finance and Legislative Affairs.

ప్రశ్న నెం.3713 (186) నర్సాపురం పట్టణంలో నర్సింగ్ కళాశాల నిర్మాణం

శ్రీ బండారు మాధవ నాయుడు–ఎమ్మెల్యే.

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్యాశాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నిధుల కొరత వల్ల నరసాపురంలో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం గత మూడు సంవత్సరాలుగా పూర్తి కాకుండా ఉండిపోయిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, సదరు నర్సింగ్ కళాశాల భవనాన్ని పూర్తి చేయడానికి అవసరమైన నిధులను ఎప్పటిలోగా విడుదల చేసి, సదరు భవనాన్ని వాడుకలోకి తేవడమవుతుంది?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరపున గౌరవనీయులైన ఆర్థికశాఖామంత్రి **(శ్రీ యనమల రామకృష్ణుడు)** గారి సమాధానం.

అ) అవునండీ.

ఆ) నరసాపురంలో ఏఎన్ఎం పాఠశాల కోసం పెండింగ్ పనులను పూర్తి చేయడానికి రూ.141.50 లక్షల మొత్తం అవసరమవుతుంది. అందులో రూ.107 లక్షలు కేంద్ర వాటాగా కేంద్ర ప్రభుత్వం నుండి ఇంకా విడుదల కావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వ వాటా అందిన తర్వాత నాలుగు నెలల్లో పనిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ బండారు మాధవ నాయుడు (నరసాపురం)ः ధన్యవాదాలు అధ్యక్షా. ఇవాళ వైద్య రంగం అధునాతనంగా అభివృద్ధి చెందిన తరుణంలో నర్సింగ్ కోర్సులకు విపరీతమైన డిమాండ్ ఉంది. ముఖ్యంగా మా ఉభయ గోదావరి జిల్లాల్లో దిగువ మధ్యతరగతి కుటుంబాల మహిళలందరు

చదువుకున్న వెంటనే నర్సింగ్ ఫీల్డ్‌లో ఉద్యోగాలొస్తాయని ఆశలు పెట్టుకుని ఆ నర్సింగ్ కోర్సులో జాయిన్ కావాలని చాలా మంది చూస్తున్నారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో ఎక్కడా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు లేకపోవడం వలన ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు కళాశాలల్లో జాయిన్ కావడం, దానికి అనేక రకాలుగా అప్పులు చేసి చదివించడం చేస్తున్నారు. కొంత మంది డబ్బు వెచ్చించలేని వాళ్లు నర్సింగ్ కోర్సు చేయాలనే ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇవాళ మన రాష్ట్ర ప్రభుత్వం ఉభయ గోదావరి జిల్లాలకు ఉపయోగపడే విధంగా ఈ నర్సింగ్ కళాశాలను నరసాపురంలో ఏర్పాటు చేయాలని ఆలోచించడం వలన ప్రజానీకమంతా చాలా సంతోషించారు. తద్వారా 2014లో ఆ పనులన్నీ ప్రారంభించడం జరిగింది. ఆ విధంగా ప్రారంభించిన సమయంలో ఒక సంవత్సర కాలంలో ఆ పనులన్నీ పూర్తి చేసి, వచ్చే అకడమిక్ ఇయర్ నుంచే ఈ కళాశాలను రన్ చేస్తామని, పనులు పూర్తయినా కాకపోయినా అద్దె భవనంలోనైనా ప్రారంభిస్తామని చెప్పారు. ఈ యొక్క భవనం పూర్తయిన వెంటనే ఆ భవనంలో ప్రారభిస్తామని చెప్పడం జరిగింది. అయితే ఇప్పటి వరకు ఆ కళాశాలను పూర్తి చేయలేదు. వారు చెప్పిన విధంగా అద్దె భవనంలో ప్రారంభిస్తామన్నారు అది కూడా చేయలేదు. ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తయిపోయింది. నిజంగా ప్రారంభించి ఉంటే ఇప్పటికే రెండు బ్యాచ్‌లు పూర్తయ్యేవి. దానిని కంప్లీట్ చేసి ఉంటే చాలా మందికి ఉపాధి అవకాశాలను పొంది ఉండేవారు. ఇవాళ అది నిరుపయోగంగా ఉండిపోయింది. అయితే మన మంత్రివర్యులు సమాధానం చెబుతూ కేంద్ర ప్రభుత్వం బ్యాలెన్స్ నిధులను విడుదల చేసిన తర్వాత నాలుగు నెలలకు పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. కానీ ఇప్పటి పరిస్థితులను బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం ఏ రకమైన మెండి వైఖరిని, అహంకార ధోరణిని ప్రదర్శిస్తోందో గమనించాలి. మొన్న బడ్జెట్ మీద ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ రూ.380 కోట్లను ఇచ్చినట్లు ఇచ్చి మళ్లా వెనక్కు తీసుకున్నారని స్వయంగా ఆయనే చెప్పడం జరిగింది. అటువంటి ధోరణిలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన తర్వాత నాలుగు నెలల తర్వాత కంప్లీట్ చేస్తామంటే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం ఈ పరిస్థితుల్లో ఇస్తుందనే నమ్మకం లేదు. కాబట్టి ఆ కట్టిన భవనం భూత్ బంగ్లా లాగా నిరుపయోగంగా ఉండి, ఆ ప్రాంత ప్రజలకు నిరుపయోగంగా ఉంటుంది. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రిగారు అందరికీ ఉపాధి అవకాశాలను కల్పించాలనే ఉద్దేశంతో ధైర్యంతో అనేక కార్యక్రమాలను చేస్తున్నారు. ఆ అమౌంటు కూడా చాలా చిన్న అమౌంటు కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వమే ఆ వర్కును కంప్లీట్ చేసి జూన్/జులైకి అంటే వచ్చే అకడమిక్ ఇయర్‌లోనే ఆ కళాశాలను ప్రారంభిస్తే ఆ చుట్టు ప్రక్కల ఉన్న ఉభయ-గోదావరి జిల్లాల ప్రజలకు ఉపయోగపడుతుంది. దీనిని ప్రత్యేకమైన అంశంగా తీసుకుని గౌరవ మంత్రివర్యులు కంప్లీట్ చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన సమస్యను పూర్తిగా వినడం జరిగింది. ఎందుచేతంటే ఇది తొందరగా కంప్లీట్ చేయాలి. ఒరిజినల్ స్కీమ్ ప్రకారం ఏఎన్ఎమ్ స్కూల్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా షేర్ కొంత, మన షేర్ కొంత ఉంది. అయితే మన షేర్ ఇంకా రూ.34 లక్షల 50 వేలు ఇవ్వాల్సి ఉంది. ఇది వెంటనే రిలీజ్ చేయమని సంబంధిత శాఖకు చెబుతాను. కేంద్రం ఇవ్వాల్సిన రూ.107 లక్షల విషయంలో పర్స్యూ చేయాల్సి ఉంది. అది పర్స్యూ చేస్తాము. ఒక వేళ కేంద్రం ఇవ్వకపోయినప్పటికీ గౌరవ సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. At any cost, we will complete the Building.

9.30 AM

శ్రీ బండారు మాధవ నాయుడు: అధ్యక్షా, వచ్చే Academic Year నాటికి భవన నిర్మాణ పనులను కంప్లీట్ చేసి కళాశాల నందు తరగతులను నిర్వహిస్తే బాగుంటుంది. ఇప్పటికే నాలుగు సంవత్సరాల కాలం గడిచిపోయింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచైనా తరగతులు స్టార్ట్ చేస్తే ప్రయోజనం చేకూరుతుందని చెప్పి మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, స్టార్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం.

MR. SPEAKER: Question No. 3693 (187) Minister for Agriculture.

వ్యవసాయ రంగంలో యంత్రీకరణం

ప్రశ్ననెం.3693 శ్రీ ప్రభాకర్ చౌదరి వి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో యాంత్రికీకరణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

బి) వ్యవసాయ పరికరాల పంపిణీలో భాగంగా సబ్సిడీపై రైతులకు పంపిణీ చేసిన ట్రాక్టర్ల సంఖ్య ఎంత ; జిల్లా వారీ వివరాలేమిటి ?

సమాధానం

ఎ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ల

ప్రశ్న నెం. 3693లోని (ఎ) ఖండానికి సమాధానం

* ఈ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి పథకాలలోని ముఖ్యాంశాలు, పథకాలలోని సబ్సిడీ విధానం మరియు ఇతర మార్గదర్శకాల గురించి ప్రెస్, మీడియాలో విస్తృత ప్రచారాన్ని ఇవ్వడమయింది.

* వ్యవసాయ పనిముట్ల గురించి అవగాహనను కల్పించడానికి రైతు శిక్షణా కార్యక్రమాలు, కిసాన్ మేళా మొదలగునటువంటి వివిధ సందర్భాలలో ప్రదర్శనలను కూడా నిర్వహించడమయింది.

* కస్టమ్ హైరింగ్ కేంద్రాల ద్వారా వ్యవసాయ పనిముట్ల వినియోగంలో అవగాహన కల్పించడానికి రైతులకు ఎపిఆగ్రోస్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ లిమిటెడ్) ద్వారా నియతకాలిక ప్రదర్శనలను నిర్వహించడమయింది.

* రైతుల ప్రయోజనం కోసం త్వరితగతిన రైతురథం పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లందరినీ ఆదేశించింది.

* రైతురథం కార్యక్రమం క్రింద రూ.205.00 కోట్ల మొత్తంతో ఎస్‌డిపి క్రింద 2017-18 సంవత్సరంలో 12,736 ట్రాక్టర్లను సరఫరా చేయడమవుతుంది.

* ఎస్ఎంఎఎం - రోటోవేటర్స్, పవర్ టిల్లర్స్, పవర్ స్ప్రేయర్స్, రీపర్స్, ట్రాక్టర్ డ్రైవెన్ ఇంప్లిమెంట్స్, సెల్ఫ్ ప్రొపెల్డ్ మెషినరీ, మినీ ట్రాక్టర్ల వంటి 50,134 పరికరాలను సరఫరా చేసేందుకు రూ.147.29 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.

* ఆర్‌కెవివై - రైతులకు 232 సిహెచ్‌సిలను మరియు 106284 ఇతర పరికరాలను సరఫరా చేయడం కోసం రూ.49.75 కోట్ల మొత్తాన్ని సరఫరా చేయడమయింది.

* 2017-18 సంవత్సరంలో రైతులకు అన్ని పనిముట్లను సరఫరా చేయడమయింది.

ప్రశ్న నెం. 3693 లోని (బి) ఖండానికి సమాధానం

రైతురథం కార్యక్రమం క్రింద జిల్లాల వారీగా పంపిణీ చేసిన ట్రాక్టర్ల సంఖ్య

వరుస సంఖ్య	జిల్లా పేరు	కేటాయించిన ట్రాక్టర్ల సంఖ్య	మంజూరు చేసిన ట్రాక్టర్ల సంఖ్య	లబ్ధిదారులకు పంపిణీ చేసిన ట్రాక్టర్ల సంఖ్య
1.	శ్రీకాకుళం	729	729	565
2.	విజయనగరం	590	505	340
3.	విశాఖపట్టణం	775	696	527
4.	తూర్పు గోదావరి	1227	1227	1121
5.	పశ్చిమ గోదావరి	1112	1112	1040
6.	కృష్ణా	1050	1050	922
7.	గుంటూరు	1227	1055	866
8.	ప్రకాశం	767	533	477
9.	నెల్లూరు	1003	1003	1003
10.	చిత్తూరు	955	955	873
11.	అనంతపురము	1199	1199	1052
12.	కడప	879	879	806
13.	కర్నూలు	1223	1223	1031
	మొత్తం	12736	12166	10623

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ చౌదరి గారూ.....

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్): థ్యాంక్యూ సార్, రాష్ట్రంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలన్నీ కూడా అభివృద్ధి సాధించాలంటే, వివిధ రకాలుగా మార్పులు తీసుకురావాలంటే, ప్రభుత్వం sophisticated equipmentsతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకుసాగాలనేటటువంటి ప్రభుత్వ ఆలోచన విధానాన్ని నేను అభినందనీయంగా, ప్రశంసనీయంగా భావిస్తున్నాను. అందులో భాగంగా "రైతు రథం" కార్యక్రమం పేరుతో అనేక మంది రైతులకు ట్రాక్టర్లను ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. తద్వారా వ్యవసాయంలో కేవలం కార్మికులు, వ్యవసాయ కూలీలపైనే రైతులు ఆధారపడకుండా శరవేగంగా వ్యవసాయ పనులు జరగడానికి, వ్యవసాయోత్పత్తి పెంచడానికి "రైతు రథం" కార్యక్రమం క్రింద ఇచ్చిన ట్రాక్టర్లు ఎంతగానో తోడ్పడతాయి.

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ట్రాక్టర్లను గొప్ప విషయంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. అందుకు మంత్రి గారిని మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అందులో భాగంగానే మీద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. ఏమిటంటే, గ్రామీణ ప్రాంతాల నుంచి అర్బన్ ప్రాంతాలకు చాలా మంది, పిల్లల చదువు కోసమో, లేదా గ్రామాల్లో తగాదాల మూలాన మనకెందుకులే అని చెప్పి పట్టణాల్లోనే అద్దె ఇండ్లల్లో కాపురం ఉంటూ, ఓటు హక్కును పెట్టుకుని ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి సాయంకాలం వరకు గ్రామీణ ప్రాంతాలకు పోయి, పొలం పనులను చూసుకుని వచ్చేటటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. అటువంటి కోవకు చెందిన వాళ్లు చాలా మంది అర్బన్ నియోజకవర్గాల్లో ఉన్నారు. అవి నగర ప్రాంతాలు కావచ్చు, పట్టణ ప్రాంతాలు కావచ్చు. అయితే, అటువంటి వాళ్లను కూడా రైతులుగా గుర్తించి "రైతు రథం" కార్యక్రమం క్రింద ట్రాక్టర్లను గౌరవ మంత్రి గారు గానీ, ప్రభుత్వం గానీ ప్రత్యేకంగా సబ్సిడీ రూపేణ వాళ్లను ఆదుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది.

అధ్యక్షా, రెండవ అంశం Agro Industries Corporation అని చెప్పి ఒక కార్పొరేషన్ ఉంది. దాంట్లో భారీ యంత్రాలు, అంటే ఒకప్పుడు డోజర్స్ వంటి వాటిని రైతులకు ఇచ్చి తద్వారా పొలాలను చదును చేసుకోవడానికి గానీ లేదా ఇతరత్రా ఆ యొక్క పొలం పనుల్లో వాటిని వినియోగించుకోవడానికనే ఒక ఆలోచనా విధానంలో ప్రవేశపెట్టడం జరిగింది. కానీ, ప్రస్తుతం అవన్నీ కూడా త్రుప్పుపట్టిపోయినాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేటటువంటి ప్రస్తుత తరుణంలో ఏవైనా కొంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవసాయ యంత్రాలను, పనిముట్లను రైతులకు అందించి, వాళ్లకు ఊరటగా ఉండేటటువంటి పాత యంత్రాల స్థానంలో కొత్త వాటిని వినియోగించే విధంగా కొత్త యంత్రాలను కొనే విషయంలో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముంది. తద్వారా ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ కూడా గతంలో కంటే మిన్నగా మంచి వైభవంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ముందుకు తీసుకుపోతే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందనేదే నా అభిప్రాయం. దీనిమీద మంత్రి గారిని ఒక నిర్ణయం తీసుకోవల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: పల్లె రఘునాథ రెడ్డి గారూ.....

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం, మరీ ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రైతులకు ఇస్తోన్న సహాయ సహకారాలు, రైతులకిస్తోన్న లబ్ధి గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. భారత దేశ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రీతిలో ఈ రాష్ట్రంలోని 84 లక్షల మంది రైతులకు రూ. 24 వేల కోట్లు రుణ మాఫీ చేయడమనేది ఒక రికార్డ్. అంతేకాకుండా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్, సబ్సిడీ పైన వేరుశనగకాయ విత్తనాల పంపిణీ గానీ, సబ్సిడీ పైన ఫర్టిలైజర్స్‌ను ఎప్పుడూ లేని విధంగా ఇస్తోన్న ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే, గౌరవ

మంత్రి గారి దృష్టికి తమరి ద్వారా తీసుకువచ్చేదేమిటంటే, ఈసారి ప్రభుత్వం తరఫున రైతులకు ట్రాక్టర్లు ఇచ్చారు, రోటోవేటర్స్, పవర్ రీపర్స్, సీడ్ డ్రిల్స్, వేరుశనగ హార్వెస్టర్స్ ఇస్తున్నారు. అదే విధంగా నాగళ్లు, స్ప్రేయర్స్ వాటినన్నింటినీ రైతులకు 50% సబ్సిడీ పైన ప్రభుత్వం అందించడం జరుగుతోంది. రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ ఇవ్వడమనేది చాలా మంచి పరిణామం. కాకపోతే వ్యవసాయంలో లేబర్ కాస్ట్ చాలా ఎక్కువగా పెరిగిపోయింది. లేబర్ దొరకడం లేదు. యాంత్రీకరణ వల్లే కొంత పంట దిగుబడి ఎక్కువగా వచ్చేందుకు అవకాశం ఉంది కాబట్టి వ్యవసాయ రంగానికి అడిషనల్ బడ్జెట్‌ను ఇవ్వాల్సిన అవసరం ఉంది. అడిషనల్ బడ్జెట్ ఇచ్చేదేదో ముందుగానే ఇస్తే రైతులు దాన్ని ఉపయోగించుకుంటారు. దాని పైన మంత్రి గారు దృష్టి కేంద్రీకరించాలి. అనంతపురం జిల్లాకు మంత్రి గారు ఒకటి ఇచ్చారు. రైతు రిలేటెడ్ కాబట్టి ప్రస్తావిస్తున్నాను. ఏమిటంటే, వేరుశనగకాయ విత్తనాలు రైతుకు మూడు కేజీలు ఇచ్చే విధానాన్ని నాలుగు కేజీల విత్తనాలు ఒక్కొక్క రైతుకు సబ్సిడీ పైన ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారు. కానీ, దాన్ని ఐదు కేజీలకు పెంచాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. వేరుశనగ విత్తనాల పంపిణీకి సీజన్ త్వరలో రాబోతోంది. అందు నిమిత్తం చాలా మంది రైతులు వేచి ఉన్నారు. అందు నిమిత్తం తొందరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ప్రతి రైతుకు నాలుగు బ్యాగుల విత్తనాలకు బదులు ఐదు బ్యాగుల విత్తనాలు ఇవ్వాలని చెప్పి మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. అంతేకాకుండా ఇక్కడ Groundnut గానీ, maize గానీ, Red gram వంటి పంటను కొనుగోలు చేసే నిమిత్తం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగింది. కానీ, దాంట్లో కూడా పంటలను కొనుగోలు చేసిన తరువాత రైతులకు దాని తాలూకు డబ్బును ఆలస్యంగా ఇస్తున్నారు. దానికి కూడా లిమిటేషన్స్ పెట్టారు. కానీ, రైతు ఎంత పంట పండిస్తే, పంటంతా కొనుగోలు చేయాలి. ఆ డబ్బు కూడా వారం వ్యవధిలో రైతుకు ఇచ్చేట్టుగా ప్రభుత్వం ఏర్పాటుచేయాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటున్నాను. అదే విధంగా జిప్సం, జింక్, బొరాంను రైతులకు ఉచితంగా ప్రభుత్వం ఇస్తోంది. దాని వల్ల పంట దిగుబడి ఎక్కువగా వస్తోంది. ఆ విధానాన్ని అలాగే కొనసాగించాలి. వీలైతే పరిమితిని కొంచెం పెంచాలని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుకుంటూ, వీటన్నింటికి సమాధానం చెప్పవల్సిందిగా కూడా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారూ.....

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యల వల్ల ఇవాళ రైతుల్లో కొంత ఆనందం ఉన్నా కూడా ఏదైతే ఈమధ్య కాలంలో తమరు చూశారు. గత మూడు నెలల్లో కొన్ని వేల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగొట్టిన సంఘటనలు మనం చూశాం. రాష్ట్రంలో రైతు రుణ మాఫీ కోసం రూ. 24 వేల కోట్లు ప్రభుత్వం రైతులకు ఇస్తే తప్పుపట్టిన వాళ్లు ఇవాళ రైతుల దగ్గరకు వచ్చేటప్పటికి మొండి చెయ్యి చూపుతున్నారు. మనం చూశాం. దాదాపుగా రూ.55 వేల కోట్లు గత రెండు నెలల్లోనే బ్యాంకుకు ఎగొట్టారు. అలాగే,

రూ.2,50,000.00 కోట్లు మాఫీ చేశారు. ఎవరైతే పెద్ద పెద్ద సంస్థలు, కంపెనీల వాళ్లకు బ్యాంకులిచ్చిన రుణాన్ని మాఫి చేసి, రైతుల దగ్గరకు వచ్చేటప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో చేసిన కార్యక్రమాలను కూడా అమలుచేయడం లేదు. ఈ సందర్భంగా నేను మంత్రి గారి దృష్టికి రెండు, మూడు విషయాలను తమరి ద్వారా తీసుకువస్తున్నాను. ఒకటి Harvesting లో adverse seasonal conditions ఉన్నప్పుడు రైతులు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. Wastage అవుతోంది. దాన్ని అరికట్టడం కోసం రైతులకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటారో ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, అనుకోని అవాంతరాల వల్ల, అధిక వర్షాలు రావడం, గాలి, దుమ్ము రావడం, దాని వల్ల పంట అంతా నాశనం అవుతోన్న పరిస్థితి ఉంది. దాన్ని మనం ఏ విధంగా ప్రొటెక్ట్ చేయాలి, అడ్వాన్స్‌గా మనం ఎంత ప్రకృతి గురించి తెలియజేసినా కూడా దాన్ని ఆదుకోలేనటువంటి పరిస్థితి కనబడుతోంది. ఈ మధ్య కాలంలో మనం చూశాం. రాయలసీమ తదితర ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిన్న పరిస్థితిని మనం చూశాం. అలాగే యంత్రీకరణ. ఇవాళ ఒకటి, గిట్టుబాటు ధర రైతుకు లభించేలాగా చేయడంతో పాటు వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి తద్వారా లాభసాటిలోకి తీసుకురావడం చేయాల్సి ఉంది. ముఖ్యంగా ఎక్కడైతే వరి పంటను పండించే ప్రాంతాల్లో, చెరకు పంట పండించే ప్రాంతాల్లో రైతులకు ఖర్చులు పెరిగిపోయినాయి. తమకు ఆ విషయం తెలుసు. మాగ్జిమం ఆయా పంటల్లో ఖర్చులు పెరిగిపోయి ఎంత చేసినా కూడా పండించిన పంట కొనుగోలుకు సంబంధించి మద్ధతు ధర సరిపోక రైతులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితుల్లో పంట మీద పెట్టే ఖర్చులు తగ్గించడం కోసం మనం అన్నాం. ఏమిటంటే, MGNREGS మ్యాచింగ్ క్రింద రైతుకు, వ్యవసాయ కూలీలకు సంబంధించిన ఖర్చును కూడా ప్రభుత్వపరంగా కొంత ఇవ్వగల్గితే ప్రయోజనం ఉంటుందని చెప్పడం జరిగింది. కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచి అందు నిమిత్తం సరైన నిర్ణయం రానందువల్ల మనం నష్టపోతున్నాం. దయచేసి వ్యవసాయానికి సంబంధించిన కూలీలు దొరకనందువల్ల యాంత్రీకరణ అనేది తప్పనిసరి అవుతోంది. ఆ విషయంలో ఇంకా మనం భారీగా వెళ్లితేగానీ ప్రయోజనం చేకూరదు. ఆ విషయంలో గానీ, అనేక రంగాల్లో గానీ విదేశాల్లో చాలా యాంత్రీకరణ పద్ధతులు, పనిముట్లు వచ్చాయి. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి సంబంధించి నాట్లు వేసే దగ్గర్నుంచి హార్వెస్టింగ్ దశకు వచ్చే వరకు కూడా చాలా యంత్రపరికరాలు అందుబాటులోకి వచ్చాయి. చివరకు చిన్న చిన్న మడుల్లో కూడా వాటిని ఉపయోగించి వ్యవసాయం చేయడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, cooperative farming వంటి పెద్ద పెద్ద ఫార్మింగ్‌లో కాకుండా చిన్న చిన్న ఫార్మింగ్‌లో కూడా వాటిని ఉపయోగించి వ్యవసాయం చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి అలాంటి యంత్రాలను వ్యవసాయ రంగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఏవిధంగా ప్రయత్నం చేస్తుందో తెలియజేయవల్సిందిగా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: అధ్యక్షా.

MR. SPEAKER: You always raise hand after completion of the Question. Yes, Minister garu.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (వ్యవసాయ శాఖా మంత్రి)ః అధ్యక్షా, ఈరోజు యాంత్రీకరణ విషయంలో సభ్యులు శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారు నా సమాధానం అంతా ఆయనే చెప్పేస్తున్నారు.

(ఆ సందర్భంగా సభలో నవ్వులు విరిశాయి)

మాగ్జిమం ఈ సంవత్సరం చూస్తే, గత 2004వ సంవత్సరం నుంచి 10 సంవత్సరాలు 2013-14 సంవత్సరం వరకు కలిపి అవాళ రూ. 596.00 కోట్లు ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఖర్చు పెడితే, మన ప్రభుత్వం ఇవాళ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రూ. 1,100.00 కోట్లు వ్యవసాయ రంగంలోని ఈ mechanization కోసం ఖర్చు పెట్టడం జరిగింది. 2018-19 సంవత్సరానికైతే రూ.700.00కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించిడం జరిగింది. మాగ్జిమమ్ ఈరోజున రైతు రథం కార్యక్రమం క్రింద రూ. 205.00 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 12,736 ట్రాక్టర్లను మనం రైతులకు సరఫరా చేశాం. అట్లాగే ఈ ఎస్.ఎం.ఎ.ఎం. పథకం క్రింద మొత్తం రూ. 147.29 కోట్లు ఖర్చుచేసి రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 50,134 పరికరాలను అంటే రోటోవేటర్స్, పవర్ టిల్లర్స్, పవర్ స్ప్రేయర్స్, రీపర్స్, ట్రాక్టర్ డ్రైవెన్ ఇంప్లిమెంట్స్, సెల్ఫ్ ప్రొపైల్డ్ మిషనరీ, మినీ ట్రాక్టర్ల వంటి వాటిని అందించాం. అదే విధంగా ఆర్.కె.వి.వై. పథకం క్రింద 232 సి.హెచ్.సి. (Custom Hiring Centres) కు 1,06,284 యంత్రపరికరాల కొనుగోలు నిమిత్తం రూ. 49.75 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసి వాటిని రైతులకు సరఫరా చేయడం జరిగింది. ఈరోజు రైతులకు సరఫరా చేసిన యంత్రపరికరాలైన రోటోవేటర్స్, పవర్ టిల్లర్స్, పవర్ స్ప్రేయర్స్, రీపర్స్, ట్రాక్టర్ డ్రైవెన్ ఇంప్లిమెంట్స్, సెల్ఫ్ ప్రొపైల్డ్ మిషనరీ, మినీ ట్రాక్టర్ల వంటి వాటిని రైతలకు యాంత్రీకరణ దాంట్లో పెద్దయెత్తున ఇచ్చే ఏర్పాటును ప్రభుత్వం చేస్తోంది.

అధ్యక్ష, సోదరులు అడిగిన దాంట్లో ఆగ్రోస్ ఉంది. ఆగ్రోస్ గురించి వాళ్లు అడిగారు. కానీ, వారు చెప్పిన దాంట్లో కొంత వాస్తవం ఉంది. ఎందుకంటే, ఈ మిషనరీ వాడటం వల్ల పాతబడే కొద్ది కొంచెం ఓవర్‌హెడ్ చార్జెస్ ఎక్కువ అవుతున్నాయి. వాటి స్థానంలో కూడా కొత్త యంత్రాలను తెచ్చే నిమిత్తం కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పి తెలియజేసుకుంటున్నాను. పల్లె రఘునాథ రెడ్డి గారు విత్తనాలు తదితర వాటి గురించి కూడా అడిగారు. వారు వేరే ఫార్మ్‌లో వచ్చినప్పుడు తప్పకుండా ఆయనకు వివరాలు తెలియజేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: చాంద్ బాషా గారూ.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: అధ్యక్షా, రాష్ట్రంలో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఆత్మహత్యలు ఆగాయంటే, అందుకు కారణం మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయమే. రైతుల పక్షాన నిలబడి రైతులకు దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా దాదాపు రూ.24 వేల కోట్లు రుణ మాఫీ చేయడం జరిగింది. అయినా ఇంకా ఇతర రాష్ట్రాల్లో రైతు ఆత్మహత్యలు ఈరోజు వరకు కూడా జరుగుతున్నప్పటికి కూడా మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను అరికట్టామంటే రైతుల సంక్షేమం కోసం సకాలంలో పెస్టిసైడ్స్, ఎరువులు, విత్తనాలు అందించడం జరుగుతోంది. అదే విధంగా రైతు రథాలను కూడా సబ్సిడీ క్రింద రైతులకు ఇచ్చి అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం రైతులను ఆదుకుంటోంది. కానీ, ఇంకా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం పంపిణీ చేస్తోందో, ఆ వ్యవసాయ పనిముట్లు కావాలని చెప్పి చాలా మంది రైతుల నుంచి డిమాండ్, అభ్యర్ధన ఉంది. కాబట్టి నేను ఒకటే ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా మా అనంతపురం జిల్లా ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లానే కాకుండా వెనుకబడిన జిల్లా కాబట్టి మా జిల్లాకు కొంచెం ఎక్కువ మొత్తంలో వ్యవసాయ పనిముట్లను గానీ, రైతు రథాలైన ట్రాక్టర్లు గానీ రైతుల ప్రయోజనార్ధం పంపిణీ చేసినట్లైతే తద్వారా వ్యవసాయం మీద ఆధారపడిన మన రైతన్నలకు ప్రయోజనం చేకూరుతుంది. చాలా మంది రైతుల కోరిక మేరకు మొన్న కూడా నేను గౌరవ మంత్రి గారిని అభ్యర్థించడం జరిగింది. ఇంకా నా నియోజకవర్గంలో కూడా చాలా మంది రైతులు రైతు రథాలు కావాలని చెప్పి అప్లికేషన్లు పెట్టుకున్నారు. వారంతా అర్హులు. తప్పకుండా వాటిని ఇవ్వాలని కోరాం.

9.40 AM

గత మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అనిపించుకుని రైతుల ఆత్మహత్యలు అరికట్టి రైతులకు సకాలంలో అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించి ఎక్కడా ఇబ్బంది లేకుండా గతంలో ప్రభుత్వాలు చేసిన తప్పులను ఈ ప్రభుత్వం చేయకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సరైన సమయంలో వేరుశనగ విత్తనాలు, ఎరువులు, పెస్టిసైడ్స్ ఇవ్వడం మొదలైనవన్నీ కూడా రైతుల పక్షాన నిలబడి చేయడం జరుగుతోంది. కాబట్టి ఈరోజు హంద్రీనీవా నీరు వచ్చిన తర్వాత ఆ నీళ్లతో సస్యశ్యామలంగా మారి మా జిల్లాలాంటి ఎడారి జిల్లాలో కూడా మంచి పంటలు పండించుకుని రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. రైతులు పండించిన వేరుశనగకు గానీ, కందులకు గానీ, మార్కెట్‌లో ధర లేదంటే, ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారికి చెప్పిన వెంటనే వారు ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలని, రైతులు పండించిన పంటకు లాభం కావాలని, వేరుశనగ పంటను కూడా కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగింది. అదేవిధంగా, కందులను కూడా పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఇంకా చాలామంది రైతులు కందులను తమవద్ద పెట్టుకుని ఒక నియోజకవర్గానికి 4 వేల క్వింటాళ్లు, 5 వేల క్వింటాళ్లు అని పరిమితి పెట్టారు. అది కొనుగోలు చేసి మూసివేయడం జరిగింది. ఇప్పుడు రైతులు పెద్దఎత్తున ఇంట్లో ఉండే

కందులు బజారులో కంటే ప్రభుత్వం తీసుకునే రేటు రూ. 1500లు ఎక్కువ ఉంది కాబట్టి రైతులంతా మార్కెట్‌యార్డుకు ఫోన్లు చేస్తున్నారు. వారివద్ద ఉన్న చాలా కందులు కూడా కొనుగోలు చేయాలని చాలా మంది రైతులు అభ్యర్థిస్తున్నారు కాబట్టి కందుల కొనుగోలు కేంద్రాన్ని మరికొన్ని రోజులు పొడిగించి కందులను కొనుగోలు చేయాలని రైతుల తరఫున నేను మంత్రిగారిని కోరుకుంటున్నాను. రైతులకోసం దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా రైతుల పక్షపాతిగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు కృషిచేస్తున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రభుత్వం చేస్తుంది కాబట్టి ఈ విషయాన్ని కూడా పరిశీలించాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. SPEAKER: Prabhakar Chowdary garu, do you want to say anything?

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి: అధ్యక్షా, అర్బన్ ఏరియాలో రైతులపట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉండాలి. వారిని కూడా రైతులుగా గుర్తించాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ...

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, సభ్యులు శ్రీ ప్రభాకర్ చౌదరిగారు మాట్లాడుతూ, పట్టణాల్లో నివసిస్తూ గ్రామాల్లో పొలాలుండే రైతుల గురించి అడిగారు. తప్పకుండా వారు ఆ గ్రామం నుంచి దరఖాస్తు చేసుకునే అవకాశముంది. తప్పకుండా వారి విషయాన్ని కూడా పరిశీలిస్తామని నేను మీద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, యాంత్రీకరణలో కస్టమ్ హైరింగు సెంటర్లను పెట్టడమే కాకుండా అన్ని పనిముట్లు, మినీ ట్రాక్టరు, రోటావేటర్ మొదలైనవన్నీ కలిసి రూ. 9లక్షలు అయితే, రూ. 4.50 లక్షలు మనం సబ్సిడీ ఇస్తున్నాము. పబ్లిక్ ప్రయివేటు పార్టనర్‌షిప్ క్రింద కంపెనీలు రూ. 1 కోటితో ఎక్విప్‌మెంట్‌ను పెడితే, రూ. 50 లక్షలంటే, 50 శాతం సబ్సిడీని ఇస్తున్నాము. అదేవిధంగా, రైతులు కూడా గ్రూపుగా ఏర్పడితే, అంతే సబ్సిడీని వారికి కూడా ఇస్తున్నాము. ఉదాహరణకు, పశ్చిమగోదావరి జిల్లాలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు పిపిపి మోడల్‌లో 4 కస్టమ్ హైరింగు సెంటర్లకు అవకాశం ఇచ్చాము. తూర్పుగోదావరి జిల్లాలో ఎస్కార్ట్ లిమిటెడ్ సంస్థకు 5 సెంటర్లు, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు 1 కేంద్రం, డి.సి.ఎమ్.ఎస్. సంస్థ కాకినాడకు 1 కేంద్రం, విజయనగరంలో వరుషప్రియ లిమిటెడ్ సంస్థకు పిపిపి మోడల్‌లో 3 కస్టమ్ హైరింగు సెంటర్లు పెట్టడం కోసం ఏర్పాటుచేశాము. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, గుంటూరు వంటి 4 జిల్లాల్లో ఊబరైజేషన్‌కు కూడా పైలట్ ప్రాజెక్టు క్రింద మొదలుపెట్టడం జరిగింది. ఇతర దేశాల్లో ఉండే

యంత్రాలు మనకు ఉపయోగపడే పరిస్థితిలో లేవు. ఎందుకంటే, యావరేజి స్మాల్ హోల్డింగు ఎకరా మేరకు 1.1 హెక్టారు మనకు ఉంటుంది. చిన్న కమతాలకు తగిన యంత్రాలు ఇప్పుడు కొత్తగా వస్తున్నాయి. వాటన్నింటినీ ఎంప్యానల్ చేస్తున్నాము. సబ్సిడీలు ఇవ్వడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. ప్రప్రథమంగా యాంత్రీకరణ విషయం గురించి ఇంతకుముందు కూడా నేను చెప్పాను. గత ప్రభుత్వాలు 10 సంవత్సరాలు రూ. 596 కోట్లు ఖర్చుచేస్తే, నాలుగు సంవత్సరాల్లో రూ. 1100 కోట్లు ఖర్చుచేసి రైతులను మెకనైజేషన్ వైపు తీసుకుపోతున్నాము. ఈ సంవత్సరం రూ. 700 కోట్లు ప్రతిపాదించాము. తప్పకుండా మెకనైజేషన్‌లో ఒక మోడల్‌గా ఇతర రాష్ట్రాలకంటే మనం ముందు ఉన్నామని నేను తెలియజేస్తున్నాను. సభ్యులు వేరుశనగ, కందులు మొదలైన పంటల గురించి కూడా చెప్పారు. కందులు, వేరుశనగ పంటలను కొనుగోలు చేయడంలో నూరుశాతం కేంద్రప్రభుత్వ సంస్థ నాఫెడ్ పేర్ చేసుకునే దానికంటే రాష్ట్రప్రభుత్వం అదనపు భారాన్ని భరించడం జరుగుతోందని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేడు మొక్కజొన్న, జొన్న పంటకు కూడా విపరీతమైన దిగుబడి వచ్చింది. మొత్తం రాష్ట్రంలో ఈ సంవత్సరం వచ్చిన దిగుబడులు ఎప్పుడూ రాలేదు. అయితే, స్టోరేజి సమస్య వచ్చింది. మొక్కజొన్న అయితే, దాదాపు 18.25 లక్షల మెట్రిక్ టన్నులు రికార్డు అయింది. అది 22 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ వెళ్లే అవకాశముంది. ఇటువంటి పరిస్థితిలో ముఖ్యమంత్రి గారితో సమావేశమై ఏమి చేయాలని ఆలోచించినపుడు జొన్న మరియు మొక్కజొన్న పంటకు క్వింటాలుకు రూ. 200 ల చొప్పున 100 క్వింటాళ్ల వరకూ రైతుకు రూ. 20 వేలు నగదుగా ప్రోత్సాహకం ఇవ్వడం కోసం ఒక నిర్ణయం తీసుకున్నాము. ఈ విధంగా ఎన్ని కోట్లు అయితే అన్ని కోట్ల రూపాయలు చెల్లించాలని మేము నిర్ణయం తీసుకున్నాము. కందుల విషయంలో కూడా కేంద్రప్రభుత్వం 56 వేల మెట్రిక్ టన్నులకు అనుమతి ఇస్తే, లక్షమెట్రిక్ టన్నులు అంటే, రైతు నుంచి 25 క్వింటాళ్లు చొప్పున రూ. 1 లక్షలకు ఎక్కువైనా కొనుగోలు చేయడానికి మేము నిర్ణయం తీసుకున్నాము. గతంలో ఎన్నడూ లేని విధంగా మనం పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ వస్తున్నాము. నేను గతసారి కూడా చెప్పాను. రైతులవద్ద నుంచి పంటను కొనుగోలు చేయడం కోసం గత ప్రభుత్వం సుమారు రూ. 340 కోట్లు ఖర్చుపెడితే, మనం రూ. 2075 కోట్లు ఈ నాలుగు సంవత్సరాల్లో ఖర్చుచేయడం జరిగింది. ఏ అంశం తీసుకున్నా, రైతుల విషయంలో మనం పెద్దఎత్తున చేస్తున్నాము. మైక్రో ఇరిగేషన్ కూడా దేశంలో ఆంధ్రప్రదేశ్ నెం.1 స్థానానికి వచ్చింది. 2వ స్థానం కర్ణాటక రాష్ట్రానికి, మొదటిస్థానంలో ఉన్న గుజరాత్ రాష్ట్రం 3వ స్థానానికి వెళ్లిపోయే పరిస్థితికి తీసుకువచ్చామని నేను తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No. 3839 (188) is postponed at the request of the Member.

Question No. 3720 (189) Minister for Agriculture.

రాష్ట్రంలో సామూహిక వ్యవసాయాన్ని ప్రోత్సహించుట

ప్రశ్ననెం. 3720 (189)

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి –ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయాలనే లక్ష్ యన్ని నిర్ణయించి, ఈ విషయంలో ఒక పైలట్ ప్రాజెక్టును ప్రతిపాదించిందా; అయితే ఆ వివరాలేమిటి;

ఆ) రైతులకు ఆదాయ భద్రతను కల్పించేందుకు వ్యవసాయ ఉత్పత్తులన్నింటి కోసం కనీస మద్ధతు ధరను నిర్ణయించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా, అయితే ఆ వివరాలేమిటి;

ఇ) వ్యవసాయ క్షేత్రం యొక్క విభజన వల్ల వ్యవసాయ రంగానికి నష్టం వాటిల్లుతున్నదా, అయితే రాష్ట్రంలోని రైతులలో సామూహిక వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పాటు ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి **(శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి)** గారి సమాధానం:

అ) అవునండీ. 2022 సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందు కోసం స్ట్రాటజీ డాక్యుమెంట్‌ను రూపొందించాలని ప్రతిపాదించడమయింది. ఈ విషయంలో ఎటువంటి పైలట్ ప్రాజెక్టును ప్రతిపాదించలేదు.

ఆ) అవునండీ, వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

ఇ) అవునండీ, వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

*****

ప్రశ్న నెం.3720 లోని (బి) ఖండానికి సమాధానం

- ఉత్పత్తి వ్యయం 50 శాతానికి పైబడిన ప్రధాన పంటలన్నింటి కోసం కనీస మద్దతు ధరను నిర్ధారి ంచేందుకు ప్రతి సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తఢిల్లిలోని వ్యవసాయ వ్యయాలు, ధరల కమీషన్ (సిఎసిపి) కు ప్రతిపాదనలను సమర్పించస్తున్నది.

- ముఖ్యమైన పంటల కోసం కేంద్ర ప్రభుత్వం ఒకే విధమైన కనీస మద్దతు ధరను నిర్ధారించడమవుతుంది.

ప్రశ్న నెం.3720 లోని (సి) ఖండానికి సమాధానం

వ్యవసాయ క్షేత్రాన్ని విభజించడం వల్ల మధ్యతరహా మరియు చిన్నతరహా భూకమతాలు, యాంత్రికీకరణ మరియు సాగు మెలకువలను వినియెగించడంలో సమస్యలను ఎదుర్కోవడమే కాక, విక్రయించదగినంత మిగులును ఉత్పత్తి చేయలేకపోతున్నాయి.

ఉత్పత్తి దారులను ప్రత్యేకించి సన్న మరియు చిన్నకారు వ్యవసాయ దారులను ఉత్పత్తి దారు సంఘాలుగా చేసే సమిష్టీకరణ పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాలు, పరిజ్ఞాన పద్ధతులు, ఇన్‌పుట్లు మరియు మార్కెట్‌లకు మెరుగైన సౌలభ్యాన్ని అందించేందుకు పటిష్టమైన సంభవనీయ విధానంగా ఉద్భవిస్తున్నందున రాష్ట్రంలో ఎఫ్‌పిఒల ద్వారా రైతులను ఒకటిగా చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ లోని ఎఫ్‌పిఓలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ఈ ప్రభుత్వం క్రింది చర్యలను చేపట్టింది.

- అంతర్నిహిత వ్యవస్థను తగురీతిగా సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని వ్యవసాయ రైతుల ఉత్పత్తి దారుల సంఘాలను ప్రోత్సహించేందుకు 02-06-2016 తేదీగల వ్యవసాయ, సహకార (హెచ్&ఎస్) శాఖ జి.ఓ.ఆర్.టి.నెం398 ద్వారా ఎఫ్‌పిఒ పాలసీని జారీచేయడమయింది.

- 13-12-2016 తేదీగల వ్యవసాయ, సహకార (హెచ్&ఎస్) శాఖ, జి.ఓ.ఆర్‌టి నెం.928 ద్వారా ఎఫ్‌పిఓ యొక్క నిర్వహణ మార్గదర్శకాలను జారీచేయడమయింది.

- ఎఫ్‌పిఓ కోసం పంటకోత అనంతరం మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం 09-03-2017 తేదీగల వ్యవసాయ & సహకార (హెచ్&ఎస్) శాఖ, జి.ఓ.ఆర్‌టి నెం. 140 ద్వారా 75 శాతం సహాయాన్ని సమకూర్చడమయింది. ప్రాధాన్యతా ప్రాతిపదికపై ఎమ్.ఐడిహెచ్, రాష్ట్ర ప్రణాళిక యొక్క వివధ కార్యక్రమాల క్రింద ఎఫ్‌పిఓ సభ్యుల సహాయాన్ని భరించాల్సి ఉంది.

- వ్యవసాయ & అనుబంధ శాఖల అధికారులు, నాబార్డు, సెర్ప్, ఎస్‌జిఓల భాగస్వామ్యంతో గుంటూరు, అనంతపురము, విశాఖపట్టణం లలో మూడు ప్రాంతీయ వర్క్ షాపులను నిర్వహించడమయింది.

- వ్యవసాయ & అనుబంధ రంగాలలో 3 సంవత్సరాల వ్యవధిలో 10 లక్షల మంది రైతులతో 1000 ఎఫ్.పి.ఓ లను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించడమయింది.

- ఇప్పటి వరకు ఉద్యానవన శాఖ క్రింద 61,077 మంది రైతులతో 107 ఎఫ్.పిఓ లను నమోదు చేయడమయింది.

మిస్టర్ స్పీకర్: వేణుగోపాలరెడ్డి గారూ...

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, 2022 సంవత్సరానికి రాష్ట్రంలోని వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయం రెండింతలు పెంచుతామని మంత్రిగారు చెబుతున్నారు. నేషనల్ శ్యాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్.ఎస్.ఎస్.ఓ.) భారతదేశంలో ఒక సర్వేను నిర్వహించి రైతులకు నెలకు రూ. 6426 లు ఆదాయ వస్తుందని చెబితే, రాష్ట్రంలో ఉన్న రైతులకు ప్రభుత్వం ఎంత మొత్తాన్ని ఫిక్స్ చేసింది? 2022 సంవత్సరం నాటికి రైతుల ఆదాయం రెండింతలు చేయడానికి ప్రభుత్వం వద్ద ఉన్న రోడ్‌మ్యాప్ ఏమిటి? సి.ఎ.సి.పి. సంస్థ కనీస మద్ధతు ధరను నిర్ణయించడం రాష్ట్రప్రభుత్వ సిఫారసుతో జరిగిందా లేదా వారే ఎ.సి.రూములో కూర్చుని ఫిక్స్ చేయడం జరుగుతుందా? కనీస మద్ధతు ధర లేక రైతులకు గిట్టుబాటు ధర లేనపుడు వారి ఆదాయం రెండింతలు ఏవిధంగా చేయబోతున్నారనేది నేను ప్రశ్నిస్తున్నాను. దానితోపాటు నేడు, మిక్స్ అండ్ షేరింగ్ ఫార్మింగ్ ద్వారా ఇద్దరూ కలిసి షేర్ చేసేటపుడు, అక్కడ గ్రూప్ ఫార్మింగ్ ఉంది.

09.50 AM

ప్రత్తి కాని, సోయాబిన్ కాని, కండెక్ట్ చేసినప్పుడు లక్ష రూపాయల ఆదాయం దాదాపు మూడు రెట్లు అవుతుందని Group Forming లో తేల్చారు. దానికి ఈ రోజు మంత్రి గారు ఏదైనా జిల్లాలో గ్రామంలో కాని మేము Group Forming చేస్తున్నాము, దీనివలన మాకు ఐదు, పది సంవత్సరాల్లో సత్ఫలితాలు అని మంత్రి గారు ఈ రాష్ట్రంలో ఏదైనా ఒక నోటిఫికేషన్ ఇచ్చారా? ఇందులో ముఖ్యంగా Andhra Pradesh Rural inclusive growth project లో already world bank 2017లో ఇచ్చిన దానికి ఎంత ఫండ్ అలకేషన్ ఇచ్చింది? గ్రూప్ హౌసింగ్ కాని, సీఏసీపి కాని ఆటోమెటిక్‌గా డబులింగ్ ఆఫ్ ద ఇన్‌కం అనేటువంటిది మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సత్ఫలితాలు, ఈ రాష్ట్రం సాధించాల్సిన రూట్ మ్యాప్ కాని.. Already F.E.O ఇచ్చారు. అధ్యక్షా ఈ యొక్క డాక్యుమెంట్ హౌస్ ముందు ఎందుకు పెట్టలేదు అని అడుగుతున్నాను.

ఈ రోజు మెంబర్స్‌కు ఎవరకూ తెలియదు అధ్యక్షా. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రూరల్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ ప్రాజెక్టు అనేటువంటి రిపోర్టు మాకు ఇస్తే మేము కూడా సాధ్యమైనంత వరకు మాకున్న సలహాలు ఇవ్వడం ద్వారా ఆదాయం రెట్టింపు కావడానికి ఉపయోగపడుతుంది. ఏదైనా కాని ఒక కార్యాచరణ రూపొందించేటప్పుడు.. ఎందుకంటే సీడ్ సెలక్షన్ కాని, సాయిల్ స్టెబిలైజేషన్ కాని, క్రాప్ ప్లానింగ్ కాని, వాటర్ బడ్జెట్ అనేటువంటిది కామన్‌గా చేస్తే సత్ఫలితాలు వస్తాయని తెలుస్తోంది. వీటికి మీరు ఇస్తున్నటువంటి బడ్జెట్ ఏంటి అనేది ఎక్కడా క్లారిటీ లేదు. అందుకనే మంత్రి గారిని అడుగ

దలచుకున్నాను. 2022కి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతు యొక్క ఆదాయాన్ని డబుల్ చేయడానికి మీకు ఉన్నటువంటి ప్రణాళికను సభ ముందు స్పష్టంగా చెప్పాల్సిన బాధ్యత మీ ముందు ఉంది. ఇదేదో అసెంబ్లీలో ఒక క్వశ్చన్‌కు ఆన్సర్ చెప్పడమే కాకుండా నిజమైనటువంటి రైతుల కళ్లల్లో ఆనందం చూడాల్సినటువంటి ప్రభుత్వ ధ్యేయాన్ని స్పష్టంగా మీ ముందు ఉంచాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : రవికుమార్ గారు..

శ్రీ జి. రవికుమార్ (అద్దంకి): స్పీకర్ సార్.. 2022 నాటికి రైతుల ఆదాయన్ని రెట్టింపు చేయాలని ప్రతిపాదించడం చాలా శుభకరం. కాని ఇప్పటికీ, ఇంకా డాక్యుమెంట్‌ను రూపొందిస్తామని మాత్రమే చెబుతున్నారు. ఇప్పటికీ ఇంకా డాక్యుమెంట్ రూపొందించే పనిలోనే ఉంటే ఏవిధంగా మనం 2022కి లక్ష్యాన్ని చేరుకుంటామనేది ఒకసారి మంత్రి గారు ఆలోచించాలి. రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఇస్తూ కొంటున్నాం. దాదాపు మనం క్వింటా పొగాకు రూ.2000/-, మిర్చికి రూ.1500/- ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా మద్ధతు ధరతో కందులు వంటివి కొనుగోలు చేస్తున్న విషయం అందరకూ తెలిసిందే. గ్రామ స్థాయిలో కొనుగోలు ఆలస్యంగా జరుగుతోంది. మేము ఆ విషయాన్ని డిపార్టుమెంట్ దృష్టికి తీసుకువస్తుంటే గోడౌన్స్ ఖాళీలు లేవు అని చెప్పడం వలన కొనుగోళ్లు నిధానంగా జరుగుతుంటే మధ్యలో దళారులు వచ్చి చేరి అతి తక్కువ ధరలో రైతుల నుండి కొనుగోలు చేసుకోవడం ద్వారా దోపిడీ చేస్తున్నారు. దానిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరుకుంటున్నాను. అలాగే సక్రమంగా ఇన్స్యూరెన్స్ లేని కారణంగా రైతులు పెద్ద ఎత్తున దెబ్బ తింటున్నారు. బ్యాంకు రుణాలు ఇచ్చే సమయంలో ఇన్స్యూరెన్స్ కట్ చేసుకుని రుణాలు ఇస్తున్నాయి. పంటలు దెబ్బ తిన్న సమయంలో మాత్రం ఒకటి నుండి రెండు శాతం మాత్రమే వాళ్లకు లబ్ధి జరుగుతుంది. కాని ఇన్స్యూరెన్స్ మాత్రం ఎక్కడా ఇవ్వడం లేదు. గ్రామీణ ప్రాంతాలో ఎక్కువగా వ్యవసాయం చేస్తున్న రైతులు ఎవరంటే చిన్న, సన్నకారు మరియు కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారు, పంటలు పండిస్తున్నారు.

ముఖ్యంగా వేణుగోపాల్‌రెడ్డి గారు కూడా చెప్పడం జరిగింది. మహారాష్ట్రవంటి రాష్ట్రాల్లో Group Forming ఎక్కువుగా చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా Farmer Producer Organisation ఒకటి పెట్టడం జరిగింది. మన ప్రభుత్వం కూడా 10 లక్షల మంది రైతులను 2020 నాటికి FEO groups లో చేర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాని 107 FEO groups కు మాత్రమే పరిమితం అయింది. ఆ

లక్ష్యానికి చేరుకోడానికి 2020 నాటికి మంత్రి గారు ఏవిధమైన చర్యలు చేపట్టబోతున్నారో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : రామారావు గారు..

శ్రీ పోతుల రామారావు (కందుకూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రెండో ప్రశ్నకు మద్ధతు ధర విషయంలో, శనగలు విషయంలో మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.4400/-లకు కొంటున్నారు. అవి కేవలం ఎర్ర శనగలు. (జెజె-11 రకం). కానీ మా ప్రాంతంలో, ప్రకాశం జిల్లాలో ఎక్కువగా తెల్ల శనగలు పండిస్తారు. కాక్టూల్ కాని లేదా డాలర్ వెరైటీ వేస్తారు. పది శాతం ఎర్ర శనగలు ఉంటే తొంభై శాతం తెల్ల శనగలు పండిస్తున్నారు. అవి కొనడానికి ఏ మాత్రం ప్రయత్నం చేయడం లేదు. కాబట్టి మంత్రి గారిని కోరేదేమంటే కాక్టూల్ లేదా డాలర్ వెరైటీ అనే తెల్ల శనగలు కొనుగోలు ఎప్పటి నుండి మొదలు పెడ తారు? దానికి ప్రత్యేకమైన మద్ధతు ధర ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అవి రూ.4400/- లకు కొనుగోలు చేస్తున్నారు. ఎప్పుడు కూడా ఎర్ర శనగలు కంటే తెల్లశనగలు ఎక్కువ రేటు ఉంటుంది. కనీసం క్వింటా తెల్ల శనగల ధర రూ.6000/- కు కొనుగోలు చేయాలని వాటికి ప్రత్యేకంగా కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దాదాపు ప్రకాశం జిల్లాలో 40వేల టన్నులు గోడౌ న్స్‌లో ఉన్నాయి. ఆ మార్కెట్ సంక్షోభం వైపు వెళుతోంది. దయచేసి ప్రభుత్వం ఇందులో జోక్యం చేసు కుని చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అధ్యక్షా క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కాని, whether based Insurance బ్యాంకు ప్రీమియం కట్ చేస్తున్నప్పటికీ ఆ సమాచారం బ్యాంకుల నుండి రైతులకు చేరడం లేదు.

ఈ అంశాన్ని జిల్లా స్థాయి బ్యాంకర్స్ సమావేశంలో కూడా లేవనెత్తాము. ఏ పంటకు ఎంత కట్ చేశామన్న సమాచారం రైతులకు వెళ్లడం లేదు. క్లెయిమ్ విషయంలో కూడా రైతులకు సమాచారం వెళ్లడం లేదు. వ్యవసాయ శాఖ క్రాప్ కటింగ్ ఆపరేషన్స్ సరిగా నిర్వహించడం లేదు. అందువల్ల చాలా మంది రైతులు ఇన్స్యూరెన్స్ చేసుకున్నప్పటికీ దానిపైన మా జిల్లాలో సరైన ఫలితాలు రావడం లేదు. కాబట్టి దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా 2022 నాటికి డబుల్ ద ఇన్‌కం అనేది కేంద్ర ప్రభుత్వం టార్గెట్‌గా పెడుతుంది. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిరంతర

కార్యక్రమం. అందులో సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం డబుల్ ఇన్‌కంకు డైలాగ్ చెబుతుందే కాని దానికి ఏమన్నా ఒక స్కీమ్‌ను ఇంప్లిమెంట్‌షన్ చేయడం కాని, ప్రాజెక్ట్ రిపోర్టు ఫైనలైజ్ చేయడం కాని జరగలేదు. మన రాష్ట్రం నుండి ఒక కమిటి అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆధ్వర్యంలో హార్టికల్చర్ యూనివర్సిటీ అండ్ వెటర్నరీ యూనివర్సిటీ, IISER, ఇక్రిశాట్, నాబార్డ్ వీటన్నింటినీ కలిపి కమిటీ వేసి ఒక రిపోర్టు అడిగింది. ఇందులో రెండు సార్లు మనం వైస్ ఛాన్స్‌లర్ రిపోర్టు పంపిస్తే కేంద్ర ప్రభుత్వం రిజెక్ట్ చేసింది. మూడవ సారి పంపించిన రిపోర్టును యాక్సెప్ట్ చేసింది. ఈ ప్రతిపాదన బాగుంది అని ఒక పెద్ద బుక్ లెట్ తయారు చేసి వీరందరూ కలసి నేను చెప్పిన సీఆర్ ఐడీఏ, ఐఐఓఆర్, అనేక సంస్థలు అన్ని కలిసి అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మూడవ ప్రపోజల్స్ పంపినప్పుడు దాదాపు అనుమతించారని మనకు సమాచారం వస్తుంది.

ఈరోజు ఇన్‌కం పెరిగేందుకు మనం అనేక నిర్ణయాలు తీసుకుంటున్నాము. మొదటగా ప్రైమరీ సెక్టార్ కింద దీనిని మనం గుర్తించాము. ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తున్నాము. ఉదాహరణకు మైక్రో ఇరిగేషన్ నీటిని పొదుపు చేసుకోవడం ప్లస్ దిగుబడులు పెంచుకోవడం. దీనిలో రూ.1160కోట్లు ఖర్చుపెట్టి ఈ రోజు 2017-18లో మార్చి ఆఖరు నాటికి దేశంలో మొదటి స్థానం బిందు, తుంపర్ల సేద్యంలో మొదటి స్థానంలో మనం వచ్చాము. రెండవ స్థానంలో కర్ణాటక, మూడవ స్థానంలో గుజరాత్ వచ్చింది. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇచ్చే విషయంలో దేశంలో మనం ముందు ఉన్నాము. ఇదంతా ఏమంటే రైతుకు ఆదాయం పెరిగేందుకు సాయిల్ హెల్త్ కార్డు మీద లోపాలు ఏమున్నాయో చూసి పోషక పదార్థాలు నూరు శాతం సబ్సిడీ రూ.80కోట్లు పోయిన సంవత్సరం ఖర్చుపెట్టాం. దానివల్ల రైతుకు దిగుబడి పెరిగింది. కెమికల్ ఫెర్టిలైజర్స్ వాడకం కూడా తగ్గింది. ఈ రోజు ఉదాహరణకు form mechanisation దానికోసం మనం ఇంచుమించు రూ.400కోట్లుకు పైన మనం ఖర్చు చేశాం.

అలాగే విత్తనాల సరఫరా విషయంలో రూ.530 కోట్లు ఖర్చుపెట్టాం. రైతు ఆదాయం పెంచే విషయంలో మెగా సీడ్ ప్రాజెక్టు అయినా లేదా బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ టెక్నాలజిని మనం సాయిల్ హెల్త్ కార్డ్స్‌లో వాడుకోడానికి అయినా వీటన్నింటి అల్టిమేట్ గోల్ ఏమిటంటే రైతు ఆదాయం పెంచాలి. పంట సంజీవిని ద్వారా ఆరు లక్షల పంట కుంటలు మనం ఏర్పాటు చేసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు ద్వారా నోట్ ఐఫాడ్ ఇచ్చే డబ్బులు కలిపి రూ.1050కోట్లు రాయలసీమ మరియు ప్రకాశం జిల్లాలో అయిదు సంవత్సరాల్లో ఖర్చు పెట్టేందుకు మనం నిర్ణయం తీసుకున్నాం. సభ్యులు వేణుగోపాల్‌రెడ్డి గారు అడిగిన దాంట్లో నంబర్ ఆఫ్ క్వశ్చన్స్ ఆయన వేశారు. ఒకటి ఆదాయం రెట్టింపు, రెండు, గ్రూప్స్ ఏర్పాటు చేసి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ గురించి

అడిగారు. అందులో కూడా మన టార్గెట్ ఏమిటంటే వన్ మిలియన్ ఫార్మర్స్‌ను వెయ్యి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్స్ ఏర్పాటు చేసి పది లక్షల మంది రైతుల్ని దానిలో పెట్టాలని తీసుకున్నాం. అగ్రికల్చర్ 314 టార్గెట్ ఇచ్చారు. హార్టికల్చర్ 345, యానిమల్ హస్బెండరీ 238, ఫిషరీస్ 103, మొత్తం 1000 అంటే పది లక్షలు, అంటే మూడు సంవత్సరాలు, 2019–20కి పది లక్షల మంది రైతులకు కలిపి గ్రూప్స్ ఏర్పాటు చేయాలని తీసుకున్నాం.

10.00AM

దీంట్లో ఈ సంవత్సరానికి అయితే Agriculture - 40, Horticulture-107, Animal Husbandry -6, Fisheries – 10, 163 Farmer Producers Organizations register చేసి వాటిని రంగంలోకి దింపటం జరిగింది. 2019–20కి మనం 10 లక్షల మంది రైతులతో 1000 FPOs ను టార్గెట్ పెట్టుకున్నామని నేను తెలియజేస్తున్నాను. దానితోపాటు ఏదైతే Group of Farmers ఒకదగ్గర సామూహిక వ్యవసాయం చేసే దాంట్లో ఆల్‌రెడీ మనం "చంద్రన్న క్షేత్రాలు" ప్రతీ 25 ఎకరాలకూ ఒక చంద్రన క్షేత్రం పెట్టి చేసుకుంటూ పోతున్నాము.

అదేవిధంగా ఈరోజు "Natural Farming". ప్రకృతి వ్యవసాయంలో ఇప్పటికి 399 క్లస్టర్స్ అంటే Farmer Producers Organizations (FPOs) అనండి, లేకపోతే క్లస్టర్ అనండి, లేకపోతే చంద్రన్న రైతు క్షేత్రాలు అనండి, ఇవన్నీ Farmer Producers Organizations కిందకే వస్తాయి. ఇప్పటికి 1,63,000 మంది రైతులతో 399 క్లస్టర్స్ మనం ఏర్పాటుచేశాం, ఆల్‌రెడీ నడుస్తోంది. దానిని మనం ఈ సంవత్సరానికి కనీసం 4, 5 ఎకరాలకు తీసుకుపోయేదానికి మనం తీవ్రంగా కృషి చేస్తున్నాము.

ఈరోజు MSP విషయం వచ్చింది. MSP ఒక్కొక్క పంటకు మనం రికమెండ్ చేసిన ధరకు కేంద్రప్రభుత్వం CACP approve చేసేదానికి చాలా తేడా ఉంది. ఉదాహరణకు ప్యాడీ అనుకోండి. "Grade-A" paddy కు వాళ్లు రూ.1590లు ఇచ్చారు. మనం అది రూ.2,800లకు రికమెండ్ చేశాం. ప్రతీ పంటకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అడిగిన ప్రతిపాదనలకు, కేంద్రం వాళ్లు యాక్సెప్ట్ చేసేదానికి చాలా తేడా ఉందని చెప్పి తెలియజేస్తున్నాను. పెట్టుబడి పెట్టిన దానిమీద 50శాతం అదనపు ఆదాయం ఉండేటట్లుగా MSP fix చేయాలని ఆరోజు స్వామినాథన్ కమిషన్ చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. మొన్న అరుణ్‌జైట్లీ గారు బడ్జెట్ స్పీచ్‌లో MSP పెట్టుబడిమీద ఆల్‌రెడీ ఆదాయం ఇస్తున్నామని అన్నారు. అయితే అది వాస్తవం కాదు, ఇకనైనా సరే కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు యధాతథంగా యాక్సెప్ట్ చేసినప్పుడే, MSP fix చేసినప్పుడే, రైతులకు న్యాయం జరుగుతుంది.

అదేవిధంగా సెనగలు, ఇన్స్యూరెన్స్, అవన్నీ చెప్పారు. Insurance అయితే సమస్య ఉంది. వాటికి టెండర్స్ పిలుస్తున్నాము. Government of India Policy వలన కొన్ని నిర్లక్ష్యాలు జరుగుతున్నాయి. వాటిని కూడా మనం ఎప్పటికప్పుడు follow up చేస్తున్నాం, సమస్యలు పరిష్కరిస్తాము అధ్యక్షా.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ మోదగుల వేణుగోపాలరెడ్డిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిష్టర్ స్పీకర్: వేణుగోపాలరెడ్డిగారు

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డిః అధ్యక్షా, Farmer Producers Organizations (FPOs) almost 107 only has achieved so far. మంత్రిగారిని నేను ఏమి అడుగుతున్నానంటే, ఈరోజు మా గ్రామంలోనే సర్వే చేస్తే almost 68% tenant farmers ఉన్నారు. 32 % real farmers ఉన్నారు. ఈరోజు నేను మంత్రిగారిని అడిగేదేమంటే, యాక్చువల్‌గా what is the problem? ఎందుకంటే ఈ యొక్క చట్టబద్ధత tenant farmers కు లేకపోవడమనేది especially for availing of Bank credit గాని, Insurance గాని, Disaster లో వచ్చేటువంటి పరిహారం గాని, ఈ మూడూ నాకు అందవు అనే భావన గాని, enactment of tenant clause చేయకపోవటం వల్ల ఈ గ్యాప్ క్రియేట్ అవుతుందా? నిజమైన రైతులు భూములను ఖాళీగా పెట్టుకోవటం వల్ల టెనెంట్ రైతులు రాకపోవటం వల్ల, మీరు 10 లక్షల రైతులు, 1000 FPOs టార్గెట్ పెట్టుకున్నప్పుడు ఇంత గ్యాప్ ఎందుకు క్రియేట్ అవుతోంది? 2019-20కి రోడ్డు మ్యాప్ ఉన్నప్పుడు, 2022కి doubling of the income అన్నప్పుడు ఈ 10% achievement of the 107 was against the 1000 అన్నప్పుడు how you are going to achieve? టెనెంట్ ఫార్మర్స్‌కు గనుక చట్టబద్ధత లేకపోతే ఇది ఓన్లీ పేపరుకే పరిమితం అవుతుంది తప్పితే దీని అచీవ్‌మెంట్ కష్టమనే భావన నాకు ఉంది. మంత్రిగారు కూడా ఇక్కడ on the Floor of the House has to categorically clarify. Definitely, Ministry also has to take care about it. ఈ యాంగిల్‌లో కుడా ఆలోచించాలని నేను కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: మినిష్టరుగారు

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డిః అధ్యక్షా, ఈరోజు టెనెంట్ ఫార్మర్స్ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంది. ముఖ్యమంత్రిగారు SLBC లో టార్గెట్స్ ఫిక్స్ చేస్తే మనం రూ.2,650 కోట్లు వాళ్లకు lending చేయగలిగాం. Whereas అంతకుముందు నూరు, నూట యాభై, రెండు వందల కోట్లు ఉండేది. అంటే సింగిల్ జంప్, మనం రూ.2,600 చిల్లర కోట్లు టెనెంట్ ఫార్మర్స్‌కి

బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించగలిగాం. నేను ఏమి అంటున్నానంటే ఇప్పుడు LECs, COCs ఇచ్చినా మనం ఇతర రాష్ట్రాలకంటే ముందున్నాం. వాళ్లకు లోన్ ఎలిజిబిలిటీ సర్టిఫికేట్లు గాని, కల్టివేషన్ సర్టిఫికేట్లు గాని మనం ఇస్తున్నాం. Based on that, ఈరోజు వాళ్లకు లోన్స్ ఇవ్వటం జరుగుతోంది. Over all గా దీనిని Tenant Farmers Act ను సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డిగారు చెప్పినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని పరిశీలించవలసి ఉంది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా నేషనల్ లెవెల్లో ఒక Enactment రావలసిన అవసరం కూడా ఉంది. ఏదేమైనా టెనెంట్ ఫార్మర్స్‌ను ఆదుకోవడంలో మనం ముందున్నాం. LECs ఇచ్చిన తర్వాత FPOs గాని, క్లస్టర్స్‌లో గాని మనం టెనెంట్ ఫార్మర్స్‌ని ఇన్‌వాల్వ్ చేస్తున్నాం. నేను ఏమి అంటున్నానంటే సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డిగారు చెప్పినట్లు ఇప్పుడు మనం 2019-20కే 10 లక్షల మందిని సభ్యులుగా FPOs లో పెట్టాలని టార్గెట్ చేశాం. మనం ఆల్‌రెడీ... ఇప్పుడు నేను చెప్పాను. 1,65,000 మంది రైతులతో 399 క్లస్టర్స్‌లో ఒక్కొక్క క్లస్టర్‌కి నాచురల్ ఫార్మింగ్‌లో 1000 టార్గెట్ పెట్టాము. దాంట్లో కూడా మనం ఈ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్‌కు సేమ్ సిమిలర్‌గా అక్కడ క్లస్టర్స్ చేస్తున్నాం, "చంద్రన్న రైతు క్షేత్రాలు" చేస్తున్నాం, మళ్లీ FPOs వరకే 10 లక్షలు టార్గెట్ పెట్టాము. ఏదేమైనా డెఫినీట్‌గా సాధించి తీరుతాం. Last year లేటుగా మనం స్టార్ట్ చేశాం, first year 163 రిజిస్టర్ అయి ఫంక్షనింగ్‌లోకి వచ్చాయి. ఈ సంవత్సరం 418 టార్గెట్ పెట్టాం, డెఫినీట్‌గా అంతకంటే ఎక్కువ మనం అచీవ్ చేస్తామనే నమ్మకం మాకు ఉంది. దీంట్లో మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంది. మనం ఎక్కడా వెనుకబడలేదు. నాచురల్ ఫార్మింగ్‌లో ఉండే క్లస్టర్స్, చంద్రన్న క్షేత్రాలు మరియు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ వీటన్నిటినీ కలుపుకున్నప్పుడు మనం యాక్టివ్‌గా ముందుకుపోతున్నామని చెప్పి సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No.3818 (190), Minister for Housing.

ప్రశ్న నెం.3818(190) కోవూరు నియోజకవర్గంలో గిరిజనుల కోసం గృహాల నిర్మాణం

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి – ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన గ్రామీణ గృహనిర్మాణ మరియు సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కోవూరు నియోజకవర్గంలో గిరిజనుల కోసం చాలా కాలం క్రితం నిర్మించిన గృహాలు అధిక సంఖ్యలో శిథిలావస్థలో వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) పాత గృహాల స్థానంలో క్రొత్త గృహాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఇ) అయితే, ఎప్పటిలోగా వాటిని నిర్మించడమవుతుంది?

గౌరవనీయులైన గ్రామీణ గృహనిర్మాణ మరియు సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి **(శ్రీ కాల్వ శ్రీనివాసులు)** గారి సమాధానం:

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) కోవూరు శాసనసభ నియోజకవర్గంలో శిథిలావస్థలో వున్న 3,297 గృహాలు ఎస్‌టిలు స్వయంగా 1993-94కు పూర్వం నిర్మించుకున్నారు. అందులో ఇప్పటివరకు వివిధ పథకాల క్రింద 1751 మంది ఎస్‌టిలకు కొత్త గృహాలు మంజూరు చేసి నిర్మించడమయింది. ఎస్‌టిల కోసం మిగిలిన 1546 గృహాలను రాబోయే సంవత్సరాలలో కేటాయింపులను బట్టి దశల వారీగా నిర్మాణం చేపట్టడమవుతుంది.

మిష్టర్ స్పీకర్: శ్రీనివాసులు రెడ్డి గారు

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, వాస్తవ పరిస్థితులను అంగీకరించినందుకు మీద్వారా మొదటగా గౌరవ గృహ నిర్మాణ శాఖామంత్రిగారికి నేను ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈరోజు మా కోవూరు నియోజకవర్గం పరిధిలో దాదాపు 60,000 వేల గిరిజన జనాభా ఉన్న ప్రాంతం. ఈ ప్రాంతంలో గతంలో నిర్మాణమైన ఇండ్లన్నీ కూడా గిరిజనులకు సంబంధించి సామూహికంగా, కాలనీ కాలనీలుగా నిర్మాణం చేసినటువంటి కార్యక్రమం ఆనాడు జరిగింది. ఈరోజు శిథిలావస్థకు వచ్చి గిరిజనులు ఎవరూ కూడా వాటిలో నివాసం లేనటువంటి పరిస్థితిని ప్రభుత్వం కూడా గుర్తించినందుకు ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈరోజు ఉన్న సమస్య ఏమంటే, గిరిజనులకు సంబంధించి వాళ్లు ఏ రోజు అయితే కూలికి వెళ్తారో ఆరోజు మాత్రమే వంట వండుకునే పరిస్థితి. గిరిజనులు పూర్తిగా వెనుకబడినటువంటి వర్గాలు, చల్లా యానాదులు, వీళ్లకి ఆర్థిక స్థోమత కూడా లేనటువంటి పరిస్థితిని మీద్వారా గౌరవ మంత్రిగారికి ఈ సందర్భంగా స్పష్టంగా తెలియజేయటం జరుగుతోంది.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే, ఎవరైతే గిరిజనులున్నారో వీళ్లకు ఇండ్లు కట్టుకునే స్థోమత ఏమాత్రం కూడా లేదు. వీళ్లకి సంబంధించి ప్రత్యేకంగా ఇండ్లు మంజూరు చేసే

విషయంలో ఈరోజు ఆన్‌లైన్ అయింది. ఆన్‌లైన్లో ఉన్న దానిని బట్టి చూస్తే ఇంకా 1546 మంది మాత్రమే ఇండ్లు కట్టుకోవలసిన వాళ్లు ఉన్నారని ప్రభుతం దృష్టికి రావడం జరిగింది. కానీ అది వాస్తవం కాదు. నేను ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే చాలామంది గిరిజనులకు పూర్తిగా ఆన్‌లైన్ మీద అవగాహన లేదు. దూర ప్రాంతాలకు గాని లేక వలసలు కూడా పోయే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఈరోజు సుమారుగా 6,000 ఇండ్లు... "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం సందర్భంగా నేను అనేక కాలనీల్లో స్వయంగా పర్యటించే కార్యక్రమాలు చేశాను. గిరిజనులతో మమేకమై వాళ్ల యొక్క హృదయవిదారకరమైన పరిస్థితిని కూడా గమనించే విధంగా ముందుకుపోవడం జరిగింది. కాబట్టి ఈ సందర్భంగా మనవిచేసేదేమంటే ఒక్కొక్క గిరిజన కుటుంబంలో పెళ్లి అయిన వారికి గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు ఎక్కడా కూడా జరగలేదు.

10.10 AM

గిరిజనులకు సంబంధించి వెల్ఫేర్ స్కీములు ఎస్సీల కోసం నడుస్తున్నాయో అటువంటి పథకాల ద్వారా.. ఇటీవల ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ సమస్యను కొంతమంది దళిత నాయకులు తీసుకొవెళ్లారు. ముందుగా నిరుపేదలను, ఎవరికైతే ఇళ్ల స్థలాలు లేవో వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించమని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు.

గిరిజన కుటుంబాలలో ఇద్దరు, ముగ్గురు నివాసముంటున్నారు. ఆ ఇళ్లల్లో ఎవరూ లేరు, పక్కన గుడిసెలు వేసుకొని ఈరోజు జీవనం సాగిస్తున్నారు. పైనుంచి పెచ్చులు ఊడి పడుతున్నాయి. వారు ఎక్కడా కూడా ఉండే పరిస్థితి లేదు, ప్రాణాంతక పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దాదాపు ఐదు వేల నుంచి ఆరు వేల మందికి చెందిన శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కొత్తగా మంజూరు చేసి, మా ప్రాంతంలో ఉన్న గిరిజనులు, పూట జరగలేని వారిని, వాళ్లు ఇళ్లు కట్టుకొనే పరిస్థితి గానీ, స్థోమతు గానీ వారికి లేదు. కాబట్టి ఒక ఏజెన్సీ ద్వారా వారికి ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణ శాఖ ద్వారా, ప్రత్యేకమైన చొరవ తీసుకొని, ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని చేయాలని ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

దాదాపు 1546 మంది ఉన్నారని మంత్రి గారు చెప్పారు. వీరికి కేవలం కొత్త ఇళ్లు కావాలి. నేను అడిగేదేమంటే పాత ఇళ్లు, శిథిలావస్థకు వచ్చిన ఇళ్లు, పూర్తిగా నిరుపయోగంగా ఉన్న ఇళ్లు, నివాసయోగ్యం కాని ఇళ్లను గుర్తించామని, దాదాపు ఐదారు వేల ఇళ్లు ఉన్నాయి. గిరిజనులు

నివాసముండలేక ఆ ఇళ్లను వదలిపెట్టి బయట గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్నారు. దయార్ద్ర హృదయంతో ప్రభుత్వం గమనించి గిరిజనుల పక్షాన ప్రభుత్వం పనిచేయాల్సిన అవసరం ఉంది.

మా కోవూరు నియోజకవర్గం పూర్తిగా డెల్టా ప్రాంతం, నెల్లూరు జిల్లాలోనే గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతం మా కోవూరు నియోజకవర్గం. వారి కోసం ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లను మంజూరు చేసి, ఏజెన్సీని ఏర్పాటు చేసి, దాని ద్వారా కట్టించాలని, గిరిజనులు స్వతహాగా కట్టించుకొనే స్థోమతు లేదు. వారి ఇబ్బందులను గమనించి, త్వరితగతిలో కనీసం ఐదు వేల ఇళ్లు, గిరిజనులకు సంబంధించి పాత ఇళ్లు శిథిలాస్థకు వచ్చాయో, నివాసయోగ్యంగా లేవో వాటిని గుర్తించి, వాటిని పడగొట్టి, కొత్త ఇళ్లు నిర్మాణం చేసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులను మంజూరు చేయమని మీ ద్వారా గౌరవ గృహశాఖ మంత్రివర్యులకు మనవి చేస్తూ, ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

(ఈ సమయంలో సభ్యులు కిడారి సర్వేశ్వరరావు గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

యస్, సర్వేశ్వర రావు గారూ.

శ్రీ కిడారి సర్వేశ్వర రావు (అరకు వ్యాలి): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వాలు ఎన్ని చేసినప్పటికి కూడా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు 1986లో పెంకుటిండ్లు ఏర్పాటు చేసినప్పటికీ, ఈనాటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పేదవారందరికీ ఇళ్లు కట్టించే కార్యక్రమంలో గిరిజనులందరికీ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినప్పటికి కూడా.. మనం ఇళ్లు అయితే ఇస్తున్నాం, ఇళ్లు కట్టుకోలేని పరిస్థితులున్నాయి. రూ.1,50,000లు ఇచ్చిన ఇళ్లు పునాదులు కూడా తీసుకోలేని పరిస్థితులున్నాయి. ఒక్కొక్క గిరిజనుడి సంవత్సర ఆదాయం ఇప్పటికి రూ.5,000, రూ.10,000 ఉన్న పరిస్థితుల్లో బేస్‌మెంట్ వేసుకుంటే మనం పేమెంట్ ఇస్తాం, లింటల్ లెవెల్‌కు వస్తే పేమెంట్ ఇస్తాం, రూఫ్ లెవెల్‌కు వస్తే పేమెంట్ ఇస్తుంటే కొద్దిగా ఇబ్బందిగా ఉంది కనుక, గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రభుత్వమే ఒక ఆలోచన చేసి, వారికి ఇళ్లు కట్టించే విధంగా, టెండర్లు వేసి లేదా ఏదైనా సంస్థతో ఇళ్లు కట్టించేవిధంగా మంత్రిగారు ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

అదేవిధంగా రూ.1,50,000లు ఇంటికి సరిపోవడం లేదు, సిమెంట్ గానీ, స్టీల్ గానీ మైదాన ప్రాంతం నుంచి తీసుకోపోవాల్సిన పరిస్థితులున్నాయి. సగం డబ్బు ట్రాన్స్‌పోర్ట్‌కు అయిపోతున్న పరిస్థితులున్నాయి. గిరిజన ప్రాంతాల్లో కొంచెం డబ్బు పెంచి రూ.2,50,000లు లేదా ఎంతైతే ఎస్టిమేషన్స్ వేస్తారో దానికి అదనంగా.. బాత్‌రూములకు రూ.3,000లు పెంచారు, అదేవిధంగా హౌసింగ్‌కు సంబంధించి కూడా కొంచెం పెంచి ఇళ్లు కట్టించేవిధంగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

రెండోది, ప్రభుత్వమే ఆలోచించి ఒక సొసైటీని ఏర్పాటు చేసి, వారి ద్వారా ఇళ్లు కట్టించే విధంగా ఆలోచిస్తే బాగుంటుంది. హుద్‌హుద్ తుపానులో చాలావరకు ఇళ్లన్నీ కూలిపోయాయి. మేదర్‌సోల, పాలమామిడి వలస, చిట్టంగొండిలల్లో ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసింది, ఒక్కొక్క ఇళ్లు ఖరీదు సుమారు రూ.4,00,000లు లేదా రూ.4,50,000లు, కానీ ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదు, ప్రభుత్వం డబ్బులు రిలీజ్ చేసింది, కానీ బేస్‌మెంట్ కూడా వేసుకోలేని పరిస్థితుల్లో వాళ్లు కట్టలేకపోతున్నారు. నేను హౌసింగ్ పీడీ గారితో మాట్లాడాను, ఎవరికైనా టెండర్ ఇచ్చి మనం కట్టిద్దామని చెప్పాను. కానీ రూల్స్ లేవు కాబట్టి టెండర్ ఇవ్వలేము, కట్టించలేము అని అంటున్నారు. టెండర్ ఎవరికైనా.. కాంట్రాక్టర్‌తో మాట్లాడి మనం కట్టిందామనుకుంటే పేమెంట్ బెనిఫీషియరీ అకౌంట్‌లో పడుతుంది. దాన్ని కాంట్రాక్టర్ తీసుకోవాలంటే, ఎవరైతే బెనిఫీషియరీ ఉన్నారో వారి దగ్గరికి పోయేటప్పుడు, బెనిఫీషియరి ఏదో పనికోసమో, పోడు వ్యవసాయం చేసుకొనే పరిస్థితుల్లో కాంట్రాక్టర్లకు దొరక్కపోవడం జరుగుతోంది. ఈ గ్యాప్ వల్ల ఇళ్ల నిర్మాణం జరగడం లేదు, ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తున్నప్పటికి కూడా కట్టుకోలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వమే ఆలోచన చేసి వారికి ఇళ్లు కట్టించాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అలాగే జనసంచారాలకు దూరంగా ఉన్న పరిస్థితుల్లో వారందరినీ పంచాయతీ హెడ్‌క్వార్టరో, పల్ల ప్రాంతం ఏదైతే ఉందో, ఆ అడవుల్లో కాకుండా పంచాయతీకి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో కాలనీలుగా, అక్కడక్కడ పది, ఇరవై ఇళ్లు ఉంటున్నాయి కాబట్టి, రెండు మూడు గ్రామాలు కలిపి ఒక కాలనీగా ఏర్పాటు చేస్తే అక్కడ ఒక గ్రామం ఏర్పాటుచేయడానికి, తద్వారా ప్రభుత్వం infrastructure development చేయడానికి వీలుపడుతుంది. కాబట్టి గిరిజన కాలనీలున్నాయో, అక్కడ ఉన్న ఇళ్లకు డబ్బులు పెంచే కార్యక్రమం, మూడు, నాలుగు గ్రామాలు కలిపి ఒక దగ్గర కాలనీగా ఏర్పాటుచేయమని మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను. ఒక సొసైటీని ఏర్పాటుచేసి, ప్రభుత్వమే ఇళ్లను నిర్మించేవిధంగా ఆలోచించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

(ఈ సమయంలో అధికారపార్టీ సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణ బాబు గారూ, మీది అర్బన్ నియోజకవర్గం కదా!

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (మైక్ లేకుండా): హుద్‌హుద్ హౌసింగ్ ఉందని మాట్లాడుదామనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీది ప్యూర్ అర్బన్ కదా! ఇది రూరల్‌కు సంబంధించింది. ఓకె.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు): ధన్యవాదాలు అధ్యక్షా, ఎంవిపి కాలనీలో సెక్టార్ 7లో అంజీవనగర్‌గడ్డలో 6,432 హుద్‌హుద్ హౌసింగ్ నిర్మాణం పూర్తి అయ్యింది. కానీ గత మూడు నెలల నుంచి వందసార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా సరే, ఆ వాటర్‌లో బోరు గానీ, సంపు గానీ, వాటర్ ఫిల్టర్లు గానీ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. దయచేసి మంత్రి గారు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

(ఈ సమయంలో అధికారపార్టీ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

యస్, బుచ్చయ్య చౌదరి గారూ.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, రాజమహేంద్రవరం దొంతమూరులో జంగాలపల్లి కాలనీ అని ఉంది. అందులో ముఖ్యంగా ఎస్సీలు, మైనారిటీలు, కూలీనాలీ చేసుకొనే వాళ్ల ఇళ్లు కాలిపోయాయి. దాదాపు రెండున్నర సంవత్సరాలు అయ్యింది. ఒకే స్థలంలో దాదాపు 134 ఇళ్లు కట్టాల్సిన అవసరం ఉంది. రూరల్ సెక్టార్‌లో రూ.1,50,000లు ఇస్తే పూర్తికాక ఆగిపోతున్నాయి. ముఖ్యమంత్రి గారు అక్కడకు వచ్చిన తరువాత ఆ కాలనీ కడతానని హామీ ఇచ్చారు. దానిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అత్యవసరంగా కట్టకపోతే.. వారందరూ పాకలేసుకొని, సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతూ సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ డేవిడ్ రాజు పాలపర్తి (ఎర్రగొండపాలెం)ః అధ్యక్షా, మా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో గిరిజనగూడాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. నల్లమల అడవుల్లో చెంచులందరూ కూడా జీవనం సాగిస్తుంటారు. వారిని బయటికి తీసుకొరావాలన్నా కూడా ఆ అడవులు వదలిపెట్టి బయటకు వచ్చే పరిస్థితులు లేవు.

10.20 AM

ఇప్పుడు ఈ లక్షా యాభై వేలతోటి గృహనిర్మాణం. ఈ అడవుల్లో నిర్మాణం చేసుకోవాలంటే చాలా కష్టం. గౌరవ మంత్రివర్యులు శ్రీ కాలవ శ్రీనివాసులు గారికి పూర్తి అవగాహన ఉంది. అనంతపూరం జిల్లాలో RDT అనే స్వచ్ఛంద సంస్థ ఉంది. వాళ్లు మా నియోజకవర్గంలో చెంచు గూడానికి ఇళ్లు నిర్మాణం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక్కొక్క గృహం రూ.3లక్షలతో నిర్మాణం చేసేందుకు అవకాశముంది. అయితే అటవీశాఖ అనుమతులు లేనందువల్ల అక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చే విషయంలో గానీ, అక్కడ శాశ్వతమైన గృహ నిర్మాణాలు చేయకూడదనేటువంటి నిబంధనలతో ఆ చెంచులకు వాళ్లు సహాయం చేస్తామన్నా కూడా చాలా అన్యాయం జరుగుతుంది. కాబట్టి దయచేసి గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రివర్యులు ఈ అటవీశాఖ నిబంధనలను సడలించి ఎప్పుడైతే RDT సంస్థ వారు గృహాలు నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారో దానికి అనుమతులు ఇప్పించి చెంచులకు సహాయం చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రీ బగ్గు రమణమూర్తి గారూ

శ్రీ బగ్గు రమణమూర్తి (నరసన్నపేట) ః అధ్యక్షా, మానవ జీవితంలో ఈ కుటుంబ వ్యవస్థలో ఇల్లు అనేది చాలా ప్రాముఖ్యం. ఆ ఇల్లు నిర్మాణంలో గడచిన ప్రభుత్వాల్లో జరిగే అవకతవకల వల్ల వాళ్ల పేర్లు పైన ఇళ్ల నిర్మాణం జరిగి, వారు నేటికి పూరిగుడిసెలో ఉండే పరిస్థితి ఉంది, దానిపైన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి అవి సరిచేసి న్యాయం చేయవలసిన అవసరముంది. అలాగే ఎస్సీ,ఎస్టీ ఎవరైతే ఉన్నారో దామాషా ప్రాతిపదికన ఇప్పుడు 175 నియోజవర్గాలకు ఒక దామాషాలోనే ఇచ్చినందువల్ల కొన్ని ప్రాంతాల్లో ఎస్సీలు, మరికొన్ని ప్రాంతాల్లో ఎస్టీలు, కొన్ని ప్రాంతాల్లో బిసీలు ఎక్కువ ఉంటారు. అలొకేషన్ చేసినప్పుడు దామాషా ప్రాతిపదికన అలోకేట్ చేస్తే అక్కడ ఇళ్లు మంజూరు చేయడానికి వీలు ఉంటుంది కాబట్టి ప్రభుత్వం పరిశీలించాలని కోరుకుంటున్నాను.

ఇంకొక విషయం. నా నియోజవర్గానికి హుద్‌హుద్‌లో 200గృహాలు మంజూరు అయ్యాయి. ఇప్పుడు అక్కడ అటవీ ఫారెస్టు ల్యాండ్ ఉండటం వల్ల నిర్మాణాలు చేపట్టలేకపోయాం. ఇప్పుడు స్థలం

సేకరించడం జరిగింది. ఆ స్థలం కలిపి లే-అవుట్స్ అన్ని వేశాం. మరి ఏదైతే హుద్‌హుద్‌లో నా నియోజకవర్గానికి మంజూరు అయిన 200ఇళ్లను మళ్లీ రి-అలోకేషన్ చేసి ఇవ్వాలని కోరుతున్నాను. ఎవరైతే ఇళ్లు లేకుండా హుద్‌హుద్ టైంలో వీధిన పడ్డారో వాళ్లకు ఇళ్ల నిర్మాణం చేపట్టేవిధంగా వీలు కల్పించే అవకాశం ఉంటుంది. కాబట్టి అది పరిశీలించవల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ తోట త్రిమూర్తులు గారు.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, గౌరవ హౌసింగ్ మంత్రిగారికి మనవి చేసేది మా నియోజవర్గంలో గత ముప్పై సంవత్సరాలుగా ఇళ్లు కట్టుకోవడానికి పట్టాలు ఇచ్చారు, ఆ పట్టాలు లో-లెవల్ ఏరియాల్లో ఉండటం వల్ల ఫిల్లింగ్ చేయకుండా ఇళ్లు నిర్మించుకులోని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి హౌస్ సైట్ ఫిల్లింగ్‌కి సంబంధించి అనేక సార్లు ఎస్టిమెట్ కావాలని ప్రభుత్వం అడిగింది. మరి హౌసింగ్ మంత్రిగారు దీనిమీద ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఆ ఇళ్ల స్థలాలు లెవల్ చేయించి అక్కడ ఇళ్లు కట్టినట్లయితే శాశ్వతంగా వాళ్లకు గృహాలు ఏర్పడుతాయనేది తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ పాశం సునీల్ కుమార్‌గారు.

శ్రీ పాశం సునీల్ కుమార్ (గూడూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం. గతంలో ఇందిరమ్మ ఇళ్లల్లో కొన్ని కోట్ల రూపాయలు అవినీతి జరిగింది. గతంలో మంత్రి గారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చాం. అక్కడ దాదాపు రెండు వేల ఇళ్లు కట్టిస్తే అక్కడున్న ఇళ్లు దాదాపు 1200,1300 బోగస్ ఇళ్లు సక్రమంగా కట్టకుండా లబ్ధిదారుల దగ్గర వాళ్లు ఏటిఎంకార్డులు తీసుకొని కాంట్రాక్టర్లు మొత్తం ఖర్చు పెట్టుకొని ఇప్పటికి కూడా ఇబ్బంది పడుతున్నారు. గూడూరు నియోజవర్గంలో అప్పుడున్న వర్క్ ఇన్‌స్పెక్టర్స్ మొత్తం కొటా, వాకాడు, చిట్టమూరు, గూడూరు మండలాల్లో లబ్ధిదారులకు తెలియకుండా డబ్బులు డ్రా చేసుకొని మొత్తం వెళ్లిపోయారు. వాళ్లందరూ ఇప్పుడు ప్రమోషన్‌లో ఉన్నారు. వాళ్లు ఏఈలు, డిఈలు అయ్యారు. దయచేసి దానిపైన ఒక కమిటీ వేసి గూడూరు నియోజకవర్గంలో గతంలో జరిగిన ఇందిరమ్మ గృహాలపైన ఎంక్వైరీ చేయించమని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు గారూ.

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు (మండపేట)ः అధ్యక్షా, ధన్యవాదాలు. సోదరులు రామచంద్రాపురం శాసనసభ్యులు శ్రీ తోట త్రిమూర్తులుగారు ప్రస్తావించినట్లుగా మా తూర్పు గోదావరి జిల్లాలో, మా మండపేట నియోజకవర్గంలో సైట్లు ఉండి లో-లెవల్‌లో ఎక్కువగా ఉన్నాయి. దానికి అమౌంట్ శాంక్షన్ చేసి హౌసింగ్ సైట్లు కూడా ఇప్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः శ్రీమతి వంతల రాజేశ్వరిగారూ

శ్రీమతి వంతల రాజేశ్వరి (రంపచోడవరం)ः ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గంలో ఎండా కాలంలో పూరి గుడిసెల్లో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. నా నియోజకవర్గంలో చాలా పెండింగ్‌లో ఉన్నాయి. Concerned Minister గారిని వెంటనే ఆ ఫైర్ యాక్సిడెంట్‌కి సంబంధించి పెండింగ్‌లో ఏవైతే ఉన్నాయో హౌసులు శాంక్షన్ చేస్తారని మీ ద్వారా కోరుకుంటున్నాను. అలాగే తహసిల్దారు ద్వారా పొసెషన్ సర్టిఫికేట్స్ ఇప్పించాలని కోరుతున్నాను. ఏవైతే ఈ ఇళ్ల పట్టాలు ఇవ్వకపోవడం వల్ల లేటు అవుతోంది. దీనివల్ల అక్కడ గిరిజనులు కూడా ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఉంది. ఈ రెండు సమస్యలు పరిష్కారం చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ः శ్రీ పీలా గోవింద సత్యనారాయణ గారూ.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ (అనకాపల్లి)ः అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మా అనకాపల్లి నియోజకవర్గంలో "దళిత తేజం- తెలుగుదేశం" ప్రోగ్రామ్‌కి వెళ్లినప్పుడు చాలా ప్రాంతాల్లో గతంలో 1983-1985లో దళితులకు ఇచ్చిన ఇండ్లు మాగ్జిమమ్ క్రాక్ వచ్చి పడిపోయి శిథిలావస్థకి గురి అయ్యాయి. తమద్వారా హౌసింగ్ మంత్రిగారిని విన్నవించుకుంటున్నాను. ఎవరైతే దళితులు గతంలో నిర్మించిన హౌసింగ్ కాలనీలు అన్నీ కూడా మా నియోజకవర్గంలో 475 ఇండ్లు వచ్చాయి. మొత్తం శ్లాబులు అన్ని collapse అయ్యాయి. అవి పునఃనిర్మించుకోవాలంటే హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఆ ఇళ్లని జియోట్యాగింగ్ చేస్తే ఇళ్లు ఉన్నాయని నమోదు అవుతున్నాయి. కాబట్టి ఇళ్లు శాంక్షన్ చేయడానికి అవకాశం లేదని అధికారులందరూ చెబుతున్నారు. తమ ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఏవైతే శ్లాబులు collapse కండీషన్‌లో ఉన్నాయో, cracks ఇచ్చాయో అవన్నీ మొదటి ప్రయారిటీ కింద దళితులకు ఇవ్వాలని, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్య ఉద్దేశంతో "దళిత తేజం-తెలుగు దేశం" ప్రోగ్రాంకి ప్రతీ దళిత వాడలు వెళ్లమని అక్కడ సమస్యలు తెలుసుకోమని చెప్పారు. దాంట్లో మెయిన్ సమస్య హౌసింగ్. తమద్వారా హౌసింగ్ మంత్రి

గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. యుద్ద ప్రాతిపదిక మీద ఏవైతే దళితుల ఇళ్లు collapse condition లో ఉన్నాయో అవన్నీ కూడా టాప్ ప్రయారిటీఇచ్చి అర్బన్ అండ్ రూరల్ రెండు ప్రాంతాల్లో ఉన్నాయి. నా నియోజకవర్గంలో 480 ఇండ్లను గుర్తించడం జరిగింది. తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. వాటిని యుద్ద ప్రాతిపదికపైన మంజూరు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ గన్ని వీరాంజనేయులుగారూ.

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు): అధ్యక్షా, మా నియోజకవర్గంలో ప్రభుత్వం సేకరించిన భూమి సుమారు 100ఎకరాలు ఉంది. ఆ యొక్క భూమిని పట్టాలు ఇచ్చే పరిస్థితుల్లో అక్కడ హౌసులు ఇచ్చినప్పుడు హౌసులు కట్టేవారికి, ప్రతీ ఒక్కరికి కూడా మౌలిక సదుపాయాలు, ఏదైతే రోడ్లు గానీ, అలాగే వాటర్ సదుపాయాలు గానీ లేకపోవడం వల్ల అక్కడ ఇళ్లు కట్టుకునే పరిస్థితి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ సంబంధిత మంత్రులు తప్పనిసరిగా ఏదైతే ఆ స్థలాల్లో మనం ఇళ్లు ఇచ్చినప్పుడు దానికి కావాల్సినటువంటి రోడ్లు గానీ, వాటర్ సప్లై గానీ, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీమతి కిమిడి మృణాళినిగారూ.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, గతంలో ఏదైతే ఫైర్ విక్టిమ్స్‌కి ఇళ్లు కేటాయింపులు జరిగినప్పుడు ఇందిరా ఆవాస యోజనలో ప్రయారిటీ ఇవ్వడం జరిగేది. అయితే 2014వ సంవత్సరం తరువాత ఇప్పటి కేంద్రప్రభుత్వం ప్రైమ్ మినిస్టర్ ఆవాస యోజనాలో ఇళ్లు కాలిపోయినటువంటి వాళ్లకి ప్రయారిటీ అందులో పెట్టలేదు, కేవలం ఎస్సీ ఎస్టీలు సెక్ డేటాలో ఉన్న వాళ్లకి ఇవ్వడం జరిగింది. ఆ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఫైర్ విక్టిమ్స్‌ని PMAY లో ఇన్‌క్లూడ్ చేయమని ఒక లేఖ కూడా రాయడం జరిగింది. అది ఏ దశలో ఉంది? మళ్లీ కేంద్రప్రభుత్వాన్ని ఆ విధంగా ఇల్లు కాలిపోయినటువంటి వాళ్లకి ప్రధానమంత్రి ఆవాస యోజనాలో ఇండ్లు ఇచ్చే విధంగా మంత్రి వర్యులు కృషి చేయవలసిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం): అధ్యక్షా, గౌరవ సభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు అడిగినట్లు కోవూరు నియోజకవర్గంలో సుమారు 5వేల గిరిజన కుటుంబాల వారు సొంత ఇల్లు లేకుండా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల ఇళ్లను మంజూరు చేసినా నిర్మించుకోవడానికి ఇబ్బంది

పడుతున్నారు. పునాదులు వేసుకోవడానికి కూడా ఆర్థిక పరిస్థితి సరిపోవడం లేదు. అందువల్ల ప్రభుత్వమే వేరే ఏర్పాటు చేసి ఇళ్లు నిర్మించి ఇస్తే బాగుంటుందని కోరడం జరిగింది.

ఉ.10.30

అయితే ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలద్వారా పేదవారికి ఇళ్ల నిర్మాణంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే డబ్బు జమ అవుతోంది కాబట్టి ప్రైవేట్ ఏజెన్సీలను ఎంగేజ్ చేసుకొనే అవకాశం లేదు. గతంలో ఇందుకూరుపేట మండలం, కొత్తూరు పంచాయతీ రావూరుడొంకలో, పడుగుపాడు గ్రామాలలో స్వచ్ఛంద సంస్థవారు 49ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి విధానాలను అవలంబించడం లేదు. ఎవరికైనా ఇళ్ల నిర్మాణం అప్పగిస్తే వారు సక్రమంగా నిర్మించకపోతే లేక అర్ధాంతరంగా ఆపివేసినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నది, ప్రజాధనం కూడా దుర్వినియోగం అవుతుంది. కాబట్టి అలాంటి పరిస్థితి ఇపుడు లేదు. గతంలో ఇళ్లు నిర్మించుకొని ఇపుడు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను మనం రెండు రకాలుగా విభజించాం. 1993-94 మధ్యలో నిర్మించుకొన్న ఇళ్లు శిథిలావస్థకు చేరుకుని ఉంటే వారికి కొత్త ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది. 1994 నుంచి 2004 మధ్య కాలంలో నిర్మించుకొన్న ఇళ్లకు ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉంటే ఎన్టీఆర్ అప్‌గ్రేడేషన్ పేరుతో ఒక్కో ఇంటికి రూ.10వేలు ఇవ్వడం జరుగుతున్నది. ఆ విధంగా ఇళ్ల మరమ్మతులకు రూ.10వేలు అందించే అవకాశమున్నది. ఒకసారి ఇల్లు నిర్మిస్తే కనీసం 25 ఏళ్లు అయినా మనుగడలో ఉంటుందని అంచనా. ఆ విధంగా ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు పునాదులు నిర్మించుకొనే పరిస్థితి కూడా ఉండదు కాబట్టి ఇళ్ల నిర్మాణం ఇతర ఏజెన్సీలకు ఇవ్వమని, లేదంటే అదనపు ఆర్థిక సహాయం అందించాలని కూడా సభ్యులు సర్వేశ్వర రావుగారు కోరారు. ఆ విషయం పరిశీలనలో ఉంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే గిరిజనులకు అదనంగా రూ.25వేలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నారు. మా అధికారులతోబాటు, జిల్లా కలెక్టర్లనుంచి గిరిజన ప్రాంతాలలో గిరిజనులు కొండల మీద ఉంటారు కాబట్టి అక్కడకు నిర్మాణ సామాగ్రి తరలించాలంటే చాలా ఎక్కువ ఖర్చు అవుతున్నది. కాబట్టి కనీసం రూ.50వేలు అదనంగా ఇస్తే తప్ప ఇళ్ల నిర్మాణం సాధ్యం కాదని ప్రతిపాదనలు పంపించారు. ఇటీవలనే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌మీద ప్రత్యేక సమావేశం నిర్వహించినపుడు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి వద్ద ప్రస్తావించగా ప్రతిపాదన పంపితే తప్పకుండా పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారికంగా ఆ నిర్ణయం వచ్చిన తరవాత వారికి అదనపు సహాయం అందించేందుకు అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులు సర్వేశ్వరరావుగారు చెప్పినట్లు పంచాయతీలలో కాలనీలు ఏర్పాటుచేయడం మంచి ఆలోచన. మారుమూల కొండప్రాంతాలలో రెండు, మూడు ఇళ్లు నిర్మించుకోవాలంటే అక్కడకు మెటీరియల్ సరఫరాతోబాటు నిపుణులైన పనివారు కూడా అందుబాటులో ఉండరు కాబట్టి పంచాయతీలలో ప్రభుత్వస్థలాలు ఉంటే ఇబ్బంది లేదు కానీ, ప్రభుత్వ

స్థలం లేనిచోట పట్టాలు ఇవ్వవచ్చు. కానీ ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ స్థలాలకు కొంత ఇబ్బంది ఉంది కాబట్టి అది కూడా గిరిజనులకే ఇళ్ల నిర్మాణం కాబట్టి ప్రత్యేకంగా ఈ బడ్జెట్‌లో స్థలాల సేకరణకు రూ.500కోట్లు కేటాయించాం. కాబట్టి స్థలాల కొనుగోలు త్వరలోనే ప్రారంభమవుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవసభ్యులు రామకృష్ణబాబు గారు హుదుద్ తుపానులో దెబ్బ తిన్న ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన గురించి అడిగారు. అందుకు అవసరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటాం. గౌరవసభ్యులు బుచ్చయ్యచౌదరిగారు జంగాలపల్లి కాలనీలో 135 ఇళ్లు ఒకేచోట నిర్మించి ఇవ్వాలనే విషయం ఇంతకు ముందు నాకు కూడా తెలియజేశారు. వారు అడిగినట్లు ఇప్పటికిపుడు నిర్మించి ఇవ్వడం ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం సాధ్యంకాదు కాబట్టి తప్పకుండా పరిశీలన చేస్తాం.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః (మైక్ లేకుండా) అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వమే నిబంధనలు మార్చింది. ఇప్పటికి రెండున్నరేళ్లు అయింది, అక్కడ చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి అర్బన్ హౌసింగ్ కింద చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, పట్టణ గృహనిర్మాణ పరిధిలో ఉంటే తప్పకుండా ప్రయత్నం చేయవచ్చు. అలాగే డేవిడ్ రాజుగారు గిరిజన గూడేలు, చెంచుగూడేలలో నిర్మిస్తున్న ఇళ్లకు యూనిట్ ధర సరిపోవడంలేదని, అటవీ శాఖ నిబంధనలను సడలించాలని కోరారు. అటవీశాఖ నిబంధనలు సడలింపు మన రాష్ట్ర పరిధిలోలేదు, కేంద్ర ప్రభుత్వం చేయాలి. అలాగే రూ.1.50లక్షలు కూడా సరిపోవడం లేదంటున్నారు. నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా గిరిజనులకు యూనిట్ ధర పెరిగితే అది ఇక్కడ కూడా వర్తిస్తుంది. అనంతపురంలో పనిచేస్తున్న ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ చెంచులకోసం ఇళ్ల నిర్మాణం చేసింది. ఆ ఇళ్లు చాలా బాగున్నాయి. అటవీశాఖ నుంచి అనమతి ఇప్పిస్తే వారు ఇళ్లు నిర్మించి ఇస్తామని చెబుతున్నారు. ఆ విషయంలో ప్రతిపాదనలు వస్తే వాటిని జిల్లా కలెక్టర్‌కు పంపించి వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హుదుద్ ఇళ్ల నిర్మాణం విషయంలో అటవీ భూమివల్ల సమస్య వచ్చిందని అపుడు ఇళ్లు ఇవ్వలేకపోయామని, ఇపుడు ఇస్తే ఇళ్ల నిర్మాణం చేయవచ్చునని, పట్టాలు ఇస్తే సరిపోతుందని రమణమూర్తి గారు చెప్పారు. ఆ విషయం కూడా తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

గౌరవసభ్యులు త్రిమూర్తులుగారు మాట్లాడుతూ స్థలాలు చదును చేయడంలేదని చెప్పారు. ఇండ్ల నిర్మాణంలో స్థలాలు చదును చేయడం గురించి ఆయా జిల్లాల కలెక్టర్లు వారివద్దనున్న నిధులతో చేయాలి. ప్రధానంగా గోదావరి జిల్లాలలోనే ఈ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఆ జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఆదేశించారు. మా శాఖలో అందుకు అవసరమైన నిధులు లేకపోవడంతో ఈ సంవత్సరం ప్రత్యేకంగా కేటాయించి మేం కొంత నిధులు ఇచ్చి ఉపాధి హామీ నిధులను కూడా జోడించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శ్రీమతి

రాజేశ్వరిగారు అగ్నిప్రమాదంలో కాలిపోయిన ఇళ్లు మంజూరు కాలేదని చెప్పారు. అలాంటి ప్రమాదాలు జరిగినపుడు మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ 500 ఇళ్లవరకు మంజూరుచేసే అధికారం ఉంది. అత్యంత నిరుపేదలకు, ఇళ్లు కాలిపోయినవారికి ఇళ్లు మంజూరుచేసే అధికారం జిల్లా కలెక్టరుకు ఉంది. కాబట్టి ఆ అవకాశాన్ని వినియోగించుకోమని మీద్వారా వారికి మనవి చేస్తున్నాను. అలాగే పొసిషన్ సర్టిఫికెట్లు ఇప్పించమని కూడా కోరారు. ఆ వివరాలు అందిస్తే తప్పకుండా సంబంధిత కలెక్టర్లకు పంపించి తగు చర్యలు తీసుకుంటాం. సునీల్‌కుమార్ గారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బాధ్యులపై తగిన చర్యలు తీసుకోమని కోరారు. చాలామందిపై చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే చాలా సార్లు చెప్పాను. అక్రమాలు, అన్యాయాలకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గోవింద సత్యనారాయణగారు మాట్లాడుతూ గతంలో దళితులు నిర్మించుకొన్న 475 ఇళ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని, వారికి వెంటనే ఇళ్లు మంజూరు చేయమని కోరారు. 1993–94కు ముందు నిర్మించుకున్న ఇళ్లకు కొత్త ఇళ్లు ఇవ్వవచ్చు. కానీ 1994 నుంచి 2004 మధ్య నిర్మించుకొన్న ఇళ్లకు మరమ్మతులకు ఎన్టీఆర్ అప్‌గ్రేడేషన్ కింద రూ.10వేలు ఇచ్చేందుకు అవకాశం ఉంది.

గౌరవసభ్యులు వీరాంజనేయులుగారు కాలనీలలో మౌలికసదుపాయల కల్పనలో శ్రద్ధ తీసుకోమని కోరారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో నరేగా నిధులుంటాయి కాబట్టి ఆ శాఖ ద్వారా ఆ నిధులను అనుసంధానం చేసి మౌలికసదుపాయాలు కల్పించమని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. కరెంట్, తాగునీరు లాంటి అత్యవసరమైన వాటికి మా శాఖనుంచే నిధులు ఖర్చుచేస్తే బాగుంటుందనే ప్రతిపాదన పెట్టాం. ఆ విధంగా తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవసభ్యులు శ్రీమతి మృణాళినిగారు పిఎంఏవై, ఐఏవై పథకంలో అగ్నిప్రమాద బాధితులకు ఇళ్ల నిర్మాణం గతంలో ఉండేది, ఇపుడు ఆ విధంగా లేదుకాబట్టి దానిని కూడా చేర్పించాలని కోరారు. కలెక్టర్స్ దగ్గర ఉన్న 500 ఇళ్లలో అలాంటివారికి కేటాయించే అవకాశం ఉంది కాబట్టి తప్పకుండా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అగ్నిప్రమాద బాధితులను కూడా అందులో చేర్చే విధంగా చూసి వారికి కూడా ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపడతామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

10.40 AM

MR.SPEAKER: Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. "A copy of the Report of the Comptroller and Auditor General of India on Public Sector Undertakings of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2017 as required under Article 151(2) of the Constitution of India."

2. "A copy of the Report of the Comptroller and Auditor General of India on General and Social Sector of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2017, as required under Article 151(2) of the Constitution of India."
3. "A copy in each of the Report of the Comptroller and Auditor General of India on Finance and Appropriation Accounts of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2017, as required under Article 151(2) of the Constitution of India "
4. "A copy of the Report of the Comptroller and Auditor General of India on Local Bodies of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2017, as required under Article 151(2) of the Constitution of India.''
5. "A copy of the Report of the Comptroller and Auditor General of India on Revenue Sector of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2017, as required under Article 151(2) of the Constitution of India.''
6. "A copy of the Report of the Comptroller and Auditor General of India on State Finances of Government of Andhra Pradesh, for the year ended 31st March, 2017, as required under Article 151(2) of the Constitution of India. "
7. "A copy of the Consolidated State Audit and Review Report on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations, Municipal Councils & Nagara Panchayats, Agricultural Market committees and Zilla Grandhalaya Samsthas for the year, 2012-13, as required under Section 11(1)(2) of the Andhra Pradesh State Audit Act, 1989."
8. "A copy of the Annual Report of the Andhra Pradesh State Food Commission for the year, 2017-18, as required under Section 16(6)(f) of National Food Security Act, 2013.''

MR.SPEAKER: Now, under Rule 344 of the Business Rules, to raise the matter regarding Skill Development Programme in the State. Uppuleti Kalpana Garu.

U/R 344

"రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గురించి" శ్రీమతి యు. కల్పన మరియు ఇతర శాసన సభ్యులు 344 నియమం క్రింద ఇచ్చిన నెం. 83 నోటీసుకు సమాధానం:

శ్రీ కొల్లు రవీంద్ర:-

1. ఎపిఎస్ఎస్డిసి ఇప్పటివరకు 8.09 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది :

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014, అక్టోబర్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి కార్పోరేషన్ నైపుణ్య అభివృద్ధిలో పెద్ద ఎత్తున శిక్షణ ఇస్తున్నది. ప్రారంభించినప్పటి నుండి రూ. 627.49 కోట్ల వ్యయంతో కంపెనీ ఇప్పటి వరకు దాదాపు 8.09 లక్షల మందికి శిక్షణ ఇస్తుంది.

2. విద్యా సంబంధ విభాగము :

- విద్యా సంబంధ విభాగం క్రింద ఇప్పటివరకు దాదాపు 6.66 లక్షల మందికి శిక్షణ ఇవ్వడమైంది. ఇందులో 1.35 లక్షల మంది సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ మరియు ఆదర్శ పాఠశాలల విద్యార్థులు, 2.13 లక్షల మంది ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, 3.32 లక్షల మంది డిగ్రీ కళాశాలల మరియు ఇతర కళాశాలల విద్యార్థులు ఉన్నారు.
- విద్యా సంబంధ విభాగం క్రింద ఉద్యోగ కల్పనా దామాషా, ఇంజినీరింగ్ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులలో దాదాపు 37శాతంగా, డిగ్రీ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులలో 10శాతంగా ఉన్నది.
- ప్రస్తుతం ఎ.పి.ఎస్.ఎస్.డి.సి 391 డిగ్రీ కళాశాలలు, 274 ఇంజినీరింగ్ కళాశాలలు, 180 సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాలలు మరియు 136 గిరిజన సంక్షేమ పాఠశాలలతో, ఇంగ్లీషు / సాఫ్ట్‌స్కిల్స్ మరియు ఐటి / టెక్నికల్ కోర్సుల శిక్షణ ఇస్తున్నది.

- గూగుల్, అమెజాన్, ఉడాసిటీ, కోర్సు ఏరా, ధస్కాల్ట్, హెచ్ పి, మొదలైనటువంటి ప్రపంచస్థాయి కంపెనీలలో ఇన్ ఫర్ మేషన్ టెక్నాలజీలో లభించే ఉపాధి కల్పనను మెరుగుపరచడం కోసం, సర్టిఫికేషన్ కోర్సులపై దృష్టి సారించి రానున్న రోజులలో ఈ కార్యక్రమాలను పెంచాలని ప్రణాళిక చేయడమయింది. ఇంజినీరింగ్ కళాశాలలో 2019 నాటికి 50,000 మంది విద్యార్థులకు ఈ కోర్సులను బోదించాలని లక్ష్యంగా చేసుకోవడమయింది.
- స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం అందించే యూనివర్సిటీ ఇన్నోవేషన్ఫెలో కార్యక్రమాల క్రింద 7 దేశాల నుండి ఎంపికయిన 622 మందిలో, ఆంధ్రప్రదేశ్ నుండి 129 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.

3. నాన్ అకాడమిక్ స్ట్రీమ్ :

- నాన్ – అకాడమిక్ స్ట్రీమ్ క్రింద , ఉద్యోగామేళాలు నైపుణ్యాలను పెంచడంతో సహా ఇప్పటివరకు 1.29 లక్షల మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడమయింది. ఉద్యోగ కల్పన నిష్పత్తి దాదాపు 76 శాతంగా ఉన్నది. డిడియుజికెవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన)లో 142 కేంద్రాలలో 35,105 మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడమయింది. 22 యువజన శిక్షణ కేంద్రాలలో (వైటిసిలు) 13,166 మంది గిరిజన యువతకు శిక్షణ ఇవ్వడమయింది.

4. నిరుద్యోగ యువతకు అందిస్తున్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం :

- సీవింగ్ మిషన్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు, ఆటో మెకానిక్, లిఫ్టెల్ అసోసియేట్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్, బ్యూటీషియన్స్, అకౌంట్స్ టాలీ, ఫార్మా అసిస్టెంట్ మొదలైనటువంటి పలు రంగాలలో రాష్ట్ర వ్యాపితంగా అనేక కార్యక్రమాలను

కల్పించడం జరుగుతున్నది. ఆసక్తి గల అభ్యర్థులు ఎపిఎస్ఎస్డిసి హెల్ప్‌లైన్ నెం: 18004252422 ను సంప్రదించవచ్చును.

5. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 6 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యం :

- 2017-18 ఆర్థిక సంవత్సరంలో అకాడమిక్ స్ట్రీమ్‌లో 4.7 లక్షల మంది, నాన్ – అకాడమిక్ స్ట్రీమ్‌లో 1.3 లక్షల మంది మొత్తం 6 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా చేసుకోవడమయింది. 2017, ఏప్రిల్ – 2018 మార్చి కాలంలో ఇప్పటికి మొత్తం 5.9 లక్షల మందికి శిక్షణ ఇవ్వడమయింది.

6. సీమెన్స్ ప్రాజెక్టు :

- రాష్ట్రవ్యాపితంగా గుర్తించిన 40 ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలలో 6 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సిఒఇ) మరియు 34 సాంకేతిక నైపుణ్య అభివృద్ధి సంస్థ (టిఎస్‌డిఐ)లను ఏర్పాటుచేయడం. ద్వారా ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అండ్ సీమెన్స్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించడమయింది.
- విద్యార్థులు తమ యొక్క ఉపాధి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మరియు పారిశ్రామిక సంబంధమైన సాంకేతిక నైపుణ్య సిబ్బందిని సృష్టించడానికి శిక్షణ ఇవ్వడం ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఉన్నది.
- సంవత్సరానికి 1,00,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చే సామర్థ్యమున్నది. ఇప్పటి వరకు 33,866 మంది విద్యార్థులు శిక్షణను వినియోగించుకున్నారు.
- ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ. 3300 కోట్లుగా ఉన్నది. అందులో 90 శాతం వ్యయాన్ని సీమెన్స్ 10 శాతాన్ని ఎపిఎస్ఎస్డిసి భరిస్తుంది.

7. సిఎస్ఆర్ కార్యక్రమాలు (3000 మందికి శిక్షణ సామర్థ్యం) :

- కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా సంవత్సరానికి 7 కోట్ల అంచనా వ్యయంతో సంవత్సరానికి 3000మందికి శిక్షణ ఇచ్చే సామర్థ్యంతో విశాఖపట్టణంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్.పి.సి.ఎల్) మరియు కాకినాడలోని గ్యాస్ అధారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్)లు ఆయిల్, గ్యాస్ రంగాలలో నైపుణ్య అభివృద్ధి కోర్సులను బోధిస్తున్నాయి.

8. ఉద్యోగ మేళాలు – కంపెనీలు & నిరుద్యోగ యువతను అనుసంధానం చేయడం :

- 59,219 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలను కల్పించడానికి 339 జాబ్ మేళాలు, జాబ్ డ్రైవ్‌లు & మహా జాబ్ మేళాలను నిర్వహించడమయినది.
- 2017-18 ఆర్థిక సంవత్సరంలో 43,268 మంది అభ్యర్థులకు ఉపాధిని కల్పించడానికి 264 జాబ్ మేళాలు, జాబ్ డ్రైవ్‌లు & మహా జాబ్ మేళాలను నిర్వహించడమయినది.
- దీనిని మరింతగా పెంచి, రానున్న రోజులలో ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయడమవుతుంది.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, విద్యార్థులు, నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం నైపుణ్య శిక్షణ, ఉద్యోగ ప్రయత్నాలను సులభతరం చేసే కార్యక్రమాలను పెద్ద స్థాయిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నది. ముఖ్యంగా గ్రామాల్లో, విద్యార్థుల్లో, యువతలో భావ ప్రకటన లేకపోవడం, అదేవిధంగా ఉద్యోగాలను తెచ్చుకోవడం కోసం నైపుణ్యం కూడా తక్కువగా ఉండటం వలన ఈ సమస్యలన్నీ ఎదురవుతున్నాయి. ఉద్యోగం సంపాదించడమనేది కష్టతరమవుతోంది.

అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువతరానికి పెద్దపీట వేస్తూ వీరందరికీ ఉద్యోగాలను తెప్పించడం కోసం, నిరుద్యోగాన్ని తగ్గించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. దానిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ APSSDC ని స్థాపించి దానిద్వారా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తుంది. APSSDC ద్వారా, DRDA మరియు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ కౌసల్య యోజన ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలను నడిపిస్తున్నారు. వీరు ముఖ్యంగా జిల్లాల్లో ఉన్న

అన్ని నియోజకవర్గాల్లో అనేక మెగా ఉద్యోగమేళాలు నిర్వహించి ఆ ఉద్యోగమేళాల ద్వారా విద్యార్థులకు చదువులై పోయిన తరువాత వాళ్లు ఉద్యోగ ప్రయత్నాలు చేయడం, ఆ ప్రయత్నాల్లో ఉద్యోగాలు రాకపోయేసరికి వాళ్లు నిస్తేజంగా, నిర్లిప్తతగా తయారవుతున్నారు. అలాంటి వారికి ఎక్కడెక్కడ ఏ పరిశ్రమల్లో, ఏ కర్మాగారాల్లో ఎలాంటి పోస్టులున్నాయి, ఏ చదువులు చదివిన వారికి ఏ ఉద్యోగానికి అర్హత ఉంది అనేది APSSDC, DRDA మరియు దీన్ దయాళ్ ఉపాధ్యాయ కౌసల్య యోజన సంస్థల ద్వారా వారే వివరాలు సేకరించి 8వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ., అగ్రికల్చర్‌లో డిగ్రీలు చేసిన విద్యార్థులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం మెగా జాబ్‌మేళాలు నిర్వహించి వాళ్లందరికీ శిక్షణతో కూడిన ఉద్యోగాలు, కొంత స్కిల్స్ ఉన్న వాళ్లకు శిక్షణ లేకుండానే నేరుగా ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. అయితే ఆ ఉద్యోగాలకు తక్కువ జీతమేమీ ఇవ్వడం లేదు. 8వ తరగతి చదివిన విద్యార్థులు ఉద్యోగాలు తెచ్చుకోవడమంటే అది వాళ్లకు ఊహించని పరిణామం. అలాంటి వారికి కూడా ఈరోజు సెక్యూరిటీ గార్డులు గానీ, మెకానిక్‌లు గానీ అనేక చిన్న చిన్న ఉద్యోగాలు కూడా వస్తున్నాయి. వాళ్లకు రూ.8000 నుంచి రూ.20,000 వరకు జీతాలిస్తున్నారు. ఇలాంటి ప్రయత్నాల్లో భాగంగానే ప్రతీ నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లను కట్టాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు కూడా స్థాపించడం జరిగింది. ఈ స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ల ద్వారా, అంతేకాకుండా నైపుణ్య శిక్షణను ఇవ్వడానికి, శిక్షణ ఇచ్చిన తరువాత కూడా వాళ్లకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం ఈ సెంటర్లను నిర్మించడమే కాకుండా ఇప్పుడు ప్రస్తుతం గురుకుల పాఠశాలల్లో, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, డిగ్రీ కాలేజీల్లో, ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా నాన్ అకడమిక్, అకడమిక్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. ఈ శిక్షణ ద్వారా వాళ్లు అనేకమైన స్కిల్స్ నేర్చుకుని, తరువాత సంబంధిత ఉద్యోగాల్లో వాళ్లు జాయిన్ అవడం జరుగుతుంది. అయితే ప్రతీ మండలంలో ఇలాంటి స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు పెడితే బాగుంటుందని మేము అభిప్రాయపడుతున్నాం. అయితే చాలా మంది వచ్చి అక్కడ స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులను కన్సల్ట్ చేస్తున్నారు. కానీ వాళ్లు బిల్డింగు సరియైనది లేదు, మాకు అకామిడేషన్ లేక మేము పెట్టలేకపోతున్నామని అంటున్నారు. అయితే అనేక స్కూలు బిల్డింగులు ఖాళీ అయ్యాయి. అదే విధంగా సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు గానీ, గిరిజన సంక్షేమ హాస్టళ్లు గానీ ఇవన్నీ ఖాళీ అయిన బిల్డింగులు చాలా ఉన్నాయి. అలాంటి వాటిల్లో ఈ స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు వెంటనే మొదలు పెట్టి వాళ్లకు శిక్షణ ఇప్పిస్తే బాగుంటుందని నేను తెలియచేస్తున్నాను. 2018-19 సంవత్సరానికి గాను ఒక మిలియన్ లబ్ధిదారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విస్తరింపచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉండటం కూడా చాలా సంతోషం. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో కలిపిన నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దీనిలో భాగంగా జర్మన్ కంపెనీ అయిన ప్రధాన్ సిమెంట్స్ భాగస్వామ్యంతో లక్ష మంది విద్యార్థులకు సంబంధిత కోర్సుల్లో శిక్షణ ఇచ్చి 34 సాంకేతిక నైపుణ్య సంస్థలు, 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం

బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయించి ఈ కార్యక్రమాలు చేయడం ద్వారా నిరుద్యోగ యువత, విద్యార్థుల మీద ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో నిరూపించుకున్నది.

10.50 AM

అయితే పెడదారి పడుతున్న ఈ యువతను, భారతదేశానికి పెద్ద సంపదగా ఉన్న యువతను, వాళ్లను క్రమ పద్ధతిలో నియంత్రిస్తూ నిర్మాణాత్మక కార్యాకలాపాల్లో భాగస్వాములను చేసి వారి సాధికారతకు, పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగడం చాలా సంతోషం. అయితే ఎన్నికలకు ముందు ఏదైతే "జాబ్ కావాలంటే బాబు రావాలన్న" ఎన్నికల నినాదం ఉందో ఈ ప్రయత్నాలన్నింటి వల్ల అది అక్షర సత్యం అవుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇప్పటివరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా దాదాపు 45 వేల ఉద్యోగాలను కల్పించాలనేది ప్రభుత్వ నిర్ణయం. అందులో భాగంగా 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని చెబుతున్నారు. అయితే ముఖ్యంగా ఉద్యోగ మేళాలను ఏర్పాటు చేసి ఉద్యోగాలను ఇచ్చిన తర్వాత వాళ్లు చాలా మంది డ్రాప్ అవుతున్నారు. అపాయింట్‌మెంట్ ఆర్డర్స్‌ని తీసుకున్న తర్వాత కొంత మంది వెళ్లి జాయిన్ కావడం లేదు. మేము ఏమి అనుకుంటున్నామంటే దీని మీద అవగాహన లేక వాళ్లు వెళ్లి ఉద్యోగాల్లో జాయిన్ కావడంలేదేమోనని భావిస్తున్నాము. అయితే దీనిమీద అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఆ ఉద్యోగాలకు వీళ్లు వెళ్లినప్పుడు వాళ్లకు అకామిడేషన్, ఫుడ్ ఇస్తున్నారు. ట్రైనింగ్ పీరియడ్‌లో ఫ్రీ అకామిడేషన్, ఫుడ్ ఇచ్చి ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత మళ్లీ అక్కడే వాళ్లను వివిధ కంపెనీల ద్వారా అకామిడేట్ చేస్తున్నారు. అయితే ఎంపికైన వాళ్లు దూర ప్రాంతాలనో, సిటీలో ఉండాలనో భయపడి వెళ్లడం లేదు. అయితే ముఖ్యమంత్రి గారిని, సంబంధిత శాఖామంత్రి గారిని కోరేదేమంటే, ఈ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత ఫాలోఅప్ చేసే పరిస్థితి ఉండాలని కోరుతున్నాము. ఫాలోఅప్ చేసి, ఎవరైతే నియామక పత్రాలను పొంది ఉన్నారో వాళ్లందరూ అక్కడకు వెళ్లి శిక్షణ తీసుకుని ఉద్యోగాల్లో చేరే విధంగా అవకాశం కల్పించాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఏవైతే కార్యక్రమాలను ప్రభుత్వం పెద్దఎత్తున చేపడుతుందో, ఆయా కార్యక్రమాలు విజయవంతమై బాగా సక్సెస్ కావాలంటే అక్కడ ఉన్న మన సాధికార మిత్రులను, ఎందుకంటే ఈ మధ్యనే ప్రతి 35 కుటుంబాలకు ఒకళ్ల చొప్పున సాధికార మిత్రులను నియమించడం జరిగింది. వాళ్లను ఇన్వాల్వ్ చేస్తూ ఆయా కుటుంబాల్లో నిరుద్యోగులు ఎవరున్నారు? లేకపోతే ఆల్‌రెడీ ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాలు వచ్చిన తర్వాత వెళ్లకుండా ఎవరున్నారు? అలాంటి వివరాలన్నీ

సేకరించి వాళ్లను ప్రోత్సహించి ఉద్యోగాల్లో చేరే విధంగా ప్రయత్నాలను చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాము.

ఈ రాష్ట్రంలో ఇంత పెద్దఎత్తున యువతరానికి పెద్దపీట వేస్తూ యువత కోసం యూత్ కోటా క్రింద యువజన విధానాన్ని ఒకటి రూపొందించి రూ.1300 కోట్లను బడ్జెట్‌లో కేటాయించి, యువతను ప్రగతి పథం వైపు, అభివృద్ధి పథం వైపు మళ్లించే విధంగా ఈ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, దీని వల్ల చాలా మంచి యువత ప్రోత్సాహం పొందుతుందని తెలియజేస్తూ ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పెద్దఎత్తున సపోర్టు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అన్ని రంగాలు ఏ విధంగానైతే చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ముందుకు పయనిస్తున్నాయో అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ అనేది, అంటే ఉద్యోగ కల్పన విషయంలో ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాలు అనేది చాలా సమర్థవంతంగా తీసుకున్నారు. దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఈరోజు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్పొరేషన్‌లో అన్ని రకాల నైపుణ్యాలకు శిక్షణను ఇవ్వడం కోసం ఒక యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు ధన్యవాదాలు. ఈ నైపుణ్య శిక్షణ గానీ, తద్వారా వచ్చే ఉద్యోగాలను గానీ చూసినట్లయితే, ఇవి ప్రభుత్వం రంగ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాలు కూడా వస్తాయి. ప్రభుత్వ రంగంలో చూసుకుంటే, ఏదైతే ఎన్నికలకు ముందు 'బాబు వస్తేనే జాబ్ వస్తుందనే' నినాదం ఇవ్వడం జరిగిందో, దానిని తుచ తప్పకుండా ఇవాళ ప్రభుత్వం అమలు చేయడం జరిగింది. ఎందుకంటే ఒకప్రక్క రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ, నిధులు లేనప్పటికీ వివిధ ఖాళీలను భర్తీ చేయాలని చూస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటులో చూస్తే ఒక మండలంలో 20 గ్రామాలు ఉంటే అయిదు గ్రామాలలో మాత్రమే విలేజీ సెక్రెటరీలు ఉన్నారు. దీనికి కారణమేమంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సరిపడినన్ని ఉద్యోగాల నియామకాలను వాళ్లు చేయలేదు. చేయకుండా రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం అలా వదిలేసింది కాబట్టి ఈరోజు రాష్ట్రంలో ఏ డిపార్ట్‌మెంటులో చూసినా ఉద్యోగుల కొరత ఉంది. అదే గనుక గతంలో పని చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిపడినంత మంది ఉద్యోగులను నియమించి ఉంటే, ఈ మూడేళ్లలో ఇంత స్థాయిలో గవర్నమెంటు ఆఫీసుల్లో కొరత ఉండేది కాదు. అలాంటప్పుడు ఈ ప్రభుత్వం ఈ మూడున్నర సంవత్సరాల్లో సుమారు 30 వేలు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది. అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు వారి ఇమేజ్‌ని వారి పరిపాలనా దక్షతను, వారి అనుభవాన్ని తీసుకుని విశాఖపట్నంలో సదస్సులను ఏర్పాటు చేసి, విదేశీ

పెట్టుబడులను ఆకర్షించడంతోబాటు ఒప్పందాలు జరిగి సుమారు రెండున్నర లక్షల మంది ఉద్యోగులను అప్పుడే తీసుకోవడం కూడా జరిగింది. వాళ్లందరూ ఈరోజు ఉద్యోగాలను చేస్తున్నారు. అంటే ఇవొక రెండున్నర లక్షల ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు 30 వేలు, ఆ విధంగా మొత్తం సుమారు మూడు లక్షల ఉద్యోగాలను ఈ మూడున్నర సంవత్సరాల్లో కల్పించిన ఇటువంటి వెనుకబడిన రాష్ట్రం భారతదేశంలో ఏదైనా ఉందంటే అదొక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అలాగే ఐటీ పరిశ్రమ. ఈ తెలుగు రాష్ట్రాల్లో ఎప్పుడు డెవలప్ అయినా దానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే కారణం. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోజు 1995 ఆ ప్రాంతంలో హైదరాబాద్‌లో కేవలం 5 వేల కోట్లు మాత్రమే ఐటీ ఎగుమతులు జరిగాయి. అలాంటిది ఇవాళ లక్షల కోట్ల ఐటీ ఎగుమతి ఈ రెండు రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే దానికి కారణం చంద్రబాబు నాయుడు గారు. అలాగే ఐటీ కొరకు సైబరాబాద్ అనే ఒక కొత్త పట్టణాన్ని నిర్మించిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది, తెలుగుదేశం పార్టీది. అలాంటిది ఈరోజు ఈ కొత్త రాష్ట్రంలో ఐటీ ఏర్పాటుచేయడానికి అవసరమైన నగరాలు లేకపోయినా, విమానయాన సదుపాయాలు లేకపోయినా ఈరోజు యువ నాయకులు శ్రీ నారా లోకేశ్ బాబు గారు పంచాయతీరాజ్ శాఖామంత్రి గారి ఆధ్వర్యంలో ఐటీని ఇవాళ చాలా వేగంగా అభివృద్ధి చేయడానికి నిర్ణయాలు జరగుతున్నాయి. దాంట్లో భాగంగానే ఐటీ ఉద్యోగులకు అవసరమైన శిక్షణను ఇవ్వడం కోసం ఐటీ ఇంకుబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఏదైతే అమెరికాలోని టెక్సాస్ యూనివర్శిటీతో ఈ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నదో దాని వల్ల భవిష్యత్తులో ఐటీ రంగంలో మరిన్ని ఉద్యోగాలకు ఈ రాష్ట్రం మరింత ముందుకెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఏదైతే టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ వాళ్లతో కూడా కలిపి ఇవాళ డిగ్రీ స్థాయిలో బిఏ, బికామ్, బిఎస్సీ కోర్సులను చదువుతున్న విద్యార్థులకే కాకుండా ఇంజనీరింగ్ కోర్సులను చదువుతున్న వాళ్లకు కూడా ఇవాళ స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణను ఇవ్వడం కోసం ఈ భారతదేశంలోనే పేరున్న గొప్ప ప్రైవేటు ఆర్గనైజేషన్ సెక్టర్‌గా ఉన్న టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌ని అనుసంధానం చేయడం జరిగింది. ఇంకా డిగ్రీ కళాశాలలను చూసుకుంటే జవహర్ నాలెడ్జ్ సెంటర్లు ఉన్నాయి. అలాగే ఇంగ్లీష్ భాష అనేది ఈరోజు ప్రపంచ భాషగా ఉంది. ఏ ప్రాంతానికి వెళ్లినా ఇంగ్లీషు భాష చాలా అవసరం. ఇవాళ ఇంజనీరింగ్ చేసిన వాళ్లకు, డిగ్రీ చదివిన వాళ్లకు ఇంగ్లీష్‌లో ప్రావీణ్యం తక్కువగా ఉంటుంది. అంటే డ్రాఫ్టింగ్‌లో గానీ, స్పోకెన్ ఇంగ్లీషు పరంగా గానీ మన తెలుగు

వారికి ప్రావీణ్యం తక్కువ ఉంది. ఆ భాష పైన పట్టు సాధించే విధంగా ఇంగ్లీష్ ల్యాబ్స్‌ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు చాలా గొప్పగా ఉన్నాయి. దీనిని మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలనేది మా కోరిక. ఈరోజుకు కూడా మన వాళ్లు ఇంగ్లీష్ మాట్లాడటానికి భయపడటం, రాయడం రాకపోవడమనే సందర్భాలను మనం చూస్తున్నాం. ఆ భయాన్ని పోగొట్టడంతోబాటు ఈ కార్యక్రమాన్ని డివిజన్ స్థాయికి తీసుకుపోయే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఈ రోజు జాబ్ డైలాగ్ అనే వ్యవస్థను కొత్తగా తెచ్చారు. అంటే మొబైల్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఇది చేస్తారు. టిఎంఐ అనే సంస్థతో టైఅప్ అయ్యారు.

11.00 AM

అలాగే, కార్మికులకు కూడా రక రకాల స్కిల్స్ డెవలప్‌మెంట్ నందు శిక్షణనిచ్చినట్లైతే పైకి ఎదగగల్గుతారు. కాబట్టి ఆ విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరముంది. T.M.I. (Transformation Managed with Inspiration) అనే సంస్థ నిర్వహిస్తోంది. T.M.I. Based Recruitment ద్వారా శిక్షణనిస్తారు. అది మరింత విస్తృతం కావాల్సిన అవసరముంది. ఎందుకంటే అలాంటివి మన రాష్ట్రానికి చాలా అవసరం. అలాగే, ''ఉద్యోగ రథం'' అనే కార్యక్రమం ద్వారా ఈరోజున కేశినేని ట్రావెల్స్‌తో కలిసి గానీ లేదా A.P.S.S.D.C. సంస్థతో కలిసి ''ఉద్యోగ రథం'' అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు. దాన్ని కూడా మరింత బలోపేతం చేస్తే యువతకు ప్రయోజనకరంగా ఉంటుంది.

అధ్యక్షా, ఈరోజున మీద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి రెండు, మూడు సూచనలు చేయదలిచాను. ఇప్పటికే రాష్ట్రంలో రెవెన్యూ డివిజన్‌వారీగా ఒక వ్యవస్థ ఉంది. అంటే, స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి గానీ, ప్రత్యేకంగా కోచింగ్ ఇచ్చే సెంటర్స్ గానీ, ఇంగ్లీషు ల్యాబ్‌లు వంటివన్నీ ఏవైతే ఉన్నాయో, ఏవైతే ఈ రాష్ట్రంలో రెవెన్యూ డివిజన్లు ఉన్నాయో, ఆయా రెవెన్యూ డివిజన్స్ కేంద్రంగా ఆ విధమైన ఒక వ్యవస్థను ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఎందువల్లనంటే, ఇప్పటికే మూడు చోట్ల డా.బి.ఆర్.అంబేడ్కర్ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. వాటితో పాటు హాస్టల్ వసతి కూడా ఏర్పాటు కల్పిస్తే బాగుంటుంది. రెవెన్యూ డివిజన్ అంటే, కనీసం మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి ఒక రెవెన్యూ డివిజన్ అనేది ఉంటుంది కనుక ఇది చాలా ఉపయోగం. కాబట్టి దీన్ని డివిజన్ స్థాయికి తీసుకువెళ్లాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకొక ముఖ్య విషయం. కార్మికులు. కార్మికులంటే చాలా ఇంపార్టెంట్. ఒక వ్యక్తి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇంజనీరింగ్ విద్యకు పోలేక ఐ.టి.ఐ. విద్యను చదువుతారు. ఆ

విధంగా ఐ.టి.ఐ. చదివిన వ్యక్తి ఒక చిన్న ఉద్యోగంలో చేరిన తరువాత అతను ఐ.టి.ఐ. నుంచి డిప్లొమో గానీ, ఇంజనీరింగ్ గానీ చేసుకోవడానికి వీలు ఉండాలి. ఆ విధంగా డిప్లొమో చేసుకోవడానికి ఇప్పుడున్న పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. కాబట్టి, దాన్ని సవరీకరణ చేసి ఎవరైతే ఐ.టి.ఐ. చదివి ఉద్యోగం చేస్తోన్న వ్యక్తి డిప్లొమో చేయాలనుకుంటున్నారో, ముఖ్యంగా వర్క్ చేసుకుంటున్న వాళ్లందరికీ ఇప్పుడున్న రూల్స్‌ను మార్చి మరింత సులభతరం చేసి డిప్లొమో గానీ, ఆ తరువాత ఇంజనీరింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లైతే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, కార్మికులకు కూడా రకరకాల స్కిల్స్ డెవలప్‌మెంట్ నందు శిక్షణనిచ్చినట్లైతే పైకి ఎదగగల్గుతారు. కాబట్టి అన్ని విధాలుగా యువతకు సహాయ సహకారాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తోన్న గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు ఈ ప్రభుత్వానికి మీద్వారా ఈ జాబ్స్ కల్పించే విషయంలో మేం చెప్పిన సూచనలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా మరింత మందికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని భావిస్తున్నాను. అవకాశం కల్పించిన మీకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: సౌమ్య గారూ.....

శ్రీమతి తంగిరాల సౌమ్య (నందిగామ): ధన్యవాదాలు అధ్యక్షా, భారత దేశంలో ఎక్కువ మంది యువత స్ఫూర్తి పొందేది స్వామి వివేకానందుడు గారిని చూసి. మరి స్వామి వివేకానందుడు గారు అన్న మాటలను ఒకసారి గుర్తు చేసుకుందాం. 'పంద మంది ఉక్కు నరాలు, అదే విధంగా ఇనుప శరీరాలు గల యువకులను నాకివ్వండి, నేను ఈ దేశ చరిత్రనే మారుస్తాను'' అని ఆ రోజున స్వామి వివేకానందుడు గారు అన్నారు. ప్రపంచంలో ఏదేశమైనా సరే, ఆ దేశ భవిష్యత్తు అనేది ఆ దేశ యువత మీదే ఆధారపడి ఉంటుంది. మన దేశ భవిష్యత్తు మంచిగా ఉండాలంటే, మంచి యువతను మనం దేశానికి అందించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, అదే విధంగా మన రాష్ట్రం విషయంలో చూస్తే, ఎక్కువగా యువత ఉన్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం. అలాంటి మన రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు, హైదరాబాద్ రాజధానిగా ఉన్నప్పుడు, హైదరాబాద్ నగరానికి ప్రపంచంలోనే ఒక మంచి గుర్తింపు తెచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కింది. మొట్ట మొదటి సారిగా హైదరాబాద్ నగరంలో ఆనాడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఐ.టి. హబ్‌ను ఏర్పాటుచేసి, ఎన్నో M.N.C. (Multi Nation Companies) లను అక్కడకు తెప్పించి, మరీ ముఖ్యంగా మైక్రోసాఫ్ట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెప్పించిన ఘనత మన చంద్రబాబు

నాయుడు గారికి దక్కింది. 25 సంవత్సరాల వెనక్కు మనం వెళ్లితే ఒక విషయం తెలుస్తుంది. ఆనాడు అమెరికా దేశానికి వెళ్లడమంటే మనం అంతరిక్షంలో వెళ్లినట్టుగా గొప్పగా చెప్పుకునే వాళ్లం. కానీ, ఈరోజున ప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతో మంది తెలుగువాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడటం జరిగింది. ప్రస్తుతం అమెరికా దేశానికి వెళ్లడమంటే, కేవలం ఒక ప్రక్క ఊరికి వెళ్తున్నామనే ఒక సాధారణ విషయంగా చెప్పుకునే స్థాయికి మనం వచ్చామంటే, అది కేవలం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పెట్టిన బిక్షే.

అధ్యక్షా, ఈరోజున దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరుగుతోంది. అమెరికా దేశంలో స్థిరపడిన అమెరికన్స్ కంటే కూడా ఎక్కువగా తలసరి ఆదాయం సంపాదిస్తున్నారంటే, అది చంద్రబాబునాయుడుగారి యొక్క ముందుచూపు వల్లే. అదేవిధంగా ఎప్పుడైతే మన రాష్ట్రం అనివార్య కారణాల వల్ల వేరుపడిందో మన రాష్ట్రంలోని యువత తల్లిదండ్రులంతా ఎంతో ఆవేదన చెందారు. రాష్ట్ర విభజన జరిగింది, మన పిల్లల భవిష్యత్తు ఏమిటి? రాజధాని నగరం వేరే రాష్ట్రానికి వెళ్లిపోయింది. పరిశ్రమలు లేవు. ఐ.టి. కంపెనీలు లేవు, ఎలా మా పిల్లల భవిష్యత్తు అనే ఆందోళనలో తల్లిదండ్రులుండటమనేది జరగడంతో పాటు మళ్లీ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వస్తేనే ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని భావించి మళ్లీ చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి గారి స్థానంలో ప్రజలు కూర్చోబెట్టారు. ఆనాటి నుంచి వారు రాష్ట్ర భవిష్యత్తును తన భుజస్కందాలపైన వేసుకుని, దేశ విదేశాలు తిరుగుతూ ఈరోజున విదేశాల్లోని పారిశ్రామిక వేత్తల నుంచి, కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షించడం జరుగుతోంది. అందులో భాగంగా ఎన్నో నూతనమైన కంపెనీలను మన రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది. ముఖ్యంగా చెప్పుకుంటే గూగుల్ కంపెనీ ప్రధాన కార్యాలయం విదేశమైన శాన్‌ఫ్రాన్సిస్‌కోలోనే ఉంది. ఆ కంపెనీ బ్రాంచ్ మన రాష్ట్రంలోని విశాఖపట్టణంలో ఏర్పాటైందంటే, అది కేవలం మన ఐ.టి. శాఖామాత్యులు శ్రీ నారా లోకేశ్ బాబు గారు చేసిన ప్రయత్నం వల్లనేనని చెప్పక తప్పదు. అదే విధంగా మిగతా నాలుగు పట్టణాలైన తిరుపతి, అనంతపురం, వైజాగ్ అదే విధంగా అమరావతి నగరాలను సైబరాబాద్‌లుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో వేల కోట్ల పెట్టుబడులను, ఆయా నగరాలను ఆకర్షించాలనే ఏకైక ఉద్దేశంతో ప్రతి సంవత్సరం వైజాగ్ నందు పారిశ్రామిక సదస్సులను ఏర్పాటుచేస్తున్నారు. అదే విధంగా యువతకు కేవలం ఉద్యోగాలు కల్పించడమే కాకుండా యువతకు మంచి స్కిల్స్‌ను అందించాలనే లక్ష్యంతో ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల్లో ఉన్న యువతకు కూడా ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా

నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ గానీ, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ గానీ ఏర్పాటుచేసి యువతను ప్రోత్సహిస్తున్నారు. అదే విధంగా యువజన సంఘాలను ఏర్పాటుచేసి, ఎలాగైతే మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఒక ఏకైక లక్ష్యంతో డ్వాక్రా మహిళా సంఘాలను ఏ విధంగా ఏర్పాటుచేశామో, అదే విధంగా యువతతో యువజన సంఘాలను కూడా ఏర్పాటుచేసి తద్వారా యువతలో స్ఫూర్తి నింపే విధంగా జిల్లాకు లక్ష యూనిట్ల చొప్పున ఏర్పాటుచేసి యువతను మన ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతోంది. అదేవిధంగా "ఉద్యోగ రథం" అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టి అమలుచేయడం జరుగుతోంది. "ఉద్యోగ రథం" క్రింద అధికారులు ప్రతి గ్రామం తిరిగి అక్కడ ఉన్న యువత యొక్క వివరాలను నమోదుచేసుకుని, ఆ తదుపరి తగిన సమయంలో వాళ్లకు ఉపాధి కల్పించడమే ఈ "ఉద్యోగ రథం" కార్యక్రమ ముఖ్య లక్ష్యం. అదే విధంగా జనరల్ నాలెడ్జ్ సెంటర్స్ గానీ, ఇంగ్లీషు ల్యాంగ్వేజి ల్యాబ్స్ వంటి వాటిని ఏర్పాటుచేసి యువతను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. I.T. Incubation కేంద్రాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం అమెరికాలోని టెక్సాస్ యూనివర్శిటీతో మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల్లో ఉన్న చదువుకున్న యువతకు మరింత ఉన్నత చదువు చెప్పించే నిమిత్తం అంటే ఐ.ఏ.ఎస్. మరియు ఐ.పి.ఎస్. లాంటి ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షల్లో శిక్షణ ఇప్పించే కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఐ.ఏ.ఎస్. మరియు ఐ.పి.ఎస్. లాంటి ఉద్యోగాలంటే బడుగు, బలహీన వర్గాలకు అందని ద్రాక్ష. కానీ, వాళ్లను ప్రోత్సహించేందుకు ఉచితంగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ వర్గాల్లో చదువుకున్న యువతకు గ్రూప్స్ పోటీ పరీక్షల్లో శిక్షణనిప్పించడం జరుగుతోంది. అందు నిమిత్తం ప్రభుత్వం ఈరోజున కొన్ని వేల కోట్లు వారి కోసం ఖర్చుపెట్టడం జరుగుతోంది. అలా ఒకవైపున ప్రభుత్వం యువతను ప్రోత్సహిస్తూనే దేశానికి, రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉండాలనే ఉద్దేశంతో మన గౌరవ ముఖ్యమంత్రి గారు కృషి చేస్తున్నారు. అయితే, దేశ భవిష్యత్తు మంచిగా ఉండాలంటే, మంచి యువతను అందించడమనే లక్ష్యంతో పాటు యువతకు మంచి ఎన్విరాన్‌మెంట్ కల్పించడం కూడా ప్రధానం. నాణానికి రెండు వైపులా ఉన్నట్టుగానే ఈరోజున ఐ.టి. రంగం యువతలో చూపే ప్రభావం కూడా రెండు వైపులా ఉంది. మారుతున్న కాలానికి అనుగుణంగా అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలంటే తప్పకుండా ఒకవైపు ఐ.టి. అనేది తప్పనిసరి. అదే విధంగా రెండో వైపున ఐ.టి.రంగాన్ని చూస్తే, ఈరోజున యువత ఫేస్‌బుక్ గానీ, వాట్సాప్‌తో పాటు చూడకూడని విధంగా వేరే వెబ్‌సైట్లు, చిన్న తనంలోనే చూడటం వల్ల వాళ్ల మానసిక పరివర్తన ప్రభావం చాలా వేరుగా ఉంటుంది. తద్వారా చిన్న తనంలోనే డిప్రెషన్‌కు గురికావడం గానీ, సూసైడ్ అటెమ్ప్ట్‌కు గానీ గురి కావడం జరుగుతోంది. గతంలో ఇలాంటిది ఎప్పుడు కూడా చూడలేదు. ఇలాంటివన్నీ కూడా కంట్రోల్

చేయాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఏర్పాటు అనేది యువతకు ఎంత అవసరమో అదే విధంగా కౌన్సిలింగ్ సెంటర్స్ కూడా అంతే అవసరం. మీద్వారా, ఈ సభ ద్వారా నేను రిక్వెస్ట్ చేస్తున్నదేమిటంటే, మన దేశానికి గానీ, మన రాష్ట్రానికి కానీ మంచి భవిష్యత్తునందించాలంటే తప్పకుండా మనం యువతకు మంచి ఎన్విరాన్‌మెంట్ కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో చైనా దేశం విషయానికొస్తే, అలాంటి వెబ్‌సైట్స్ మీద ఒక బ్యాన్ ఉంటుంది. ఎవరైనా ఆ దేశంలో అభ్యంతరకరమైన వెబ్‌సైట్స్ చూడకూడదనే నిబంధన ఉంది. తప్పకుండా మన దేశంలో కూడా అలాంటి బ్యాన్ రూల్‌ను తీసుకువచ్చి కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే, మనం ఈరోజున చూస్తున్న యువతను గానీ, వారు ఉపయోగించే భాష గానీ అభ్యంతరకరంగా ఉంటోంది. ముమ్ముందు వారు ఏ దశకు చేరుకుంటారనే విషయాన్ని తలచుకుంటేనే చాలా బాధ వేస్తుంది. కాబట్టి ఇప్పటికైనా మనం మేల్కొని ఒక చట్టాన్ని తీసుకువచ్చి అలాంటి అభ్యంతరకరమైన వెబ్‌సైట్స్ మీద బ్యాన్ పెట్టాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఆంజనేయులు గారూ, five Minutes, please.....

శ్రీ జి.వి. ఆంజనేయులు (వినుకొండ)ః అధ్యక్షా, రాష్ట్రంలోని యువతకు సంబంధించిన నైపుణ్యాభివృద్ధికి, ఉపాధి కల్పించడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించడంలో వారు విజయం సాధించారు. ఆ సందర్భంగా కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం ద్వారా యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి, ఆ యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. అందు నిమిత్తం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బడ్జెట్ నందు ప్రభుత్వం 68% నిధులను ఎక్కువగా కేటాయింపులు చేయడం జరిగింది. యువజనాభ్యుదయానికి ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్ నందు రూ.1,307.00కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా యువజన సాధికారత కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ. 1,000.00 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా నైపుణ్యాభివృద్ధి శాఖకు బడ్జెట్‌లో జరిగిన కేటాయింపుల మొత్తం రూ. 3 వేల కోట్లు. అట్లాగే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకంగా రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం కంకణం కట్టుకున్నారు. అందుకోసమే ఈ స్కిల్ డెవలప్‌మెంట్ మీద ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

తెలుగువారికి ప్రత్యేకంగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చే విధంగా ఈరోజున స్కిల్ డెవలప్‌మెంట్ కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రోగ్రామ్స్‌పై ప్రభుత్వం దృష్టి సారించింది.

11.10 AM

స్పోకెన్ ఇంగ్లీషు, ఇంటర్వ్యూ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం, పెద్దపెద్ద కంపెనీల్లో మంచి ఉద్యోగాలు సాధించడానికి ఆ కంపెనీల యొక్క అవసరాన్ని బట్టి ఇక్కడ చదువుకున్న యువతీ యువకులకు శిక్షణ నిచ్చి నేడు వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతోంది. ఇక్కడ విన్-విన్ పరిస్థితి, నిరుద్యోగులందరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం ఒకప్రక్కన ఉంటే, మరొకప్రక్క కంపెనీలకు వారియొక్క అవసరాన్ని బట్టి శిక్షణ పొందిన యువతను వారికి అందించడం వల్ల నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు ఎక్కడైతే పనిచేస్తున్నారో ఆ కంపెనీలు కూడా మంచి విజయాలను సాధిస్తున్నాయి. నేడు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాముల ద్వారా యువతకు కావలసిన చక్కటి నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఎన్నో విజయాలను సాధించడం జరుగుతోంది. నేడు అనేకమంది మట్టిలో మాణిక్యాలు ఉన్నారు. అటువంటి వారందరినీ వెలుగులోకి తీసుకువచ్చి వారి ప్రతిభను మెరుగుపరచడం, వారికి బాడీ లాంగ్వేజ్ వద్ద నుంచి నాయకత్వ లక్షణాలను పెంపొందించే వరకూ వర్క్‌ప్లేస్‌లో విజయాలను ఏవిధంగా సాధించాలనే వరకూ అన్ని రకాల నైపుణ్యాలను పెంచుకోవడం కోసం శిక్షణనివ్వడం జరుగుతోంది. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎక్కడికి వెళ్లినా విజయం సాధిస్తారు. ఇటువంటి శిక్షణను అందించడం వల్ల బ్రాండ్ ఇమేజ్ అభివృద్ధి చెందుతుంది. ఆంధ్రప్రదేశ్ యువతకు అవకాశమిస్తే వారు బాగా పనిచేయడం వల్ల కంపెనీలు కూడా బాగా అభివృద్ధి చెందుతాయని నేడు మల్టీనేషనల్ కంపెనీలు కూడా భావిస్తున్నాయంటే, యువతకు అందించిన స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాములు ఎంతగానో ఉపయోగపడ్డాయని మనకు అర్థమవుతోంది.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు స్కిల్ డెవలప్‌మెంటులో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. దానిద్వారా అనేకమంది పేదవిద్యార్థులు ఉద్యోగావకాశాలను పొందారు. గత మూడున్నర సంవత్సరాల్లో 10 లక్షల మందికి నేడు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చాయంటే, అది మన ముఖ్యమంత్రిగారు సాధించిన ఘనవిజయంగా చెప్పవచ్చు. ఏరాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు రాలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఇంత పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు వచ్చాయంటే దానికి కారణం, ప్రభుత్వం యొక్క ముందుచూపు అని చెప్పవచ్చు. ప్రభుత్వం ఒక వ్యూహం ప్రకారం ఉద్యోగావకాశాల కల్పన కోసం చక్కటి స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాములను నిర్వహించి యువత యొక్క నైపుణ్యాలను పెంచి ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతోంది.

అధ్యక్షా, 10వ తరగతి చదివిన వారికి, ఐ.టి.ఐ. లేదా పాలిటెక్నిక్ కోర్సులు చదివిన వారికి స్పెషల్ స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లలో శిక్షణ ఇవ్వడం ద్వారా సుమారు 15 వేల మందికి

ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రయత్నించడం జరుగుతోంది. నేడు రాష్ట్రంలో 2017-18 సంవత్సరంలో దాదాపు 6 లక్షల మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల్లో దాదాపు 20 లక్షల మందికి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంటు శిక్షణను అందించడం జరిగింది. ఇతర రాష్ట్రాలవారు కూడా మన రాష్ట్రంలో జరుగుతున్న స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాములను చూసి అభినందిస్తున్నారు. వారు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకున్నారు. 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వడం అనేది ఒక రికార్డు. 1000 స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లను ఏర్పాటుచేయడం ద్వారా వికేంద్రీకరణ చేసి దూరప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా స్కిల్ డెవలప్‌మెంటు కేంద్రాలను పేదవిద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం, వారికి భోజన వసతి వంటి సదుపాయాలను కూడా ఏర్పాటుచేయడం వల్ల వారికి నేడు ప్రభుత్వం కొండంత అండగా ఉంది. నేడు రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సెంటర్‌గా, ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా, ప్రతిభగల వారికి ఆంధ్రప్రదేశ్ ఒక కేరాఫ్ అడ్రస్‌గా ఈప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. దానికి కావలసిన అన్నిరకాల చర్యలను చేపట్టింది. ప్రత్యేకించి విశాఖపట్నంలో మూడు సమ్మిట్‌లను నిర్వహించడం జరిగింది. దేశ విదేశాల నుంచి అనేక పరిశ్రమలు ఈ సమ్మిట్లలో పాల్గొన్నాయి. 2017-18 సంవత్సరంలో రూ.4.39 లక్షల కోట్లు పెట్టుబడుల కోసం అగ్రిమెంట్లు జరిగాయి. 11 లక్షల మందికి ఉపాధి కల్పించేవిధంగా ఈ సంవత్సరం 704 ఎం.ఓ.యు.లను కుదుర్చుకోవడం జరిగింది. గత మూడు సమ్మిట్లు మన రాష్ట్రంలో జరగడం, విజయవంతం కావడం భారతదేశానికే ఆదర్శంగా చెప్పవచ్చు. పరిశ్రమలను అభివృద్ధిచేయడం ద్వారా ఉపాధి కల్పించడం, నిరుద్యోగ సమస్య లేకుండా పరిష్కరించడానికి నేడు ప్రభుత్వం ఎంతగానో చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని చూసి అనేక పరిశ్రమలు నేడు ఇతర రాష్ట్రాల నుండి, ఇతర దేశాలనుండి మన రాష్ట్రానికి వస్తున్నాయి. దానివల్ల మన రాష్ట్రంలో అనేక ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన అవినీతి వల్ల మన రాష్ట్రానికి వచ్చిన వోక్స్‌వ్యాగన్ వంటి కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాములను పట్టించుకోలేదు. అవినీతి ఎలా చేయాలి, ఎలా దోచుకోవాలి, ఎలా దాచుకోవాలనేదానిపై వారు స్వంత స్కిల్స్ డెవలప్‌మెంట్‌ను చేసుకున్నారు. కానీ, రాష్ట్రంలో చదువుకున్న యువతీ యువకులను ఏమాత్రం పట్టించుకోలేదు. యువతకు స్కిల్ డెవలప్‌మెంటు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసింది. అందవల్ల ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకుని లక్షలాదిమందికి ఉపాధిని కల్పించడం జరుగుతోంది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 33 లక్షలమందికి ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాదాపు రూ. 13.54 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయి. మన రాష్ట్రంలో మొత్తం 18 శాఖల్లో 1946 భారీ మెగా ప్రాజెక్టుల కోసం అగ్రిమెంట్లు జరిగాయి. దీనివల్ల 33 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి మార్గం సుగమమైంది.

అధ్యక్షా, బాబు వచ్చారు కాబట్టి నేడు 10 లక్షల మందికి జాబులు వచ్చాయి. యువతలో ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని పెంచడం కోసం ఈ రాష్ట్రప్రభుత్వం ఎంతో కృషిచేస్తోంది. కాబట్టి ఈ స్కిల్

డెవలప్‌మెంటు సెంటర్లను రాష్ట్ర యువత తప్పకుండా ఉపయోగించుకోవలసిందిగా నేను తమరిద్వారా కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చిన తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Vishnu Kumar Raju garu, five minutes please.

శ్రీ పెన్మత్స విష్ణు కుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, రాష్ట్రంలోని స్కిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాముల విషయంలో మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి నా ధన్యవాదాలు. గౌరవ సభ్యులు చెప్పిన దానిని బట్టి చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ రాష్ట్రంలో 1000 స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లను రాష్ట్ర ప్రభుత్వం స్థాపించడం జరిగిందని చెప్పడమనేది నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. 175 నియోజకవర్గాల్లో లెక్కవేస్తే, 1000 సెంటర్లు అంటే, కనీసం 5 స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు ఒక్కొక్క నియోజకవర్గంలో ఉండాలి. మా నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్ అనేది ఎక్కడా కనపడలేదు. మావద్దనే కాదు, వారివారి నియోజకవర్గాల్లో ఉన్న 5 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల గురించి మిగిలిన సభ్యులంతా కూడా చెప్పవలసిన అవసరముంది.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు: (తమ స్థానంలో లేచి నిలబడి) మా నియోజకవర్గంలో ఉంది సార్.

శ్రీ పెన్మత్స విష్ణు కుమార్ రాజు: అధ్యక్షా, నేను లేస్తే, మీసాల బాబుకు ఎందుకు అంత తొందర, కంగారు? చెప్పింది వినమనండి. ఆ తర్వాత వారిని మాట్లాడమనండి. 1000 స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లంటే, చాలా హాస్యాస్పదం. స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్లు ఉన్నాయని చెప్పమనండి. అంతేగానీ, సంఖ్యల రూపంలో తప్పులు చెప్పకూడదు. ప్రజలను తప్పుదోవ పట్టించకూడదు.

అధ్యక్షా, కేంద్రప్రభుత్వం శ్రీ నరేంద్ర మోదీగారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలోనే కాక, దేశంలో కూడా అందరికీ ఉద్యోగం కల్పించే అవకాశం రావాలని ఒక స్కిల్ డెవలప్‌మెంటు సెంటర్, ఆరిలోవాలో, మీసాల బాబు గారి నియోజవర్గంలో ఏర్పాటుచేయడం జరిగింది. అది కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్‌మెంటు కేంద్రం. ఆ కేంద్రంలో 1750 మందికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆ శిక్షణ తీసుకున్న వారికి రూ. 8 వేల నుంచి రూ. 10 వేల వరకూ జీతం గ్యారంటీగా వస్తుంది. వారిలో కనీసం 80 శాతం మందికి ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయి. అక్కడ 8 ఆయిల్ కంపెనీలు సంయుక్తంగా ఒక ప్రతిష్టాత్మకమైన కేంద్రాన్ని స్థాపించడం జరిగింది. ఆ కేంద్రానికి మంత్రి గారు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు కూడా వచ్చారు. ఈ కేంద్రంలో శిక్షణ తీసుకునే ఒక్కొక్క వ్యక్తికి కూడా రూ.75 వేలు కేంద్రప్రభుత్వం ఖర్చుచేయడం జరుగుతోంది. శిక్షణ తీసుకునే వారికి ఉచితంగా హాస్టల్ వసతిని కూడా కల్పించడం జరుగుతోంది. 10వ తరగతి, ఐ.టి.ఐ. మరియు డిప్లమా కోర్సులు చదివిన తర్వాత యువత స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లో శిక్షణ తీసుకుంటే వారికి ఉద్యోగం వస్తుంది.

మరొక గౌరవ సభ్యులు శ్రీ ఆనందరావు గారు మాట్లాడుతూ, ఈ రాష్ట్రప్రభుత్వం 3 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని చెప్పారు.

11.20 AM

వారి మాటల్లో కూడా 2.50 లక్షల మందికి ఉద్యోగాలు, ఇన్వెస్ట్‌మెంట్ సదస్సులకు వచ్చిన పెట్టుబడి దారులకు పెట్టుబడి పెట్టి కంపెనీలు స్థాపించడానికి ఎవరు వచ్చారో తద్వారా వారు 2.50 లక్షల ఉద్యోగాలువచ్చాయని చెప్పారు. అవి కాకుండా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌తో కలిపి 30వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. ఈ రెండు కలిపినప్పటికీ కూడా 2.80లక్షలు అయింది. కానీ 3.00 లక్షలు అని చెబుతున్నారు అధ్యక్షా, ఏదేమైన కల్పించబడిన ఉద్యోగాల సంఖ్య చెప్పడంలో 10–20 పెద్ద ఇష్యూ కాదు, ఇంకొకటి కూడా చెప్పారు.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ (పిఠాపురం)ః అధ్యక్షా నాలుగు సంవత్సరాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ బాగా ఉన్నాయి. నాలుగు ఐదు రోజుల నుండే తేడా వచ్చాయి, ఎం దువలనో తెలియదు. రెండవది ఎక్కడైతే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ ఎక్కువ ఉంటాయో అక్కడ కొంత అన్ ఎంప్లాయిమెంట్ ఎక్కువ ఉన్నట్లు లెక్క. విశాఖపట్నంకు వచ్చే సరికి ఇప్పుడు ఐటీ సెక్టార్ వస్తుంది. కెమికల్ కంపెనీస్ పెద్దవి వచ్చాయి. ఎంప్లాయ్‌మెంట్ ఎక్కువ అయింది కాబట్టి కొన్ని తక్కువ ఉంటే ఉండొచ్చు. ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆయన నియోజకవర్గంలో అన్ ఎంప్లాయిమెంట్ లేదు. అందుకు తక్కువ పడి ఉండొచ్చు. కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ పెట్టడమే కాకుండా ప్రతీ ఒక్కరికీ కూడా ఇంగ్లీష్ నాలెడ్జ్ లేకపోతే, ఇంగ్లీష్ నేర్పడం ఒక కంపెనీ పెడుతుంటే వారికి ఏ విధంగా అకౌంటింగ్ పెట్టడం, ఇవన్నీ కూడా, అర్బన్ ఏరియా మెప్మాలో జరుగుతోంది. అన్ని రకాలుగా కూడా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల అయితే కలెక్టర్లు ఎంప్లాయిమెంట్ మా దగ్గర కౌశల్ గోదావరి అనిచెప్పి ప్రతీ నెల కూడా ఎంప్లాయిమెంట్ ఇస్తున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుండి లింక్ అప్ చేసి ఇస్తున్నారు. ప్రతీ డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లమా, ఐటీఐ, 10th క్లాస్ చదువు కున్న వారికి ముఖ్యంగా 10వ తరగతి చదువుకున్న నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 600 మందిని నా నియోజకవర్గం నుండి పంపించాను.

ఇవేళ వీళ్లేమో ఎక్కడా ఉద్యోగాలు లేవు అంటున్నారు. విశాఖపట్నంలో వాళ్ల నియోజకవర్గం నుండి పంపించమనండి ఇంజనీరింగ్ చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇస్తాము, ఇంటర్మీడియట్ చదువుకున్న వారికి ఇస్తాం, పదవ తరగతి చదువుకున్న వారికి ఫెయిల్ అయినా ఉద్యోగాలు ఇస్తాము. డిప్లమాకు, ఐటీఐ చదువుకున్న వారికీ ఇస్తాం. బీఎస్‌సీ కెమికల్ చదువుకున్న వారికి ఇస్తాం. ఇన్ని రకాలుగా ఉద్యోగాలు ఇస్తుంటే బాడ్ చేయడం చాలా తప్పు. ముఖ్యంగా విశాఖపట్నంలో సమ్మిట్స్ పెట్టి ముఖ్యమంత్రి గారు ఆ కంపెనీకి అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ ఏవైతే ఉన్నాయో ఆ కంపెనీకి రిక్వైర్‌మెంట్స్ ఏవైతే ఉన్నాయో ఆ విధంగా ప్రోగ్రామ్స్ డిజైన్ చేశారు. ఇవన్నీ నాలుగు

సంవత్సరాలు బాగున్నాయి, నాలుగు సంవత్సరాలు స్కిల్ డెవలప్‌మెంట్ బాగున్నాయి. ఈవేళ అర్ధరాత్రి చంద్రబాబు నాయుడు గారు తీసివేశారు అని చెబుతున్నారు. ప్రభుత్వం కష్టాలో ఉన్నా ఇన్ని స్కిల్ డెవలప్‌మెంట్స్ చేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం నుండి ఒక ఎంప్లాయ్‌మెంట్‌కు కాని, ఒక పరిశ్రమకు కాని సపోర్ట్ లేదు. సపోర్ట్ లేకపోయినప్పటికీ కూడా ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు గారు ముందుకు తీసుకుపోతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చక్కగా జరుగుతుంది. విష్ణుకుమార్ రాజు గారికి ఎక్కువుగా కేజీహెచ్ మీద ఇంట్రస్ట్. ఒక్క సారి అక్కడున్న ఆప్తమాలజీ డిపార్టుమెంట్‌కు వెళ్లి మా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ అన్నీ చూడమని విష్ణుకుమార్ రాజు గారిని కోరుకుంటూ వారికి ఏదైనా రిక్వైర్‌మెంట్ కావాలంటే నేరుగా ముఖ్యమంత్రి గారిని కలవచ్చు, కలసి అడుగవచ్చని కూడా హితవు పలుకుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, సభ్యులు చెప్పిన సూచనలను తప్పనిసరిగా తీసుకుని మా నియోజకవర్గంలో 10^{th} క్లాస్ కాని.. ఇంకా ఎవరైతే ఉన్నారో వారందరి లిస్ట్ తయారు చేసి గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవించుకుంటాము. మనకు కావల్సింది ఈ రాష్ట్రంలో ప్రజలకు లేదా ఎవరైతే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కావాలనే కోరిక. ఇదేమి కేవలం విమర్శలు చేయాలని కాదు. కాని ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం ఇంకా చిత్తశుద్ధి తీసుకురావల్సిన అవసరం ఉందని చెబుతున్నాను. గౌరవ సభ్యులు చెబుతున్నారు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఈ రాష్ట్రంలో విమానాలు రావడానికి కూడా లేనటువంటి పరిస్థితి అని చెబుతున్నారు. విశాఖపట్నంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది, ఎన్నో విమానాలు వస్తున్నాయి. కార్గో కూడా స్టార్ట్ అయింది. ఇదొక్కటే కాకుండా రాజమహేంద్రవరం, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి అది కాకుండా కడపకు కూడా ఉంది. ఈ రోజు విడిపోయిన రాష్ట్రం విమానాలు లేని రాష్ట్రం అంటే కరెక్ట్ కాదు. తప్పనిసరిగా ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి గారు మొదట్లో, తెలుగుదేశం ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధానం ప్రకారం బాబు గారు వస్తే జాబు వస్తుందని చెప్పారు.

(అధికార పక్ష సభ్యులచే అంతరాయం)

బాబు గారు వస్తే జాబు రావాలనే మా కోరిక అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వచ్చారు అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలనే మా కోరిక. తప్పనిసరిగా ఆ కోరిక నెరవేరుస్తారని మాకు పూర్తిగా విశ్వాసం ఉంది. నేనేమి కాదనటం లేదు. ఇంకా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఓ కే.. రైట్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, టైం అయిపోయిందంటే ఎట్లాగా అధ్యక్షా. ఇంకా ఎవరు లేరు కదా అధ్యక్షా.. ప్రతిపక్షంలో ఉన్నది ఒక్కరే అధ్యక్షా.. ప్రధాన ప్రతిపక్షం లేదు. ఇప్పటి వరకు మిత్రపక్షంలో ఉండి ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన సభ్యుడు కూడా ఒక్కరే ఉన్నారు. మొత్తం అందరూ

ఒక వైపు, నేను ఒక్కడినే ఒక వైపు. అయినా ప్రాబ్లమ్ లేదు. దయచేసి మా పరిస్థితి అర్థం చేసుకుని తమరు సమయం ఎక్కువ కేటాయించవలసిందిగా కోరుతున్నాము అధ్యక్షా.

MR.SPEAKER: This is 344. You are not a signatory. But I am providing you an opportunity. Confine to five minutes time.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః సిగ్నేటరీ అంటే ఎక్కడ అధ్యక్షా.. మీరు కూడా కొంత విశాల భావం తోటి చూడవలసి ఉంది అధ్యక్షా. ఇప్పుడు చూస్తున్నారు. నేనేమి చైర్ మీద కామెంట్ చేసే ధైర్యం నాకు లేదు అధ్యక్షా. నేను చేయను కూడా. తమరంటే విస్పృతమైన గౌరవం ఉంది అధ్యక్షా.

MR.SPEAKER: But you must believe, we are impartial.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః తమరు పార్షియల్ అని నేను అనడం లేదు అధ్యక్షా. కాని పరిస్థితి ప్రకారం ప్రతిపక్షం తోటి కూడా మాట్లాడిస్తే ... మిత్ర పక్షంలో ఉన్నాం, అది పక్కన పెట్టండి.

మిస్టర్ స్పీకర్ः రాజు గారూ, మీరు అసెంబ్లీకి వచ్చిన తరువాత ఏరోజు అయినా మాట్లాడ కుండా ఉన్నారా చెప్పండి. Number of times per day.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః ఈ రోజు ఆఖరు రోజు..

MR.SPEAKER: అందుకనే మాట్లాడండి, but be brief. That is what I want to say.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ः అధ్యక్షా గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి సదుద్దేశంతో పెట్టిన ప్రోగ్రామ్స్ అన్నింటికీ కూడా సపోర్ట్ చేస్తున్నాము. దానిలో ఏ మాత్రం సందేహం లేదు. కానీ ప్రాబ్లమ్ ఏమిటంటే సొంత పార్టీలో ఉన్న వ్యక్తులు చెప్పడానికి ఇబ్బంది పడతారు. మేము బయట ఉన్నాము కాబట్టి ఏదైనా తేడాలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి మేలు చేద్దామనే ఉద్దేశం తప్ప వేరే ఉద్దేశం ఏమీ లేదు. తప్పనిసరిగా ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి గారు.. బాబు గారు వస్తే జాబు వస్తుందని చెప్పారో అదే విధంగా అందరికీ కూడా ఎక్కడా నిరుద్యోగిత లేని విధంగా ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్ద వలసిన బాధ్యత ఉంది. అందరికీ తెలుసు ఎవరి ఇంట్లో... ఎవరన్నా నిరుద్యోగులు ఉంటే దయచేసి ప్రజలు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారికి లిఖిత పూర్వకంగా ఒక లెటరు రాస్తే ఎంతమంది నిరుద్యోగులు ఉన్నారనేది తెలుస్తుంది. నమస్కారం అధ్యక్షా.

MR.SPEAKR: బోండా ఉమా మహేశ్వర రావు గారు..Five Minutes please.

శ్రీ బోండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్)ः ధన్యవాదాలు అధ్యక్షా. బాబు వస్తే జాబు వస్తుందని ఎన్నికల ముందు చెప్పాము. ఈ రోజు అక్షరాలా, ఈ నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రం మొత్తంలో అన్ని వర్గాలలో కూడా ఉద్యోగాలు ఇప్పించినటువంటి ఘనత ఈ ప్రభుత్వానిది. పెద్ద ఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ముఖ్యంగా యువతీ

యువకులకు, ఒక్క యువకులకే కాదు, మహిళలకు కూడా పెద్ద ఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ చేసి ఈ రోజు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా కుట్టు మిషన్స్ శిక్షణ ఇప్పించాం. బేసిక్ కంప్యూటర్స్ నేర్పించాం. ట్యాలీ ప్యాకేజెస్‌ను నేర్పించాం. నేర్పించడమే కాదు అధ్యక్షా, నేర్పించిన తరువాత కనీసం నెలకు రూ.10వేలు ఇచ్చే విధంగా ఈ ఆర్గనైజింగ్ సంస్థలు ద్వారా చూపించి ఈ రోజు పెద్ద ఎత్తున రాష్ట్రంలోని యువతీ యువకులకు ఉపాధి కల్పించినటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.

ఎందుకంటే ఇవాళ పట్టణాల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన తరువాత ప్రతి షాప్‌లో కంప్యూటర్స్ వాడకం, బిల్లింగ్‌లో కాని, ప్యాకేజింగ్ అకౌంటింగ్ సిస్టంలో కాని, జీఎస్‌టీ వచ్చిన తరువాత కాని, దానికి ముందు కాని, పెద్ద ఎత్తున టెక్నాలజి వాడుకలో ఉంది. దానిలో ఏ చదువుకు ఆ చదువు 10వ తరగతి లోపు చదువుకున్న వారికి ఒక రకమైన శిక్షణ, ఇంటర్మీడియ్ చదువుకున్న వారికి ఒక రకమైన శిక్షణ, ముఖ్యంగా "షీ" ఆటోలు కూడా డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కాపు కార్పోరేషన్స్ ద్వారా వారికి శిక్షణ ఇప్పించి పెద్దఎత్తున డ్రైవింగ్ లైసెన్స్‌ల తోపాటు సబ్సిడీ రుణాలతో ఆటోలను కూడా ఇప్పించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. విష్ణుకుమార్ రాజు గారు ఎందుకు మాట్లాడలేకపోతున్నారో, మొన్నటి దాకా మాట్లాడారు. ఈ మధ్య మాట్లాడలేక పోతున్నారు. ఒప్పుకోలేక పోతున్నారు.

11.30AM

ఈ రాష్ట్రంలో "ఉద్యోగ రథం" తీసుకురావడం, ఎక్కడికక్కడ ఎవరైతే ఈ స్కిల్స్ లేక మరి చదువుకొని, వాళ్లకి సరైన నైపుణ్యత లేకుండా ఇబ్బందిపడుతున్నారో, వాళ్లని తీసుకొని వెళ్లి వాళ్లకి ప్రత్యేకమైన, ఎలక్ట్రికల్‌గా ఉంటే ఎలక్ట్రిషన్, మెకానికల్ అయితే మెకానికల్, చదువుకున్న పిల్లలకు అయితే చదువుకున్న సందర్భంలో వాళ్లకి అన్ని రకాలుగా ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటుచేసి ఇవాళ లక్షల మంది యువతకు ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపించడమేకాకుండా, ఈ సందర్భంగా ఒకసారి మనం గతం కూడా గుర్తు తెచ్చుకోవాలి. గతంలో 2004నుంచి 2014వరకు ఉన్న ప్రభుత్వాలు పూర్తిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు యువతకు నిర్లక్ష్యం చేయటం వలన ఆరోజు ఉన్నటువంటి అన్ని వ్యవస్థలూ బ్రష్టు పట్టిన సందర్భంలో కరెంటు లేక Small Scale Industries అన్నీ మూతపడి 11 లక్షల పైగా యువత ఆరోజున రోడ్డున పడిపోయిన సందర్భంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షల మందికి ఇవాళ 24X7 కరెంటు ఇవ్వడం గాని, Small Scale Industries అన్నిటినీ అన్ని రంగాల్లో ప్రోత్సహించడం, అలాగే ఎక్కడైతే ఇంకా స్కిల్ డెవలప్‌మెంటు అవసరమైనటువంటి విధానాల్లో వాళ్లని పెద్ద ఎత్తున ప్రోత్సహించడం వల్ల, పెద్ద ఎత్తున వాళ్లందరికీ కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభుత్వం చూపించగలిగింది. ఇవాళ ప్రపంచంలో మన భారతదేశంలోనే ఎక్కువ మంది యువత ఉన్నారు. ఇవాళ 60శాతం పైన మనకు యువత ఉన్నారూ

అంటే అది మన దేశ సంపద, ఈ దేశ శక్తి కూడా. అలాగే మన రాష్ట్రం వరకూ తీసుకుంటే ఆరోజు ముఖ్యమంత్రిగారు 9 సంవత్సరాల పాటు చంద్రబాబునాయుడుగారు సమైక్య రాష్ట్రంలో పరిపాలించినప్పుడు ఐటి రంగాన్ని ప్రమోట్ చేయటం వల్ల ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా అమెరికా గాని, లండన్ గాని ఎక్కడికెళ్లినా సరే మనవాళ్లే పెద్ద పెద్ద స్థానాల్లో ఉన్నారంటే మరి ఆరోజు ఒక విజన్‌తో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నటువంటి సందర్భం. (బెల్) ఇవాళ కూడా ఈ ప్రభుత్వం మళ్లీ అదే పంథాలో వెళ్తోంది. పెద్ద ఎత్తున యువతీ యువకులకు రాబోయే రోజుల్లో ఉద్యోగాలు, అలాగే వాళ్లు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని, అన్ని రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాము. ప్రభుత్వపరంగా కూడా ఇవాళ డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు.. ప్రభుత్వ పరంగా "బాబు వస్తే జాబు వస్తుంది" అని చెప్పిన దానికి కచ్చితంగా వచ్చాయి. డిఎస్సీ ద్వారా 8,926 ఉద్యోగ నియామకాలు చేశాము. APPSC & Police Board ద్వారా 10,000 ఉద్యోగాలను ఈ ప్రభుత్వం క్లియర్ చేసింది. Agricultural Extension Officers కింద 6,354 మందికి, ఆర్‌టిసిలో బ్యాక్‌లాగ్ పోస్టులు 1400 మందికి ఇచ్చాము. అలాగే అన్ని రంగాల్లో. అన్ని రంగాల్లో కూడా ఇవాళ పెద్ద ఎత్తున ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయటంవల్ల కూడా లక్షల మంది ఇక్కడ ఉపాధి అవకాశాలు పొందారు. అక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా అన్ని రంగాల్లో కూడా వారికి స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తే రైతుల దగ్గరనుంచి, ఎస్సీల దగ్గరనుంచి, మైనార్టీల దగ్గరనుంచి, బిసీల దగ్గరనుంచి, మహిళల దగ్గరనుంచి ఏ రంగంలో ఉన్నటువంటి యువతను గాని, అలాగే వాళ్లు ఇంట్రస్ట్ చూపించే విషయాల్లో గాని పూర్తి స్థాయిలో ప్రభుత్వం చేయటం వల్ల ఇవాళ కేంద్రప్రభుత్వం నుంచి మనకు ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఇవాళ ఈ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఏ సహాయం చేయకపోయినా, ఇవాళ ప్రత్యేక హోదా లేకపోయినా, ఇవాళ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రే ప్రత్యేక హోదాగా, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతర కష్టం గాని, ప్రజల కష్టం గాని, ఉద్యోగుల కష్టంతో ముందుకెళ్తున్న సందర్భంలో ఈ రాష్ట్రంలోని యువతను అన్ని రకాలుగా ముందుకు నడపటంలో ఈ ప్రభుత్వం పూర్తి దృష్టి కేంద్రీకరించింది. కచ్చితంగా కష్టపడతాం, మరింత కష్టపడతాం. ఏదైతే మన విష్ణుకుమార్‌రాజుగారి లాంటి భారతీయ జనతాపార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఉన్నారో వాళ్లు కూడా ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలు పడే కష్టానికి, ప్రభుత్వం పడే కష్టానికి రాజకీయాలను పక్కనపెట్టి, చిత్తశుద్ధితో ఈ రాష్ట్ర ప్రయోజనాలను వారు కూడా దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లటానికి, ఈ రాష్ట్రానికి విభజన చట్టంలో పెట్టిన హామీలను అమలుచేయవలసిన వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టాలున్నా, ఈ రాష్ట్రంలోని యువతకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఈ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్‌ను రాబోయే రోజుల్లో మరింత పెంచి అన్ని నియోజకవర్గాల్లో, 175 నియోజకవర్గాల్లో ఆంధ్రప్రదేశ్ మొత్తం కూడా విస్తరించి పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేయటానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిష్టర్ స్పీకర్: మినిష్టరుగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత మాట్లాడుదురు, చాంద్ బాషా గారూ, five minutes please.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ మీద, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పి ఒక ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ, ఈరోజు ఈ రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టాలున్నా ఈ రాష్ట్రంలో ఉండే నిరుద్యోగులకు ఏదైతే "బాబు వస్తే జాబు వస్తుందని" చెప్పారో దానికి కట్టుబడి, ఈరోజు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు పండగ కూడా తన కుటుంబ సభ్యులతో చేసుకోకుండా విదేశాలకు వెళ్లి, సహజంగా ఒక పండగ వస్తే బయట ఉండే సభ్యులందరూ కూడా ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో పండగ చేసుకునే వాతావరణం, కానీ మన ముఖ్యమంత్రిగారు తన పండగను కూడా కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి, దేశ విదేశాలకు తిరిగి, మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, మన పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని చెప్పి ఈరోజు ప్రధాన ధ్యేయంగా పనిచేస్తోన్న నాయకుడు రాష్ట్రంలో గాని, దేశంలోగాని ఎవరన్నా ఉన్నారూ అంటే అది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికే దక్కుతుందని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే గతంలో పాలకులు ఏదైతే ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పెద్ద పెద్ద కంపెనీలు, ఫ్యాక్టరీలు మనం చూస్తే Volkswagen, Ashok Leyland, అదేవిధంగా మా ఎడారి జిల్లా అయిన అనంతపురం జిల్లాలో Odyssey Science City గాని, ఇలాంటి పెద్ద పెద్ద కంపెనీలన్నీ కూడా ఆరోజు రాష్ట్రానికి వచ్చేటప్పుడు వాళ్లల్లో భాగాలు, వాటాలు సరిపోక రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసి, వచ్చిన కంపెనీలను వెనుకకు పంపించిన చరిత్ర గత ప్రభుత్వాలది. కానీ, ఈరోజు మన రాష్ట్రానికి మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారే ఒక అంబాసిడర్‌గా పనిచేస్తున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారి మీద నమ్మకంతో, గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదైనా చెబితే అది చేయగలరూ అనే ఒక విశ్వాసంతో, ఈరోజు ప్రధానంగా విశాఖపట్నంలో మూడు సమ్మిట్‌లు పెడితే వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఈరోజు దేశ విదేశాల నుంచి వచ్చి "క్యూ" కడుతున్న సందర్భాలను చూశాం. కానీ ఈరోజు మాత్రం మన రాష్ట్రంలో ఈ మూడున్నర సంవత్సరాల్లో జాబులు ఎన్ని వచ్చాయంటే దాదాపు 5 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని చెప్పక తప్పదు. ఎందుకంటే ఈరోజు APPSC Calendar ను అమలుచేస్తోన్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం. గతంలో ఎపిపిఎస్‌సి ద్వారా ఉద్యోగాలు పడితే ఒక అంగడి లాగా తయారుచేసి ఒక్కో ఉద్యోగానికి ఒక్కో రేటు పెట్టి దోచుకునేవారు. ఈరోజు పారదర్శకంగా, అవినీతికి ఆస్కారం లేకుండా అన్నీ కూడా ఆన్‌లైన్లో పెట్టి ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా ఈరోజు ఈ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తున్నాయంటే ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఈరోజు రాష్ట్రంలో డిఎస్సీ ద్వారా

8,900 మందికి ఉద్యోగ అవకాశాలు మనం కల్పించాము. ఎపిపిఎస్‌సి ద్వారా పోలీసు రిక్రూట్‌మెంట్‌లో దాదాపు 10,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాము. అదేవిధంగా సరైన సమయంలో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చి వారు అభివృద్ధి చెందాలి, వాళ్ల కళ్లల్లో ఆనందం చూడాలని చెప్పి రైతులకు MPO ల నియామకం చేపట్టడం జరిగింది.

మిష్టర్ స్పీకర్: చాంద్ బాషాగారూ, మినిష్టరుగారు సమాధానం చెప్పాల్సినవి మీరు చెబుతున్నారు. మీకు ఏమైనా రిక్వయిర్‌మెంట్స్ గాని, సూచనలు గాని ఉంటే చేయండి. డీటెయిల్స్ అన్నీ మినిష్టరుగారు చెబుతారు. Please.

శ్రీ అత్తర్ చాంద్ బాషా: అధ్యక్షా. కాబట్టి నిరుద్యోగులకు ఈరోజు ఈ ప్రభుత్వం ఇన్ని రకాలుగా అన్ని రంగాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. అదేవిధంగా ఈరోజు నిరుద్యోగ భృతి. ఏదైతే నిరుద్యోగ భృతి అన్నారో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక కమిటీని ఏర్పాటుచేసి ఏవిధంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలి, ఏవిధంగా ఇస్తే ఈ నిరుద్యోగులకు... మనం చెప్పిన మాటకు కట్టుబడి నిలబడాలని చెప్పి ముఖ్యమంత్రిగారి ఆలోచన. గత సంవత్సరం రూ.500 కోట్లు నిరుద్యోగ భృతి కోసం కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం రూ.1,000 కోట్లు కేటాయించారు. రూ.1500 కోట్లు ఈరోజు నిరుద్యోగ భృతి ఇవ్వటానికి ప్రణాళిక రూపొందించుకుని ఈ నిరుద్యోగ భృతి ఏవిధంగా ఇవ్వాలనో ఆలోచిస్తున్నాము. ఈరోజు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కార్పెంటర్ దగ్గరనుంచి, తాపీ మేస్త్రీ దగ్గరనుంచి, 10వ తరగతి పాస్ అయినా, ఫెయిల్ అయినా అదేవిధంగా ఐటిలో నైపుణ్యం ఉన్నా, ఇంజనీరింగ్‌లో నైపుణ్యం ఉన్నా ఈ పిల్లలందరికీ కూడా ఏవిధంగానైనా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈరోజు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వాళ్లకు ట్రైనింగ్, కిట్లు కూడా ఇచ్చి ఈరోజు ఈ ప్రభుత్వం ఒక ఆలోచనతో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా ఈరోజు పనిచేస్తోంది.

11.40 AM

అంతేకాదు, ఈరోజు పోటీ పరీక్షలకోచింగ్ సమయంలో కాపులకు, బ్రాహ్మణులకు, మహిళలకు అందరికీ సివిల్స్‌లో గానీ, ప్రిలిమినరీలో గానీ అందరికీ కోచింగ్ ఇచ్చి, ఇక్కడ కాదు, దిల్లీకి పంపించి ఒక్కొక్క విద్యార్థికి ఏపీ భవన్‌లో పంపడానికి సౌకర్యం కల్గించి రూ.2,50,000లు వరకు సివిల్స్ కోసం, మెయిన్స్ కోసం ప్రిపేర్ అయ్యే పిల్లలకు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం మన ప్రభుత్వం.

(బెల్)

నైపుణ్యాభివృద్ధి కోసం పెద్దఎత్తున ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించిన సంగతిని గుర్తుపెట్టుకోవాలి. దాదాపు రూ.1,300 కోట్లు కేటాయించడం ఒక చరిత్ర. పిల్లల చదువుల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ

తీసుకొని స్కిల్ ఆంధ్రప్రదేశ్‌ను ఏవిధంగా అభివృద్ధి చేయాలి, ఏ విధంగా చేస్తే ఈ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నాం.

మన రాష్ట్రానికి ఐటీ మంత్రిగా శ్రీ నారా లోకేష్ గారు మంత్రి అయిన ఈ ఒక్క సంవత్సరంలోనే దేశవిదేశాలు తిరిగి ఐటీలో నైపుణ్యం సాధించిన ప్రతిఒక్క విద్యార్థికి.. గతంలో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు హైదరాబాదులో హైటెక్ సిటీని ఏవిధంగా ఏర్పాటు చేశారో, ఆవిధంగా అమరావతిని చేయాలని ఐటీ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు దేశవిదేశాలు తిరిగి, ప్రపంచంలో ఉండే పెద్ద పెద్ద ఐటీ కంపెనీలను ఈరోజు ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నాడు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషా : ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉండే నిరుద్యోగ యువకులకు, విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్గించేవిధంగా ఎన్ని రకాలుగా చేయాలో ఈ మూడున్నర సంవత్సర కాలంలో ఒక చరిత్ర సృష్టించి ఉద్యోగాలు కల్పిస్తున్నాం.

ప్రతిఒక్క ప్రయివేటు భాగస్వామ్యంలో గానీ, ప్రయివేటు కంపెనీల్లో గానీ, ప్రభుత్వ కార్యాలయాల్లో గానీ ప్రతి ఒక్కరూ పారదర్శకంగా, ప్రతిఒక్కరూ ఏవైతే నైపుణ్యాలు ఉంటాయో వారికి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్గించి ప్రయివేటు ఉద్యోగాలు కల్పిస్తున్న విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ముఖం చూసి అనేకమంది పారిశ్రామికవేత్తలు ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశ విదేశాల నుండి వస్తున్నారంటే ఆయన ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్ అని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తూ నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

MR.SPEAKER: Minister for Youth Services.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): ధన్యవాదాలు అధ్యక్షా, 'Skill Development programmes in the State' అనే దానిపై దాదాపు ఎనిమిది మంది సభ్యులు మాట్లాడారు. శ్రీమతి

ఉప్పులేటి కల్పన, శ్రీ ఆనందరావు, శ్రీమతి తంగిరాల సౌమ్య, శ్రీ జీ.వి.ఆంజనేయులు, శ్రీ విష్ణుకుమార్ రాజు, శ్రీ వర్మ, శ్రీ బొండా ఉమమహేశ్వర రావు, శ్రీ చాంద్ బాషా గార్లు మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనున్న యువతీయువకులకు చక్కటి టాలెంట్ ఉంది. గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సాఫ్ట్‌వేర్ రంగాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకొస్తే, ఈవాళ లక్షలాది మంది దేశవిదేశాల్లో ఉన్నారు. తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చేశారు. యువత అంతా నిర్వీర్యం అయిపోయారు. చాలామందికి ఉపాధి అవకాశాలు లేక, చదువుకొని నిరుద్యోగ యువతగా మిగిలిపోయారు. ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014 అక్టోబర్ మాసంలో Andhra Pradesh State Skill Development Corporation అనే ఒక సంస్థను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సంస్థ ద్వారా ఇప్పటి వరకు ఎనిమిది లక్షల మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనిని Academic and Non-academic గా తీసుకోవడం జరిగింది. అకడమిక్ అనేటప్పటికి విద్యా సంబంధ విభాగాలు, ఈవాళ దాదాపు 6,66,000 మందికి, అంటే 1,35,000 మందికి సాంఘిక సంక్షేమ స్కూల్స్‌లో గానీ, 1,99,000 మందికి ఇంజనీరింగ్ కాలేజీల్లో గానీ, 3,32,000 మందికి డిగ్రీ కాలేజీల్లో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం దాదాపు 391 డిగ్రీ కాలేజీలు, 274 ఇంజనీరింగ్ కాలేజీలు, 180 Social Welfare Residential School, 136 Tribal Welfare Schools లో ఈ కార్యక్రమాలు చేస్తున్నాం.

ఇప్పుడు సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు 1,000 ఎక్కడున్నాయని అన్నారు, ఈ స్కూల్స్‌లో జరిగే ప్రోగ్రామ్స్ దాదాపు 1,000 ఉన్నాయి. 391 డిగ్రీ కాలేజీలు, 274 ఇంజనీరింగ్ కాలేజీలు, 180 Social Welfare Residential Schools, 136 Tribal Welfare Schools ఉన్నాయి. ముఖ్యంగా స్కూల్స్ విషయానికి వచ్చేటప్పటికి ఇంగ్లీషులో స్కిల్స్ గానీ, లైఫ్ స్కిల్స్ గానీ, ఐటీ గానీ, కంప్యూటర్స్‌కు సంబంధించిన ట్రైనింగ్స్ ఇవ్వడం జరుగుతోంది.

డిగ్రీ కాలేజీలు వచ్చేటప్పటికీ.. ఇంజనీరింగ్‌లో గానీ, ఇంగ్లీష్‌లో గానీ, లైఫ్‌స్టయిల్స్‌లో గానీ అలాగే ఐటీ రంగంలో గానీ Java, Cyber Security, Tally, GST, Logistics ను డిగ్రీలో తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఇంజనీరింగ్‌కు వచ్చేటప్పటికి faculty improvement programmes, skill improvement programmes, some workshops conduct చేయడం జరుగుతుంది. Cloud Computing, Data Analysis, Android Development, Machine Learning, (Computer Aided Three Dimensional Interactive Application) CATIA-V5 ఇలాంటి ప్రోగ్రామ్స్ కూడా చేసుకోవడం జరుగుతుంది.

ఇవి కాకుండా నాన్ అకడమిక్ క్రింద 1,07,000 మందికి మేము ట్రైనింగ్స్ ఇచ్చాం. దాదాపు 76 శాతం ప్లేస్‌మెంట్స్ వచ్చేవిధంగా జరుగుతుంది. ఇందులో డిడియుజికెవై కూడా కొంత మిక్స్ చేసి తీసుకున్నాం. skilling tribal youth YTC పెట్టి దాదాపు 22 సెంటర్స్‌లో ఐటీడీఏ ఏరియాల్లో ఏర్పాటుచేయడం జరిగింది. ముఖ్యంగా వీళ్లకు residential training in 19 traders లో ట్రైనింగ్ ఇస్తున్నాం. Construction, Hospitality, Auto-motivation, Food Processing, Logistics, Healthcare, Beauty & Wellness, IT, ITC, Retail ఇలాంటి ప్రోగ్రామ్స్ అన్నీ కూడా చేయడం జరుగుతోంది. దాదాపు 12,628 మందికి ట్రైన్డ్ చేయడం జరిగింది. 8,012 మందికి ప్లేస్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. అలాగే Social Welfare Programmes లో 13,500 మందికి ట్రైనింగ్ ఇవ్వాలని, 9,450 మందికి ప్లేస్‌మెంట్ ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నాం. 115 training partners ఉన్నారు, 150 ట్రైనింగ్ సెంటర్స్ ఉన్నాయి, 709 మంది ట్రైన్డ్ అయ్యారు, 417 మందికి ప్లేస్‌మెంట్ ఇవ్వడం జరిగింది.

అలాగే మైనారిటీకి సంబంధించి 19 Training Partners ను ఏర్పాటుచేయడం జరిగింది. 83 Training Centres ను ఏర్పాటుచేయడం జరిగింది. ఇది కాకుండా సీఆర్‌డీఏలో పెట్టుకొని దాదాపు 1,000 మందిని 13 ట్రేడ్స్‌లో ట్రైన్డ్ చేసి, Driving, Mobile, Mobile Technicians గా, Accounting Sections ల్లో AC Technicians, Auto Mechanics, Land Surveyors ఇలాంటి ప్రోగ్రామ్స్ కూడా చేస్తున్నాం.

ఇవి కాకుండా Certification Courses, International Companies తో tie up అయి ఈ Certification Courses చేయడం జరుగుతోంది. అందులో Google, Amazon, Udacity, Osehra, Dassault, HP మొదలైన కంపెనీలతో Certification Courses ని ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన కోర్సులు చేయడం జరుగుతుంది. దీనికి Android Developer, Cloud, Architect, Data Engineer, Machines Learning, Big Data Analysis, IOT, Python, Venture Development Certification in Entrepreneurship, Innovation in Automotive and Auto CADD ఇలాంటి వాటిల్లో కూడా వారికి కోర్సులు చేస్తున్నాం. ఇది చాలా మంచి ప్రోగ్రాం, ఇందులో ఎవరైతే ఈ సర్టిఫికేషన్స్ ఉన్నాయో ఎప్పుడైనా ఎంప్లాయిమెంట్‌కు వెళ్లినపుడు చాలా ఉపయోగపడుతుంది.

ఇవికాకుండా Technical Skill Development Institutes అని కొన్ని ప్రోగ్రామ్స్ కూడా చేస్తున్నాం. అందులో సీమెన్స్ ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. ఈ సీమెన్స్ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 40 ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కాలేజీలలో 6 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, 34 Technologies Skill

Development Institutes ను ఏర్పాటుచేయడం జరిగింది. దాదాపు దీనికి రూ.3,300 కోట్లతో సీఎస్ఆర్ Programme క్రింద చేస్తున్నాం. 90 శాతం సీమెన్స్ సంస్థ వారు ముందుకొచ్చారు, పది శాతం రాష్ట్ర ప్రభుత్వం, అంటే రూ.300 కోట్లు మన రాష్ట్రప్రభుత్వం ఇస్తే, రూ.3,000 కోట్లు సీమెన్స్ సంస్థ వారు ఇవ్వడానికి ముందుకొచ్చారు. దీనివల్ల చాలా అద్భుతమైన స్పందన వస్తోంది. కాలేజీల్లో టెక్నీషియన్లు బాగా పెరుగుతున్నారు.

మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా తెలివితేటలు ఉన్నాయి. Stanford University అందించే University Innovation Fellows programme లో ఏడు దేశాలను కలిపి 622 మందిని ఎంపిక చేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచి 129 మంది ఎంపికయ్యారంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమోఘమైన తెలివితేటలు ఉన్నాయి.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దానికోసం మనం పెద్దఎత్తున ప్రోగ్రామ్స్ చేసి వీరందరిని కూడా ముందుకు తీసుకెళుతున్నాం. ఇవే కాకుండా CSR Programmes ఉన్నాయి. మొన్ననే దాదాపు 3,000 మందికి శిక్షణా సామర్థ్యంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నాం. ముఖ్యంగా విశాఖపట్నంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ (హెచ్పిసీఎల్) అనే ఒక సంస్థ, అలాగే కాకినాడలో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (గెయిల్) సంస్థ, గ్యాస్కు సంబంధించినవి కొన్ని ప్రోగ్రామ్స్ సీఎస్ఆర్లో చేస్తున్నారు. అలాగే పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ కూడా ఇప్పటికి రూ.5 కోట్లు ఇచ్చారు.

11.50AM

మరొక రూ.50కోట్లు ప్రప్రోజల్స్ ఇచ్చి ఎవరైతే disability తో ఉన్నారో వాళ్ల కోసం కూడా కొన్ని స్కిల్స్ డెవలప్ చేసే విధంగా వాళ్లకు కూడా ఇస్తామన్నారు. ఇదేకాకుండా మనం ఉద్యోగ (జాబ్) మేళాలు కూడా కండెక్టు చేస్తున్నాం. ఇప్పుడు చాలామంది సభ్యులు చెప్పారు. చాలామంచి కార్యక్రమం జరుగుతుంది. చాలా మందికి రిక్రూట్మెంట్ వస్తుంది. దాని వల్ల భవిష్యత్ కూడా బాగుంటుందని చెప్పారు. దానికి ఒక ప్రోగ్రామ్ తీసుకున్నాం. 175నియోజకవర్గాల్లో కూడా ప్రతీ నియోజవర్గంలో సంవత్సరానికి నాలుగు సార్లు జాబ్ మేళాలు కండెక్టు చేసి 1000మందిని ప్రతీ నియోజవర్గం నుంచి తీసుకుంటే దాదాపు లక్షా డెబై ఐదు వేల మందికి ఎంప్లాయిమెంట్ ఇవ్వాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాలను కూడా కండెక్టు చేస్తున్నాం. దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఖచ్చితంగా కొంతమంది మధ్యలో డ్రాప్అవుట్ అవుతున్నారని అన్నారు. దానికి కూడా తగిన చర్యలు తీసుకుంటాం. తప్పకుండా ఎవరూ కూడా డ్రాప్

అవుట్ కాకుండా వర్క్ చేసుకుంటూ, ఇంకా దానికి సంబంధించి స్కిల్స్ పెంచుకునే విధంగా ట్రైనింగ్ ఇస్తాం. అలాగే ఉద్యోగ రథాలు కూడా రెండు రన్ అవుతున్నాయి. దీనికి కూడా మంచి రెస్పాన్స్ ఉంది. అందుకనే HPCL వాళ్లు గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదగా ఒక బస్సుని కూడా ఓపెన్ చేశారు. వాళ్లు రాష్ట్రానికి రెండు బస్సులు ఇస్తామంటే, ముఖ్యమంత్రిగారు 13జిల్లాలకు 13బస్సులు ఇవ్వాలని చెప్పి రిక్వెస్ట్ చేస్తే వాళ్లు ఇస్తామని కూడా ముందుకు వచ్చారు, అది కూడా తొందరలో చేయడం జరుగుతుంది. అలాగే మోడల్ కేరిర్ సెంటర్ కూడా తిరుపతిలో ఒకటి ఏర్పాటు చేశాం. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సెంటర్ ఒకటి గుంటూరులో ఏర్పాటు చేశాము, వాళ్లందరికీ ట్రైనింగ్ ఇచ్చి ముందుకు తీసుకువెళుతున్నాం. మరి SEED app అని చెప్పి ఒక సంస్థని ఏర్పాటు చేయడం జరిగింది. అదేగాకుండా ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు సంస్థల అభివృద్ధి సొసైటీ కింద దీనిని ఏర్పాటు చేసి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చే స్పాన్సర్స్ స్కీంలు దీని ద్వారా చేయడం జరిగింది. దీనికి కూడా మంచి రెస్పాన్స్ వస్తుంది. మరి SEED app ద్వారా Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana or DDU-GKY ద్వారా పెద్ద ఎత్తున ప్రోగ్రాం చేస్తున్నాం. దీని ద్వారా 70 ట్రైనింగ్ పార్టన ర్స్‌ని ఎంపిక చేయడం జరిగింది. 131 ట్రైనింగ్ సెంటర్స్‌ని పెట్టడం జరిగింది. ఇప్పటివరకు దాదాపు 32,298మందిని ట్రైన్ చేయడం జరిగింది. 19,688 మందికి ప్లేస్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. మరి ఈ రకంగా సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రోగ్రామ్స్‌ని కూడా మనం tie up చేసుకుంటున్నాం. అలాగే కొన్నింటికి సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కింద CSR తీసుకున్నాం. దీనికి ప్రముఖ కంపెనీలు GMR, Krishnapatnam Security Services Pvt Ltd, TVS Training and Services, Apollo Med skills, TeamLease, Dhanush Engineering Services, Amit Educational Services, Ardex Laboratories, Krishna Sai Educational Society, Trylogic Software Solutions, Sri Technologies, NIIM, Education Foundation మొదలైన సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ సిఎస్ఆర్ కింద పెద్ద ఎత్తున ట్రైనింగ్ ప్రోగ్రాములు చేస్తున్నాం. ఇదిగాకుండా సాగర్‌మాల అని చెప్పి కేంద్ర ప్రభుత్వం కూడా చేస్తున్నారు. ముఖ్యంగా సీ-షోర్ ఏరియాల్లో ఉన్న ఈ ప్రోగ్రాం ద్వారా పెద్ద ఎత్తున collaboration తో ఈ ప్రోగ్రాం చేస్తున్నాం. ఆల్‌రెడీ ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో, అలాగే తూర్పు గోదావరి జిల్లాలో 40లక్షలు లక్ష్యంగా పెట్టుకొని దీని కింద ఇప్పటికే ఫస్ట్ ట్రిప్ అయ్యింది, సెకండ్ ట్రిప్ కూడా త్వరలోనే మెదలు పెట్టబోతున్నాం. దీని ద్వారా పెద్ద ఎత్తున ఎంప్లాయిమెంట్ రావడానికి అవకాశం ఉంటుంది. అలాగే ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అని చెప్పి ప్రోగ్రాంలు కూడా తీసుకుంటున్నాం, దీని కింద యూత్‌ని, ఉమెన్‌ని ప్రధానంగా తీసుకొని దీంట్లో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇది మంచి కార్యక్రమం చేయడం జరుగుతుంది.

అలాగే సెంట్రల్ గవర్నమెంట్‌కి సంబంధించి "ప్రధానమంత్రి కౌసల్య యోజన" అనే ప్రోగ్రాం ఉంది. దానికి కూడా 2017-2020సంవత్సరాలకు టార్గెట్ కింద 64500 పెట్టుకున్నాం. ఇప్పటికి 6,290మంది ట్రైనింగ్స్‌లో ఉన్నారు. దీనికి 16ట్రైనింగ్ పార్టనర్స్‌ని ఎంపిక చేశాం. 64ట్రైనింగ్ సెంటర్స్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 43ట్రైనింగ్ పార్టనర్స్‌ని షార్ట్ లిస్టు చేసి సెకెండ్ రౌండ్‌లో ఎంప్లాయిమెంట్ ఇవ్వడానికి చేస్తున్నాం. PMKEY ద్వారా దాదాపు 70శాతం ప్లేస్‌మెంట్ ఇచ్చేలాగా వాళ్లతో అగ్రిమెంట్‌లు చేసుకుంటున్నాం. ఇదికాకుండా effective skilling కింద programmes ని తీసుకున్నాం. ముఖ్యంగా దీంట్లో చాలా మంచి ఇంటర్నేషనల్ కంపెనీలు తీసుకున్నాం. Agriculture, Chemical, Energy లో గానీ, Automotive లోగాని, ఫుడ్ ప్రాసెసింగ్‌లో గానీ, ఐటి లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్‌కి సంబంధించిన దాంట్లో మరి మైక్రోసాఫ్ట్ గూగుల్ సంస్థ గానీ, APSFLR గాని, NFDC, Nasscom గాని, HP GAIL , Hydro carbo, CII, RAXA, APNRT, DASAL System, Cemens, Kiyo Motors, ICRISAT, Century University, Un women, INO ఇలాంటి సంస్థలు కూడా ముందుకు వచ్చాయి. వీటిద్వారా effective skills ఇచ్చేవిధంగా దీని ద్వారా చేస్తున్నాం. అది కాకుండా మనం infra ని కూడా డెవలప్ చేసుకున్నాం. అది గాకుండా ఒక మల్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఒకటి విశాఖపట్నంలో, అమరావతిలో ఒకటి, తిరుపతిలో ఒకటి డెవలప్ చేయడానికి ల్యాండ్‌ని ఐడెన్టిఫై చేయడం జరిగింది. దీనిని త్వరలోనే సెటప్ చేసి ఈ మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇదిగాకుండా విశాఖపట్నంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఒకటి ఏర్పాటు చేయబోతున్నాం. దీనికి HPL సంస్థ వారు ముందుకు వచ్చారు. దాదాపు వెయ్యికోట్ల రూపాయలతో పెట్రో కెమికల్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయడానికి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అదిగాకుండా స్కిల్ యూనివర్సిటీని కూడా ప్రారంభం చేస్తున్నారు. దాదాపు వంద ఎకరాల్లో విశాఖపట్నంలోనే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. త్వరలో అది కూడా మంచి కార్యక్రమం తీసుకుంటున్నాం. అలాగే Dasal system వాళ్లతో world class 3D experience centre అనేది పెడుతున్నాం. ఇప్పటికే 50సెంటర్స్‌ని ఐడెన్టిఫై చేయడం జరిగింది. భారతదేశంలోనే ఇంతపెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేస్తున్నాం, దీని డిజైనింగ్ గానీ, మానుఫాక్చరింగ్ గానీ analysis కు సంబంధించి ట్రైనింగ్ చేయాలి, ఒక లక్ష మందిని మూడు సంవత్సరాల్లో ట్రైనింగ్ చేయాలనే లక్ష్యంగా పెట్టుకొని దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఎల్‌అండ్‌టి సంస్థ వాళ్లు ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని మన అమరావతిలో ఏర్పాటు చేయాలని చెప్పి ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా construction activity కి సంబంధించినటువంటి ట్రైనింగ్‌లు వారికి ఇప్పించి దాని ద్వారా ఈ ట్రైనింగ్ నేర్పించడానికి ఈ కార్యక్రమం చేస్తున్నాం. అలాగే అమర్‌రాజా వారు కూడా

ఇక్కడ ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని వేరే సెక్టారులో పెట్టాలని చెప్పి వారు ముందుకు వచ్చారు. వివిధ రంగాలతో ట్రైనింగ్‌లు ఇచ్చి ఈ కార్యక్రమం చేస్తున్నారు. ఇదిగాకుండా ఇవాళ మన రాష్ట్రంలో ప్రధానమైన ఇండస్ట్రీలు చాలా వస్తున్నాయి. కియా మోటార్లు, Isuzi, Ashok Leyland, హీరో మోటార్స్, భారత ఎలక్ట్రానిక్స్, ఫాక్సకాన్ అనేక సంస్థలు వస్తున్నాయి. ఇందులో ఇవాళ వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. దాంట్లో దానికి అవసరమైన వర్క్ ఫోర్సులను ఇప్పటినుంచే తయారు చేసే విధంగా లక్ష్యంగా పెట్టుకున్నాం. దాంట్లో కూడా CSR కింద tie up అయ్యి కొన్ని ప్రోగ్రామ్స్ చేసి స్కిల్స్‌ని పెంచుకునే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాం. ఇది కాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క కృషితో మన రాష్ట్రంలో మొన్న జరిగిన investment meets లో దాదాపు 18లక్షల పైన పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు. దాదాపు 35లక్షల మందికి జాబులు రావడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ విధంగా వాళ్లందర్ని ట్రైనప్ చేయడానికి అన్ని చర్యలు తీసుకున్నాం. దానికి సంబంధించి investment meet సందర్భంలో MoU లు చేసుకోవడం జరిగింది. 12MoU లు 18 sectors లో చేసుకున్నాం, దాంట్లో 87,500మందికి ట్రైనింగ్ ఇవ్వాలని కార్యక్రమాలు చేస్తున్నాం. గౌరవ మంత్రివర్యులు శ్రీ నారా లోకేశ్ గారి నాయకత్వంలో ఇవాళ పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఐటి రంగంలో దాదాపు ఐదు లక్షల మందికి ఉద్యోగవకాశాలు వచ్చేందుకు అవకాశముంది. కాబట్టి ట్రైనింగ్ కూడా ఇస్తున్నాం. దానికి కొన్ని institutes ని కూడా మనం ఐడెన్టిఫై చేశాం. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన ఒక్కటే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా, ఒక టెక్నికల్ హబ్‌గా, ఒక వర్క్ ఫోర్సుగా చేయాలని ముఖ్యమంత్రిగారు ఏ లక్ష్యంతో అయితే పనిచేస్తున్నారో ఆ లక్ష్యంతోనే ఇవాళ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ని చేస్తున్నాం. ఖచ్చితంగా రాబోయే తరాలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో పెద్ద ఎత్తున వాళ్లలో స్కిల్స్ అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో నెం.1స్టేట్‌గా నిలబెట్టేందు కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనిచేస్తుందని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Any clarification Raju garu?

SRI P.VISHNU KUMAR RAJU: Only one clarification.

MR.SPEAKER: Yes., Vishnu kumar Raju garu...

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, కార్లిఫికేషన్ సర్.. జస్ట్ నేను మంత్రివర్యులకు సూచన చేస్తున్నాను. ఈరాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారనేది ఒక వెబ్‌సైట్‌లో పెడితే తెలుస్తుంది. అట్లాగే స్కిల్ డెవలప్‌మెంట్‌లో నైపుణ్యం పొందిన వారు ఎంత మంది ఉన్నారనేది కూడా వెబ్‌సైట్‌లో

పెడితే బాగుంటుంది. కంపెనీల్లో అవసరమైన వారిని వైబ్‌సైట్‌లో నుంచి పికప్ చేసుకునేందుకు అవకాశముంటుంది. అట్లాగే ఏదైతే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు లక్షల మందికి ఉద్యోగం ఇచ్చారని చెబుతున్నారో వారి వివరాలు కూడా వెబ్‌సైట్‌లో పెడితే ఒక క్లారిటీ ఉంటుంది. ఏ నియోజకవర్గం నుంచి, ఏ జిల్లా నుంచి ఎంత మంది నైపుణ్యం పొందారో వారి వివరాలు వైబ్‌సైట్‌లో పెట్టాలి.

ఇంకొక విషయం. మా నియోజవర్గం అంతా నార్త్ నియోజకవర్గం. 90శాతం బీద ప్రజలు ఉన్నారు. వాళ్లు కుట్టు మిషన్లు ఇవ్వమని అడుగుతున్నారు. అదేవిధంగా కనీసం ఒక రెండు వేల మందికి కుట్టేందుకు ట్రైనింగ్ కూడా ఇప్పించవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను. మా నార్త్ నియోజకవర్గానికి 2వేలు కుట్టు మిషన్లు కేటాయించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः ఆనంద్‌రావుగారూ.

మ.12.00

డా.ఎ.ఆనందరావుः అధ్యక్షా, ఇందాక రాజుగారు మాట్లాడుతూ నా పేరు ప్రస్తావించారు. అందుకోసం నేను సమయం అడిగాను. నేను ఇందాక మాట్లాడుతూ రెండు లక్షల ఎనభైవేలని చెప్పాను. అది కరెక్టే. చాలా పెద్ద పెద్ద యంత్రాల వలన ఉపాధి దొరికింది కాబట్టి అది కూడా ఉపాధే. ఆ ఇరవై వేలు కలిస్తే మొత్తం మూడు లక్షల మందికి ఉపాధి దొరికిందన్నది కరెక్టే. రాజుగారి పరిస్థితి ఎలా ఉందంటే మన రాష్ట్రానికి రావల్సిన నిధుల గురించి వారు కేంద్రంపై పోరాటం చేయరు గానీ ఈ సభలో కేంద్రాన్ని పొగడడానికి రాజుగారు చాలా ఆరాటపడుతున్నారు. ఓఎన్‌జీసీ సంస్థ కోనసీమ ప్రాంతంలోని గ్యాస్ వెలికితీసి ఇప్పటివరకు సుమారు రెండులక్షల కోట్ల రూపాయల వ్యాపారం చేసింది. కేంద్ర ప్రభుత్వం కోనసీమ ప్రాంతంలోని ఆయిల్ నిక్షేపాలను పూర్తిగా దోచుకుంటున్నా స్థానికులకు ఏమాత్రం ఆ సంస్థ ఉపయోగపడడంలేదు. ఉపాధి కల్పించే పనులు గానీ, స్కిల్ డెవలప్‌మెంట్ పనులు గానీ, స్థానికులకు ఉద్యోగాలలో ప్రాధాన్యతగానీ ఓఎన్‌జీసీ ఇవ్వడంలేదు. కాబట్టి వారు చెప్పిన విషయాలను నేను ఖండిస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిः అధ్యక్షా, విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడుతూ నాకు ఈ సభలో మాట్లాడే అవకాశం సరిగా రాలేదు, చాలా తక్కువ అవకాశాలు వచ్చాయని చెబుతూ ఒక మెసేజ్ ఇచ్చారు. వారు మాట్లాడినదానిలో సరైన సమాచారం రికార్డులలోకి వెళ్లాలి కాబట్టి తెలుపుతున్నాను. విష్ణుకుమార్‌రాజుగారు ప్రశ్నోత్తరాలలో 72 నిమిషాలు, జీరో అవర్‌లో 8 నిమిషాలు, స్వల్పవ్యవధి ప్రశ్నలలో 6నిమిషాలు, స్టేట్‌మెంట్స్‌లో మూడు నిమిషాలు, లఘుచర్చలో 31నిమిషాలు, 344 నిబంధన కింద 25 నిమిషాలు, 74వ నియమం కింద 10నిమిషాలు, తీర్మానాల మీద మూడు నిమిషాలు,

బడ్జెట్‌పై చర్చలో 61నిమిషాలు, ఇంటర్‌వెన్షన్‌లో 5నిమిషాలు, వివరణలో 25 నిమిషాలు, డిమాండ్ల మీద 30నిమిషాలు, ప్రభుత్వ బిల్లుల మీద 60నిమిషాలు మాట్లాడారు. ఈరోజు మాట్లాడిన సమయం కాకుండా వారు ఈ సభలో ఆరు గంటలపాటు మాట్లాడారు. వారు మాట్లాడిన మాటలు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ప్రతిపక్ష నాయకునికి ఇచ్చినట్లు మీరు చాలా అవకాశాలు విష్ణుకుమార్‌రాజు గారికి ఇచ్చారు. ఈరోజు మాట్లాడిన సమయం కూడా కలిపితే ఆరు గంటల పది హేను నిమిషాలు అవుతుంది.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః అధ్యక్షా, నాకు ఈ సభలో మాట్లాడేందుకు పూర్తి సమయం ఇచ్చినట్లు ప్రభుత్వ చీఫ్ విప్, శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు చెబుతున్నారు. మీరు అవకాశం ఇచ్చారు. కానీ ఆ అవకాశం సరిపోదు. ఈ సమావేశాలకు ఈరోజు చివరి రోజు కాబట్టి తదుపరి సమావేశంలో అయినా మీరు నాకు మాట్లాడేందుకు ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రఃఅధ్యక్షా, విష్ణుకుమార్‌రాజుగారు వెబ్‌సైట్ గురించి అడిగారు. వెబ్‌సైట్ ఉంది. కాబట్టి ఒకసారి పరిశీలించుకోమని కోరుతున్నాను. వారు కుట్టుమిషన్ల గురించి అడిగారు. బీసీ సంక్షేమంతోబాటు ఇతర శాఖలలో కూడా కుట్టుమిషన్లు అందిస్తున్నారు. అవసరమైతే మరిన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. నిరుద్యోగుల గురించి కుడా అడిగారు. అందుకోసం డేటా తయారుచేస్తున్నాం. త్వరలో అందుబాటులోకి వస్తుంది.

MR.SPEAKER: I have an announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that after the Zero Hour, during tea break, prizes for the sports events conducted will be distributed to the winners and runners at Committee Hall No.1 of the Assembly Buildings. Members are therefore requested to collect the prizes.

Now, Zero Hour. Dr.B.Ashok

డా.బి.అశోక్ (ఇచ్ఛాపురం)ఃఅధ్యక్షా, అకాలవర్షాలు, తుపానులవల్ల నష్టపోతున్న రైతుల గురించి ఈ ప్రశ్న. మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో పంటల నష్టాన్ని అంచనా వేయడానికి కొందరు వస్తున్నారు. కానీ నా ప్రశ్న ఏమంటే ఆ సంస్థకు ఉన్న సిబ్బంది సంఖ్య ఎంత? ఈ రాష్ట్రంలోని రైతుల సంఖ్య ఎంత? పంట నష్టం జరిగిన తరవాత వెంటనే రాకపోవడంవల్ల, పదిహేను, ఇరవై రోజుల తర్వాత రావడంవలన అప్పటివరకు రైతులు తమ పంటలను పొలాలలో ఉంచుకొనే పరిస్థితి లేకపోవడంవలన వారు వచ్చిన తరవాత అసెస్‌మెంట్‌లో చాలా తేడా వస్తున్నది. వారికిచ్చిన నార్మ్స్‌లో కూడా 30రోజులలో క్లెయింలను పరిష్కరించాలనే నిబంధన ఉంది. ఇటీవల పంట నష్టం జరిగిన నాలుగు నెలలైనప్పటికి,

ఇప్పటికి ఒక్క క్లెయిం కూడా పరిష్కరించలేదు. కాబట్టి ఈ సమస్యలకు పరిష్కారం చూపాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం)ః అధ్యక్షా, మా పార్వతీపురం నియోజకవర్గంలో బలిజిపేట మండలం ఉంది. గతంలో ఈ మండలం ఉణుకూరు నియోజకవర్గంలోనూ, విభజన జరగక ముందు బొబ్బిలి నియోజకవర్గంలో ఉండి కొంతవరకు అభివృద్ధి చెందింది. కానీ బలిజిపేట మండలంలో ఫైర్ స్టేషన్ లేకపోవడంవలన ఇప్పటికీ ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే 30 కి.మీ. దూరంలోని బొబ్బిలి నుంచే అగ్నిమాపక యంత్రం వెళ్తున్నది. నా నియోజకవర్గంలో పార్వతీపురం పట్టణం, పార్వతీపురం, బలిజిపేట, సీతానగరం మండలాలున్నాయి. బలిజిపేట మండలానికి ఫైర్‌స్టేషన్ మంజూరు చేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, మా నియోజకవర్గంలో తల్లాడ నుంచి దేవర పల్లి వరకు 516డి జాతీయ రహదారి దాదాపు 25కి.మీ. ఉంది. గత సంవత్సరం దాదాపు రూ.12 కోట్లతో రహదారి మరమ్మతులు చేసినా నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో వేసిన మూడు నెలలలోనే రహదారి అంతా పాడైపోయినది. కాంట్రాక్టరు సరిగా రోడ్డు వేయకపోయినా అధికారుల పర్యవేక్షణ సరిగా లేదు. ఈ రహదారిపై తెలంగాణలో ముఖ్యంగా కరీంనగర్ నుంచి భారీ గ్రానైట్ లోడుతో భారీ వాహనాలు కాకినాడ, విశాఖపట్నం పోర్టులకు నడుస్తున్నందున ఆ రోడ్డు చాలా దెబ్బతిన్నది. కాబట్టి త్వరితగతిన అవసరమైన నిధులు మంజూరు చేసి క్వాలిటీతో ఆ రోడ్డు వేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ (పలాస)ః అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న అంశం విద్యాశాఖకు, ఆర్థికశాఖకు సంబంధించినది. శాసనసభలో ఒక హామీ ఇచ్చాక అందులో బడ్జెట్‌పరంగా దానిని అమలుచేసేందుకు చట్టం రూపంలో తీసుకురావల్సిన అవసరం ఉంది. ఆర్థిక మంత్రిగారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా గురించి గతంలో అంగీకరించినందున ప్రస్తుత ప్రధానమంత్రి మోదీగారు ఆ హామీని చేయాలని కూడా చెప్పారు. ఈ అంశం విద్యాశాఖకు సంబంధించిన కావున వారు సభలో ఉన్నారు కాబట్టి వినాలని విజ్ఞప్తి చేస్తున్నాను. లైబ్రేరియన్ పోస్టులు వెయ్యికి పైగా ఖాళీలున్నందున

లైబ్రరీల పరిస్థితి మూలన పడుతున్నది. ఆర్థికమంత్రిగారు ఆ పోస్టులను పొరుగుసేవల ద్వారా నింపుకోవచ్చునని బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. లైబ్రేరియన్ పోస్టులను పొరుగుసేవలవిధానంలో అయినా నింపాలని కోరితే అందుకు అవసరమైన నిధులు ఆర్థికమంత్రిగారు కేటాయించలేదు కాబట్టి వాటిని ఫిలప్ చేయడానికి అవకాశముండదని విద్యాశాఖా మంత్రిగారు చెప్పారు. ఈ విషయంలో మంత్రి గారు తగిన చర్యలు తీసుకోవాలని గౌరవసభాపతిగారిద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయంలో ఇప్పటికే చర్చిస్తున్నాం. ఆ అంశం ఆర్థికశాఖలో ఉంది, అది క్లియర్ కాగానే తగిన చర్యలు తీసుకుంటాం.

శ్రీ కదిరి బాబూరావు (కనిగిరి) ः అధ్యక్షా, మా కనిగిరి నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం కంది పంట 30వేల హెక్టార్లలో సాగవతోంది. కానీ మా నియోజకవర్గంలో కేవలం వెయ్యి టన్నులు మాత్రమే కొనుగోలుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. గత సంవత్సరం పంట సుమారు రెండువేల టన్నులు ఇప్పటికే ఉంది, ఈ సంవత్సరం పండిన మూడువేల టన్నుల కందులున్నాయి. మొత్తం కలిపి అయిదు వేల టన్నుల కందులు రైతుల వద్ద ఉంది. ఈ సంవత్సరం వెయ్యి టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తే గత సంవత్సరం కందులు రెండువేల టన్నులతోబాటు ఈ సంవత్సరం మరో రెండువేల టన్నులు కలిపి మొత్తం నాలుగువేల టన్నులు ఇంకా రైతులవద్దే ఉంటుంది. మరో రెండు, మూడువేల టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం ఆదేశిస్తే ఆ కందులన్నీ కొనుగోలు చేసి, వచ్చే సంవత్సరం మరలా కందిసాగు చేయడానికి అవకాశం ఉంటుందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

12.10 PM

SRI PHILLIP C.TOCHER: Hon'ble Speaker Sir, I would like to bring to your notice that during my visit to Visakhapatnam, in ward No.20, there are lot of poor people suffering with Kidney problem and they require a Dialysis Unit in that area. So, I approached St.Jospeh's Hospital in Visakhapatnam. They are willing to establish a Dialysis Unit and serve the people freely. They have also written to the Minister for Health. But no action has so far been taken. Sir, I request you to kindly look into the matter and arrange to set up a Dialysis Unit for the poor people suffering over there.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. మా పెనమలూరు నియోజకవర్గంలో 3 మండలాలున్నాయి. మధ్యలో ఉన్న కంకిపాడు మండలంలో ఫైర్ స్టేషన్ లేదు. అటు ఉయ్యూరు వెళితే 20 కిలోమీటర్లు, విజయవాడ వస్తే దాదాపుగా 30 కిలోమీటర్ల వరకు ఫైర్ స్టేషన్ లేదు. ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఆ ఫైర్ ఇంజన్ వచ్చేలోపే మొత్తం ప్రమాదం జరిగిపోతున్నది. కాబట్టి అక్కడ ప్రభుత్వ స్థలం కూడా గతంలో అడిగి ఉన్నారు. అక్కడ మార్కెటు యార్డులో కొంత స్థలం ఖాళీగా ఉంది. దానిని కూడా ఉపయోగించుకుని అక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయమని మీద్వారా సంబంధిత మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకు వెళతాను.

శ్రీ కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు (చోడవరం)ః అధ్యక్షా, గతంలో కూడా జీరో అవర్‌లోనే తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చాను. గతంలో నియోజకవర్గాల్లో అసైన్‌మెంటు కమిటీలు ఉండి ఎవరైతే ప్రభుత్వ భూముల్లో సాగుచేసుకుంటూ, ప్రభుత్వ భూముల్లో ఉన్నారో వాళ్లందరికీ బి.ఫార్మ్ పట్టాలిచ్చే కార్యక్రమం జరిగేది. ఇప్పుడు కూడా అసైన్‌మెంటు కమిటీలు పునరుద్ధరించాలి. ప్రభుత్వం ఒక ల్యాండ్ బ్యాంక్, ఇండస్ట్రియల్ పర్పస్ గానీ, ప్రభుత్వ అవసరాలకు భూములు కావాలని భూపంపిణీ కార్యక్రమం చేయడం లేదు. నేను కోరేది ఏమిటంటే ఏదైనా భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని రిజర్వ్ చేసుకున్నా, మిగతావి ఎవరైతే పేదవారు ఆ భూముల్లో సంవత్సరాల తరబడి వ్యవసాయం చేసుకుంటూ ఆ భూమి మీద ఉన్నారో వాళ్లకు ఎటువంటి ఆధారం లేకుండా ఉన్నారు. వాళ్లకు పట్టా లేదు, పాస్‌బుక్ లేదు. టైటిల్ డీడ్ లేదు. ఏ విధమైన ఆధారం లేకుండా అనధికారికంగా ఆ ప్రభుత్వ భూముల్లో పేదవారు ఉంటున్నారు, ఎంఎల్ఏలు అందరూ ఉన్నారు కాబట్టి అసైన్‌మెంటు కమిటీలు పునరుద్ధరించి అటువంటి భూములన్నీ భూపంపిణీ కార్యక్రమం చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తమరి ద్వారా ప్రభుత్వానికి నా సూచన.

శ్రీ ఎన్.అమరనాథరెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియచేస్తాను.

శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు (గోపాలపురం)ః ధన్యవాదాలు అధ్యక్ష. మా గోపాలపురం నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి పోలవరం కుడి కాలువ వెళుతున్న పరిస్థితి ఉంది. దేవరపల్లి నుంచి లక్ష్మీపురం గ్రామానికి ఈ కాలువ వెళుతుంది. ఈ కాలువ పక్కనుంచే తాడిపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కెనాల్ వెళుతున్న పరిస్థితి ఉంది. ఈ లక్ష్మీపురం గ్రామం వెళ్లాలంటే ఇక్కడ బ్రిడ్జికి సంబంధించిన నిర్మాణం ఏదైతే ఉందో తాడిపూడి కెనాల్ మీద మాత్రమే నిర్మాణం

చేశారు. అధ్యక్షా, ప్రధానమైన పట్టిసీమ ద్వారా నీరు వెళుతున్న కెనాల్ ఏదైతే ఉందో దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయలేదు. దానితోటి ఈ గ్రామం వెళ్లే ప్రజలందరూ రెండు, మూడు గ్రామాల నుంచి చుట్టూ తిరిగి వెళ్లాలంటే చాలా ఇబ్బందిపడుతున్నారు. ఈ కాలువ చేసి చాలా సంవత్సరాలైంది. కాబట్టి ఈ కాలువ బ్రిడ్జిని తొందరగా నిర్మాణం చేసినట్లైతే ఆ గ్రామం నుంచి వెళ్లే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కాబట్టి మీద్వారా మంత్రి గారిని త్వరితగతిన ఆ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియచేస్తాను.

శ్రీ కాగిత వెంకట్రావు (పెడన)ః నమస్కారం అధ్యక్ష. మాకు నిడుమర్రు పంచాయతీ దగ్గర ఒర్లగొందితిప్ప డ్రెయిన్ మీద బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పెట్టడం జరిగింది. అది మూడు, నాలుగు గ్రామాలకు లింకు ఉన్నటువంటి బ్రిడ్జి. చాలా ముఖ్యమైనది. చాలా అవసరం ఉంది. దానిని మంజూరు చేయమని అడిగితే ముఖ్యమంత్రి గారు కూడా దానిపైన శాంక్షన్ అని రాశారు. కానీ సెక్రటేరియట్‌లో ఉన్న అధికారుల నుంచి కదలకుండా అక్కడే ఉండిపోతున్నది. దానిని పదే పదే అడుగుతున్నాం. తప్పనిసరిగా మంజూరు చేసి ఈ గ్రామాలకు సౌకర్యం కల్పిస్తారని, ఇది చాలా ముఖ్యం కాబట్టి అది ఇవ్వాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు తెలియచేస్తాను.

శ్రీమతి గిడ్డి ఈశ్వరి (పాడేరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. మా గిరిజన ప్రాంతాల్లో గిరిజన సహకార సంస్థ ద్వారా దశాబ్దాల కాలంగా జి.సి.సి. ద్వారానే మాకు అటవీ ఉత్పత్తులు గానీ, ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా మా గిరిజనులకు సరఫరా అవుతున్నాయి. ఈ మధ్య కాలంలో జి.సి.సి. సహకార సంస్థకు కొంత ఇబ్బంది వచ్చింది. ఎందుకంటే అక్కడున్న ఎం.డీ. గారు గానీ, అధికారులు తీసుకున్న పాలసీ వలన ఈ గిరిజన సహకార సంస్థను సివిల్ సప్లైస్‌కి అప్పజెప్పేస్తున్నారు. దానివలన ఎంత నష్టపోతున్నామంటే గిరిజనులకు అవకాశాలు కోల్పోతున్నాము. అంతేకాకుండా ఏదైతే గౌరవ ముఖ్యమంత్రివర్యులు కాఫీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి దాదాపుగా రూ.526 కోట్లు కాఫీ తోటల డెవలప్‌మెంటుకు కేటాయిస్తే ఈరోజున కేవలం కాఫీ మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. మిగతా అటవీ ఉత్పత్తులు చింతపండు, కరక్కాయ, తేనె, రాజ్మా చిక్కుళ్లు కొనుగోలు చేయడం లేదు. మొన్ననే సివిల్ సప్లైస్ మంత్రివర్యులతో కూడా మాట్లాడటం జరిగింది. అధ్యక్షా, మీద్వారా మా గిరిజన శాఖామాత్యులు గారికి మేము తెలియచేస్తున్నాము. ఈ గిరిజన సహకర సంస్థను కాపాడండి. మా గిరిజనులను ఆదుకోమని చెప్పి

మీద్వారా మంత్రివర్యులకు తెలియచేస్తూ గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజనులకు అవకాశం కల్పించాలని మరొక్కసారి తమరి ద్వారా తెలియచేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖకు తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు)ః ధన్యవాదాలు అధ్యక్ష. పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఆ కుటుంబాల్లో 18 సంవత్సరాలు నిండిన వారికి ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేస్తామని 2013వ సంవత్సరంలో ప్రాజెక్టు మానిటరింగ్ కమిటీ ఒక సమావేశం ఏర్పాటు చేసి 30.06.2012 తేదీ నాటికి కటాఫ్ డేట్‌గా తీసుకుని వారికి ప్యాకేజీ ఇవ్వడానికి తీర్మానం చేశారు. కానీ తరువాత కొంత మందికి ఇచ్చారు. ఇప్పటి వరకూ చాలా మంది అప్లికేషన్స్ పెట్టుకున్నారు. వారిని కూడా క్లియర్ చేసి, ఎందుకంటే ఆ ప్రాజెక్టు, ప్రజలకు, రైతాంగానికి బాగా ఉపయోగపడుతుంది. కానీ అక్కడున్న నిర్వాసితులకు ఈరోజు వరకూ పనులు పూర్తి కానందున వారు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. ఆ ప్రాజెక్టులోనే ఎమ్మాజీగూడెం వారికి ఇంత వరకూ ఎస్ఈఎస్ డేటా గజిట్ ఇవ్వలేదు. దానిని కూడా త్వరితగతిన ఇప్పించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియచేస్తాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, మచిలీపట్నం డీప్ వాటర్ పోర్టు ఇండస్ట్రియల్ కారిడార్ గురించి ప్రభుత్వం జి.ఒ.నెం.64/2015, dt.29.08.2015 లో ఇచ్చింది. దీని మూలాన కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 27 గ్రామాల్లో, పెడన మండలంలో ఒక గ్రామం, మొత్తం 28 గ్రామాలకు ల్యాండ్ పట్టా భూములు రూ.14,000/-, అసైన్డ్ భూములు రూ.8,000లు. ఆ విధంగా ఎక్విజిషన్ గురించి జి.ఒ. ఇచ్చారు. తరువాత ల్యాండ్ పూలింగ్ పద్ధతి ప్రకారం చెప్పి జి.ఒ.నెం.185, తేది.23.07.2016 దీని ప్రకారం ల్యాండ్ పూలింగ్ గురించి మరలా మార్చారు. అక్కడున్న రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఇది సుమారు 5000 కుటుంబాలకు సంబంధించిన సమస్య. కాబట్టి గౌరవ మంత్రివర్యులు దీనిమీద ఏదో ఒకటి చర్చించి, వారివి చాలా ఖరీదైన భూములు, వాటికి అతి తక్కువ కాంపన్సేషన్ ఇస్తారని వాళ్లు భయపడుతున్నారు. వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, కృష్ణా జిల్లాలో దివ్యాంగుల గురించి రైతు బజార్లలో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 100 మందిని మరలా డిసెంబరు 5 , 2017 లో వారిని తొలగించడం జరిగింది. దయచేసి అది కూడా పరిష్కరించమని తమరిని కోరుతున్నాను.

అధ్యక్షా, తమరికి ఒక రిప్రజెంటేషన్ సమర్పిస్తున్నాను. ఇది bogus SC, ST cases against mudapaka land holders కు సంబంధించినది. గతంలో మంత్రివర్యులు ఉన్నప్పుడు కూడా నేను ప్రస్తావించడం జరిగింది. ఎవరైతే కేసులు పెట్టారో, ఎవరైతే ల్యాండ్ గ్రాబర్స్‌ని, ల్యాండ్ పూలింగ్ గురించి తీసుకున్న వాళ్లపైన చర్యలు తీసుకునే దానికి మాకు కంప్లైంటు ఇచ్చారో వాళ్ల మీద ఎస్సీ, ఎస్టీ బోగస్ కేసులు పెట్టారు. అది మీద్వారా నేను రిప్రజెంటేషన్ సమర్పిస్తున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం.మణి గాంధీ (కోడుమూరు)ః అధ్యక్షా, గూడూరు, మునగాల, మల్లాపురం రోడ్డు అయిందన్నారు. కానీ అది ఇంత వరకూ కాలేదు. టెండరు కూడా కాలేదు. అది ఎంత వరకు ప్రోగ్రెస్‌లో ఉందో చూడాలని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తాను.

12.20 PM

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా ఈ రాష్ట్రంలో ఎనిమిది ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి. అవి శ్రీశైలం, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇటువంటి దేవాలయాలున్నాయి. ఆ దేవాలయాల్లో చాలా మంది ఉద్యోగులు కన్సాలిడేటెడ్ అని, కాంట్రాక్ట్ అని, డెయిలీ వేజేస్ అని, అవుట్ సోర్సింగ్ అని ఈ విధంగా వివిధ రూపాల్లో పని చేస్తున్నారు. వాళ్లు టైమ్‌స్కేల్ ఇవ్వమని, పర్మనెంట్ చేయమని అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దాని పైన ప్రభుత్వం ఎంవిఎస్ ప్రసాద్ అనే ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో మరో ఇద్దరు రిటైర్డ్ ఐఏఎస్‌లను కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ స్టడీ చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదికను ఇవ్వడం, దానిని ప్రభుత్వం ఆమోదించడం కూడా జరిగింది. కానీ ఇంతవరకు ఎండోమెంట్ డిపార్ట్‌మెంటులో పని చేస్తున్న ఆ ఉద్యోగులకు టైమ్‌స్కేల్ ఇవ్వడం గానీ, ఒక సిస్టాన్ని ఏర్పాటు చేయడం గానీ ఈ రోజు వరకు జరగలేదు. దాని పైన ఎవరైనా కోర్టుకు వెళ్లితే వాళ్లకి టైమ్‌స్కేల్ ఇస్తున్నారు. ఉదాహరణకు Penuganchiprolu Devastanam in Krishna District దేవస్థానంలో వాళ్లకు టైమ్ స్కేల్స్ ఇస్తున్నారు. మిగిలిన దేవాలయాల్లో సుమారు 824 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వాళ్లకు టైమ్‌స్కేల్ అడాప్ట్ కాలేదు. నేను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసేదేమంటే ఆ కమిటీ ఇచ్చిన సిఫార్స్‌లను

దేవాదాయ శాఖ తక్షణమే దానిని పరిగణనలోకి తీసుకుని ఆ ఉద్యోగులందరినీ టైమ్‌స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేస్తాము.

శ్రీ జి.శంకర్ (తంబళ్లపల్లి)ః ధన్యవాదాలు అధ్యక్షా. తంబళ్లపల్లి నియోజకవర్గం అనేది చిత్తూరు జిల్లాలో చిట్టచివర ఉన్న ప్రాంతం. అక్కడ తంబళ్లపల్లె మండల హెడ్‌క్వార్టర్‌లో ఎంతో పవిత్రంగా భావించే మల్లయ్యకొండ ఉంది. ప్రతీ ఏటా శివరాత్రి రోజున ఆరు మండలాల ప్రజలతోబాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు మరియు కర్ణాటక నుంచి కూడా భక్తులు అక్కడికి రావడం జరగుతుంది. ఆ విధంగా సుమారు లక్ష మంది ప్రజలు అక్కడికి రావడం జరుగుతోంది. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు రోడ్ కూడా శాంక్షన్ చేయడం జరిగింది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఆ దేవస్థానాన్ని ఒక పవిత్రమైన టూరిజమ్ ప్లేస్‌గా మార్చాలని, అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అక్కడ కనీస సౌకర్యాలు కూడా లేవు. పోయిన సెషన్ సందర్భంలో అక్కడి రోడ్‌కి గౌరవ ముఖ్యమంత్రి గారు శాంక్షన్ ఇచ్చినా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ రోడ్డు వేసి తగిన సౌకర్యాలను కల్పించి, టూరిజంగా అభివృద్ధి చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాము.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా. మా ఎమ్మిగనూరు నియోజకవర్గం కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో ఉంది. సాగు నీటికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రాంతం మాది. ఇంకా చెప్పాలంటే ఒక చుక్క నీరు అందని గ్రామాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, బైలుప్పలు, అగ్రహారం, గంజిహల్లి గ్రామాలు. ఐడీసీ ద్వారా ముఖ్యమంత్రివర్యులు చెప్పినా, జల వనరుల శాఖా మంత్రి గారు చెప్పినా అధికారులు మాకు ఉత్తర్వులేమి లేవని Hydrological Permission కోసం ప్రత్యేక ఉత్తర్వులు రావాలని చెప్పడం జరుగుతోంది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఏదైతే మంత్రి వర్యులు గానీ, ముఖ్యమంత్రి గారు చెప్పిన విధంగా ఐడీసీ Hydrological Permission ఇస్తే ఆ ప్రాంతానికి సాగు నీటిని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా తీసుకుపోయే విధంగా అనుకూలంగా ఉంటుందని

కోరుకుంటూ, వాటికి పర్మిషన్ ఇచ్చే విధంగా అనుకూలంగా చేయాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట): ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక కార్మికులు ఆధారపడేది భవన నిర్మాణం సంఘం మీద. భవన నిర్మాణ కార్మికులు ప్రత్యేకంగా ప్రతి నెల అసోసియేషన్ మీటింగ్‌ని ఏర్పాటు చేసుకుంటారు. వాళ్లకు సొంత బిల్డింగ్స్ లేకపోవడం వలన రోడ్ల మీదనే మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మా నియోజకవర్గంలో Electricians, Carpenters, Painters, వాళ్లకి భవనం కట్టుకోవడానికి స్థలం కావాలని అడిగారు. మేము జిల్లా కలెక్టర్ గారికి లెటర్ రాశాము. నేను అడిగేదేమంటే, రేపు మే డే – ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికుల అసోసియేషన్‌కి సైట్స్ ఇస్తే వాళ్లు భవనాలను కట్టుకుంటారు. ఆ విధంగా జీఓనిచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన కార్మికులకు సైట్స్‌ని ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేస్తాము.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం): అధ్యక్షా గ్రామ పరిపాలన రోజురోజుకి కుంటుపడిపోతోంది. ఎందుకంటే మా నియోజకవర్గం వీరవాసరం మండలంలో 25 గ్రామాలు, భీమవరం మండలంలో 25 గ్రామాలు ఉన్నాయి. ఒక సెక్రెటరీ అయిదు గ్రామాలను, ఒక సెక్రెటరీ నాలుగు గ్రామాలను చూస్తున్నాడు. ఉన్న సెక్రెటరీని అడిగితే నేను ఆ పంచాయితీకి వెళ్లాను ఈ పంచాయితీకి వెళ్లానని సమాధానం చెబుతున్నాడుగానీ పని చేయడం లేదు. సెక్రెటరీస్ సక్రమంగా ఉండటం లేదు. సెక్రెటరీస్ ఎప్పుడైతే లేరో గ్రామ పరిపాలన కుంటుపడి పోతోంది. అందుచేత వెంటనే సెక్రెటరీలను నియమించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, ఇది క్వశ్చన్ అవర్‌లో కూడా అడగటం జరిగింది. క్వశ్చన్ అవర్‌లో చర్చకు రాకపోవడం వలన తిరిగి జీరో అవర్‌లో అడుగుతున్నాను. మాకు పుష్కర ఎత్తిపోతల పథకానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన చేశారు. ఆయన శంకుస్థాపన చేసి ఒక లక్షా 80 వేల ఎకరాలకు అయిదు నియోజకవర్గాలకు సంబంధించిన భూములకు నీళ్లిచ్చే కార్యక్రమంగా ఆరోజు ఈ స్కీమును ప్రారంభించడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు మా నియోజకవర్గంలో 39 వేల ఎకరాల సాగుకు అవకాశం ఇచ్చిన సందర్భంగా ఇంత వరకు కనీసం అయిదు వేల ఎకరాలకు కూడా ఈ పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందడం లేదు. గతంలో చాలా మంది అధికారులను సమావేశపరచి కెనాల్స్ త్రవ్వాలంటే రైతులందర్నీ ఒప్పించడం జరిగింది. కానీ ఇంత వరకు పూర్తి స్థాయిలో పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా మా నియోజకవర్గానికి నీరు అందడం లేదు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీని మీద జలవనరులశాఖా మంత్రి గారు తక్షణమే చర్యలు తీసుకుని మా ప్రాంత రైతాంగానికి రేపు రాబోయే సీజన్‌కి పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించే విధంగా చూడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి ః అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా సంబంధిత శాఖామంత్రి గారికి తెలియజేస్తాము.

శ్రీ కె. ఈరన్న (మడకశిర)ః ధన్యవాదాలు అధ్యక్షా. మడకశిర నియోజకవర్గంలో ఆర్‌టీసీ డిపో ఉంది. కానీ మడకశిర నుంచి అమరావతి రాజధానికి రావాలంటే బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఏదైతే గుంటూరు, విజయవాడల్లో ఉన్న విద్యాలయాల్లో విద్యార్థినీ విద్యార్థులు దాదాపు వందల మంది ఇక్కడ చదువుతున్నారు. ప్రతి రోజు సాయంకాలం మడకశిర నుంచి ఒక సింగిల్ బస్సు మాత్రమే వస్తోంది. ఆ బస్సు విపరీతమైన కలెక్షన్ కూడా తీసుకొస్తోందని సంబంధిత డిపో మేనేజర్ కూడా చెబుతున్నారు. దయచేసి మడకశిర నుంచి అమరావతికి రావడానికి ప్రతి రోజు ఉదయం ఒక మంచి సూపర్ లగ్జరీ బస్సును వేయాల్సిందిగా కోరుతున్నాను. ఆ విధంగా బస్సును వేసినట్లయితే విద్యార్థినీ విద్యార్థులే కాకుండా ఇతరులు కూడా రావడానికి అవకాశం ఉంటుంది. 2016 డిసెంబర్ నాడు మడకశిర నియోజకవర్గానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వచ్చినప్పుడు మా మడకశిర డిపోలో బస్సులు చాలా తక్కువ ఉన్నాయి. దయచేసి మా మడకశిర డిపోకు అదనంగా 25 పల్లె వెలుగు బస్సులను కేటాయించాలని విన్నవించగా ముఖ్యమంత్రి గారు తప్పకుండా మీకు 25 బస్సులను కేటాయిస్తామని ఆ రోజు బహిరంగ సభలో చెప్పడం జరిగింది. కానీ

ఇంత వరకు కొత్త బస్సులను వేయలేదు. దయచేసి తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవించేదేమంటే వెంటనే మడకశిర నుంచి అమరావతికి రావడానికి ఒక సూపర్ లగ్జరీ బస్సును కేటాయిస్తూ, అదే విధంగా మా డిపోకు 25 పల్లె వెలుగు బస్సులను మంజూరు చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా ఈ రాష్ట్రంలో 30 లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారు. వీళ్లు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, పారిశ్రామికంగా, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా చాలా వెనుకబడి ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల మ్యానిఫెస్టోలోనే కాకుండా బహిరంగ సభల్లో కూడా వీళ్లను ఎస్టీలో చేరుస్తామని, రాజకీయంగా ఎమ్మెల్సీ పదవిని ఇస్తామని హామీనివ్వడం జరిగింది. అంతేకాకుండా జీవో నెం.15లో the Most Backward Classesని ఇంట్రడ్యూస్ చేసి, వాళ్లు న్యాయబద్ధంగా అడిగిన కోరికలను, అంటే వాళ్లను ఎస్టీల్లో చేర్చేది ఒకటి, ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడం ఒకటి నెరవేర్చాల్సిందిగా కోరుతున్నాను. అలాగే ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశారు, చాలా సంతోషం. కానీ దానికి ఎక్కువ నిధులను, ఎక్కువ యూనిట్లను మంజూరు చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేస్తాము.

శ్రీమతి మీసాల గీత (విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా ఏవైతే చిన్న చిన్న స్కూల్స్‌ని పెట్టుకుని, ప్రైవేటు స్కూల్స్‌లో విద్యా బోధన చేస్తూ, అతి తక్కువ ఫీజులతో పిల్లలకు విద్యా బోధన చేస్తూ, ఒక్క విజయనగరం జిల్లాలోనే పది వేల మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు పొందుతున్నారు.

12.30 PM

అయితే, వారందరి రిక్వెస్ట్ ఏమిటంటే, ఏదైతే కార్పొరేట్ సంస్థల్లో లాగా విద్యా సంస్థలు నడుపబడుతున్నాయో వాటిల్లో ఉన్న రూల్స్ ప్రైవేట్ పాఠశాలల్లో కూడా వర్తింజేస్తే బాగుంటుందని కోరుతున్నారు. ఎందుకంటే, ప్రైవేట్ స్కూల్స్ నందు కూడా అంత ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల

నుంచి వసూలు చేయడంలేదు, పిల్లల నుంచి నామినల్ ఫీజు మాత్రమే వసూలు చేస్తున్నారు. అక్కడ మంచి విద్యా బోధనైతే చేస్తున్నారు కానీ, ఫీజులు చాలా తక్కువగా వసూలు చేయడం వల్ల కార్పొరేట్ సంస్థల్లో, కార్పొరేట్ విద్యా సంస్థలకు ఉండేటటువంటి ఫీజులు గానీ, నియమ నిబంధనలు గానీ వీటికి కూడా పూర్తిగా వర్తింపజేసినట్లైతే వాళ్లు నష్టపోవడమే కాకుండా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ విధంగా కాకుండా ఒక మంచి ఉద్దేశంతో పిల్లలకు విద్యా బోధన చేయాలని ప్రభుత్వం ఏదైతే అనుకుంటుందో వాళ్లకు కూడా కొన్ని నియమ నిబంధనలను సడిలింపజేసి, మరి కొంత మందికి విద్యా బోధన అనేది చక్కగా చేయడానికి అవకాశం కల్గించమని కోరుతున్నారు. అది మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సదరు అంశాన్ని తెలియజేసి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: మల్లిఖార్జున రెడ్డి గారూ.....

శ్రీ మేడా వెంకట మల్లికార్జున రెడ్డి (రాజంపేట): ధన్యవాదాలు అధ్యక్షా, రాజంపేట పట్టణంలో ప్రధాన రహదారి వెడల్పు చేయడం గురించి సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తున్నాను. రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరు గ్రామం నుంచి రాజంపేట ఓల్డ్ బస్టాండ్ వరకు రెండున్నర కిలోమీటర్ల దూరం గల రోడ్డు ఉంటుంది. ఆ రోడ్డు మరమ్మతులకు సంబంధించి గతంలో ఆ రోడ్డుకు గానూ ప్రభుత్వం నిధులు ఇవ్వడం ద్వారా మరమ్మతులు చేయడం జరిగింది. ప్రమాదవశాత్తు రెండు కిలోమీటర్ల దూరంలో గల రోడ్డు వెడల్పు పనులు అయిపోయినాక ఒక బిల్డింగ్ కూలి కొంత మంది చనిపోవడం జరిగింది. ఆ బ్యాలెన్స్‌గా ఉన్న అర కిలోమీటర్ దూరం గల రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోవడం జరిగింది. నేను సదరు అంశం గురించి సంబంధిత రహదారులు మరియు భవనాల శాఖామాత్యుల దృష్టికి, మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డా.పి.నారాయణ గారి దృష్టికి తీసుకుపోవడమే కాకుండా లిఖిత పూర్వకంగా కూడా ఇవ్వడం జరిగింది. అందుకు కావల్సిన నిధులను మంజూరుచేసి మిగిలిపోయిన ఆ అర కిలోమీటర్ దూరంలో గల రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తిచేయవల్సిందిగా కోరుతున్నాను. బిల్డింగ్ యజమాని కూడా సిద్ధంగా ఉన్నాడు. అతని వల్ల ఎలాంటి సమస్యలు లేవు. తగిన నిధులు సత్వరమే మంజూరుచేసి ఆ రహదారి వెడల్పు పనులను చేపట్టే విషయమై చర్యలు చేపట్టవల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సదరు అంశాన్ని తెలియజేసి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: సత్యప్రభ గారూ.....

శ్రీమతి డి.ఎ. సత్యప్రభ (చిత్తూరు): ధన్యవాదాలు అధ్యక్షా, మా చిత్తూరు హాస్పిటల్‌ను అపోలో హాస్పిటల్‌కు అడాప్షన్ చేసి మూడు సంవత్సరాలైంది. అక్కడి హాస్పిటల్ నందు ఎం.పి.లాడ్స్ క్రింద ఒక అంబులెన్స్ ఉంది. అదే విధంగా రెగ్యులర్ అంబులెన్స్ ఒకటి ఉంటుంది. కానీ, ఆ రెగ్యులర్ అంబులెన్స్ ఎప్పుడు కూడా రిపేరీలోనే ఉంటుంది. పోయిన మాసంలో కూడా ఒక 18 సంవత్సరాల వయస్సు గల అబ్బాయి యాక్సిడెంట్‌కు గురైన కారణంగా వైద్యం నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకువచ్చిన తరువాత, ప్రాథమిక వైద్యం చేసిన తరువాత అత్యవసర వైద్యం నిమిత్తం తిరుపతి హాస్పిటల్‌కు తీసుకుపోవాల్సి వస్తే, అంబులెన్స్ రిపేరీలో ఉంది కాబట్టి అంబులెన్స్‌ను మేం పంపం అని వైద్యులు చెప్పడంతో ఆ అబ్బాయికి సంబంధించిన బంధువులు ప్రైవేటు అంబులెన్స్‌ను మాట్లాడుకుని తిరుపతి పట్టణానికి అత్యవసర వైద్యం నిమిత్తం ఆ అబ్బాయిని తీసుకువెళ్లే లోపల ఆ అబ్బాయి గతించిపోయాడు. అదే విధంగా అంబులెన్స్ అత్యవసర సమయంలో అందుబాటులో లేకపోవడం వల్ల గర్భిణి స్త్రీలకు కూడా అనేక ఇబ్బందలు ఎదురౌతున్నాయి. మూడు మాసాల క్రితం కూడా అంబులెన్స్ ఆలస్యంగా రావడం వల్ల సరైన సమయంలో వైద్యం అందని కారణంగా ఒక గర్భిణి స్త్రీ ప్రాణం పోయింది. ఈ విషయాన్ని గుర్తించుకోవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మాకు పలమనేరు నుంచి నెల్లగుంట వరకు గల పాయింట్స్‌లో ఎక్కువ యాక్సిడెంట్లు తిరుమలకు వెళ్లే భక్తుల వల్ల జరుగుతుంటుంది. అంటే, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని నిద్ర లేకుండా రిటర్న్‌లో భక్తులు వారి వారి గమ్య స్థానాలకు చేరేటప్పుడు ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని నేను ఇంతకు ముందు కూడా సభ ముందు ప్రస్తావించాను. ఇంతకు ముందు సంజీవిని అనే అంబులెన్స్ ఒకటి ఉండేడిది. అది స్వామి వారి మోకాలు మెట్టు దగ్గర ఒకటి, నెల్లగుంట, పలమనేరు మధ్య లోని ఘాట్ సెక్షన్స్‌లో టెంపుల్ వాళ్లు ఏర్పాటుచేశారు. దాని వల్ల చాలా ప్రాణాలు సేవ్ అవుతున్నాయి. మీరు తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కానీ, మన ప్రభుత్వం ద్వారా గానీ అంబులెన్స్‌లను ఏర్పాటుచేయిస్తే, చాలా మంది రోడ్డు ప్రమాదభారిన పడిన వాళ్లను మనం కాపాడగల్గినవాళ్లమౌతాం. వైద్య పర్యవేక్షణలో మనుషులు చనిపోతే ఫర్వాలేదు గానీ, ఇలాంటి అంబులెన్స్ సరైన టైమ్‌కు అందుబాటులో లేకపోవడం వల్ల, సత్వర వైద్య సేవల నిర్లక్ష్యం కారణంగా రోగులు గానీ, యాక్సిడెంట్లు అయిన వాళ్లు చనిపోతే మాత్రం ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఈ అంశంపైన ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటున్నాను. అవకాశం ఇచ్చినందుకు కూడా మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సదరు అంశాన్ని తెలియజేసి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: మాధవ నాయుడు గారూ.....

శ్రీ బండారు మాధవ నాయుడు (నరసాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, మా నరసాపురం నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుంచి, గత దశాబ్ధ కాలం నుంచి నరసాపురం పట్టణం అభివృద్ధి పనులు ఏవైతే చేశారో, అవన్నీ కూడా ప్రస్తుతం నిరూపయోగంలో ఉన్నాయి. ఆయా అభివృద్ధి పనుల్లో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా డ్రైనేజి వ్యవస్థ అయితే పట్టణంలో మరీ దారుణంగా ఉంది. సరైన ఫ్లోటింగ్ అనేది ఎక్కడ కూడా చూపించకపోవడం, సరైన స్లోప్స్ అనేవి ఎక్కడ కూడా పెట్టకపోవడం వల్ల డ్రైనేజి వ్యవస్థ అంతా కూడా స్టాగ్నేట్ అయిపోయి, కొద్దిపాటి వర్షానికే ఆ డ్రైనేజి అంతా over flow అయిపోయి వీధులన్నీ ఆ మురుగునీరుతో నిండిపోతున్నాయి. దాని ద్వారా దోమలన్నీ చనిపోయి, పుచ్చిపోతున్నాయి. అక్కడ ఏదైతే మురుగునీరుతో over flow అయి రోడ్లన్నీ నిండిపోయిన కారణంగా వర్షాకాలంలో కారులో గానీ, బైక్ పైన గానీ వెళ్తున్నప్పుడు సగం వరకు ఆ నీటిలో వాహనాలతో పాటు మనుషులు కూడా మునిగిపోవడమనేది జరుగుతోంది. మొన్న జరిగిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం సందర్భంగా నేను పట్టణంలోని కాలనీల్లో తిరిగిన సందర్భంగా ఆ వీధుల్లో నివసించే ప్రజానీకం, మాకు పడవలు కూడా సప్లై చేయండని నన్ను అడగడం కూడా జరిగింది. అటువంటి పరిస్థితి, అటువంటి డ్రైనేజి వ్యవస్థ మా నరసాపురం మునిసిపాలిటి పరిధిలో నెలకొని ఉంది. అటువంటి వ్యవస్థగా తయారవడానికి గల కారకులపైన కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా నరసాపురం నందు ఉన్న మునిసిపల్ పరిధిలోని డ్రైనేజి వ్యవస్థను కూడా మెరుగుపర్చవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సదరు అంశాన్ని తెలియజేసి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: గణేష్ కుమార్ గారూ.....

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): ధన్యవాదాలు అధ్యక్షా, మాది విశాఖపట్టణం నందలి విశాఖపట్టణం దక్షిణ నియోజకవర్గం. జగదాంబరోడ్డు, పాతపట్నం మధ్య గల దూరం 2.40 కిలోమీటర్లు. ఇది వెడల్పు విషయంలో ఒక దగ్గర 60 అడుగులని, ఒక దగ్గర 50 అడుగులు, మరొక దగ్గర 20 అడుగులు ఉంటుంది. అక్కడ 73 వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. కానీ, ఈ రోడ్డు విస్తీర్ణం విషయంలో 100 అడుగుల వెడల్పు కోసమని చెప్పేసి జి.వి.ఎం.సి. అథారిటీస్ చెప్పడం జరిగింది. ఉడా అధికారులు చెప్పడం జరిగింది. దాన్ని ఇప్పుడు ప్రజలందరూ 60 అడుగుల

వెడల్పులో రోడ్డు విస్తీర్ణం కావాలని కోరుతున్నారు. కానీ, ఇప్పుడు జరిగే రోడ్డు విస్తీర్ణం పనుల కారణంగా అక్కడ 450 షాపులు రోడ్డుకు ఇరువైపులా ఉన్నాయి. అందులోని 150 షాపుల యజమానులు ఆ రోడ్డు వెడల్పు విస్తీర్ణ పనులను వ్యతిరేకిస్తున్నారు. కానీ, మిగతా వాళ్లంతా agree అయ్యారు. ఈ రోడ్డు విస్తీర్ణ పనులను అతి త్వరలో చేపట్టాలని అధికారులను నేను కోరడం జరిగింది. ముఖ్యంగా పాతపట్నం నందలి ఈ రోడ్డుకు ఒక ప్రాముఖ్యత ఉంది. అక్కడ నాలుగు Ruling Dynasty Regimes ఉండేవి. మనకు అక్కడ ఆనవాల్లు కనిపిస్తున్నాయి. అందులో ఒకటి Hindu Buddhism గానీ, లేదా మెఘుల్ పీరియడ్ గానీ లేదా Colonial Rule గానీ లేదా British Era లో కూడా ఉండే ఆనవాలన్నీ కూడా అక్కడ కనిపిస్తున్నాయి. మరీ ప్రధానంగా అక్కడ శ్రీ కనకమహాలక్ష్మమ్మ వారి ఆలయం కూడా ఉంది. ఆ దేవాలయంలో మార్గశిర మాసంలో వచ్చే నెల రోజుల పాటు జరిగే పండుగకు గాను సుమారు ఐదు లక్షల వరకు భక్తులు వచ్చి దేవాలయంలో పూజలు వగైరా చేస్తుంటారు. అలాగే ప్రజానీకం రాకపోకలకు కూడా అదే ప్రధాన మార్గంగా ఉంది. ఇవన్నీ కూడా దృష్టిలో ఉంచుకుని అతి త్వరగా ఆ రోడ్డు విస్తీర్ణ పనులు జరపాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి సదరు అంశాన్ని తెలియజేసి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: జి.వి.ఆంజనేయులు గారూ.....

శ్రీ జి.వి.ఆంజనేయులు: అధ్యక్షా, ఆనాడు అన్న నందమూరి తారకరామారావు గారు గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసిన తరువాత విద్యా విధానంలో చాలా మార్పులు వచ్చినాయి. తద్వారా ఎంతో మంది ఐ.ఏ.ఎస్.లు, ఐ.పి.ఎస్.లు అయినారు. అలాగే, చంద్రబాబు నాయుడు గారు కూడా ఈ గురుకుల పాఠశాలలను బాగా ప్రోత్సహించారు. ఈరోజున ఎస్సీ గురుకుల పాఠశాలల్లో అనేక మంది చదువుకుని ఐ.ఏ.ఎస్.లు, ఐ.పి.ఎస్.లు అవుతున్నారు. అలాగే, ఈరోజున బి.సి. హాస్టల్స్ మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు యొక్క ఆవశ్యకత చాలా ఉంది. మంత్రి గారు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక బి.సి. రెసిడెన్షియల్ స్కూల్‌ను ఏర్పాటుచేయాలనే ఆలోచన చేస్తున్నట్టుగా చెప్పడం జరిగింది. అయితే, వాటిని అత్యవసర పరిస్థితిలో ఈ అకాడమిక్ ఇయర్‌లోనే ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. మా వినుకొండ నియోజకవర్గంలో కూడా బి.సి.ల్లో పేదలు మరియు నిరుపేదలు కూడా చాలా మంది ఉన్నారు. అందుచేత వినుకొండ నియోజకవర్గంలో కూడా బి.సి. బాయ్స్ అండ్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ సపరేట్‌గా ఏర్పాటుచేయాలని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అంతేగాకుండా అగ్రవర్ణాల్లోని పేద పిల్లలు కూడా ఉన్నారు. ఇ.బి.సి.లున్నారు. వాళ్లకు కూడా 25% రిజర్వేషన్ కల్పించి, అటువంటి ఇ.బి.సి. క్రింద ఉండే పేద విద్యార్థులకు కూడా బి.సి. రెసిడెన్షియల్

స్కూల్స్ నందు చదువుకునే అవకాశం కూడా కల్పించమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ .....

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సదరు అంశాన్ని పరిశీలించి తగు చర్యలు ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ చౌదరి గారూ .....

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి: ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలో శాంతి భద్రతలు పరిరక్షింపబడాలంటే పోలీసుల పాత్ర అమోఘంగా ఉంటుంది. వాళ్ల ప్రాధాన్యత కీలకమైంది. అందులో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ప్రతి ఆదివారం సెలవు దినంగా పరిగణించి ఉద్యోగులకు ప్రభుత్వం విశ్రాంతి దినంగా సెలవు ఇవ్వడమనేది జరిగింది. అయితే, పోలీసులు ఆదివారం కూడా విధులు నిర్వర్తించడం వల్ల మానసిక వత్తిడికి గురై, మాకు ఆదివారం కూడా సెలవు దినం లేదనే భావన, బాధ వాళ్లలో ఉంది. ప్రభుత్వం దాని పైన ప్రత్యేక దృష్టి సారించి వారానికి ఒక దినాన్ని ఆప్షనల్‌గా గుర్తించి ఆ దినాన్ని సెలవు దినంగా ప్రకటించి పోలీసులకు కూడా ఒక రోజు విశ్రాంతి ఉండే విధంగా ప్రభుత్వం ప్రకటించినట్లైతే, వాళ్లల్లో కూడా పని వత్తిడి తగ్గి, మరింత ఉత్సాహంతో మళ్లీ రీజనరేట్ అయి విధుల్లో పాల్గొనే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఆ అంశాన్ని పరిశీలించవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ .....

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత హోం మంత్రి గారి దృష్టిలో సదరు అంశాన్ని పెట్టడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: సునీల్ కుమార్ .....

శ్రీ పి. సునీల్ కుమార్: ధన్యవాదాలు అధ్యక్షా, మాలాంటి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందరికి కూడా గత నాలుగు సంవత్సరాలుగా ఈ యొక్క అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడే అవకాశం చాలా సార్లు మాకు కల్పించినందుకు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా ఈరోజున అసెంబ్లీకి సంబంధించినటువంటి భద్రత నిమిత్తం బయట చాలా మంది పోలీస్ వాళ్లు విధులు నిర్వర్తిస్తున్నారు. కొన్ని వందల మంది పోలీసులు భద్రతను పర్యవేక్షిస్తున్నారు. వాళ్లంతా షామియానాల క్రింద ఎండకు తలదాచుకుంటూ ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ పరిస్థితిని చూస్తే నాకు చాలా బాధేసింది. నేను కూడా అక్కడ షామియానాల క్రింద ఒక పది నిమిషాల పాటు కూర్చున్నాను. మొత్తం శరీరమంతా చెమటలు పట్టిపోయింది. మనమైనా,

వాళ్లైనా మనుషులే. దయచేసి మళ్లీ జరగబోయే అసెంబ్లీ సమావేశాలనాటికైనా పోలీసులకు చలువరాతి పందిళ్లు వేయిస్తే బాగుంటుందని మీకు విన్నవిస్తున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ .....

శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా అందు నిమిత్తం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: రాజేశ్వరి గారూ .....

శ్రీమతి వంతల రాజేశ్వరి: ధన్యవాదాలు అధ్యక్షా, Already నేను ప్రస్తావించదలచిన అంశం క్వశ్చన్ అవర్‌లో వేయడం జరిగింది. క్వశ్చన్ అవర్‌లో నేను రాలేకపోవడం జరిగింది. కాబట్టి సదరు అంశాన్ని కూలంకషంగా ప్రస్తావించేందుకు గానూ పది నిమిషాల టైమ్ ఇవ్వవల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

(ఆ సందర్భంలో సభలో నవ్వులు)

అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ అంశం. నా నియోజకవర్గ పరిధిలోని ముంపు మండలాలకు చాలా అన్యాయం జరుగుతోంది. అల్లూరి సీతారామ రాజు గారు పోరాటం చేసిన గడ్డ మాది. అతి పెద్ద నియోజకవర్గం మాది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 11 మండలాలు ఉన్నాయి.

12.40 PM

మిస్టర్ స్పీకర్: జీరో అవర్ జీరో అవరే, క్లుప్తంగా చెప్పండి.

శ్రీమతి వంతల రాజేశ్వరి: అధ్యక్షా, 11 ముంపు మండలాల్లో దేవీపట్నం, చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాలు కూడా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టు విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తోన్న కృషి అభినందనీయం. జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ కూడా తానే బాధ్యతను తీసుకుని ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రీ చేయని సాహసాన్ని ఆయన చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో అధికారులను ఏవిధంగా పరుగులు పెట్టిస్తున్నారో అదేవిధంగా పునరావాసం విషయంలో కూడా చేయాలని నేను తమరిద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. పోలవరం ప్రాజక్టు క్రింద 276 గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. వాటిలో 236 గ్రామాలు నా నియోజకవర్గంలో ఉన్నాయి.

పోలవరం ప్రాజెక్టు కోసం దాదాపు 234 గ్రామాల్లో ప్రజలు త్యాగాలు చేస్తున్నారు. ఈ త్యాగాలు చేసే ప్రజలకు మెరుగైన పునరావాసాన్ని కల్పించాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ.....

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్: కల్పన గారూ.....

శ్రీమతి ఉప్పులేటి కల్పన: అధ్యక్షా, ధన్యవాదాలు. ఇది రాష్ట్రంలో ఉన్న స్వతంత్ర చర్చిల పాస్టర్లుకు సంబంధించిన సమస్య. మన రాష్ట్రంలో కొన్ని పేరొందిన సంస్థలు నడుపుతున్న చర్చిలు ఉన్నాయి. అవి కాకుండా స్వతంత్ర చర్చిలు రాష్ట్రంలో దాదాపు 15 వేల వరకూ ఉంటాయి. వాటిలో పనిచేసే పాస్టర్లు జీవనం గడవడమే చాలా కష్టంగా ఉంది. మన ప్రభుత్వం ఏవిధంగా అయితే దేవాలయాల్లో పనిచేసే పురోహితులకు, మసీదులో పనిచేసే మౌజన్‌లు, ఇమామ్‌లకు గౌరవవేతనం ఇస్తుందో అదేవిధంగా స్వతంత్ర చర్చిల పాస్టర్లకు కూడా గౌరవవేతనం ఇచ్చి వాళ్లను ఆదుకోవాలని నేను తమరిద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ.....

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణ గారూ.....

శ్రీ కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. సైదాపురం నుంచి రాపూరు సింగిల్‌రోడ్డు ఉంది. దానిని డబల్ రోడ్డుగా చేయాలి. అదేవిధంగా, రాపూరు నుంచి పొదలకూరు రహదారిలో బాగా ట్రాఫిక్ ఉండి సింగిల్ రోడ్డు వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో కూడా నేను ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. ఇంతవరకూ దానిగురించి పట్టించుకోలేదు. వీలైనంత త్వరగా ఆ రహదారికి ఎస్టిమేట్లు తయారుచేయించి డబల్‌రోడ్డును నిర్మించవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ.....

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత శాఖకు తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్: సర్వేశ్వరరావు గారూ.....

శ్రీ కిడారి సర్వేశ్వర రావు: అధ్యక్షా, ధన్యవాదాలు. మా ప్రాంతం కొద్దిగా సున్నితమైన ప్రాంతం. ఒకపక్క పోలీసు వ్యవస్థ, మరొకపక్క నక్సలైట్లు. అక్కడ చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. వివిధ కారణాలవల్ల పోలీసులు ఏదో ఒక కారణంతో అక్కడ కొంతమందిని అరెస్ట్ చేసే పరిస్థితి వస్తుంది. చివరకు బెయిలు కోసం కూడా దరఖాస్తు చేసుకోలేక జైలులోనే కొంతమంది మగ్గిపోయే పరిస్థితులు ఉన్నాయి. బెయిలుకోసం దరఖాస్తు చేసుకుందామంటే లాయర్లు కూడా వేలాది రూపాయలు అడుగుతున్నటువంటి పరిస్థితి అక్కడ ఉంది. ఒక పక్కవారికి భోజనం పెట్టారనో, వారితో మాట్లాడారనో, గ్రామానికి వారు వచ్చారనో గ్రామస్తులను పోలీసులు అరెస్ట్ చేస్తోంటే ఆ ప్రాంతంలో ఉండే గిరిజన ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఏరకంగా ఆ సున్నితమైన సమస్యను పరిష్కరించాలో వెంటనే ఆలోచించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ.....

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత శాఖకు తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్: ఆనందరావు గారూ.....

శ్రీ అయితాబత్తుల ఆనందరావు: అధ్యక్షా, మన రాష్ట్రంలో సుమారు 650 మంది మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు పనిచేస్తున్నారు. గ్రూప్-I కేడర్‌లో మొదటి కేడర్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు. చివరి కేడర్ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా ఇస్తారు. మండల పరిషత్తులో అన్ని రకాల డిపార్టుమెంట్లను సమన్వయపరిచి మొత్తం అభివృద్ధి అంతా వీరిద్వారానే జరుగుతుంది. అటువంటి వీరికి పదోన్నతులు లేవు. వి.ఆర్.ఓ.గా జాయిన్ అయిన వ్యక్తి 20 సంవత్సరాలకు ఆర్.డి.ఓ.గా పదోన్నతిని పొందుతున్నాడు. కానీ, ఎమ్.పి.డి.ఓ.గా జాయిన వ్యక్తి 30 సంవత్సరాల

సర్వీసును పూర్తిచేసుకున్నా ఎటువంటి పదోన్నతులు లేక ఎమ్.పి.డి.ఓ.గానే పనిచేస్తున్నాడు. ఇటీవల 6 నెలల క్రితం ఎమ్.పి.డి.ఓ.లకు పదోన్నతినిచ్చినా వారికి ఎక్కడా పోస్టింగు ఇవ్వలేదు. కాబట్టి నేడు మన రాష్ట్రంలో ఎమ్.పి.డి.ఓ.లుగా పనిచేస్తున్న 650 మంది చాలా నిరుత్సాహంగా ఉన్నారు. వారిలో సుమారు 200 మంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు. వారు కూడా పదోన్నతులకు నోచుకోలేదు. అందువల్ల, ఆ మండల పరిషత్ అభివృద్ధి అధికారులందరికీ పదోన్నతులు, వారిలో ఎస్సీ, ఎస్టీలకు కూడా పదోన్నతులు కల్పించి వారికి పోస్టింగు విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని నేను మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ.....

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత శాఖకు తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్: హనుమంతరాయ చౌదరి గారూ,

శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం)ః అధ్యక్షా, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇంతవరకూ 10వ తరగతి వరకూ చదివే బాలికలకు హాస్టల్ వసతి లేదు. ప్రక్కన 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉండే మండలాల్లో హాస్టల్ వసతి ఉంది కానీ కళ్యాణదుర్గంలో లేదు. దయచేసి అక్కడ బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలని ఇక్కడున్న శ్రీ కూన రవికుమార్ గారికి నేను చాలాసార్లు విన్నవించాను. అది ఇంతవరకూ జరగలేదు.

రెండవది, అక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటుచేయాలని విద్యాశాఖ మంత్రిగారిని కోరితే, వారు కళాశాలను మంజూరు చేశారు గానీ ఇంతవరకూ అక్కడ పనులు ప్రారంభం కాలేదు.

మూడవ విషయం. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రెండు గ్రామాల్లో దేవస్థానం భూమి తప్ప వేరే భూమి లేదు. వేపులపర్తి మరొక గ్రామం కూడా ఉంది. ఆ పేదలకు పట్టాలివ్వడానికి సదరు అంశం కోసం మంత్రివర్గం ఆమోదం తీసుకోవాలని అంటున్నారు. కావున ఈ అంశంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. వీటిని సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్: అప్పలనాయుడు గారూ.....

డా. కొండపల్లి అప్పల నాయుడు (గజపతినగరం): అధ్యక్షా, ధన్యవాదాలు. ఏదైతే మన ప్రభుత్వం రైతే రాజు అన్న నినాదంతో పనిచేస్తుందో ఆ రైతులు పండించిన ధాన్యం పి.పి.సి. కేంద్రాలద్వారా అమ్ముకుని 24 గంటలు తిరగక ముందే చెల్లింపులు చేయడం కూడా జరుగుతోంది. దానివల్ల రైతులు చాలా సంతృప్తికరంగా ఉన్నారు. ఈ అవకాశం చూసుకుని చాలా గ్రామాల్లో రైస్‌మిల్లులు పెడుతున్నారు. ఈ రైస్‌మిల్లులు పెట్టే విధానం చాలా దారుణంగా ఉంది. గ్రామాల మధ్యలో రైస్‌మిల్లులు పెట్టడం, 2 టన్స్ పెర్ అవర్ కెపాసిటీ ఉన్న మిల్లులు పెట్టడం, 6 టన్స్ పెర్ అవర్ కెపాసిటీ ఉండే మిల్లులు గ్రామాల్లో పెట్టడం వల్ల, ఆ చుట్టుప్రక్కల నివసించే ప్రజలందరికీ లివర్ వ్యాధులు, శ్వాసకోస సంబంధ వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనలను రైస్‌మిల్లుల యజమానులు అతిక్రమించినట్లు కనిపిస్తోంది కాబట్టి, ఆ నిబంధనలను వారికి కూడా వర్తింపజేయాలని, ఆ రైస్‌మిల్లులను నివాసప్రాంతాలకు దూరంగా తరలించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారూ.....

శ్రీ ఎన్. అమరనాథ్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత శాఖకు తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్: పల్లా శ్రీనివాసరావు గారూ.....

శ్రీ పల్లా శ్రీనివాసరావు (గాజువాక)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మా గాజువాక నియోజకవర్గంలో ప్రజలు నా వద్దకు వచ్చి అనేక సమస్యలపై పిటిషన్లను ఇవ్వడం జరిగింది. వాటిని తమరిద్వారా పిటిషన్ల కమిటీకి అందజేయాలని నేను కోరుతున్నాను.

(గౌరవసభ్యులు పిటిషన్లను అందజేశారు.)

మిస్టర్ స్పీకర్: జయరాములు గారూ...

శ్రీ తిరివీది జయరాములు (బద్వేలు): అధ్యక్షా, బద్వేలు నియోజకవర్గంలో ఉన్న అట్లూరు మండలంలో దాదాపు 22 సోమశిల ముంపుగ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాల్లోని కొంతమంది ప్రజలకు ఇంతవరకూ రిహాబిలిటేషన్ కల్పించలేదు. ఎస్.వెంకటాపురం అనే గ్రామం ప్రక్కనే నాలుగున్నర ఎకరాల స్థలాన్ని 1986 సంవత్సరంలోనే కేటాయించారు. ఇంతవరకూ వారికి పొసెషన్ సర్టిఫికెట్లు గానీ, పట్టాలు గానీ ఇవ్వలేదు. అక్కడ మలిదేనిపట్నం అనే గ్రామస్థులకు ఆ ప్రాంతంలో కేటాయించబడిన స్థలాన్ని అతి త్వరలో వారికి పట్టాలు మంజూరుచేసే ఏర్పాటుచేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర: సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

MR. SPEAKER: Now, Tea Break for fifteen minutes.

(Then the House adjourned for Tea Break at 12.49 PM)

1.10 PM

(తేనీటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.1.17 నిమిషములకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

"THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION (AMENDMENT) BILL, 2018. "

MR.SPEAKER : Introduction of the Government Bill. I request the Minister for Finance and Legislative Affairs (on behalf of the Chief Minister) to move the motion for leave to Introduce.

"The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018. "

SRI YANAMALA RAMAKRISHNUDU : (on behalf of Chief Minister) Sir, I beg to Move:

That leave may be granted the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018.

MR.SPEAKER : Now, the Question is:

"That the Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be Introduced."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I request the Minister for Finance and Legislative Affairs (on behalf of the Chief Minister) to move the motion for taking into consideration.

"The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018. "

SRI YANAMALA RAMAKRISHNUDU (on behalf of Chief Minister) : Sir I beg to Move:

"The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be taken into consideration.

MR.SPEAKER : Motion moved. Now, discussion on the principles of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, చాలా చిన్న బిల్లు. తమరు కూడా డాక్టరే కాబట్టి మీకు కూడా తెలుసు. ఎమర్జెన్సీ ఉంది కాబట్టి బిల్ పాస్ చేయాలి. కౌన్సిల్‌కు వెళ్లాలి, కౌన్సిల్‌లో కూడా పాస్ చేయాలి. టైం అవుతోంది. దయచేసి ఈ సభ అంతా కూడా బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

1:20 P.M

MR.SPEAKER : Now, the Question is:

"The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018 be taken into consideration.

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the Question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

MR.SPEAKER: "That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Finance and Legislative Affairs (on behalf of the Chief Minister) to move motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, I request "The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018 Bill be passed.

MR.SPEAKER: Now, the Question is:

"The Andhra Pradesh Medical Practitioners Registration (Amendment) Bill, 2018 Bill be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.SPEAKER: House adjourned for Lunch Break for Half an hour.

(Then the House adjourned at 01:20 P.M)

2.10 PM

(భోజన విరామానంతరం తిరిగి సభ మధ్యాహ్నం గం.2.10 ని.లకు సమావేశమైనది.
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్ ః గౌరవ ముఖ్యమంత్రి గారిచే ఒక తీర్మానం ప్రవేశపెట్టడం జరుగుతుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా,

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో ఇటీవల జరుగుతున్న పరిణామాలపై

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం

తేదీః 06-04-2018

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 (సవరణ చట్టం 2015) లో కొన్ని నిబంధనలను సవరిస్తూ డా. సుభాష్ కాశీనాథ్ మహాజన్ వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 20-03-2018న వెలువరించిన తీర్పు దేశవ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీల మనోభావాలను గాయపరిచింది.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 'నిందితులకు ముందస్తు జామీను ఇవ్వకూడదన్న ఆంక్షలు వర్తించవని, ఉన్నత అధికారి లిఖితపూర్వక అనుమతి లేనిదే వారిని అరెస్టు చేయరాదని, అరెస్టు చేయడానికి వారం రోజులు గడువు తీసుకోవచ్చని' పేర్కొన్నది.

అయితే, ఈ మార్గదర్శకాలపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత నెలకొంది. ఈ తీర్పుపై దేశంలోని విభిన్న వర్గాలు, సామాజిక ఉద్యమ కారులు, రాజకీయ పార్టీల నుంచి తీవ్ర నిరసనలు నెలకొన్నాయి. చట్టాన్ని నీరుగార్చేలా, చట్టస్ఫూర్తికి విఘాతం కలిగించేలా చర్యలు తీసుకోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర, దిల్లీ తదితర రాష్ట్రాలలో ఆందోళనలు, అల్లర్లు చెలరేగి 11 మంది మృతికి దారితీయడం, అనేకమంది పోలీసులతో సహా వందలాదిమంది గాయపడడం, జననష్టం, ఆస్తి నష్టానికి కారణం కావడం దురదృష్టకరం, బాధాకరం, దీనిపై ఈ సభ తీవ్ర ఆవేదనను తెలియజేస్తోంది.

ఈ తీర్పును సమీక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ గౌరవ రాష్ట్రపతి గారికి, గౌరవ ప్రధానమంత్రి గారికి 03-04-2018న లేఖలు వ్రాయడం జరిగింది.

ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యంఏమంటే... 'కులం పేరుతో ఎస్సీ, ఎస్టీలపై ఇతరులు సాగించే దూషణలు, వేధింపులు, దాడులు, అత్యాచారాలు తదిదర అకృత్యాల నుండి బడుగు బలహీన వర్గాలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించడం'.

అత్యాచారాల నిరోధక చట్టం ఎస్సీ, ఎస్టీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. వారిలో మనోధైర్యాన్ని కల్పించింది. ఈ చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నారనే ఉద్దేశంతో అసలు చట్టం చేసిన స్ఫూర్తికే తూట్లు పొడవడం సమంజసం కాదు.

ప్రజాస్వామ్యంలో ఏ మార్పులైనా సమగ్ర చర్చ ద్వారానే జరగాల్సి ఉంది. ఆరోగ్యకరమైన చర్చ ద్వారానే సమాజంలో సమూల మార్పులు రావాలి. నిర్దోషులు శిక్షింపరాదనేది అందరికీ ఆమోదయోగ్యమైన అంశమే. అదే సమయంలో నిర్దోషుల ముసుగులో దోషులు తప్పించుకోకుండా చూడాల్సిన బాధ్యత న్యాయస్థానాలపైనే ఉంది. ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం దళితులకు రక్షణ కవచం లాంటిది. దీనిని నీరుగార్చడానికి జరుగుతున్న ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలి.

దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఇంటర్వీనింగ్ అప్లికేషన్ (మధ్యవర్తిత్వ పిటిషన్)ను సుప్రీంకోర్టులో దాఖలు చేయుటకు తగిన చర్యలు తీసుకొనడమైనది.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం స్ఫూర్తిని కాపాడాలని, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలలో సాంఘిక భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని, రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తిని పరిరక్షించడానికి కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గౌరవ శాసనసభ తీర్మానం చేస్తుంది.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈరోజు సమాజంలో సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు ఉన్నాయి. అదే సమయంలో కొన్ని వర్గాలు ఇంకా కూడా అట్టడుగున ఉండే పరిస్థితులున్నాయి. అంతేకాకుండా నిన్న ఏదైతే సుప్రీం కోర్టులో వచ్చిన నిర్ణయం తరువాత దేశంలో ఆందోళనలు నెలకొనడం, చాలా ప్రదేశాల్లో ఉద్రిక్తతలకు దారితీసే పరిస్థితి వచ్చింది. అయితే తెలుగుదేశం పార్టీ ఇప్పుడే కాదు మొదటి నుంచి కూడా దళితులకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంది. మొదటిసారి మహేంద్రనాథ్ అని ఫైనాన్స్ మినిష్టర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. ఆరోజు కూడా ముందుకు పోయాం.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు ఆహార భద్రత క్రింద రూ.2 కు కేజీ బియ్యం తీసుకొరావడం, పేదవారందరికీ పక్కా ఇళ్లు ఉండాలి, గుడిసెలు కాదు అని పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం, పేద పిల్లలు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టి SC Social Welfare Schools పెడితే

ఎస్సీ, ఎస్టీ ప్రజలే ఎక్కువగా లాభం పొందారు. ఆ తరువాత దేశంలో చూస్తే Residential Schools concept వచ్చింది.

గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే సమస్య మళ్లీ వస్తే ఆనాడు జస్టీస్ పుణ్యయ్య కమీషన్ వేశాం. ఆరోజు రాష్ట్రంలో చాలా ఆందోళన వచ్చి రెండు గ్లాసుల విధానం ఉంది, ఎక్కడైనా టీ షాపులు ఉంటే, అదే సమయంలో వివక్షత ఉంది, గ్రామాల్లో నీళ్లు తీసుకోవాలంటే సమస్య ఉంది, దేవాలయాలకు పోవాలంటే సమస్య ఉంది, ఇది మంచిది కాదని చాలమంది నాకు రెప్రజెంట్ చేసినపుడు ఆనాడు జస్టీస్ పుణ్యయ్య కమీషన్ వేశాం. కమీషన్ రెకమెండేషన్ తెప్పించాం. ఆ రెకమెండేషన్ల ఫలితమే ఈరోజు ఎస్సీ, ఎస్టీ కమీషన్ కూడా వేశామని మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదేకాకుండా ఆరోజు ఎమ్మార్వోను, ఎస్సైని, మండల అధికారులను ఒక టీంగా పెట్టి అన్ని గ్రామాలకు పంపించి ఎక్కడా కూడా వివక్షత లేకుండా చూడడం కోసం అన్ని విధాలా ప్రయత్నం చేశాం. దానివల్ల చాలావరకు కంట్రోల్ అయ్యింది.

ఈ రెకమెండేషన్స్ ప్రకారం Vigilance and Monitoring Committees వేయడం Sub-Division level లో విజిలెన్స్ పెట్టడం, మానిటరింగ్ కమిటీలన్నీ కూడా పర్యవేక్షణ చేసి ఎక్కడా కూడా ఎలాంటి అట్రాసిటి కేసులు కాకుండా ముందుకు వెళ్లే పరిస్థితి వచ్చింది. ప్రస్తుతం 13 మొబైల్ కోర్టులు పెట్టాం. సెషన్ కోర్టులు 13 ఉన్నాయి, ఒక స్పషల్ కోర్టు పనిచేస్తోంది. ఇవన్నీ కూడా ఒక నమ్మకాన్ని కల్పించాలి. నమ్మకాన్ని కల్పించి ఎవ్వరూ కూడా, ఎక్కడా కూడా అధైర్యపడకుండా మనోధైర్యంతో ముందుకు పోవాలి.

రెండో విషయం ఆలోచించినపుడు ఎవరైనా అట్రాసిటి చేయడానికి భయపడే పరిస్థితి రావాలి. ఇంకోపక్క మానిటరీ బెనిఫిట్, ఎవరైనా బాధితుడు ఉంటే అలాంటి వారికి ఇప్పడు రూ.8,25,000లు కేసును బట్టి, అట్రాసిటిని బట్టి పరిహారం ఇచ్చే పరిస్థితులు ఉన్నాయి. అదేవిధంగా Protection of Civil Rights (PCR) Act ను, Prevention of Atrocities (PoA) Act ను పగడ్బందీగా అమలు చేస్తున్నాం. ఇవన్నీ కూడా ఎక్కడికక్కడ ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నాం. కాబట్టి మన రాష్ట్రంలో ఎవరికీ, ఎక్కడా ఇబ్బంది లేని విధానంతో మనం ముందుకు పోతున్నాం.

ఇవే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈ ప్రభుత్వం పెద్దఎత్తున చేస్తోంది. అందులో ఒకసారి గమనిస్తే, ఈ నాలుగు సంవత్సరాల్లో దళితుల కోసం గ్రామాల్లో సిమెంట్‌రోడ్లు గానీ, వారికి బడ్జెట్‌ను కూడా ఘణనీయంగా పెంచాం. పదేళ్ల కాంగ్రెస్ హయాంలో ఎస్సీ కార్పోరేషన్ ఏడాదికి రూ.68 కోట్లు ఖర్చు పెడితే, 2017-18లో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రూ.2,713 కోట్లు ఖర్చుపెట్టాం, అదీ అప్పటికీ, ఇప్పటికీ వ్యత్యాసమని నేను తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోపక్కన, సబ్ ప్లాన్‌ను పర్‌ఫెక్ట్‌గా అమలుచేయడం, గ్రామాల్లో పెద్దఎత్తున రూ.1,388కోట్లు ఖర్చుపెట్టి 5,384 కిలోమీటర్లు ఈ దళితవాడల్లో సిమెంట్ రోడ్లు వేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది కాకుండా, బడ్జెట్‌ను పెద్దఎత్తున కేటాయించాం. మూడేళ్లల్లో రూ.19,536కోట్లు ఖర్చుపెట్టాం, ఈ సంవత్సరం 2017-18లో రూ.9,837 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది.

2.20PM

అంబేడ్కర్ 125 జయంతి పురస్కరించుకొని చూస్తే ఒక 140ఇనోవా కారులు ఇచ్చాం. ఇంకొకపక్కన పెద్ద ఎత్తున ఎక్కడికక్కడ వీళ్లకు ఏవిధంగా సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఇవ్వాలో ఇచ్చే పరిస్థితికి తీసుకుపోతున్నాం. అదేమారిగా ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం గానీ, అంబేడ్కర్ ఓవరిసీస్ విద్యానిధి గానీ పెద్ద ఎత్తున అమలు చేస్తున్నాం. ఫస్ట్ టైం, ఎవరైనా చదువుకోవాలంటే 10లక్షల రూపాయలు విదేశాల్లో నచ్చిన చోట చదువుకోడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. (సభ్యులు బల్లలు చరిచారు) ఒకప్పుడు 2లక్షల రూపాయలు ఆదాయ పరిమితి ఉంటే దానిని 6లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను. ఈవిధంగా ఒకటి కాదు, రెండు కాదు, చాలా కార్యక్రమాలు పెట్టాం. ఈ కార్యక్రమాల వల్ల ప్రజల్లో చాలా చైతన్యం వచ్చే పరిస్థితి వచ్చింది. ఇటీవల కాలంలో కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు వస్తే దానిపైన కఠినమైన చర్యలు తీసుకొని ఎక్కడికక్కడ అవన్నీ కూడా కంట్రోల్ చేస్తున్నాం. ఈ సభ ద్వారా నేను ఒకటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి విజ్ఞప్తి చేస్తున్నాను. దళితుల హక్కులు కాపాడాలి, ఎక్కడికక్కడ వాళ్ల మనోభావాలను మనం పరిరక్షించాల్సిన అవసరముంది, వాళ్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ఈరోజు మనం చూస్తే చాలా మంది దళితులకు ఆస్తులు

లేవు, వాళ్ల కాయ కష్టమే, శ రీర కష్టంతో పని చేసుకొని ముందుకు పోయే పరిస్థితిలో ఉన్నారు. అలాంటప్పుడు మనం ఆలోచించాల్సింది ఒకపక్కన సామాజికంగా వెనుకబడి ఉన్నారు, ఇంకా కొన్ని గ్రామాల్లో అగ్రవర్ణాల్లో గానీ, ఇలాంటి దళితుల్లో గానీ వివక్షత చూపించే కార్యక్రమం జరుగుతోంది. అట్లా గాకుండా రాజకీయ నాయకులుగా మనందరం బాధ్యత తీసుకోవాలి. ఎక్కడికక్కడ మనం ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సి ఉంది. అందుకనే మొట్టమొదటిసారిగా మీరు చూస్తే తెలుగుదేశం పార్టీ తరపున కూడా "దళిత తేజం" పెట్టి దళితుల్లో ఆత్మగౌరవాన్ని పెంచాలని (సభ్యులు బల్లలు చరిచారు) అదే సమయంలో ఏ విధంగా ముందుకు పోతే వాళ్ల జీవితాల్లో ఇంకా బాగా మెరుగైన జీవన ప్రమాణాలు వస్తాయే వాటికి కూడా శ్రీకారం చుట్టామని తెలియజేసుకుంటున్నాను. అదేసమయంలో కేంద్ర ప్రభుత్వం దళితుల హక్కులను కాపాడవలసిన అవసరముంది, ఎక్కడా కూడా వివక్షత లేకుండా వాళ్లను గౌరవించే పరిస్థితి రావాలి. రాజ్యాంగంలో ఏవైతే పొందుపరిచారో ఆ రాజ్యాంగ స్ఫూర్తితో దళితులకు న్యాయం జరిగే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తీసుకోవాలని తెలియజేసుకుంటూ ఈ తీర్మానం ద్వారా మనం కూడా సుప్రీంకోర్టులో ఇంప్లీడ్ అవుతున్నాం. మనం కూడా ఫైట్ చేస్తాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గట్టిగా ఫైట్ చేసి దళితుల హక్కులను కాపాడటం కోసం అన్ని విధాలా ముందుకు పోవాలని చెప్పి శాసనసభ ద్వారా మనం తీర్మానం చేస్తున్నాం. దీనిపైన చర్య తీసుకోవాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని రిక్వెస్ట్ చేస్తూ ఎప్పుడూ కూడా దళితుల హక్కులను కాపాడతాం. అందరితో సమానంగా దళితులు పైకి వచ్చే వరకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పి తెలియజేస్తున్నాను.(సభ్యులు బల్లలు చరిచారు) మొన్ననే అంబేడ్కర్ 125సంవత్సరాలు పురస్కరించుకొని పెద్ద ఎత్తున ఇక్కడ మెమోరియల్ కడుతున్నాం. 20ఎకరాలు ఇచ్చాం. రేపు 14వ తారీఖున ఫౌండేషన్ కూడా వేస్తున్నాం. నిన్న జగ్జీవన్‌రాం గారి జన్మదినాన్ని పురస్కరించుకొని నిన్ననే మనం ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పది ఎకరాల్లో 50కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి "సమత సాధికార వనం" అనే పేరు పెట్టి మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. ఇలాంటివన్నీ వాళ్లకు ఒక స్ఫూర్తి, వాళ్లు పనిచేసిన విధానం. దళితులకు ఒక ఆత్మస్థైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని ఇచ్చేవిధంగా ఉండాలి. అందరం కలిసి ఏవిధంగా ముందుకు పోవాలి. ఇలాంటి నాయకుల స్ఫూర్తిని తీసుకొని ముందుకు పోవాలని తెలియజేసుకుంటున్నాను. మరొక్కసారి ఈ సభ ద్వారా రాష్ట్రంలో ఉండే ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మనషుల్ని మనుషులుగా చుద్దాం, అందరం కలిసి ఉందాం, కలిసి ఉండి అందరి అభివృద్ధి, పేదరికాన్ని తగ్గించడానికి, సామాజిక అసమానతలను పూర్తిగా నివారించడానికి ఏవేవి చేయాలో అవన్నీ చేయాలి. అంతవరకు దళితులకు హక్కులు ఉండాల్సిన అవసరముంది, ఆ

విషయం గుర్తు పెట్టుకొని, ప్రతీ ఒక్కరూ ఈ దేశంలో సత్ప్రవర్తనతో ఉండాలని కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను. (సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ ः యామినీబాల గారూ.

శ్రీమతి బి.యామినీబాల (శింగనమల)ः ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు దళితులు, దళితులు ఎదుర్కొనే సమస్యల గురించి చర్చించి ఒక మంచి తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మీ అనుమతితో కొన్ని అంశాలు చర్చించాలని, ఆ దళితులు ఏమి కోరుకుంటున్నారో అని గతానికి వెళితే, చట్టం, న్యాయం అనేవి మన భారత రాజ్యాంగాన్ని రచించినటువంటి డా.బాబా సాహేబ్ అంబేడ్కర్ గారు చట్టాలు ఎన్ని రూపొందించినా చట్టం తన పని తాను చేసుకుంటూ, చట్టాన్ని చక్కగా అమలు పరిచినప్పుడే ఆ చట్టం యొక్క ప్రాధాన్యత నెరవేరుతుందని, సామాన్యుడికి కూడా న్యాయం జరుగుతుందని ఆరోజు రాయడం జరిగింది. ఒకసారి రాజ్యాంగాన్ని చూసుకున్నప్పుడు ధృడమైన గణతంత్ర రాజ్యాంగం. అందులో ప్రతీ ఆర్టికల్ రాసిన తరువాత బ్రీఫింగ్ అనేది స్వహస్తలతో రాయడం జరిగింది. ఈ రాజ్యాంగం కూడా పలు దేశాలు సందర్శించి ఆయా దేశాల్లో అత్యద్భుతంగా ఉన్న అంశాలను తీసుకొని లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది. అందులో ఆరోజు లౌఖిక రాజ్యమైనటువంటి మన భారత దేశంలో విభిన్న మతాలు, భిన్నత్వంలో ఏకత్వం అనేటువంటిది సూచనగా ఆరోజు పెద్దలు సూచించిన సూచనలు అన్నీ కూడా పరిశీలనలోకి తీసుకొని మతాలు, కులాలు, అదేవిధంగా చాలా సున్నితమైనది, మతం అనేటువంటి ఒక నమ్మకం, అందరిని గౌరవించే దిశగా ఆరోజు ప్రతీ ఒక్క అంశాన్ని కూలంకుషంగా రాజ్యాంగంలో రచించిన టువంటి బాబాసాహేబ్ అంబేడ్కర్ గారు, సమాజంలో మనుషులుగా జన్మించినటువంటి దళితులందరికి కూడా సమూచితమైన స్థానం రావాలన్నా అది రిజర్వేషన్ల రూపంలో రచించబడింది. ఆ తరువాత కాలక్రమంలో ఎన్నో మార్పులు, చేర్పులు వచ్చినప్పటికి కూడా ఓటు అనేది కాకుండా వారి ప్రగతికి, వారికంటూ సమాజంలో ఒక గుర్తింపు ఇవ్వాలన్నప్పుడు అటు విద్య, సామాజిక పరంగా అభివృద్ధి చెందినప్పుడే వారు సహజంలో సమూచిత స్థానం పొందుతారని గమనించినటువంటి మన పార్టీ అధ్యక్షుల వారు ఆరోజు నందమూరి తారక రామారావు గారు కూడా అంబేడ్కర్ గారి ఇజం, నా ఇజం అనేటువంటిది చాటి చెప్పి ఆరోజు మహేంద్రనాథ్ గారిని ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించడం జరిగింది. అదే క్రమంలోనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిగారిని, ఇటు అసెంబ్లీలో ప్రతిభా భారతి గారిని నియమించడమేకాకుండా అత్యున్నతమైన పదవి అయిన రాష్ట్రపతి

పదవికి కూడా శ్రీ కె.ఆర్ నారాయణగారిని సూచించి వారిని బలపరచడం జరిగింది. అదేవిధంగా వజ్ర సంకల్పంతో ఉన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అని పెట్టి కోట్లాది రూపాయలు గత ప్రభుత్వాలను ఒకసారి గమనించినట్లయితే దళిత వాడలు పోవాలన్నా, అక్కడున్న పరిస్థితులకు పోలేక, వీధి మొదట్లో ఆచెట్టు మొదట్లోనే భూస్వామి దగ్గర కూర్చొని మాట్లాడి పంపించిన రోజుల నుంచి ఈరోజు "దళిత తేజం –తెలుగుదేశం" కార్యక్రమాలకు మేము వెళ్లినప్పుడు అద్భుతమైన రహదారులు, ఉచిత కరెంటు, అదేవిధంగా అక్కడున్నటువంటి బాలబాలికలు మొదలుకొని దళితులు అయినటువంటి పేదవాళ్లు, ఈరోజు సమాజం ఎంత అభివృద్ధి చెందినప్పటికి కూడా ఆర్థిక అసమానతలను ఒకసారి చూసినప్పుడు ఆకాశానికి, భూమికి ఉన్నటువంటి వ్యత్యాసం కల్పిస్తుంది. ఆ అసమానతలను తగ్గించాలంటే విద్యతోటే మార్పు అని నమ్మిన గౌరవ ముఖ్యమంత్రి, ఈరోజు మా దళిత సోదరులు కూడా జ్ఞానం కలిగిన పిల్లలను అభివృద్ధి పథంలో విదేశాలకు వెళ్లి విద్యను చదువుకునేలా వజ్రం కూడా భూమిలోనే దొరుకుతుంది, దానిని 360 కోణాల్లో సానపెట్టినప్పుడే అది నాణ్యమైన వజ్రంగా ఒక అభరణంలో పొందేందుకు దానికి సముచిత స్థానం లభిస్తుంది. ఆ దిశగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు సంపూర్ణమైనటువంటి లక్ష్యంతోటే ఈ దళితులను ముందుగా నడిపించాలనే ఒకే ఒక్క ధ్యేయంతోటే ఈ రోజు సబ్‌ప్లాన్‌లో కేటాయించిన ప్రతీ ఒక్క పైసా కూడా అర్థవంతంగా, సముచిత స్థానాన్ని కల్పించి వారికి కేటాయించిన నిధులు వారికే ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఈదిశగా శ్రీ నక్క ఆనందబాబుగారు... మనం గమనించినప్పుడు సబ్‌ప్లాన్‌లు, చట్టాలు, న్యాయాలు ఉన్నాయి. అవి ఎంతవరకు క్రియా రూపంలో దాల్చి ప్రతీఒక్కరు ఉత్తేజంగా, విద్యావంతులుగా సముచిత స్థానం పొందుతున్నారంటే తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని గర్వంగా చెబుతున్నాను. ఎందుకంటే తీసుకున్న నిర్ణయాలు, కేటాయించిన నిధులు కూడా ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉండేందుకు వారికి తగిన విద్యార్హతలను బట్టి వారికి ఉన్న జ్ఞాన అంశాలను బట్టి ఈరోజు సముచిత స్థానం కల్పిస్తూ ముందుకు తీసుకువెళుతున్నటువంటి ఈ తరుణంలో ఒక పిడుగు పాటుగా ఈరోజు మనం న్యాయవ్యవస్థను ప్రశ్నించడం లేదు, ఒక చట్టం గానీ, ఒక పాలసీ మేకర్స్ గానీ పలు విధాలుగా చర్చించి ఒకసారిగా అన్ని రంగాల్లో ఉన్నటువంటి కళాకారులు అయితేనేమి, విజ్ఞాన వంతులు అయితేనేమి, ఆర్థిక వేత్తలు అయితేనేమి అందర్నీ కూడా ఒకచోట సమావేశపరచి, ఒక ప్లాటుఫాం అనేది తీసుకువచ్చి, వారితో చర్చించి నిర్ణయాలు తీసుకుంటే బాగుండేది.

ఏది ఏమైనా కానీ సున్నితమైన అంశంలో వారిలో ఉన్న ఆందోళన, అభద్రతా భావం, అసహనం ఉంది. రాష్ట్ర స్థాయిలోనే కాదు, దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాం. సమాజంలో అట్టడుగున్న ఉన్న మేమందరం కూడా మా తల్లిదండ్రులు విద్యాబుద్ధులు నేర్పడంతో చదువుకొని ఈ స్థాయికి వచ్చాం. ఆర్థికంగా వెనుకబడడమే గాకుండా, ఆరోగ్యపరంగా, సామాజికపరంగా అవకాశాలు ఉన్నప్పటికీ అసమానతలు కొండంత ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ సభలో పెట్టిన తీర్మానాన్ని సభ్యులందరూ ఆమోదించి అసమానతలు, అసంతృప్తి, అభద్రతాభావాలను తొలగించే దిశగా గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకొన్న ఈ నిర్ణయాన్ని మేమందరం బలపరుస్తున్నాం. మాటలకు, చేతలకు చాలా తేడా ఉంటుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించాలి. అవి చేస్తాం, ఇవి చేస్తామని చెప్పే ప్రభుత్వాల కంటె క్రియాశీలంగా ఉండే తెలుగుదేశం ప్రభుత్వంలో పలు అంశాలను బలోపేతం చేస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మేమందరం బలపరుస్తున్నాం. ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల అత్యాచారాల నిరోధక చట్టం గురించి ఇటీవల జరుగుతున్న పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ శాసనసభా నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉన్న కమిట్‌మెంట్‌ను, ఈ రెండు వర్గాలు సామాజిక సమానత్వం సాధించాలనే నినాదంతో ప్రత్యేక శ్రద్ధను, ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ వర్గాల పట్ల వారికున్న నిబద్ధతను ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. భారతదేశంలోని సగటు పౌరుడికి రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాపాడవలసిన నైతిక భాధ్యత న్యాయస్థానాలపై ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా దేశంలోని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిపాలనను వికేంద్రీకరిస్తూ ముందుకు వెళ్లవలసిన అవసరముంది. అది రాజ్యాంగ స్ఫూర్తి. కానీ దానికి భిన్నంగా ఇపుడు సుప్రీంకోర్టు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన తీర్పును ఇవ్వడంతో భారతదేశంలో నిమ్న కులాలుగా పిలవబడుతున్న షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలలో చాలామంది ప్రజాస్వామ్య విలువల పట్ల, సమాజంలోని విలువలను కాపాడాలనే ఆలోచన ఉన్నవారందరూ దీనిపై స్పందించారు. ఈ మధ్య కాలంలో మనమందరం వింటున్నాం. కోర్టులు రాష్ట్రాలు, కేంద్ర పరిపాలనలో తలదూరుస్తూ, రాజ్యాంగం అందించిన అనేక విషయాలలో తలదూరుస్తూ సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తుండడంతో సమాజంలో అశాంతి రేకిత్తించడానికి వస్తున్న సూచనలను మనం గమనిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీల హక్కులను కాపాడాల్సిన తరుణంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంలో వారికున్న ఆయుధం, కవచంలాంటి హక్కును, వారు కూడా మేమూ సమానమే, మాకు కూడా స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, స్వాతంత్ర్యం ఉందనే భావనలో మేం దళితులుగా ముందుకు వెళ్తున్నాం. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తరవాత వెనుకబడిన కులాలు, ఎస్సీ, ఎస్టీలు ఆత్మవిశ్వాసంతో నడుస్తున్న నేపథ్యం ఈమధ్య కాలంలో ఉంది. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కాదు. భారతదేశంలోని మొత్తం షెడ్యూల్డు కులాలు,

పెడ్యూల్డు తెగల మనోభావాలను కానీ ఇటీవల సుప్రీంకోర్టు మార్చి 20వ తేదీన ఇచ్చిన తీర్పుతో దెబ్బతీసింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో ముఖ్యమంత్రిగారు నిన్ననే దిల్లీ నుంచి రావడం, శాసనసభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతోబాటు ఆ తీర్పు తెలిసిన వెంటనే మొట్టమొదటిగా స్పందించినది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారే. ఆ తరవాతే దేశంలోని అనేక పార్టీలు, సంస్థలు, వ్యక్తులు స్పందించారు. దళితులు, గిరిజనుల విషయంలో మొట్టమొదటిగా స్పందించినది ముఖ్యమంత్రిగారే. చట్టంలో సవరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన వెసులుబాటు న్యాయబద్ధంగా లేదు, ఎస్సీ, ఎస్టీల హక్కులకు భంగం కలిగేలా ఉందని, దీనిని పునఃసమీక్షించాలని మొట్టమొదటి స్పందించినది ముఖ్యమంత్రిగారే. అందుకు యావత్తు దళితులందరూ ముఖ్యమంత్రరిగారికి చేతులు జోడించి నమస్కరిస్తున్నారు. నిన్నా, మొన్న అనేక వర్గాలవారు న్యాయం, ధర్మం అమలుకావాలని కోరుకునే ప్రజలు ఈరోజు ఉన్నారు. కానీ దానికి భిన్నంగా సుప్రీంకోర్టు ఏకపక్షంగా కనీసం సమీక్షించకుండా వ్యవహరిస్తున్నది. సుప్రీంకోర్టు ఏ ఒక్క వర్గానికోసం ఉన్నది కాదు. దేశంలోని 125కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ దేశ ప్రజల సౌభ్రాతృత్వాన్ని, దేశంలో సమానత్వాన్ని అందించి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత సుప్రీంకోర్టుకు ఉంది. రాజ్యాంగం కల్పించిన స్ఫూర్తిదాయకమైన సూత్రాలను మనం కూడా అమలుచేయాలని వాటిని గమనించిన తెలుగుదేశం పార్టీ గతంలో ఎన్టీ రామారావుగారు కానీ, ఇపుడు చంద్రబాబు నాయుడు గారు గానీ రాజ్యాంగం ప్రసాదించిన స్ఫూర్తిదాయక సూత్రాలను అమలుచేయాలని 1995వ సంవత్సరంలోనే ఆంధ్రప్రదేశ్‌లో మనం ఒక చట్టం తీసుకొచ్చాం. (బెల్)

మన రాష్ట్రంలో జస్టిస్ కె.పున్నయ్య అధ్యక్షతన కమిటీ వేసి ఎస్సీ, ఎస్టీ నిరోధక చట్టం సక్రమంగా అమలుచేయాలని, ఎస్సీ, ఎస్టీలు ధైర్యంగా బతకాలని, ఆత్మస్థైర్యంతో జీవించాలని ముఖ్యమంత్రిగారు కమీషన్ వేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాకముందు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎపుడూ కూడా దళితులు, గిరిజనుల గురించి ఆలోచించలేదు. కేవలం పెడ్యూల్డు కులాలను వారొక ఓటు బ్యాంకుగా చూశారు. కాంగ్రెస్ అంటేనే దళితులు, దళితులు అంటేనే కాంగ్రెస్ పార్టీ అంటూ దళితులను కేవలం ఒక ఓటుబ్యాంకుగా చూశారు. దళితులను కూడా సంస్కరించాలని, వారిని కూడా అభివృద్ధిలోకి తీసుకురావాలని, వారిని కూడా విజ్ఞానవంతులను చేయాలని, సమాజంలో వారు కూడా ఆత్మాభిమానంతో, ఆత్మగౌరవంతో నడవాలని, ముందుగా దళితులనే ముందుకు నడిపించాలని లక్ష్యంగా పెట్టుకొని ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికోసం జస్టిస్ కె.పున్నయ్య గారి అధ్యక్షతన కమీషన్‌ను నియమించడం జరిగింది. అందులో 42 అంశాలను పేర్కొన్నారు. ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకొనేవరకు దళిత, గిరిజన వర్గాలు వారు ఏ వృత్తిలో ఉన్నా, ఏ పనిలో ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా వారు కూడా అందరితో సమానంగా ఉండాలని, అలా ఉండడానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని, ప్రభుత్వం కూడా కేవలం రాజ్యాంగానికి లోబడే చట్టాలు చేయాలనే గొప్ప ఆలోచనతో, విజ్ఞతతో మొట్టమొదటగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు స్ఫూర్తిదాయకమైన, ఆశాజనకమైన కమీషన్ నియమించగా వారు రెండు సంవత్సరాల 11మాసాలు

18రోజులు శ్రమించి రిపోర్టును సమర్పించారు. సగటు దళితుడు, గిరిజనుడు, నేను కూడా ఈ సమాజంలో సమానమైన వ్యక్తిని, నేను కూడా చదువుకోవచ్చుననే, ఏ స్థాయికైనా ఎదగాలనే అవకాశం ఉందని ఆలోచించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

2.40 PM

అధ్యక్షా, ఈవేళ చేసిన తీర్మానంలో మానసికంగా, ఆలోచనా పరంగా దళితుడు ఈరోజున కాస్త ధైర్యంతో ఉండే అవకాశాన్ని ఈ తీర్మానాన్ని ఈ శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా కల్పించారు. ఇది కేవలం ఒక తీర్మానంతో కాదు. 5 కోట్ల మంది ప్రజల్లో సుమారు 19 శాతం ఉన్న దళితుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. వాళ్లల్లో నైతికస్థైర్యం వచ్చింది. మాకు ప్రభుత్వం అండగా ఉంది, చంద్రబాబు నాయుడు గారు మాకు అండగా ఉన్నారనే ధైర్యం వచ్చింది. 5 కోట్ల మంది ప్రజల్లో చంద్రబాబు నాయుడు గారు ఒక్క వ్యక్తి కాదు, చంద్రబాబు నాయుడు గారొక్కరే 5 కోట్ల మంది ప్రజలకు కావలసిన నాయకుడని ఒక రకమైన తృప్తి, ఆయన నాయకత్వం పట్ల ఆత్మవిశ్వాసం, ఒక ఆలోచన ప్రజల్లో కలుగుతున్నది. ఈ సమయంలో ఈ తీర్మానం పెట్టడమంటే ఇది ఆషామాషీ కాదు. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్య దేశం. ప్రజలే ప్రజల కొరకు, ప్రజల చేత వాళ్లు వేసిన ఓట్ల ద్వారా వచ్చిన నాయకుడే ఈ ప్రజలకు సంరక్షకుడిగా ఉండాలి. అలాంటి గొప్ప నినాదాన్ని ఎరిగిన ముఖ్యమంత్రి గారు ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఈ ప్రభుత్వం ఒక ధైర్యం ఇచ్చింది. దళితులు అనేవారు ఒక ప్రత్యేకించిన మనుషులు కారు. వీళ్లకు కూడా సమాజంలో సమానమైన హక్కులు ఇవ్వడంతోబాటు ప్రభుత్వం నుంచి సంక్షేమం, అభివృద్ధి అనే ఈ రెండింటినీ కూడా మొట్టమొదటిగా ఈ దేశంలో అందుకోవాలని, ఆ అర్హత కలిగిన వాళ్లు ఎవరైనా ఉన్నారంటే ఈ రెండు సామాజిక వర్గాలే. అధ్యక్షా, మీకు కూడా తెలుసు. మీ నియోజకవర్గంలో కూడా చేస్తున్నారు. మేము కూడా చేశాం. గత 4 సంవత్సరాల నుంచి ఎక్కడ చూసినా రాజీ లేని పోరాటం చేస్తున్నాం. మనకు అందుబాటులో ఉన్నారా, మనకు దగ్గరగా ఉన్నారా, మనల్ని గౌరవిస్తున్నారా లేదా అనేది కాదు. అక్కడ అణగారిన వర్గం దగ్గరకి మనం వెళ్లాం. మన ప్రభుత్వం వెళ్లింది. ముఖ్యమంత్రి గారు వెళ్లారు. ఈ నెల 14వ తేదీన డా.అంబేడ్కర్ గారి 125వ జయంతి జరుపుకుంటున్నాం. ఇలాంటి తరుణంలో 125 అడుగుల నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించుకుంటున్నాం. వారి పేరుతో సుమారు రూ.100 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లో మాన్యుమెంటు నిర్మిస్తున్నాం. ఇలాంటి తరుణంలో ఈవిధమైన తీర్పు రావడం మాకందరికీ బాధ కలిగించింది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, ఆ బాధను మరచిపోయే లాగా మాకోసం ప్రభుత్వం ఉన్నది, మాకోసం చంద్రబాబు నాయుడు గారు ఉన్నారని తెలియజేసేందుకు ఈ శాసనసభలో ఇంత చక్కటి తీర్మానం ప్రవేశ పెట్టారు. దీనికి ధైర్యం కావాలి. దీనికొక సాహసం కావాలి. ఆ ధైర్యం, ఆ సాహసం దళితుల పక్షాన చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారని ఈ సందర్భంగా మనవి

చేస్తున్నాను. అందుచేత వారికి ఈ రాష్ట్రంలో ఉన్న దళితులు, గిరిజనుల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దళితుల పక్షాన బాబు గారు ఉన్నారు. దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడే నాయకుడు, మా ఆరాధ్యదైవమైన డా.అంబేడ్కర్ గారికి బహుశా దేశంలో ఏ ప్రాంతంలో లేనటువంటి ఒక గొప్ప వైభవాన్ని ఆయన మట్టి బొమ్మ అయినా, ఆయన కాంస్య విగ్రహమైనా, ఆయన సిమెంటు విగ్రహమైనా అంబేడ్కర్ విగ్రహం చూస్తే ఆయన నిజంగా బ్రతికున్నాడని భావించేలా, ఒకరకంగా మా హృదయాలు స్పందించే గొప్ప నాయకుడు అంబేడ్కర్. అలాంటి నాయకుని యొక్క విగ్రహాన్ని అమరావతిలో పెట్టడం ద్వారా దళితుల పక్షాన మీరు చూపిస్తున్న ఔదార్యానికి, సాహసానికి మీకు నిజంగా చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఇంత సాహసోపేతమైన తీర్మానాన్ని ప్రవేశ పెట్టినందుకు దళితుల్లారా, మీ వెనుక ప్రభుత్వం ఉంది, మీరు ధైర్యంగా ఉండండి, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం, మేము కూడా మీ పక్షాన ఉన్నామన్న ఒక ధైర్యాన్ని, ఒక భరోసాను మాకు ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు కూడా ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పీతల సుజాత: ధన్యవాదాలు అధ్యక్ష. గత కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా కూడా చాలా బాధతో దళిత, గిరిజనులంతా కూడా రోడ్డు మీదకు రావడం వాళ్ల యొక్క ఆవేదనను, మనోవేదనను కూడా వ్యక్తపర్చడం మనం చూస్తూనే ఉన్నాం. ఇది చాలా దురదృష్టకరం. ఎందుకంటే, ఆనాడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు "కుటుంబం కన్నా నా దేశ ప్రజలు నాకు ముఖ్యం" అని అన్నారు. కాబట్టి, ఆ విధంగా ఆయన దేశం కోసం అణగారిన ప్రజల యొక్క అభివృద్ధి కోసం ఆయన ఎంతగానో కృషి చేశారు. ఆయన చిన్నతనంలో ఏదైతే అంటరానితనాన్ని చూశారో అది రాబోయే జనాలకు ఎవరికీ కూడా, రాబోయే తరాలకు ఎవరికీ కూడా అంటరానితనాన్ని రాకుండా రూపుమాపాలి అనే ఉద్దేశంతో ఆయన ఎంతగానో కష్టపడ్డారు. ఆ దిశలో ఆయన ఎంతగానో అవమానాలు ఎదుర్కొన్నారు. కులవివక్షతను కూడా ఎదుర్కొన్నారు. రాబోయే తరాలు దీన్ని ఎదుర్కోకుండా ముందుకు వెళ్లాలనే ఒక చైతన్య రథాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఆయన ఎంతగానో ఆశపడ్డారు. ఆ విధంగా తరువాత ఆయన రాజ్యాంగాన్ని వ్రాసారు. ఆ తరువాత ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని అమలుచేయడం జరిగింది. ఆ రాజ్యాంగంలో కొన్ని అమలవుతూ వస్తున్నాయి. అందులో ప్రధానంగా మనకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అనేది దళిత, గిరిజనులకు ఉన్నటువంటి ఒకే ఒక ఆయుధం అనుకోవచ్చు. అది ఒకే ఒక్కటి చట్టంలో ప్రధానంగా ఉన్నది. దాన్ని కూడా ఈరోజున నిర్వీర్యం చేసే దిశగా అత్యుత్తమమైన న్యాయస్థానం అట్లాంటి నిర్ణయం తీసుకోవడం దళితులు, గిరిజనుల యొక్క మనోభావాలను చాలా బాధకు గురి చేసిందనేది నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒకటి మనం గమనించాలి. నార్త్ సైడ్ మనం ఒకసారి చూస్తే, కొంత మంది అమాయకుల ప్రాణాలు పోయినాయి. ఎంతోమంది ఇవాళ రోడ్డు మీదకు వచ్చి వాళ్ల యొక్క బాధను

వ్యక్తం చేశారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా చాలా శాంతియుతంగా ఈ రాష్ట్రంలో నిరసన వ్యక్తం చేయడానికి గల కారణం మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని చూసి మాత్రమే. ఎందుకంటే, ఆయన ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి పట్ల ఈరోజున చిత్తశుద్ధితో ఉన్నారు. పెద్దలు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు చాలా విపులంగా, చాలా క్లియర్‌గా చెప్పారు. ఎందుకంటే, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అత్యున్నతమైన సుప్రీంకోర్టు న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తరువాత ఈరోజున ఈ విధంగా మాట్లాడే సాహసం, ధైర్యం ఎవరూ చెయ్యరు. అయినప్పటికి కూడా మాలల్లో ఒక పెద్ద మాలగా, మాదిగల్లో ఒక పెద్ద మాదిగలా, రెల్లిలో ఒక పెద్ద రెల్లిగా, గిరిజనుల్లో ఒక పెద్ద గిరిజన పెద్దన్నలా ఈరోజున అందరికీ మీకు నేను సపోర్ట్‌గా ఉన్నాను, మీరు అధైరపడొద్దండి, అధైర్యపడకండి అని చెప్పి మొట్టమొదట ఏప్రిల్ మాసం 3వ తారీఖున లేఖ వ్రాసినటువంటి, ఏకైక ధైర్యం ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారు మన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలో ఆ విధంగా ఇంత వరకు గతంలో పరిపాలించిన ఏ ముఖ్యమంత్రి గానీ, ఏ నాయకుడు గానీ స్పందించలేదు. ఈరోజున ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం, వాళ్లు సమాజంలో సమానంగా అభివృద్ధి చెందాలనేసి ఆనాడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారు ఏదైతే ఆశించారో ఆ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తు.చ.తప్పకుండా అమలు చేస్తూ వాళ్ల మనోభావాలను గౌరవిస్తూ, వాళ్లు ముందడుగు వేసేలా చంద్రబాబునాయుడు గారు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగానే సంక్షేమ కార్యక్రమాలు గానీ, గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ ఏరియాలో అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోండి. ఇవన్నీ కూడా మనకు జరుగుతున్నాయి. ఈరోజున మనకు గొప్ప అవకాశం. నిజంగా "నీకోసం జీవిస్తే నీలోనే మిగిలిపోతావు, అదే జనం కోసం ఆలోచిస్తే జనం గుండెల్లో నిలిచిపోతావు" అని డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు చెప్పారు. ఆ విధంగా చంద్రబాబునాయుడు గారు ఆయన కోసం ఆలోచించడం లేదు. 5 కోట్ల మంది ప్రజల్లో ఎవరైతే దళిత, గిరిజన, అణగారిన వర్గాలున్నారో వాళ్ల సమాన అభివృద్ధి కోసం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అంబేడ్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. నిజంగా ఇట్లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి దొరకడం మన అదృష్టం. అంతేకాకుండా మా దళిత, గిరిజన సోదర, సోదరీమణులందరికీ ఇంత మంచి ముఖ్యమంత్రి దొరికి మాకు అండగా ఉన్నందుకు మేము చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నామని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఈరోజున ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవాన్ని కాపాడేదే ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు అనేది. దీన్ని కచ్చితంగా పునఃసమీక్షించాలి.

అధ్యక్షా, నేను ఒకటైతే ఓపెన్‌గా ఈ చట్టసభలో తెలియజేస్తున్నాను. కేంద్రంలో బి.జె.పి.అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎస్సీ, ఎస్టీల మీద కొంచెం అఘాయిత్యాలు ఎక్కువైనాయి. ఎక్కడ చూసినాసరే చాలా ఎక్కువగా చేస్తున్నారు. కానీ, వాటిని తగ్గించాల్సిన అవసరం

ఉంది. ఎందుకంటే, నిన్న నాకు కూడా దిల్లీ నుంచి ఎవరో వాట్సాప్‌లో పంపించారు. కోర్టులో కూడా మళ్లీ వీళ్లు రీ పిటీషన్ వేస్తే, ఆ గవర్నమెంట్ మీరే కదా దీన్ని చేయమని చెప్పారు అని కోర్టు కూడా చెప్పిన విషయాన్ని పేపర్లల్లో మనం చూశాం. చాలా ఓపెన్‌గా కథనం ఉంది. ఇట్లాంటి నీచమైనటువంటి ఆలోచన చేసి బలహీనవర్గాలను ఇట్లా అగౌరవపర్చడమనేది కరెక్టు కాదు. ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు కరెక్టు స్టాండ్ తీసుకున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఒక కుటుంబ పెద్దగా, ఎంతో ధైర్యంగా అన్ని వర్గాల ప్రజలకు చాల సపోర్ట్ చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలను మిగతా కులాలకు చెందిన వాళ్లంతా సపోర్ట్ చేస్తున్నందుకు నాకు చాలా సంతోషం కల్గుతోంది. వాళ్లందరికీ కూడా నా ప్రత్యేక వందనాలు, ఈ సభాపూర్వకంగా నేను చేతులెత్తి నమస్కరిస్తున్నాను. ఎందుకంటే, దళిత, గిరిజనులకు గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో ఇంత మంచి తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు అందుకు ఫుల్ సపోర్ట్ చేస్తున్నటువంటి నాతోటి శాసనసభ్యులకు కూడా నా ప్రత్యేక ధన్యవాదాలు. కచ్చితంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలన చేసి, పునఃసమీక్షించి దళితుల యొక్క ఆత్మగౌరవాన్ని, దళితుల యొక్క ఆత్మవిశ్వాసాన్ని, వాళ్ల యొక్క హక్కులను కాపాడాలని నేను ఈ సభాముఖంగా మీ ద్వారా కోరుతున్నాను.

2.50 PM

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా సుప్రీంకోర్టు జడ్జ్‌మెంటు ఇచ్చిన తర్వాత కొన్ని రాష్ట్రాల్లో పెద్దఎత్తున గొడవులు జరిగి సుమారు 11 మంది మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం చేసింది ఏమిటనేది కూడా ఒక్కసారి చూడాల్సిన అవసరం ఉంది. దీనిని కూడా కొంత మంది గౌరవ సభ్యులు రాజకీయ పరంగా మాట్లాడటమనేది కరెక్టు కాదు. ఏదైతే సుప్రీంకోర్టు జడ్జ్‌మెంట్ ఇచ్చిందో దాని పైన కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటీషన్ వేయడం జరిగింది. దానిని ఫస్ట్ డే యాక్సెప్ట్ చేయలేదు. రెండోసారి రివ్యూ పిటీషన్ వేసినప్పుడు దానిని యాక్సెప్ట్ చేయడం జరిగింది. అది పరిశీలనలో ఉంది. ఇదొక మంచి శుభ పరిణామమని నేను తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో ఒక్క విషయం మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దేశంలో అత్యున్నతమైన పదవి ఏదైనా ఉందంటే అది రాష్ట్రపతి పదవి. ఆ రాష్ట్రపతి పదవికి భారతీయ జనతా పార్టీ ఎవరినైతే ఎంపిక చేసిందో వారు గౌరవనీయులైన రామ్‌నాథ్ కోవింద్ గారు. ఆనాడు ఉన్న అన్ని పార్టీలు, ఎన్‌డిఏ ప్రభుత్వంలో ఉన్న పార్టీలు, ఎన్‌డిఏ ప్రభుత్వంలో లేని పార్టీలు కూడా వారిని సపోర్ట్ చేసి రాష్ట్రపతిగా మనం ఎన్నుకోవడం జరిగింది. దీనిని బట్టి భారతీయ జనతా పార్టీకి దళితుల పైన ఎంత ప్రేమ, మమకారాలు ఉన్నాయనేది తెలుస్తుంది. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి, ఈ తీర్మానాన్ని తయారు చేసిన వారందరికీ భారతీయ జనతా పార్టీ తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తున్నాము. మరొక విషయం కూడా తమరి దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొంత మంది బడాబాబులు అమాయకులైన

దళితులను అడ్డుపెట్టుకుని వాళ్లచేత ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వేరే వాళ్లపైన బుక్ చేయించిన పలు సందర్భాలు మన దృష్టిలో ఉన్నాయి. కాబట్టి ఎస్సీ ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఎప్పుడైనా పోలీసు అధికారులు ఎంక్వైరీ చేసినప్పుడు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. దీనిని వేరే విధంగా పెడార్థాలు తీయాల్సిన అవసరం లేదనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకొస్తున్నాము. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు మరొక్కసారి గౌరవ నీయులైన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేసుకుంటూ మా పార్టీ తరపున పూర్తి మద్దతును ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి గిడ్డి ఈశ్వరి : అధ్యక్షా ఈ రోజు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన తీర్మానం పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నిజంగా ఈ రోజు రాజ్యాంగమంటే ఒక పవిత్ర గ్రంథం. అటువంటి పవిత్ర గ్రంథాన్ని రాజ్యాంగ నిర్మాత అయిన పెద్దలు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు కేవలం ఎస్సీ ఎస్టీలకే కాదు మొత్తం యావత్ భారతీయులందరికీ ఒక ఆరాధ్య దైవంగా ఉండటం మనందరం చూస్తున్నాం. ముఖ్యంగా రాజ్యాంగంలో మూడు వ్యవస్థల్ని ఏర్పాటు చేయడం జరిగింది. పార్లమెంటరీ వ్యవస్థ, పరిపాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ. ఈ మూడు వ్యవస్థలు సమాజంలో ఉన్న ప్రతి పౌరుడికి అన్నివిధాలుగా తన యొక్క ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంలో పొందుపరచబడి ఉంది. మరి ఆ కాలంలోనే ముఖ్యంగా అణగారిన మాలాంటి దళిత గిరిజనులకు వరంగా చెప్పుకోవాల్సిన బాధ్యత ఉంది. ఎందుకంటే ఇప్పుడైతే కొత్తగా పరిస్థితులు మారుతున్నాయి. ఇప్పుడు చట్టాలను మార్చుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఆ రోజుల్లోనే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితగిరిజనులు అన్యాయమవుతున్నారు, సోషియో ఎకనమిక్‌గా బ్యాక్‌వర్డ్‌లో ఉన్నారు, వారు వివక్షకు గురై ఉన్నారని ఆరోజుల్లోనే డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు ఆలోచించి భారత రాజ్యాంగంలో మాకు ప్రత్యేకమైన హక్కుల్ని, చట్టాలను పొందుపరచడం జరిగింది. దాంట్లో ప్రధానంగా ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ఉందో, గౌరవ సభ్యులు చెప్పినట్లు అది నిజంగా మాకు ఒక గొప్ప వరం లాంటింది. అలాగని మేమెప్పుడూ దానిని దుర్వినియోగం చేసే పరిస్థితుల్లో లేము. ఎందుకు చెబుతున్నామంటే, సహజంగా ప్రతి ఒక్క దళితుడు గానీ, గిరిజనుడు గానీ కొంచెం బిడియంతో, కొంచెం సిగ్గుతో సమాజంలో ఏదైనా ముందడుగు వేయాలంటే, సహజంగా మాకు ఉండే మా మానసిక పరిస్థితుల్లో మేము ముందుకు రాలేని పరిస్థితులు ఉన్నాయి. "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అన్న మన అన్న నందమూరి తారక రామారావు గారి స్ఫూర్తితో ఈ రోజు మన గౌరవ

ముఖ్యమంత్రివర్యులు మా ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సంక్షేమ పథకాలైతేనేమి, అభివృద్ధి కార్యక్రమాలైతేనేమి, నిజంగా 2014 తర్వాత అంతకు ముందు వారు పరిపాలించిన సమయంలో గానీ, ముఖ్యంగా దళిత గిరిజనులకు పెద్దపీట వేశారని చెప్పకతప్పదు. ఎందుకు చెబుతున్నానంటే, ఈ బడ్జెట్ సమావేశాల్లో అన్ని అంశాలను మనం చర్చించినప్పుడు, ముఖ్యంగా మా దళితులకు, గిరిజనులకు కావాల్సింది మేము ఏమీ కోరుకోము. ఎక్కడా కూడా ఆస్తులను సంపాదించాలని గానీ, లేదంటే కోట్లు సంపాధించాలని గానీ మాకు లేదు. మా గ్రామాలలో రోడ్లు వేసుకోవాలి, మంచి నీటి సౌకర్యం కావాలి. సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో, ఉచిత కరెంటు గానీ, దీపం కనెక్షన్ గానీ, ఇలా ఏవైతే ప్రజా సంక్షేమ పథకాలను ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ప్రవేశపెట్టారో, అవన్నీ మా పేద దళిత, గిరిజనులకు అందాలని మేము కోరుకుంటాము. ఆ విషయంలో మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మా దళితులకు, గిరిజనులకు అవకాశాలు రావడం నిజంగా మేమందరం అదృష్టవంతులుగా భావిస్తున్నాం. పైగా దళితులుగా, గిరిజనులుగా పుట్టినందుకు చాలా అదృష్టంగా కూడా మేము భావిస్తున్నాము. ఇటువంటి పరిస్థితుల్లో ఈ రోజు దేశంలోని న్యాయ వ్యవస్థ, అత్యున్నతమైన సుప్రీంకోర్టు వారిని మనం ప్రశ్నించడం కాదు గానీ, ఏదైనా సరే ఒక వ్యక్తికి నష్టం జరిగినా, ఆ వ్యక్తి హక్కులకు గానీ, చట్టాలకు గానీ ఇబ్బంది కలిగినప్పుడు ఖచ్చితంగా వ్యక్తి పరంగా కాకపోయినా, సమాజ పరంగా, ప్రభుత్వ పరంగా, ఈరోజు మన ముఖ్యమంత్రివర్యులు తీసుకొచ్చిన ఈ తీర్మానం, కోర్టులో కూడా ఇంప్లీడ్ అవుతామని చెబుతున్న వారి గొప్ప మనస్సుకి సభాపూర్వకంగా వారికి మేము ధన్యవాదాలను తెలియజేస్తున్నాము. అంతేకాదు ఏదైతే ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం విషయంలో సుప్రీంకోర్టు తీసుకున్న ఈ అంశాలపైన ఖచ్చితంగా మొన్న జరిగిన సంఘటన ఏదైతే ఉందో, దేశ వ్యాప్తంగా మా దళితులు మరణించినందుకు ముందుగా వారికి సంతాపం తెలియజేస్తున్నాను. ఇక ఇలాంటి అల్లర్లు గానీ, సంఘటనలు గానీ జరగకుండా ఉండాలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని పరిశీలించి, ఏదైతే న్యాయవ్యవస్థ తీసుకున్న ఇటువంటి నిర్ణయాలకు అడ్డుకట్ట వేసి మా దళిత గిరిజనులకు న్యాయం చేయాల్సిన బాధ్యత, భరోసాను కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది. అంతేకాదు మన రాష్ట్రంలో చూసుకుంటే నిజంగా మేము తలెత్తుకుని నడిచే పరిస్థితి ఉంది. ఎందుకంటే ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో పుట్టిన గిరిజనులం. నిజంగా దేనికి కూడా నోచుకోలేని గిరిజనులం. ఇలా మాకంటూ కొన్ని ప్రత్యేకమైన ప్రాంతాలకు భారత రాజ్యాంగంలోనే చట్ట సభలకు వచ్చే అవకాశం, చట్ట పరంగా వచ్చింది గనుకనే మేము ఈ వేదికల మీదకొచ్చి మాట్లాడగలుగుతున్నాము. ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన రాజ్యాంగంలో ఉన్న చట్టాలను మార్పు చేయాలంటే నాకు తెలిసి అది చట్ట సభల్లోనే జరుగుతుంది. కానీ చట్టసభలకు అతీతంగా ఈరోజు న్యాయ వ్యవస్థ వ్యవహరించినప్పుడు

ఖచ్చితంగా దానిని, ఈ మూడు వ్యవస్థలు ఖచ్చితంగా కొరవ తీసుకుని, చట్టాలకు గానీ, హక్కులకు గానీ భంగం కలిగినప్పుడు అందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలో నిజంగా ఇంత గొప్ప మనసు చేసుకుని ప్రత్యేకించి ఈ బడ్జెట్ సమావేశాల్లో మాకందరికీ అండగా, పెద్దన్నగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మనస్ఫూర్తిగా మా గిరిజనుల తరఫున, మా దళితుల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

3.00 PM

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ ఆనంద్‌బాబు గారూ.....

శ్రీ నక్కా ఆనంద్‌బాబు (వేమూరు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 (అమెండ్‌మెంట్ యాక్ట్ 2015) లో కొన్ని నిబంధనలను సవరిస్తూ ఇటీవల సుప్రీం కోర్టు తీసుకున్నటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి ఆందోళనలు, ఆ ఆందోళనల కారణంగా దేశవ్యాప్తంగా 11 మంది చనిపోవడం, అనేక మంది గాయపడటం, జన నష్టం, ఆస్తి నష్టం సంభవించడం జరిగింది. దరిమిలా ఈ రాష్ట్రంలో ఆ స్థాయిలో ఉద్యమాలు జరగకపోయినప్పటికీ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 24% దళిత, గిరిజనులందరు కూడా ఎంతో ఉద్వేగంతో, బాధతో, మనోవేదనతో ఉన్నటువంటి ఈ సమయంలో మీరు అధైర్యపడొద్దు, మీ సమస్యలకు గానీ, మీ హక్కులకు గానీ ఎటువంటి భంగం కల్గకుండా మీతో పాటు నేనున్నాను అని చెప్పి ఈరోజున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముందుకు వచ్చి ఈ శాసనసభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టడమనేది వారి యొక్క ఉన్నతమైనటువంటి ఆలోచనలకు, వారి గొప్పతనానికి నిదర్శనంగా నేను భావిస్తున్నాను. ఈరోజుకు ఏదైతే భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 యేళ్లు అవుతోంది. అయినప్పటికీ ఇప్పటికి కూడా సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత అక్కడక్కడ తాండవిస్తూనే ఉంది. దళిత మహిళల మీద అత్యాచారాలు, దౌర్జన్యాలు, దుర్మార్గపు ఆలోచనలు మరియు కార్యక్రమాలు ఇంకా అక్కడక్కడ కొనసాగుతూనే ఉన్నాయి. అటువంటి పరిస్థితుల్లో 1989వ సంవత్సరంలో ఏదైతే దేశంలో ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ అమలులోకి వచ్చిందో, ఇటీవలి కాలంలో ఆ చట్టానికి కొన్ని సవరణలు కూడా 2015వ సంవత్సరంలో చేసుకున్న తరువాత ఆ యాక్ట్ దేశవ్యాప్తంగా అమలులో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ఒక కేసు సుప్రీం కోర్టు ముందుకు విచారణ నిమిత్తం రావడం, ఆ సుప్రీం కోర్టులో విచారణకు వచ్చినటువంటి కేసును వాళ్లు ఏదైతే అడిషనల్ సొలిసిటర్ జనరల్ వారి అభిప్రాయాన్ని కోరితే కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించేటటువంటి అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఆ కేసుకు సంబంధించి ఒక

తప్పుడు నివేదికను సుప్రీం కోర్టుకు ఇవ్వడం జరిగింది. స్పష్టంగా ఆ విషయం రివ్యూ పిటీషన్‌లో చెప్పారు. మీరే కదా చెప్పిందని చెప్పడం జరిగింది. ఇక్కడ 75% కేసులు acquittal అయిపోతున్నాయి, అందులో కూడా ఎక్కువ కేసులు compromise అవుతున్నాయని కూడా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఈ భారతదేశంలో అమలులో ఉన్న చట్టాల్లో చాలా చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయి. చట్టం దుర్వినియోగం అయినంత మాత్రాన చట్టాలను రద్దు చేయడమో, అమెండ్‌మెంట్ చేయడమనేది కరెక్టు కాదు. ఆ చట్టాలను సక్రమంగా అమలు చేసే విధంగా కార్యానిర్వాహక వ్యవస్థలున్నాయి. అన్ని వ్యవస్థలు పనిచేస్తున్నాయి. అందులో న్యాయ వ్యవస్థ కూడా పనిచేస్తోంది. అంతేగానీ చట్ట సభలో చేసినటువంటి చట్టాన్ని రద్దు చేయడమో, సవరించే అధికారమో న్యాయ వ్యవస్థకు ఉందని నేను అనుకోవడం లేదు. ఇవాళ కేవలం ఇక్కడ కేంద్ర ప్రభుత్వం ఇంటెన్షన్ కనబడుతోంది. సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా అంటే కేంద్ర ప్రభుత్వానికి రెప్రజెంటేటివ్ లాంటి వారు. అతను ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా మేం ఈ జడ్జిమెంట్ ఇచ్చామని చెప్పి సుప్రీం కోర్టు తీర్పు సందర్భంగా నిన్న చెప్పడం జరిగింది. రివ్యూ పిటీషన్‌లో కూడా అదే చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో మళ్లీ ఈ రివ్యూ పిటీషన్‌కు సంబంధించి మళ్లీ అభ్యర్థిస్తున్నాం. కానీ వాళ్లు ఏ మేరకు చేస్తారనేది నమ్మకమైతే లేనప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ ఎందుకంటే మొట్టమొదటగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత, గిరిజనుల మీద జరుగుతున్నటువంటి అకృత్యాలు గానీ, వాళ్ల యొక్క జీవన స్థితిగతుల మీద గానీ, సంవత్సరం పాటు పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత 42 సిఫార్సులు జీవన విధానం మీద, వాళ్లు పడుతున్నటువంటి బాధల మీద జస్టిస్ పున్నయ్య గారు అందించిన సిఫార్సులన్నింటిని కూడా అమలులోకి తీసుకుని వచ్చి ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను మొట్టమొదటగా భారత దేశంలోనే ఏర్పాటు చేయించిన గొప్ప వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. అటువంటి నాయకుడి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో మా అందరికి కూడా న్యాయం జరుగుతుంది. భద్రత ఉంటుందనే ఒక భరోసా మాకు ఉంది. అయితే, దేశంలో ఉన్నటువంటి దళిత, గిరిజనులందరికి కూడా అటువంటి భరోసా కావాలి. ఆందోళన చేస్తున్న సమయంలో దళిత, గిరిజనులు 11 మంది ఆ కారణంగా చనిపోవడమంటే అది సామాన్యమైన విషయం కాదు. ఈ భారత దేశంలో ఎన్.డి.ఎ. నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో ఇటువంటి దుర్మార్గాలు పెరిగిపోతున్నాయి. ఇదొక నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం అన్ని వ్యవస్థల్లోకి చొచ్చుకుపోతోంది. పార్లమెంటరీ వ్యవస్థను ఒక ప్రక్క నాశనం చేస్తోంది. పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌ను కాదని వాళ్ల ఇష్టారాజ్యంగా కేంద్ర ప్రభుత్వం నడుస్తోంది. ఇవాళ అందరం

చూస్తున్నాం. పార్లమెంట్‌లో అయిన చట్టాన్ని అమలు చేయడానికి గాను, ఈరోజున ఆ చట్టాన్ని అమలు చేసే విధానానికే కేంద్ర ప్రభుత్వం తిలోదకాలిచ్చేటువంటి పరిస్థితి కనబడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ఏదైతే ఉందో, పార్లమెంట్‌లోనే అయినటువంటి చట్టం అమలు విధానంలోనే కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ద్వంద విధానం ఇవాళ కనబడుతోంది. న్యాయ వ్యవస్థలో జరుగుతోన్న పరిణామాల గురించి నేను చెప్పడం కాదు. కేంద్ర ప్రభుత్వం న్యాయ వ్యవస్థలోకి చొరబడుతోందని చెప్పి సాక్షాత్తు నలుగురు సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఇటీవల పత్రికలకు ఎక్కిన పరిస్థితిని, మీడియా ముందుకు వచ్చిన పరిస్థితిని మనం చూశాం. ఇటీవలే మరో సుప్రీం కోర్టు న్యాయమూర్తి కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం మమ్మల్ని ఒక హెచ్.ఓ.డి.గా చూస్తోంది. ఈ కేంద్ర ప్రభుత్వం హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా మమ్మల్ని భావిస్తోంది, మమ్మల్ని ఎట్లా పడితే అట్లా ఆడిస్తున్నారని చెప్పి మరో న్యాయమూర్తి మాట్లాడారు. ఇవాళ జుడిషియరీ వ్యవస్థ అనేది ఇండిపెండెంట్. వాళ్ల మీద కూడా కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తోంది. తద్వారా వ్యవస్థ చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు ఎంతో ఆలోచనతో రచించి దేశానికి అందించిన వ్యవస్థలు, రాజ్యాంగం ఇవాళ భ్రష్టు పట్టిపోయే పరిస్థితి ఈ కేంద్ర ప్రభుత్వంలో కనబడుతోంది. శ్రీ నరేంద్ర మోది గారు భారత ప్రధానమంత్రిగా అధికారం చేపట్టగానే మనమంతా అనుకున్నాం. రాజ్యాంగం అమలు దినోత్సవాన్ని నవంబర్ మాసం 26వ తారీఖు అని చెప్పి అంబేడ్కర్ గారిని స్మరించుకోవడానికి ఇంకొక రోజు ఒకటి మోది గారు మాకు చూపిస్తే, అబ్బో మోది గారు అంబేడ్కర్ గారిని చాలా గౌరవిస్తున్నాడు, గొప్పగా ప్రేమిస్తున్నాడని మనమంతా అనుకున్నాం. కానీ, డా.అంబేడ్కర్ గారు ఇచ్చినటువంటి రాజ్యాంగాన్ని, ఆయన ఏర్పాటుచేసినటువంటి వ్యవస్థలను ఈ విధంగా దిగజారుస్తారని మాత్రం మేం అనుకోలేదు. అటువంటి పరిస్థితుల్లో మరి ఈ రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ మనం కాపాడుకోవాల్సిన అవసరముంది. భారతదేశంలో ఈ వ్యవస్థలకు వచ్చినటువంటి ఇబ్బందులు, ఏదైతే రేపు సుప్రీం కోర్టు ముందుకు విచారణ నిమిత్తం కేసు రాబోతుందో అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తిగా ఇంప్లీడై గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కచ్చితంగా చర్యలు తీసుకునేందుకు అన్ని విధాలుగా ఈ శాసనసభ ద్వారా కూడా ఒక తీర్మానాన్ని చేసుకుని ముందుకు వెళ్లే విధానంలో ముందు అడుగువేసినందుకు గానూ గౌరవ ముఖ్యమంత్రి గారికి మరీ మరీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ చట్టాల జోలికి వెళ్లకుండా ఉండాల్సిన అవసరం ఉంది. చట్టాల్లో లొసుగులనేవి ఉంటాయి. ఆ లొసుగులు సవరించుకుని పోవాలి గానీ తప్పనిసరిగా ఇక్కడ జరుగుతోన్న ఈ ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధానికి గాను సవరణ చేయడమో, రద్దు చేయడమో మార్గం కాదని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ అమెండెడ్ యాక్ట్ ఏదైతే ఉందో, 2015 యాక్ట్‌ను కచ్చితంగా యధావిధిగా కేంద్ర ప్రభుత్వం అమలుచేయాలి. అవసరమైతే

ఇంకా చట్టాన్ని సమీక్షించి, ఈ చట్టాన్ని కఠినతరంగా అమలుచేయాల్సిన అవసరముంది. ఇటీవలి కాలంలో మన రాష్ట్రంలో చిన్న చిన్న సంఘటనలు జరిగితే గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించారు. ప్రభుత్వ యంత్రాంగం తరఫున మొత్తం మేమంతా సత్వరమే స్పందించి ఆ బాధిత ప్రాంతానికి వెళ్లి వెంటనే బాధ్యులైన వాళ్లను అరెస్టులు చేయించిన పరిస్థితులు కనబడ్డాయి. మేం అక్కడ స్పష్టంగా సాధారణ పరిస్థితులు నెలకొల్పడానికి అన్ని చర్యలు ప్రభుత్వం తరఫున తీసుకోవడం జరిగింది. ఈరోజున ఎక్కడో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనో, లేదా బిహార్ రాష్ట్రంలోనో, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోనో, మహారాష్ట్ర రాష్ట్రంలోనో సంఘటనలు జరిగినాయని చెప్పి ఇవాళ గౌరవ సభ్యులు చెబుతున్నారు. చట్టాలన్నీ misuse అవుతున్నాయని చెబుతున్నారు. ప్రతి దానిలో misuse కావడానికి మార్గం అనేది ఉంది. Misuse అవుతోందనే కారణంగా ఈ చట్టంలో ఈ విధమైన సవరణలు తీసుకువచ్చే హక్కు వీళ్లకు లేదు. ఈరోజున భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తరువాత కూడా ఇంకా బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిపోవడానికి గల కారణాలు ఏమిటనేది ఆలోచన చేయాలి. ఈ రాష్ట్రంలో నిజాయితీగా ఆలోచన చేస్తున్నటువంటి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. అందుకు ఉదాహరణ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగమే. గతంలో ప్రభుత్వాలు వేలకు వేల కోట్ల రూపాయలు వాళ్ల స్వప్రయోజనాలకు దారి మళ్లించి వాడుకుని దళిత, గిరిజనులకు ద్రోహం చేసినటువంటి పరిస్థితులను మనం చూశాం. కానీ, ఈరోజున చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో నూటికి నూరు శాతం సబ్ ప్లాన్ నిధులు ఆయా వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి గాను ఖర్చు పెట్టే ప్రభుత్వం మన తెలుగుదేశం ప్రభుత్వం అని చెప్పక తప్పదు.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఎప్పుడు కూడా లేదు. 97% సబ్ ప్లాన్ నిధులు ముఖ్యంగా ఈ ఆర్థిక సంవత్సం 2017-18 బడ్జెట్ కేటాయింపుల్లోని నిధులను పూర్తిగా ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలకు ఖర్చు పెట్టినటువంటి నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఈ సబ్ ప్లాన్ అమలు ఏ విధంగా జరుగుతోందనడానికి గాను ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలను గౌరవ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరుగుతున్నాయి. ఇప్పటికి ఐదు సమావేశాలు వారి అధ్యక్షతన జరుపుకుని ఏ ప్రభుత్వ శాఖకు ఏ విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలో అధ్యయనం చేసిన తరువాతే కేటాయింపులు చేయడమనేది జరుగుతోంది. గతంలో జరిగిన కేటాయింపులను ఎస్సీ, ఎస్టీ ప్రయోజనాలకు గాను వివిధ ప్రభుత్వ శాఖలు ఎలా ఖర్చుచేశాయనే విషయమై సమావేశాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించుకుంటూ ముందుకు వెళ్తున్నటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. రాబోయే రోజుల్లో ఆయా వర్గాలకు సమాజంలో సామాజికంగా,

ఆర్థికంగా ఉన్నటువంటి అసమానతలన్ని తొలగించాలి, వాళ్లందరు కూడా ఉన్నతమైన స్థానాల్లో, ఉన్నతమైన వర్గాలతో సమానంగా, ఈక్వల్‌గా తీసుకురావడానికి చిత్తశుద్ధితో శ్రమిస్తున్నటువంటి నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. అందులో ఎటువంటి సందేహం లేదు. ఇవాళ దళితులకే కాదు. భారత దేశానికి ఒక దిక్సూచిగా నిలబడినటువంటి డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు, అదే విధంగా బాబు జగ్‌జీవన్‌రాం గారు. వాళ్లను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తోన్నటువంటి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. 125 సంవత్సరాల జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ రాష్ట్రంలో చేస్తున్నట్లుగా భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయలేదు. డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి మీద మాకు ఉన్నటువంటి గౌరవం, ఆయన మీద ఉన్నటువంటి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పాలనే ఒక మహోన్నతమైనటువంటి ఆశయంతో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో 20 ఎకరాల్లో డా. బి.ఆర్.అంబేడ్కర్ గారి స్మృతివనం నిర్మాణం చేసుకోబోతున్నాం. రేపు ఏప్రిల్ మాసం 14వ తేదీన వారి పుట్టిన రోజున అందుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో వారి స్వహస్తాలతో నిర్వహించుకోబోతున్నాం. అక్కడ స్మృతివనంలో వారి జ్ఞాపకార్థం అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 10 వేల volumesతో ఒక లైబ్రరీని అక్కడ ఏర్పాటుచేయబోతున్నాం. అదే విధంగా అక్కడ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం ఏర్పాటు, ఇండోర్ ఆడిటోరియం, బుద్ధిస్ట్ ధ్యాన కేంద్రం వంటి వాటిని అక్కడ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా బాబు జగజ్జీవన్‌రాం గారి జయంతి సందర్భంగా నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకానికి ఒక గిఫ్ట్ ఇచ్చారు. బాబు జగజ్జీవన్‌రాం గారి స్మృత్యర్థం పది ఎకరాల స్థలాన్ని కేటాయించి అందులో ''సమత సాధికార స్ఫూర్తి వనం'' అని చెప్పి ఈరోజున ఒక వనాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయబోతోంది. ఆ వనాన్ని రూ. 50.00 కోట్ల ఖర్చుతో ఏర్పాటుచేసుకోబోతున్నాం. ఇటువంటి మహానీయుల యొక్క కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడానికి జరుగుతోన్న ఒక ప్రయత్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో జరుగుతోందని తెలియజెప్పడానికి నేను ఎంతో గర్వపడుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో యావత్తు భారతదేశంలోని 130 కోట్ల జనాభాలో నాల్గవ వంతు జనాభా కల్గినటువంటి దళిత గిరిజనులకు రాబోయే రోజుల్లో ఈ యొక్క అభద్రతా భావాన్ని పోగొట్టి వాళ్లు పూర్తిగా భద్రతతో బతికే జీవనాన్ని కొనసాగించేదానికోసం ఎటువంటి పరిస్థితుల్లోనైనా జరిగిన సంఘటన మీద కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రివ్యూ పిటీషన్ వేయడమే కాదు, రివ్యూ పిటీషన్‌లో ఏమైనా ఫెయిల్ అయితే అవసరమైతే పార్లమెంట్‌ను ప్రత్యేకంగా సమావేశపర్చి గానీ, లేదా ఆర్డినెన్స్ తీసుకువచ్చైనా సరే పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరముంది. ఎక్కడో తమిళనాడు రాష్ట్రంలో

జల్లికట్టు ఆట గురించి గొడవలు జరుగుతున్నాయంటే ఆర్డినెన్స్ ఇచ్చి జల్లికట్టును జరిపించినటువంటి పరిస్థితి కేంద్ర ప్రభుత్వానిది.

3.10 PM

దళిత ప్రజలను ఊచకోత కోయడం, వారి హక్కులను కాలరాస్తూ ఉంటే మీనమేషాలు లెక్కిస్తే కుదరదు. ఎటువంటి పరిస్థితుల్లో అయినా దిగి రావాలి. ఆ దిశగా శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో మొట్టమొదటిసారిగా పోరాటం చేయడానికి అవసరమైతే ఆంధ్రప్రదేశ్ నుంచే నాంది పలుకుతామని తెలియజేస్తూ, గొప్ప నిర్ణయాలు తీసుకుని ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినటువంటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు, నమస్కారాలను తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, దళితుల్లో నెలకొన్న అధైర్యం లేదా ఆత్మనిశ్వాసం కోల్పోయే పరిస్థితుల్లో ఈ జడ్జిమెంటు స్ఫూర్తినిచ్చింది. అందుకనే, మనమంతా ఆలోచించవలసింది, ఈ జడ్జిమెంటు వచ్చిన తర్వాత రోజునే నేను ప్రధానమంత్రి గారికి, రాష్ట్రపతి గారికి లెటర్ వ్రాశాను. అదేమాదిరిగా నేను మంత్రి ఆనందబాబు గారికి ఫోన్‌చేసి వెంటనే అడ్వొకేట్ జనరల్‌కు రిఫర్ చేయండి, మనం ఇంప్లీడ్ అవుదామని, మనం కూడా ఫైట్ చేద్దామని, మన వంతు కర్తవ్యాన్ని మనం నిర్వహించాలని వారికి కూడా నేను చెప్పాను. మళ్లీ ఒక తీర్మానం కూడా పెట్టామంటే, దాని ముఖ్య ఉద్దేశం ఈప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కూడా దళితులకు అండగా ఉంటాము, ఎస్సీలకు, ఎస్టీలకు పూర్తిగా రక్షణ కల్పిస్తాము, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాము.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఎందుకంటే దేశంలో సహనం అవసరం. దేశంలో వివిధ మతాలు, వివిధ వర్గాలు, వివిధ ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. అందరి మనోభావాలను మనం గౌరవించవలసిన అవసరముంది. కొంతమంది షెడ్యూల్డు కులాలు మరియు తెగలకు చెందిన వారున్నారు. వారసత్వంగా వారు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వారికి ఎటువంటి ఆస్తులు లేవు. వారి కష్టమే వారికి ఆధారం. మరొకపక్క అంటరానితనం, సామాజిక నిర్లక్ష్యం, సామాజికంగా వారిని దూరంగా పెట్టడం మొదలైనవన్నీ కూడా జరిగాయి. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటివన్నీ వస్తే, రెండు గ్లాసుల సిద్ధాంతం, ఎక్కడైనా టీ దుకాణానికి వెళితే, దళితులకు వేరే గ్లాసు పెట్టడం, వేరే కులానికి చెందిన వారికి వేరే గ్లాసు పెట్టడం మొదలైనవి చేసే పరిస్థితి ఉండేది. అదేమాదిరిగా, కొన్ని గ్రామాల్లో

అంటరానితనం ఉండే పరిస్థితి రావడం, బావుల్లో కూడా నీళ్లు తీసుకోకుండా ఉండడం వంటి చాలా పరిస్థితులు వస్తే, కాదు అనే ఉద్దేశంతో మొట్టమొదటిసారి దేశంలో ఎస్సీ, ఎస్టీల కోసం జస్టిస్ పున్నయ్య కమీషన్‌ను నియమించడం జరిగింది. కాంగ్రెస్ హయాంలో అటువంటి కమీషన్‌ను కూడా నియమించ లేదు.

అధ్యక్షా, ఎస్సీ సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను మేము ఘణనీయంగా పెంచాము. ఒకప్పుడు ఎస్సీ కార్పోరేషన్‌ను క్లోజ్‌చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయిలో ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రుణం ఇచ్చినా, ఆ రుణాన్ని తీసుకోలేని పరిస్థితి ఉండేది. నేడు మనం ఎస్సీ సబ్‌ప్లాన్‌లో నిధులు ఘణనీయంగా పెంచి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలుచేసి, వినూత్నంగా ముందుకు వెళుతున్నాము. సంక్షేమ పథకాలను పూర్తిగా నూటికి నూరుశాతం అందరికంటే కొత్తగా చేస్తున్నాము. నేడు ఎస్సీ యువతులు పెళ్లి చేసుకోవాలంటే రూ. 40వేలు పెళ్లి కానుకగా ఈ రాష్ట్రప్రభుత్వం అందిస్తోంది. ఎస్టీ యువతులు పెళ్లి చేసుకోవాలంటే వారికి రూ.50 వేలు పెళ్లికానుకగా ఈ ప్రభుత్వం అందిస్తోంది. దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను పెట్టి బాబు జగ్జీవన్‌రామ్ జ్యోతి కార్యక్రమం క్రింద 75 యూనిట్ల విద్యుత్‌ను ఎవరైతే వాడుతున్నారో వారికి ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రభుత్వమని, ఈ కార్యక్రమంలో రూ.300 కోట్లు ఖర్చుచేస్తున్నామని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. డబ్బులు ముఖ్యంకాదు, వారియొక్క జీవనప్రమాణాలు పెరగాలి. వారిలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించవలసిన అవసరముంది. ఇటీవల కాలంలో ఇక్కడున్న నాయకులంతా కూడా "దళితతేజం" కార్యక్రమం క్రింద అన్ని దళితవాడలను తిరిగి చూశారు. మనమంతా కూడా దళితుల్లో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని ఈసభ ద్వారా రాష్ట్రప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాబోయే రోజుల్లో ప్రతి దళితవాడలో వీధి దీపాలు, సిమెంటు రోడ్లు వస్తాయి. స్వచ్ఛమైన మంచినీరు సరఫరా చేస్తాము. ఇళ్లను కూడా నిర్మించి ఇస్తాము. పేదవారిలో నిరుపేదలకు అండగా ఉండడమే ఈ ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పేదరికం లేని సమాజాన్ని చూడడం కోసం నేను ఒక పిలుపును కూడా ఇచ్చాను. సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూనే, నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చే విధంగా చేసి ఆర్థిక అసమానతలను తగ్గించాలని ఒక కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. ఎక్కువగా ఎస్సీల్లో, ఎస్టీల్లో, బీసీల్లో, అగ్ర వర్ణాల్లో కూడా పేదవారు ఉన్నారు. నెలకు రూ.10 వేలు ఆదాయం సాధించిన తర్వాత రూ.20 వేలు ఆదాయం వచ్చే విధంగా లక్ష్యం పెట్టుకుంటాము. ఇది నిరంతరం చేయవలసిన అవసరముంది. ఆర్థిక అసమానతలు తగ్గించి పేదవారికి అండగా ఉండాలి.

అధ్యక్షా, ఇప్పుడే ఆనందబాబు గారు కొన్ని విషయాలు చెప్పారు. ప్రభుత్వం ఎప్పుడూ గట్టిగా ఉంటే, ఎవరైనా తప్పులు చేయాలంటే భయపడతారు. ప్రభుత్వం సరిగా లేనపుడు ఎక్కువ అరాచకాలు, అఘాయిత్యాలు జరిగే అవకాశముంది. ఈ రోజు ఉత్తర భారతదేశంలో 11 మంది దళితులు

చనిపోయారంటే, దక్షిణ భారతదేశంలో ఎవరూ చనిపోలేదంటే, దళితులకు, గిరిజనులకు దక్షిణ భారత దేశంలో రక్షణ ఉందని, వారికంటే మనం బెటర్‌గా ఉన్నామనేదానికి ఇదొక ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. నేడు మనందరిపై బాధ్యత ఉంది. ఈ చట్టాన్ని కాపాడుకోవాలి. వారిలో ఆత్మస్థైర్యం కల్పించాలని ప్రభుత్వం ఇంప్లీడ్ అవుతుంది. స్వర్గీయ డా. భీమ్‌రావ్ రాంజీ అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా 125 అడుగుల ఎత్తుండే అంబేడ్కర్ విగ్రహాన్ని మన రాజధానిలో పెడతామని నేను ప్రకటించాను. దానికోసం 20 ఎకరాలు కేటాయించిన ఏకైక ప్రభుత్వం, మొట్టమొదటగా నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు నేషనల్ ఫ్రంట్‌లో మన నాయకుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు ఉన్నప్పుడు అంబేడ్కర్ గారి ఫొటో పెట్టకపోతే ఫొటో పెట్టించడం, ఆయనకు ఆనాడు భారతరత్న కూడా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ ఆధ్వర్యంలో వచ్చింది. శ్రీ కె.ఆర్.నారాయణన్‌ను రాష్ట్రపతిగా చేయడం, బాలయోగి గారిని లోక్‌సభ స్పీకర్‌గా, శ్రీమతి ప్రతిభా భారతి గారిని స్పీకర్‌గా చేయడం, ఎస్సీలు, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను తీసుకువచ్చిన ప్రభుత్వం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అనే విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎక్కడైనా ఒక చిన్న సంఘటన జరిగినా, ఆ సంఘటనపై శ్రద్ధపెట్టి చాలావరకూ నివారించ గలుగుతున్నాము. దళితులలో ఆత్మవిశ్వాసాన్ని కల్పించవలసిన కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా దళితులపై దాడులు చేయడం, వారిని నిర్లక్ష్యం చేయడం మంచి పద్ధతి కాదని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు ఈ చట్టంలో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. చాలా చట్టాల్లో లొసుగులు ఉంటాయి. వాటిలో కొన్ని దుర్వినియోగం అవుతాయి. దుర్వినియోగం జరుగుతోందని చట్టాన్ని తీసివేయలేము. ఆ విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలి. అందుకనే, అంబేడ్కర్ గారు ఒక మాటను చెప్పారు. "నేను రాజ్యాంగాన్ని రచిస్తున్నాను, ఈ రాజ్యాంగంలో అన్ని విషయాలను పొందుపరిచాను, ఈరాజ్యాంగాన్ని అమలుచేసే వ్యక్తులపైన ఫలితాలు ఆధారపడతాయని" ఆరోజే అంబేడ్కర్ గారు ఆవిధంగా చెప్పారంటే, మనమంతా ఆ విషయాలను గుర్తుపెట్టుకోవాలి. మంచి నియమ నిబంధనలతో ఒక చట్టం ఉంటే దానిని అమలుచేసే వ్యక్తులు తప్పుడు వ్యక్తులు అయితే, ఆ చట్టం అమలు కాదు. చిత్తశుద్ధితో చట్టాన్ని సమర్థవంతంగా అమలుచేస్తే, ఎవరూ మిస్యూజ్ చేసే పరిస్థితి రాదు. ఆ విషయాలను మనం గుర్తుపెట్టుకోవాలని నేను కోరుకుంటూ, చట్టాలను తప్పుపట్టడం కాదు, వాటిని సక్రమంగా అమలుచేసి అందరి హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వాలు సహనంతో, సంయమనంతో పది మందిని కలుపుకుని వారితో నిరంతరం చర్చలు జరిపి ముందుకు వెళ్లాలి. అప్పుడే ఇటువంటివన్నీ సాధ్యమవుతాయి. దళితులకు, గిరిజనులకు తప్పకుండా రక్షణ కల్పించే విధంగా అందరూ ముందుకు

పోవాలని, మొదటిస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంటుందని మరొకసారి మీకు తెలియజేసుకుంటూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించాలని మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

3.20 PM

MR.SPEAKER: Now, the Question is:

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో
ఇటీవల జరుగుతున్న పరిణామాలపై
ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం
తేదీ: 06-04-2018

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989 (సవరణ చట్టం 2015) లో కొన్ని నిబంధనలను సవరిస్తూ డాII సుభాష్ కాశీనాథ్ మహాజన్ వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 20.03.2018న వెలువరించిన తీర్పు దేశవ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీల మనోభావాలను గాయపరిచింది.

సుప్రీంకోర్టు తీర్పుప్రకారం నిందితులకు ముందస్తు జామీను ఇవ్వకూడదన్న ఆంక్షలు వర్తించవని, ఉన్నత అధికారి లిఖితపూర్వక అనుమతి లేనిదే వారిని అరెస్టు చేయరాదని, అరెస్టు చేయడానికి వారం రోజులు గడువు తీసుకోవచ్చని పేర్కొన్నది.

అయితే, ఈ మార్గదర్శకాలపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత నెలకొంది. ఈ తీర్పుపై దేశంలోని విభిన్న వర్గాలు, సామాజిక ఉద్యమ కారులు, రాజకీయ పార్టీల నుంచి తీవ్ర నిరసనలు నెలకొన్నాయి. చట్టాన్ని నీరుగార్చేలా, చట్టస్ఫూర్తికి విఘాతం కలిగించేలా చర్యలు తీసుకోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో ఆందోళనలు, అల్లర్లు చెలరేగి 11 మంది మృతికి దారితీయడం, అనేకమంది పోలీసులతో సహా వందలాదిమంది గాయపడడం, జననష్టం, ఆస్తి నష్టానికి కారణం కావడం దురదృష్టకరం, బాధాకరం, దీనిపై ఈ సభ తీవ్ర ఆవేదనను తెలియజేస్తోంది.

ఈ తీర్పును సమీక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ గౌరవ రాష్ట్రపతి గారికి, గౌరవ ప్రధానమంత్రి గారికి 03-04-2018న లేఖలు వ్రాయడం జరిగింది.

ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యంఏమంటే... కులం పేరుతో ఎస్సీ, ఎస్టీలపై ఇతరులు సాగించే దూషణలు, వేధింపులు, దాడులు, అత్యాచారాలు తదిదర అకృత్యాల నుండి బడుగు బలహీన వర్గాలకు రక్షణ, సామాజిక భద్రత కల్పించడం.

అత్యాచారాల నిరోధక చట్టం ఎస్సీ, ఎస్టీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. వారిలో మనోధైర్యాన్ని కల్పించింది. ఈ చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నారనే ఉద్దేశంతో అసలు చట్టం చేసిన స్ఫూర్తికే తూట్లు పొడవడం సమంజసం కాదు.

ప్రజాస్వామ్యంలో ఏ మార్పులైనా సమగ్ర చర్చ ద్వారానే జరగాల్సి ఉంది. ఆరోగ్యకరమైన చర్చ ద్వారానే సమాజంలో సమూల మార్పులు రావాలి. నిర్దోషులు శిక్షింపరాదనేది అందరికీ ఆమోదయోగ్యమైన అంశామే. అదే సమయంలో నిర్దోషుల ముసుగులో దోషులు తప్పించుకోకుండా చూడాల్సిన బాధ్యత న్యాయస్థానాలపైనే ఉంది. ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం దళితులకు రక్షణ కవచం లాంటిది. దీనిని నీరుగార్చడానికి జరుగుతున్న ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలి.

దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఇంటర్వీనింగ్ అప్లికేషన్ (మధ్యవర్తిత్వ పిటిషన్) ను సుప్రీంకోర్టులో దాఖలు చేయుటకు తగిన చర్యలు తీసుకొనడమైనది.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం స్ఫూర్తిని కాపాడాలని, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల ప్రజలలో సాంఘిక భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించాలని, రాజ్యంగ నిర్మాతల స్ఫూర్తిని పరిరక్షించడానికి కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గౌరవ శాసనసభ తీర్మానం చేస్తుంది.

(PAUSE)

The motion was adopted and the resolution was carried.

MR.SPEAKER: Now, Implementation of Provisions of A.P Bifurcation Act, 2014. ఈ అంశంపైన గౌరవ ముఖ్యమంత్రి తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా,

"ప్రత్యేక హోదా, విభజన చట్టం, రాజ్యసభలో ఇచ్చిన హామీల అమలుపై
తక్షణ చర్చకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏర్పాటు కోరుతూ -

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం **2014** లోని అంశాలు, రాజ్యసభలో ఆనాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ రాష్ట్ర శాసనసభ తీవ్ర అభ్యంతరాన్ని, నిరసనను వ్యక్తం చేస్తున్నది. ఈ అంశంపై రాష్ట్ర ప్రజానీకం నుంచి వ్యక్తమవుతున్న నిరసన, ఆగ్రహావేశాలను ఏ మాత్రం పట్టించుకోకుండా ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం అవలంబిస్తున్న వివక్ష ధోరణిని, పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఈ శాసనసభ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై జాతీయస్థాయిలో నిజానిజాలు అందరికీ తెలియజేసి, కుట్రలను ఎండగట్టి, ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నమ్మకద్రోహాన్ని అందరికీ వివరించాలన్న ఉద్దేశ్యంతో ఈనెల **3, 4** తేదీలలో ఢిల్లీ పర్యటనలో వివిధ రాజకీయ పక్షాలు, పత్రికా సంస్థల ద్వారా దేశానికి సమగ్రమైన సమాచారాన్ని అందించాం. రాష్ట్రానికి ఇచ్చిన ప్రతి ఒక్క హామీని, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలను తక్షణం యథాతథంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతోంది. ఇదే అంశాన్ని ఢిల్లీ పర్యటనలో నాటి విభజన సమయంలో సాక్షులుగా ఉన్న వివిధ జాతీయస్థాయి రాజకీయ పక్షాల దృష్టికి తీసుకువెళ్లాం. ఏపీకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించాం. రాష్ట్రానికి న్యాయం జరిగేందుకు వారి మద్ధతు కావాలని కోరాం. వెనుకబడిన రాయలసీమ, ఉత్తర కోస్తా జిల్లాలకు రూ. **350** కోట్లు అందించి వారం రోజుల వ్యవధిలోనే కేంద్రం మళ్లీ వెనక్కి తీసుకున్న వివక్ష వైనాన్ని ఢిల్లీ పర్యటనలో సాక్షాధారాలతో సహా వివరించాం.

పై అంశాలన్నింటిపై అత్యున్నత చట్టసభలో చర్చ జరపడానికి మన పార్లమెంటు సభ్యులు సెషన్స్ తొలి రోజు నుంచి పట్టుబడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. చివరి ప్రయత్నంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చ జరిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేసినా ఫలితం కనిపించలేదు. వివిధ పార్టీల నుంచి అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన మద్ధతు కూడగట్టినప్పటికీ సభ సజావుగా లేదనే నెపంతో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది.

పార్లమెంటు చివరి రోజు, చివరి క్షణం వరకు కూడా మన పార్లమెంటు సభ్యులు అలుపెరుగని పోరాటం చేసినప్పటికీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరించి అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది. దీన్ని శాసనసభ తీవ్రంగా ఆక్షేపిస్తున్నది.

భారత రాజ్యాంగంలో పార్లమెంటు అత్యున్నత వ్యవస్థ. ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అభీష్టానికి వ్యతిరేకంగా పార్లమెంటులో ఏపీ విభజన చట్టం చేశారు. ప్రత్యేక హోదా సహా రాజ్యసభలో పలు హామీలు ఇచ్చారు. కానీ, ఈ పార్లమెంటు చేసిన చట్టం, ఇచ్చిన హామీలు కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా నమ్మకద్రోహం చేసింది. పార్లమెంటు చేసిన చట్టాన్ని, రాజ్యసభలో ఆనాటి ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇలా చేయని పక్షంలో అది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతంగా ఈ శాసనసభ భావిస్తోంది.

ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కూలంకషంగా చర్చించి న్యాయం చేసేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ఈ శాసనసభ అభిప్రాయపడుతోంది. తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను పార్లమెంటు గుర్తించి, ఆనాటి ప్రధానమంత్రి రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో సహా ఇచ్చిన హామీలను, ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం - 2014 లోని అంశాలను సంపూర్ణంగా అమలు చేయడానికి వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది".

అధ్యక్షా, 13 రోజులు రెండవ విడత పార్లమెంట్ బడ్జెట్ సమవేశాలు జరగడం, ఏదైతే బడ్జెట్‌లో కూడా చివరి బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరగడము ఇది చాలా బాధాకరం. అందుకనే మాకు న్యాయం చేయాలని అక్కడ పార్లమెంట్ సభ్యులందరూ పోరాటం చేయడం, రాష్ట్రం అంతా కూడా అన్యాయం జరిగింది, మాకు ఇప్పుడు కూడా న్యాయం చేయరా అని ప్రజలంతా ఆందోళన చెందడం, మనోభావాలు దెబ్బతినడం, మొదటి సెషన్‌లో పెద్ద ఎత్తున పోరాడటం, ఆ తరువాత తెలుగుదేశం పార్టీ ఏదైతే ఇక్కడ ఈ సభలో మేము కూడా... ఆరోజు అధ్యక్షా, గవర్నర్స్ అడ్రస్‌లో కూడా చాలా స్పష్టంగా చెప్పాము. ఏదైతే విభజన చట్టంలో ఉండే ప్రొవిజన్స్ అన్నీ గాని, ఆరోజు బిల్ పాస్ చేయడానికి రాజ్యసభలో ఆనాటి ప్రధానమంత్రి ఇచ్చినటువంటి ప్రత్యేక హోదా హామీ, మిగిలిన హామీలు కాని, ఇవన్నీ నూరు శాతం చేయాలని ఆరోజు గవర్నర్స్ అడ్రస్‌లో చెప్పడం, నేను సమాధానం చెప్పడం జరిగింది.

అదే రోజున అరుణ్ జైట్లీ గారు మేము ప్రత్యేక హోదా ఇవ్వం అని మాట్లాడిన తరువాత వీళ్లు కావాలని చేస్తున్నారు, లాభం లేదనే ఉద్దేశంతో ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ పదవుల కోసం పోరాడ లేదు, రాష్ట్ర ప్రయోజనాల కోసమే పోరాడుతున్నాం. అందుకే, తక్షణమే ఇద్దరు మంత్రులు ఉంటే ఇద్దరూ మంత్రులను రాజీనామా చేసి మొదట తెలుగుదేశం పార్టీ తరఫున నిరసన తెలియజేశాం. ఆ తరువాత పెద్ద ఎత్తున పోరాడితే కనీసం వీళ్లు అప్పటికైనా కరెక్ట్ చేసుకుంటారనుకుంటే ఫైనాన్స్ బిల్ వచ్చింది. సభ్యుల ఆందోళన మధ్యనే ఫైనాన్స్ బిల్లు కూడా పాస్ చేసే పరిస్థితికి వచ్చారు.

ఆరోజు ఆలోచించిన తరువాత ఇక ఎన్‌డీఏలో భాగస్వామ్యంగా ఉండటం ఏ మాత్రం సబబు కాదు అని ఉద్దేశంతో ఆరోజు ఆ భాగస్వామ్యాన్ని రద్దు చేసి మేము ఇక్కడ ఉండలేమని చెప్పడమే కాకుండా అదే రోజున అవిశ్వాస తీర్మానం పెట్టాము. 13 రోజుల నుండి అవిశ్వాస తీర్మానానికి దేశంలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించే పరిస్థితికి వచ్చారు. మెజారిటీ పార్టీల వాళ్లు సంతకాలు చేశారు. కావాలని కాల యాపన చేసి ఈరోజు ఏ మాత్రము కూడా లెక్కపెట్టకుండా పార్లమెంట్ వాయిదా వేసే పరిస్థితికి వచ్చారు. అయితే ఈ సభ ద్వారా మళ్లీ మనందరం రిక్వస్ట్ చేస్తున్నాం. ఈ రోజు మనకు అన్యాయం జరిగింది, పునర్విభజన చట్టంలో మనకు కొన్ని అంశాలు పొందుపరచారు. ఇప్పుడే విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా చట్టాన్ని అమలు చేయకుండా మళ్లా చట్టాలు పాస్ చేయడంలో ఔన్నత్యం ఏ మాత్రం లేదు. ఆ చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత ఎన్‌డీఏ ప్రభుత్వం పైన, కేంద్ర ప్రభుత్వం పైన ఉంది. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

రెండవది, ఏదైతే ఆరోజు హామీ ఇచ్చారో ప్రత్యేక హోదా అది మన ఆంధ్రుల హక్కు. అది కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ రెండూ ఇవ్వమంటే, వీటి కోసం మనం పోరాడుతుంటే, కనీసం లెక్కపెట్టకుండా ఈరోజు పార్లమెంట్ వాయిదా వేసుకుని వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. దానిపైన ఈ సభ ద్వారా మళ్లీ ఒక్కసారి కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వస్ట్ చేయాలని, డిమాండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ హక్కుల పైన విభజనచట్టం పైన, ప్రత్యేక హోదా పైన పార్లమెంట్ సమావేశం పెట్టి వెనువెంటనే మన సమస్యలు పరిష్కారం చేయాలని ఒక తీర్మానం పెడుతున్నాం. పూర్వాపరాలు ఒక్కసారి చూస్తే రాష్ట్రం మొత్తం ఆందోళనలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి, అన్యాయం చేశారు. ఆరోజు అన్యాయం జరిగింది, మోసం జరిగింది. కానీ ఈ రోజు నమక ద్రోహం చేశారు. నమ్మించి మోసం చేసే పరిస్థితికి వచ్చారు. అందుకే రాష్ట్రం మొత్తం ఆందోళన జరగడం ఈరోజున ఒక ఉదాహరణ చూస్తే ఎంతటి స్ఫూర్తి దాయకం అంటే ఈరోజు శాసనసభ్యులం అందరం కలసి మన నాయకుడు ఎన్‌టీ రామారావు గారి విగ్రహానికి నివాళిలు అర్పించి వెంకటపాలెం నుండి ఇక్కడ వరకు అయిదున్నర కిలోమీటర్లు సైకిల్‌పై వచ్చాం. మన ఇబ్బందులు చూసిన తరువాత ఒక అమ్మాయి డాక్టరు పాటిబండ్ల నిహిత, వారి తండ్రి షురేష్, ఆ అమ్మాయి అయిదు లక్షల రూపాయలు రాజధానికి విరాళంగా ఇచ్చారు. అంటే ఆ అమ్మాయికి ఉండే పట్టుదల, ఈ రాష్ట్రంపైన ఉండే అభిమానం, రాజధాని రావాలి, నా వంతు బాధ్యతగా నేను కూడా ముందుకు రావాలని అడుగక పోయినా అయిదు లక్షలు రూపాయలు ఇచ్చారంటే అది వారియొక్క ఉదారత, పట్టుదల అని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, దారిలో వస్తుంటే నేను పిల్లలను చూస్తే, ఒకతను బోడపాటి ప్రశాంత్, అతను ఎస్.సి. మాల 14సంవత్సరాల కుర్రవాడు, 7వ తరగతి చదువుతున్నాడు. వారి తండ్రి పేరు పున్నారావు. ఆ కుర్రవాడు ఆయిదున్నర కిలోమీటర్లు జెండా పట్టుకుని పరుగెడుతూ వచ్చారు. అది చూసిన తరువాత నాకు ఆశ్చర్యం వేసింది. అధ్యక్షా అతన్ని ఎవరూ పిలువలేదు, అంటే ఏవిధంగా వచ్చారో ఒక ఉదాహరణ. ఇంకొక అబ్బాయిని మీరు చూస్తే, ఇంకొక అబ్బాయి తలపల ఏడుకొండలు, ఆరవ తరగతి, ఎస్టీ యానాది అతను అక్కడ నుండి పరిగెడుతూ వచ్చారు. ఇంకొక అబ్బాయి గడ్డం సాగర్, ఎస్సీ మాదిగ, 12 సంవత్సరాలు, 6వ తరగతి చదువుతున్నాడు. ఈరోజు అతను పుట్టిన రోజు. పుట్టిన రోజున అతను జెండా పట్టుకుని నేను కూడా ఉంటాను, నేను కూడా ఈ పోరాటంలో పోరాడుతాను, నా భాగస్వామ్యం ఉందని ఈ ముగ్గురు పిల్లలు అక్కడ నుండి పరుగడెతూ వచ్చారు. ఈ ముగ్గురు పిల్లలను చూసిన తరువాత మనం గుర్తు పెట్టుకోవల్సింది ఈ రాష్ట్రంలో చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరూ ఒకటే ఆలోచిస్తున్నారు. ఆరోజు అన్యాయం జరిగింది, చాలా వరకు నష్టపోయాం, నష్టపోయినప్పుడు ఆరోజు పొత్తు పెట్టుకుని, మనం పొత్తు పెట్టుకుంది కూడా ఊరికే పెట్టుకోలేదు. ఆరోజు పొత్తు పెట్టుకుంది నష్టపోయిన మనకు న్యాయం జరుగుతుందని, ముందుకు వచ్చి సహాయం చేస్తారని నేను అవన్నీ కూడా చూపించాను, వరుసగా చెబుతాను.

ఈనాటి ప్రధానమంత్రి తిరుపతి సభలో ఏమి చెప్పారు? అమరావతి సాక్షిగా ఏమి చెప్పారు? నెల్లూరు సభలో ఏమి చెప్పారు? గుంటూరు, విశాఖపట్నంలో ఏమి చెప్పారు? ఇవన్నీ చెప్పారు. నేను అండగా ఉంటానని చెప్పి నాలుగు సంవత్సరాలు అయినా ఏ మాత్రం చేయకుండా ఈరోజు మనం అడిగితే ఎదురుదాడికి వచ్చే పరిస్థితికి వచ్చారు. రాష్ట్రం మీద ఎదురు దాడి చేస్తున్నారు. రాష్ట్ర హక్కులను దెబ్బతీసే పరిస్థితికి వస్తున్నారు. రాష్ట్రం అంటే లెక్కలేని తనంతో మనం ఒకటి అడిగితే వీళ్ల ఇష్ట ప్రకారం వచ్చే పరిస్థితికి వచ్చారు.

మెన్న ఇటీవల కాలంలో ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాను, ఆ మీటింగ్‌కు మూడు పార్టీలు రాలేదు. అందులో ఒక పార్టీ బీజేపి. ఎందుకు రాలేదు అంటే బీజేపీనే తప్పు చేశారు కాబట్టి వాళ్లే ఈరోజు రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు కాబట్టి ఎక్కడా మొఖం చెల్లడం లేదు. నిన్న కూడా నేను అడిగాను. నేను అడిగింది, ఈ చట్టంలో ఉండేటివి ఎందుకు చెయ్యరో చెప్పండి అని అడిగాను. నాకు చెప్పడం కాదు, దేశానికి చెప్పవలసిన బాధ్యత మీపైన ఉందని గట్టిగా నిలదీస్తే సమధానం చెప్పకుండా ఎదురు దాడి చేసే పరిస్థితికి వస్తున్నారు.

ఇంకొక పక్కన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తారో వారికే తెలియదు. ఎప్పుడేమి మాట్లాడతారో తెలియదు. అయిదు మందితో మేము పోరాడుతాము అంటారు. ఏఐడియంకే వారు కావేరి విషయంలో పోరాడుతున్నారు. దానిని అడ్డం పెట్టుకుని కావేరి విషయంలో ఏముంది? బోర్డు వేస్తామని నోటిఫికేషన్ ఇవ్వాలి, కేంద్ర ప్రభుత్వం చెయ్యరు, వాళ్లను అక్కడే ఉండమంటారు. పోడియంలో వాళ్లు ఉండి ఉన్నారు కాబట్టి ఆందోళన ఉంది కాబట్టి అవిశ్వాస తీర్మానం చర్చకు రాదు. ఇది ఒక్క నిమిషంలో కేంద్రం అనుకుంటే, సమస్యను పరిష్కారం చేయాలనుకుంటే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం బోర్డు constitute చేయాలి. అది చేస్తే వాళ్లు గమ్మున కూర్చుంటారు.

3.30PM

కానీ అది చేయకుండా వాళ్లని పోడియంలో పెట్టుకుని అవిశ్వాస తీర్మానం చర్చకు రానీయకుండా అడ్డుపడే పరిస్థితికి వచ్చారు. ఇంకొక పక్కన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఐదు మంది ఎంపీలు. మేము అవిశ్వాస తీర్మానం పెట్టామంటారు, అందర్నీ రమ్మంటారు. అధ్యక్షా, ఎవరినైనా ఒక్కరినైనా అడిగారా అని అడుగుతున్నాను. ఒక్కరినీ అడగరు. (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి) వీళ్ల ఉద్దేశం ఏంటీ, మేము అవిశ్వాస తీర్మానం పెట్టామనిపించుకోవాలి, అక్కడ స్పీకరుగారు రిజెక్ట్ చేయాలి, తర్వాత మేము పెట్టాము కాబట్టి మీరు ఎవరూ రాలేదని ఇక్కడ ప్రజలు అనుకోవాలి, అదీ వీళ్ల ఉద్దేశం. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఇది చూసిన తర్వాత ఈ కుట్ర రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతోనే ఇమ్మీడియట్‌గా alliance నుంచి బయటకు వచ్చి ఆరోజే అవిశ్వాస తీర్మానం పెట్టాము.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మేము అవిశ్వాస తీర్మానం పెట్టిన రోజున అన్ని రాజకీయ పార్టీల వారు ముందుకొచ్చారు. ముందుకు రావడమే కాదు, అందరూ ముందుకొచ్చి వాళ్లు కూడా నోటీసులు ఇచ్చారు. ఎలాంటి excuse అని నేను అడుగుతున్నాను. మేము పోరాడాము, (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి) మిమ్మల్ని అడిగాము, మీరు చేయలేదు. చేయనప్పుడు మళ్లీ దేశానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే అవిశ్వాస తీర్మానం పెట్టాం. కనీసం అవిశ్వాస తీర్మానం ద్వారా అయినా సరే మీరు (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి) సమాధానం చెప్పాలి, మీరు ఈ దేశానికి ఏమి చేశారో చెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతవరకు న్యాయంచేశారో ఏమాత్రం కూడా చెప్పకుండా తప్పించుకునే పరిస్థితికి వచ్చారు.

అందుకనే ఈరోజు కడపటి రోజు. పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడింది. అందుకనే మనం ఇక్కడ సమావేశం పెట్టుకున్నాం. మనం వాచ్ చేశాం, ఇక లాభం లేదు, మళ్లీ ఒకసారి మనం డిమాండ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈరోజు కేంద్రప్రభుత్వం ఇమ్మీడియట్‌గా పార్లమెంట్‌ను మళ్లీ

సమావేశపరిచి, మళ్లీ చర్చించి, మన హక్కులకు పూర్తిగా రక్షణగా ఉండి, మన హక్కులను కాపాడవలసిన బాధ్యత కేంద్రం పైన ఉంది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అందుకనే ఈ సమావేశం పెట్టుకున్నాం. ఆ తీర్మానమే ఇప్పుడు పాస్ చేస్తున్నాము. మొన్నే నేను అఖిలపక్ష సమావేశం పెడితే ముగ్గురు (బిజెపి, వైసిపి, జనసేన పార్టీలనుద్దేశించి) రారు. కారణం వాళ్లకే తెలియాలి. ఇంకా ఒకరిద్దరు (సిపిఎం, సిపిఐ ను ఉద్దేశించి) రారు. మీకు రాజకీయ అజెండా, పిల్లలకు మాత్రం రాజకీయ అజెండా లేదు, ప్రజలకు రాజకీయ అజెండా లేదు. నేను ఇంకో మాట కూడా అడిగాను. నేను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా అడుగుతున్నాను. రాష్ట్రం తరఫున పోరాడుతున్నాం. ఎవరిపైన పోరాడతున్నాం, కేంద్రం పైన పోరాడతున్నాం, సాక్షాత్తు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ పైన పోరాడుతున్నాం. మాట చెప్పింది ఆయన, ఈరోజు అమలుచేయలేదు. ఈరోజు నమ్మకద్రోహం అవునా కాదా? ఆ విషయమే మనం అడుగుతున్నాం. మనం పోరాడుతూ ఉంటే మీ రాజకీయ ప్రయోజనాల కోసం మీరు మీనమేషాలు లెక్కేసే పరిస్థితికి వచ్చారు. అందుకనే మొన్న అఖిలపక్ష సమావేశం పెట్టినప్పుడు దిల్లీకి కూడా వెళ్లి రమ్మన్నారు. నిన్న కూడా దిల్లీకి వెళ్లాను. మళ్లీ రేపు అఖిలపక్ష సమావేశం పెడుతున్నాం. ఎవరు వచ్చినా రాకపోయినా 5 కోట్ల ప్రజల తరఫున పోరాడి న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం ఆగదు అని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

నిన్న దిల్లీకి పోతే నేను ఫస్ట్ టైం సెంట్రల్ హాల్‌లోకి వెళ్లాను. మొదటిరోజున నేను వెళ్లినప్పుడు నేషనలిస్టు కాంగ్రెస్ నేత Sri Sharad Pawar, నేషనల్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన Farooq Abdullah, శిరోమణి అకాళీదళ్ నేత Harsimrat Kaur Badal, All India Trinamool Congress నేత Sudip Bandyopadhyay, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) నేత Supriya Sule, Communist Party of India నేత D. Raja, ఎడిఎంకు చెందిన V.Maitreyan, అప్నాదళ్ నేతలు అనుప్రియ పటేల్, రాంగోపాల్ యాదవ్. సమాజ్‌వాదీ పార్టీ, అదేమారుగా బిఎస్‌పి వాళ్ల నాయకులందరూ వచ్చారు, అందర్నీ కలిశాము. నేను అందర్నీ ఒకటే కోరాను. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగింది, ఆరోజు బైఫర్‌కేషన్ చేశారు, ఈ రాష్ట్రంలో ఉండే ప్రజానీకం విభజన కోరుకోలేదు, ఆరోజు మీరు విభజన చేశారు, ఇక్కడుండే రాజకీయ పార్టీలు, ఇక్కడుండే పార్లమెంటు సభ్యులు మీరందరూ ఆరోజు సాక్ష్యులు, ఆరోజు (పార్లమెంట్ సభ్యులనుద్దేశించి) మీరు అవమానం జరిగిందీ, అన్యాయం జరిగిందీ, 20 నిమిషాల్లో బిల్ పాస్ చేశారు. బిల్ పాస్ అయింది, రాజ్యసభకు వచ్చింది, అన్యాయం జరిగింది, హైదరాబాదు కూడా లేదు, ఆర్థికంగా ఇక్కడ సుస్థిరత రాదు, కాబట్టి మీరు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని ఈనాటి ఫైనాన్స్ మినిస్టర్, అదేమారుగా వైస్‌ప్రెసిడెంట్‌గారు కూడా ఆరోజు గట్టిగా అడిగారు. అడిగిన దానికి 5 సంవత్సరాలు

ప్రత్యేక హోదా ఇస్తారని ఆరోజు కమిట్ అయ్యారు. ఇవన్నీ కూడా అందరికీ చెప్పాను. నేను రాజకీయాల కోసం రాలేదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం వచ్చాను, మాకు అన్యాయం జరిగింది, ఆరోజున మీరందరూ ప్రత్యక్ష సాక్షులు. మీరందరూ కలిసి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని అందర్నీ, ఆ ఫ్లోర్ లీడర్స్‌ని గట్టిగా అడిగాను. ఇంతవరకు సహకరించారు, దానికి ధన్యవాదాలు కూడా చెప్పాను. అందరికీ ధన్యవాదాలు చెప్పి పూర్తిగా సహకరించమని వారందర్నీ నేను కోరడం జరిగింది. నెక్స్ట్ డే నా దగ్గరకి అరవింద్ కేజ్రీవాల్ కూడా వచ్చి కలిశారు. కొన్ని విషయాలు వారు మాట్లాడారు. ఎవరు సహకరించినా, అందరి సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆవిధంగా వారితో కూడా కొన్ని విషయాలు మాట్లాడాను. మొదట రోజున నేను పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు నేరుగా గాంధీ విగ్రహం దగ్గరకు వెళ్లి అక్కడ నివాళిలు అర్పించి ఆయన ఆశీస్సులు కూడా తీసుకొని నేను పార్లమెంట్‌కు మొక్కి లోపలికి వెళ్లానంటే కనీసం ఈ పార్లమెంటు ప్రజాస్వామ్యంగా పనిచేయాలి, అంబేడ్కర్‌గారు ఏ ఉద్దేశంతో అయితే ఈ రాజ్యాంగం రాశారో ఆ రాజ్యాంగాన్ని అమలుచేసి మనకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పార్లమెంట్ మెట్లకు మొక్కి లోపలికి వెళ్లాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అంతేగానీ, నాకేదో ఇంటెన్షన్ ఉందని కొంతమంది పేపర్లో వేసుకున్నారు. నాకు ఏ ఇంటెన్షన్ లేదు. ఆంధ్రప్రదేశ్‌ను ఒక నమూనాగా తయారుచేయాలి, ఒక మోడల్‌గా తయారుచేయాలి. దీనికి కేంద్రప్రభుత్వానికి బాధ్యత ఉంది. ఆ బాధ్యత నెరవేర్చాలనే ఉద్దేశంతోనే ఆరోజు నేను దిల్లీకి వెళ్లాను. మొదటి రోజు అందరితో మాట్లాడాను. చాలామంది లీడర్స్ అందరూ కూడా సానుకూలంగా స్పందించారు.

కడాన ఎన్‌డిఎలో ఉండే లీడర్స్ అందరూ వచ్చారు, శివసేన లీడర్స్ వచ్చారు, అకాళీదళ్ వచ్చారు, అందరూ వచ్చారు. ఒకరని కాదు, అందరూ వచ్చి, అందరూ కూడా చెప్పినది "మేము మీకు అండగా ఉంటాం, మీకు అన్యాయం జరిగింది, న్యాయం జరిగేవరకూ మీరు పోరాడండి, మేము కూడా మీకు అండగా ఉంటామని" అందరూ కూడా solidarity express చేసే పరిస్థితికి వచ్చారు. ఇది చాలా సానుకూలమైన పరిణామం. చాలామంది మాట్లాడారు. ఈరోజు తెలుగుదేశం పార్టీకి ఒక విశిష్టత ఉంది. ఒకసారి అనుకుంటే అది సాధించేవరకూ పట్టు వదలకుండా ముందుకుపోతాం తప్ప వెనుకకు తిరిగి చూసే సమస్యే లేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అన్యాయం జరిగింది. అన్యాయం చేశారు. ఆరోజు నమ్మాము. నమ్మినదానికి నమ్మకద్రోహం చేసే పరిస్థితికి వచ్చారు. అందుకనే ఈరోజు పోరాటంతో ముందుకుపోతున్నాము. రాజీ లేదు. మనం అడిగేది కూడా ఎక్కడా ఎక్కువ అడగడం లేదు. Wish list ఇవ్వలేదు, గొంతెమ్మ కోరికలు కోరలేదు. ఆరోజు (కేంద్రప్రభుత్వంను ఉద్దేశిస్తూ)వీళ్లు మాట్లాడిన మాటలు చూస్తూ ఉంటే మనమేదో డిఫెన్స్ బడ్జెట్ కూడా అడిగే పరిస్థితిలో ఉన్నాము, ఇప్పుడు యుద్ధం లేదు కాబట్టి, యుద్ధం లేని సమయంలో ఆ డబ్బులు కూడా మాకే ఇమ్మని ఆంధ్రప్రదేశ్ అడిగే పరిస్థితిలో ఉందని ఎగతాళి చేసే పరిస్థితికి వచ్చారు. ఇంకొకపక్కన మన రాజధాని గురించి, వీళ్లకు (ఆంధ్రప్రదేశ్‌కు) Dream Capital కావాలని మేము (కేంద్రప్రభుత్వం) రూ.2,500 కోట్లు ఇస్తున్నాము అది సరిపోదా అని ఎగతాళి చేసే పరిస్థితికి వచ్చారు. అదే ప్రధానమంత్రి తిరుపతికి వచ్చినప్పుడు దిల్లీ కూడా వెలవెలబోయే విధంగా దిల్లీ కంటే మేలైన రాజధానికి నేను సహకరిస్తానని ఆనాటి ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్న నరేంద్రమోదీగారు తిరుపతిలో ప్రామిస్ చేశారు. ఈరోజు మీరు ఎందుకు మారారని అడుగుతున్నాను? రూ.2,500 కోట్లలో రెండు మునిసిపాలిటీలకు మీరు రూ.1,000కోట్లు ఇచ్చారు. గుంటూరు అదేమారుగా విజయవాడకు రూ.1500 కోట్లు ఇచ్చారు. రూ.1500కోట్లతో ఏమవుతుందని అడుగుతున్నాను.

ఇక్కడ రైతులు మొత్తం 33,000 ఎకరాల భూమిని ముందుకొచ్చి ఉదారంగా నామీద నమ్మకంతో ఈరోజున మేము భూమి ఇస్తున్నాం, మాకు నష్టం రాదు, దీనివల్ల లాభమే వస్తుందని, రూ.50,000 కోట్లు విలువ చేసే భూమి ఒక్క మాట మాట్లాడకుండా, ఒక్కరు కూడా తప్పకుండా నూటికి నూరు శాతం కలిసొచ్చారంటే అదీ రైతుల నుంచి వచ్చిన ఉదారత.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, రైతులు చూపించే నమ్మకం, కనీసం (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) మీకు బాధ్యత లేదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు రూ.1500 కోట్లు ఇచ్చి Utilization Certificates ఇవ్వలేదని తిరిగి మామీద దాడి చేస్తున్నారు, ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కొంతమంది అభివృద్ధికి వ్యతిరేకంగా తయారయ్యారు. ఆరోజున ఇక్కడ మన దగ్గరే చీఫ్ సెక్రటరీగా పనిచేసిన వ్యక్తి నిన్న ఒక పుస్తకం విడుదల చేశాడు. అప్పుడు బ్రహ్మాండంగా రాజధాని ఉందని మాట్లాడి, నిన్న ఒక పుస్తకం వేసి రాజధానికి వ్యతిరేకంగా వీళ్లు కుట్రపన్నుతున్నారంటే దీని వెనుకాల ఎవరి హస్తం ఉందని నేను అడుగుతున్నాను.

3.40 PM

అంటే అమరావతి అభివృద్ధి కావడం మీకు ఇష్టం లేదు. తమిళనాడుకు చెన్నై ఉండాలి, కర్ణాటకకు బెంగళూరు ఉండాలి, దిల్లీకి దిల్లీ కావాలి, మహారాష్ట్రకు ముంబయి కావాలి, తెలంగాణకు హైదరాబాదు కావాలి కానీ ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం అమరావతి అవసరం లేదు.

200 ఎకరాలు కావాలని ఒక నాయకుడు మాట్లాడుతాడు, ఏమిటి ఇది నాకు అర్థం కావడం లేదు, ఎక్కడికి పోతుంది. ఇంకో ఆయన అంటాడు ఎక్కడో దొనకొండకు వెళిపోవచ్చునని రిపోర్టులు ఇస్తారు, దానిని ఇంకో ఆయనకు అంకితం చేస్తారు. అంటే ఏంటి మీ ఉద్దేశం! ఆరోజు మీలా ఎవరైతే అడుగుతున్నారో వారందరికి భయపడి నేను హైదరాబాదు అభివృద్ధి చేయకపోతే, ఈరోజు హైదరాబాదు ఆ స్థాయిలో ఉండేది కాదు, ఆరోజు నా పట్టుదల ఈరోజు హైదరాబాదును ప్రపంచపటంలో పెట్టగలిగామని తెలియజేస్తున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదే పట్టుదల, అమరావతిని ఒక మేటైన రాజధానిగా తయారుచేయాలని ప్రజల సహకారంతో, ప్రజా రాజధానిగా చేయాలని చూస్తున్నాను. కానీ కొందరు 'ఎవరి రాజధాని అమరావతి' అని పుస్తకాలు ముద్రిస్తున్నారు, ఎవరికీ కాదు, మీ కోసం కాదు, హైదరాబాదులో ఉంటే మీరు ఉండండి, కానీ నేను కట్టే రాజధాని ప్రజా రాజధాని, భావితరాల కోసం కట్టే రాజధాని.

ఒక పరిపాలనా ఆఫీసే కాదు, ఈరోజు మనందరం ఇక్కడ ఉన్నాం, ఒక మంచి సచివాలయం గానీ, Transit Assembly and Council ను మనం ఏర్పాటుచేసుకున్నాం, దీనితో తృప్తి పడవచ్చు. కానీ భావితరాల కోసం ఆలోచించాలి. ఈ రాజధానిలో ఉద్యోగాలు రావాలి, ఉపాధి కల్పించాలి, పర్యాటక కేంద్రంగా ఉండాలి, ఇక్కడి విద్య ఒక నాలెడ్జ్ హబ్ క్రింద తయారుకావాలి. హెల్త్ విషయంలో ప్రపంచమంతా ఇక్కడికి వచ్చే పరిస్థితి రావాలి. ఇలాంటివన్నీ ఏడు నగరాలు మనం పెట్టి, వీళ్లు ఇచ్చిన భూమితో, తిరిగి వాళ్లకు land development చేసి వాళ్లకు ఇవ్వడం, కొంత భూమి మనకు మిగిలితే, ఆ భూమిని మనం అమ్మితే, మనం తీసుకొన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఏవైతే డబ్బులు తీసుకుంటున్నామో దానికి తిరిగి చెల్లించే పరిస్థితి రావాలని, ఆదాయం పెంచుకోవాలంటే సిటీలు ఉండాలి. అప్పుడే సర్వీస్ సెక్టార్ వస్తుంది, అప్పుడే ఆదాయం పెరుగుతుందని మనం ముందుకు పోతుంటే, దీనికి విభిన్నంగా వీరు మాట్లాడుతూ ఉంటే, వీళ్లకు ఈ రాజధానిపై ఎంత కక్ష ఉంది? నేను కట్టే రాజధాని నా స్వార్థం కోసమా! ఆనాడు హైదరాబాదు కట్టాం, హైటెక్ సిటీ కట్టాం, సైబరాబాదు నగర నిర్మాణం చేశాం, ఎయిర్‌పోర్టులు కట్టాం, అవుటర్ రింగ్ రోడ్ కట్టాం, ఎవరి కోసం, జాతి కోసం, ప్రజల కోసం చేశాం. నేను దూరదృష్టితో

ఆలోచించి చేస్తుంటే, కనీసం కేంద్ర ప్రభుత్వం తప్పు చేస్తుంటే, నరేంద్ర మోదీని నిలదీయవలసిన సమయంలో నాపై నెపం పెట్టి నన్ను తప్పులు పట్టే పరిస్థితి వస్తుందంటే ఎవరిని మీరు వ్యతిరేకిస్తున్నారు, ఎవరికి సహకరిస్తున్నారో, దేనికి సహకరిస్తున్నారో ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఒక్కొక్కసారి బాధేస్తోంది, నిన్న పుస్తకం రిలీజ్ చేసే సమయమా అది! నేను జాతీయ స్థాయిలో పోయి అన్ని పార్టీ లీడర్స్‌తో మాట్లాడి, అందరినీ కూడగట్టాను. ఇంకో పక్క జాతీయ మీడియా, మీరు కూడా చూశారు, నా ఇంటర్వ్యూ వచ్చిన తరువాత పీఎంఓ ఆఫీసు నుంచి ఫోన్ చేసి నా ఇంటర్వ్యూను బ్రాడ్‌కాస్ట్ చేయవద్దనే పరిస్థితికి వచ్చారు. అయినా బాధ లేదు, నేను భయపడే సమస్య లేదు, నేను న్యాయం కోసం అడుగుతున్నాను, విష ప్రచారం చేశారు. జాతీయ మీడియా అంతా ఒకటే అడిగారు, నాలుగు సంవత్సరాల తరువాత ప్రత్యేక హోదాను మీరు ఎందుకు అడుగుతున్నారని. నేను అదే సమాధానం చెప్పాను. నాలుగు సంవత్సరాలైంది, నష్టపోయాం, బాగా ఇబ్బందులు పడ్డాం, నష్టపోయిన రాష్ట్రానికి న్యాయం జరగాలి. నేను ఆరోజే గానీ గొడవ పెట్టుకొని ఉంటే ఈ రాష్ట్రం ఇంకా ఎక్కువ నష్టపోయేది. ఒక చిన్న పుట్టిన బిడ్డ కోసం, కొత్త రాష్ట్రం కోసం నేను ఒకటే ఆలోచించాను. ఈరోజు నేను చేయాల్సింది.. చాలామంది అధైర్యపడిపోయారు. మాకు పెన్షన్లు వస్తాయా, పిల్లలకు ఉద్యోగాలు వస్తాయా, చదువుకు కాలేజీ సీట్లు ఉంటాయా, మా భవిష్యత్తు ఏమిటి, ఏమి అవుతాం అని భయపడిపోయారు. ఆనాడు ఎంతమంది ఎన్ని మాటలు చెప్పినా నా అనుభవం చూశారు, హైదరాబాదు నగర నిర్మాణం చేశాం, ఆ నగర నిర్మాణం చూసిన తరువాత ఈ రాష్ట్రానికి ఎవరైనా న్యాయం చేస్తారంటే నేనే చేస్తాననే ఉద్దేశంతో ఏకపక్షంగా అందరూ కూడా నా తరఫున నిలబడ్డారు.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అప్పటికే బీజేపిపై కొంత వ్యతిరేకత ఉంది. దానికి కారణం, ఆరోజు వీళ్లు (బీజేపీ నాయకులనుద్దేశించి) లోక్‌సభలో ప్రవర్తించిన విధానం, ముందుగానే విభజన కోసం సహకరించడం, సహకరించిన సమయంలో మనకు న్యాయం చేయాలని, ఒక ప్రధాన ప్రతిపక్షంగా వీళ్లు నిలదీయకుండా పోవడం, ఇవన్నీ కూడా ప్రజల్లో ఉన్నాయి. అయినా కూడా మనకు అండగా ఉండాలనే ఉద్దేశంతో నేను వీళ్లతో కలిపిపోతే కడాన నాలుగు సంవత్సరాలు 29 సార్లు దిల్లీకి వెళ్లాను, ఎప్పటికప్పుడు ఇక్కడ ఎన్నికలు, అక్కడ ఎన్నికలు అన్నారు. నేను జాతీయ మీడియాలో ఇదే ఇష్యూ చెప్పాను. నేను 29 సార్లు దిల్లీకి వచ్చాను, మీరు నాలుగు సంవత్సరాలు అన్నారు. నేను కూడా ఓపిక పట్టాను, ఈ దేశంలో 40 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్నాను. అందరికంటే సీనియర్ నాయకున్ని అయినా కూడా రాష్ట్రాభివృద్ధి

చేస్తూనే మాకు రావలసిన హక్కుల కోసం పోరాడాం. ఒకసారి బిహార్ ఎన్నికలన్నారు, ఒకసారి యూపీ అన్నారు, ఇంకోసారి ఇంకో నెపం పెట్టారు, కడాన ఎవ్వరికీ ఇవ్వం మీకు మాత్రమే ఇస్తాం, దాన్ని కూడా ప్రత్యేక హోదా పేరుపై ఇవ్వం, స్పెషల్ అసిస్టెన్స్ ఇస్తామని స్పెషల్ స్టేటస్‌లో ఏవైతే ఇస్తారో అవన్నీ ఇస్తామంటే, అదైనా ఇమ్మంటే ఒకటిన్నర సంవత్సరం మెమో కూడా ఇవ్వరు. మొన్న మరలా నేను అడిగితే నాబార్డ్ నుంచి ఇస్తాం, మీరు Special Purpose Vehicle పెట్టుకోమంటారు. Special Purpose Vehicle క్రింద మనం పెట్టుకుంటే మన అకౌంట్‌కు వాళ్లు నిధులు పంపితే ఎఫ్ఆర్‌బీయం మనకు వర్తిస్తుంది, అప్పుగా తీసుకున్నట్లు అవుతుంది. ఎప్పుడో తిరిగి పే చేస్తామంటారు. జాతీయ మీడియాలో ఈ విషయమే అడిగాను, అంటే మీ ఉద్దేశం ఇదేనా అని అడిగాను.

రెండోది, మనకు ఏమి ఆదాయం అని అంటారు, అదే 11 రాష్ట్రాలకు, ఈశాన్య రాష్ట్రాలకు 90:10 చొప్పున ఇచ్చారు. మామూలుగా Central sponsored Schemes వారికి ఇచ్చారు, ఇంకోపక్క రెండు జీఓలు ఇచ్చారు. Industrial Incentives పాతవన్నీ కూడా జీఎస్‌టీ ఉన్నా పొడిగించారు. ఇంకోపక్క కొత్త పరిశ్రమలన్నింటికీ మళ్లీ కొత్త పాలసీ తీసుకొచ్చి మూడేళ్లకొక పాలసీ ఇచ్చారు. రూ.200 కోట్ల వరకు అన్ని రాయితీలు ఇచ్చారు. నేను ఆ విషయం అడిగాను, మాకు ఇవ్వనన్నారు, వేరే వారికి ఇవ్వలేదన్నారు, కానీ ఈరోజు వారికిచ్చారు(ఈశాన్య రాష్ట్రాలనుద్దేశించి), వారికిచ్చినపుడు దానిని మాకు ఎందుకు ఇవ్వరో చెప్పమని గట్టిగా నిలదీస్తే సమాధానం చెప్పలేని పరిస్థితి ఈరోజు కేంద్ర ప్రభుత్వానిది.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ విషయాన్ని జాతీయ మీడియాలో అడిగాను, వారిని చెప్పమన్నాను. ఈరోజు నేను దిల్లీకి వచ్చింది ఈ పార్లమెంట్ సాక్షిగా ఆరోజు ఏమి చెప్పారో వాటన్నింటిని కూడా సాధించడానికి వచ్చాను. జాతీయ మీడియా ద్వారా నేను ఈ విషయాన్ని జాతికి చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి గారు ఏమేమి చెప్పారు, తిరుపతి సమావేశంలో ఏమి చెప్పారు, నెల్లూరులో ఏమి చెప్పారు, అమరావతి సాక్షిగా ఏమి చెప్పారు, అవన్నీ ఎందుకు చేయరో చెప్పమని నిలదీయడానికి వచ్చానని చెప్పాను. దేశానికి తెలియాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్‌డిఏ ప్రభుత్వం ఎందుకు చేయలేదో, ఒక రాష్ట్రం పట్ల ఎందుకు వివక్షత చూపిస్తున్నారో చెప్పాల్సిన అవసరం ఉంది.

కేంద్రమంత్రి, ఆర్థిక మంత్రి చెప్పారు, ఏమి చెప్పారు, 14వ ఆర్థిక సంఘం ఒప్పుకోలేదని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం చైర్మన్, మెంబర్ చెప్పారు, మేము ఎప్పుడూ చెప్పలేదు, మాకు ఆ అధికారం లేదు, స్పెషల్ స్టేటస్ ప్రభుత్వం ఇచ్చుకోవాలి, మీరు ఇచ్చుకోవాలని చెప్పారు. ఎందుకు ఆ

మాట చెప్పారని నేను అడుగుతున్నాను, ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. వేరే రాష్ట్రాలకు ఇచ్చినపుడు మాకు ఎందుకు ఇవ్వరో చెప్పమని గట్టిగా అడిగితే, అందరూ నన్ను సపోర్ట్ చేశారు. కానీ ఈ రాష్ట్రంలో ఉండే ప్రతిపక్ష పార్టీలు మాత్రం వారి personal agenda పెట్టుకొని ఇప్పుడు నన్ను విమర్శిస్తున్నారంటే ఎవరి ప్రయోజనాల కోసం నన్ను విమర్శిస్తున్నారో ఆలోచించాల్సిన అవసరం ఉంది.

(కొందరు అధికారపార్టీ సభ్యులు 'షేం... షేం...' అని అన్నారు, మరికొందరు బల్లలు చరిచారు)

ఆరోజే పోరాడాలని నన్ను కొంతమంది అంటారు. నిన్న బీజేపీ నాయకులు అంటారు, మేము అనుకుంటే మీకు రాజధానికి, పోలవరానికి Environmental Clearance వచ్చేది కాదని అంటారు. అంటే వీళ్ల ఉద్దేశం నేను నాలుగేళ్లు మురగపెట్టుకొని ఫాం అయిన రాష్ట్రాన్ని ఇష్టానుసారంగా నష్టపరచాలా.. అదేనా సీనియారిటి? ఒకాయన అంటాడు నాకు అనుభవం ఉంది, అనుభవానికి సపోర్ట్ చేశానంటాడు, కానీ ఈనాడు నా అనుభవం పనిచేయలేదని అంటారు, కానీ నా అనుభవమే ఈ రాష్ట్రాన్ని, ప్రజలకు కష్టాలు లేకుండా చేయగలిగానంటే నా అనుభవమే కారణం.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

3.50 PM

ఆయన కాంగ్రెస్ పార్టీతో differ అయ్యి బయటకి వచ్చారు, బయటకి వచ్చి press conference కి వెళ్లినప్పుడు, Why did you remain silence for 19months అని ఒక జర్నలిస్టు అడిగారు. అప్పుడు Babu Jagjeevan Rao immediacy retorted. Action has to be taken at right time. Without that, it will not be a successful. I understand that this is the right time for a change of regime. I have always taken a correct decision at the right time. నేను అదే తీసుకొని right time లో right decision తీసుకున్నాను తప్ప wrong time లో డెసిషన్ తీసుకుంటే రాష్ట్రం నష్టపోతుంది. (సభ్యులు బల్లలు చరిచారు) ఈరోజు నేను తీసుకున్న నిర్ణయం వలన ఇబ్బంది పడతామెమోని కొంతమంది ఆలోచిస్తున్నారు. నేను ఒకటే మాట చెబుతున్నాను, ఇంకా కష్టపడతాను, మీకు ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత నాది. అందరం కష్టపడి పనిచేద్దాం, ఎక్కడా సమస్యలు రావు, రాకుండా ముందుకు పోదాం. (సభ్యులు బల్లలు చరిచారు) చాలా మంది మాకు పెన్షన్లు వస్తాయా, లేకపోతే ఇబ్బందులు వస్తాయా, కేంద్రం ఇబ్బందులు పెడుతుందా అని ఆలోచిస్తున్నారు. Definite గా అన్నింటికి సిద్ధంగా ఉండాలి, అందుకే ఈ అమ్మాయిని చూస్తే (ఆ

సందర్భంలో పేపర్లు సభకు చూపిస్తూ) మీకు ఇబ్బందులు ఉన్నాయనే ఉద్దేశంతో (మన రాష్ట్రాన్ని ఉద్దేశించి) సొంత డబ్బులు, సొంత ఆర్జనతో రూ.5లక్షలు ఇచ్చారంటే అదీ స్ఫూర్తి అని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. ఈ స్ఫూర్తి అందరిలో వచ్చి, కష్టపడి పనిచేసినప్పుడు, అందరం కూడా సమిష్టిగా ముందుకు పోయినప్పుడు కేంద్రం ప్రభుత్వం ఏమి చేయదు, అయితే ఈ సందర్భంలో చరిత్ర మీరు చూడండి. స్వాతంత్ర్యం కోసం మనం పోరాడినప్పుడు కొంతమంది బ్రిటిషు వాళ్లకు సహకరించారు, అలాంటి దుర్మార్గులు కూడా ఉంటారు. అదేమారుగా విదేశీయులు మన దేశంపైన యుద్దానికి వచ్చినప్పుడు కొంతమంది వాళ్లకు సపోర్టు చేశారు. మహాభారతంలో ఏం జరిగిందో కూడా చూశాం. ఈరోజు ప్రతీ ఒక్క దగ్గర ఇలాంటి వాళ్లు ఉంటారు. మహాభారతంలో కూడా చూశాం. ఇలాంటి వాళ్లు ప్రతీ ఒక్క దగ్గర ఉంటారు. శని సారధులు చేస్తారు. కొంతమందికి రకారకాల నీతి ఉంటుంది, అయితే ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది. ప్రజలందరినీ వాచ్ చేస్తున్నాను, ఎవరైనా అలాంటి రాజకీయాలు .. ఈరోజు మీరు ఒకసారి చూసినప్పుడు నాయకులంతా ఇన్ని మాట్లాడారు, ఏ మాట్లాడారు? మాతో రమ్మంటారు, అంటే మనం వీళ్లతో (వైసిపిని ఉద్దేశించి) పోతే నా అనుభవంలో వీళ్ల అనుభ వం ఎంత ? వీళ్లకు ఏం తెలుసు ? వీళ్లు దిల్లీకి వెళ్లి ఎవర్ని పలకరిస్తారు? అలాంటి వీళ్లతో రమ్మంటారు, మొన్న మాట్లాడుతూ బిజేపితో differ అయ్యి ప్రభుత్వం నుంచి మనల్ని బయటకు రమ్మంటారు, బయటకు వస్తే మాతో కలిసి వస్తామని... ఇప్పుడు ఏమి అంటారు, రెండేళ్ల మునుపు ఎందుకు రాలేదంటారు, ఏంటో నాకు అర్థం కావడం లేదు, మేము (వైసిపిని ఉద్దేశించి) నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టాం, మాతో కూడా పెట్టమంటారు, పెట్టిన తరువాత మీరేమి చేశారు, ఒకరు ఏమి మాట్లాడారు, అందరూ మాతో వస్తామని అన్నారు. మీరు ఎవర్నైనా అడిగారా? ఒక్కరిని అడగరు. మీ ఉద్దేశం ఏమిటి? లాలూచి రాజకీయాలు. పిఎం మీద విశ్వాసం ఉంది, మీరు పిఎంఓలో ఉంటారు, బయటకి వచ్చి అవిశ్వాసం పెడతారు, ఎవరి సహకారం ఉండదు, కానీ ఎవరినీ అడిగే సపోర్టు లేదు. అదేమారుగా నిన్న హ్యుమన్ చైల్డ్... అన్ని అపోజిషన్ పార్టీలు 13రోజుల తరువాత విసిగిపోయి.. ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వాళ్లు దానికి రారు, అంటే మీరు మోదీ పక్షమా లేకపోతే ఆంధ్రప్రదేశ్ పక్షమా అని అడుగుతున్నాను, ఎందుకు రాలేదని అడుగుతున్నాను. అంతకుమునుపు ప్రధానమంత్రిగారి పేపీలోనే వీళ్ల ఎంపిలు ఉంటారు. ఇప్పుడు కొంతమంది ఎంపీలు రాజీనామా చేస్తారు, ఇంకొంతమంది రాజ్యసభలో ఉన్న ఎంపీలు రాజీనామా చేయరు. ఎంపీలు అంటే అందరూ ఎంపీలే కదా. ఎందుకు అందరూ రాజీనామాలు చేయకూడదు. రాయబారాలు చేయడానికి మనుషులు కావాలి. మీరు రాజీనామాలు చేసి పారిపోతారా? కాదు, పోరాడతాం, రాజ్యసభలో, లోక్‌సభలో నిలదీస్తాం, తప్పకుండా మన హక్కులను పోరాడి సాధించుకుంటాం తప్ప పారిపోయే సమస్యే లేదు.

(సభ్యులు బల్లలు చరిచారు) మొన్నటి వరకు వీళ్లు మాట్లాడింది, మేము రాజ్యసభలో ఉండి మాట్లాడాలి. 25 అక్టోబర్, 2016న మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలు వస్తున్నాయి, ప్రత్యేక హోదా రాకపోతే రాజీనామాలు చేస్తామని అన్నారు. 20 జనవరి 2017లో జూన్ చివరికి రాజీనామాలు చేస్తామంటారు. అదేమారుగా ఫిబ్రవరి 16, 2017లో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో రాజీనామాలు చేస్తామని అన్నారు. 13 ఫిబ్రవరి 2018లో మళ్లీ రాబోయే రోజుల్లో ఏప్రిల్ అయిన తరువాత రాజీనామాలు చేస్తామని అన్నారు. అంటే నేను అడుగుతున్నాను, ఇన్నిసార్లు మాట మార్చారు, నేను ఎప్పుడూ మాట మార్చలేదు, నేను ఆరోజు ఈరోజు ఒకటే చెప్పాను, ఏవైతే స్పెషల్ స్టేటస్‌కు సంబంధించినవి ఉన్నాయో అవన్నీ ఇవ్వాలి, అందులో రాజీలేదు. ఏదైతే విభజన యాక్టులో ఉన్నాయో అవన్నీ చేయాలని నేను ఇది మాట్లాడితే నన్ను విమర్శిస్తూ, మీతోపాటు (వైసిపిని ఉద్దేశించి) రాజీనామా చేసి దిల్లీ నుంచి పారిపోవాలా? ఎంపీలు అయ్యింది పారిపోవడానికి కాదు, పోరాడి సాధించుకోవడానికి ఎంపీలుగా పంపించాం. (సభ్యులు బల్లలు చరిచారు) నిన్న రాజ్యసభలో కూడా చూశారు. ఈరోజు ప్రధాన మంత్రిగారిని నిలదిసే శక్తి ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉంది, వీళ్లకు లేదు. (సభ్యులు బల్లలు చరిచారు) అందుకనే definite గా అడుగుతున్నాను, ఇది మోరల్ రైట్, ఇది న్యాయం, ఇది న్యాయం కాబట్టి చేయాలి. ఈరోజు నేను రాష్ట్రం తరపున అడుగుతున్నాను. ఈరోజు కేంద్ర ప్రభుత్వం definite గా రాష్ట్రం పైన కక్ష కట్టవచ్చు కానీ మనం ట్యాక్సులు పే చేస్తున్నాం. ఈరోజు రాష్ట్రమంటే ఎక్కడినుంచో రాలేదు, స్థానిక సంస్థలు గానీ, రాష్ట్రం గానీ రాజ్యాంగ బద్ధంగా నిర్వర్తించుకోవాల్సిన అవసరముంది. ప్రజలు పన్నులు కడుతున్నారు. నేను నిన్న ఒక మాట చెప్పాను. 15వ ఫైనాన్స్ కమీషన్‌లో ఏవైతే progressive రాష్ట్రాలు ఉన్నాయో performing states ఉన్నాయో వీళ్లకు అన్యాయం చేసే పరిస్థితికి వస్తే మంచిది కాదని చెప్పాను. కష్టపడే రాష్ట్రాలకు, లేకుంటే అభివృద్ధిలో ముందుకు పోయే రాష్ట్రాలకు disincentive ఇస్తే అందరూ కూడా అదే చేసే పరిస్థితికి వస్తారు, అవసరమైతే నార్త్ ఈస్టన్ స్టేట్స్ అడవుల్లో ఉన్నాయి, లేకపోతే హిల్ స్టేట్స్ ఉన్నాయి, అక్కడ కొంత concessions ఇవ్వండి. కానీ ఇక్కడ అన్ని రాష్ట్రాలతో మాత్రం పోటీ పడాలి, అందరం కూడా ముందుకు పోవాలి, అభివృద్ధిలో ముందుకు పోవాలని చాలా స్పష్టంగా చెప్పాం.

ఈరోజు ఇంకొకపక్కన చూస్తే దిల్లీలో నా మీద ప్రచారం చేసినది చూస్తే, బిజేపి ఇక్కడ strengthen కావడానికి ప్రయత్నం చేశారు కాబట్టి నేను విబేధించాను. ఇది ఎక్కడ న్యాయమో నాకు అర్థం కాలేదు. ఎప్పుడూ కూడా మిత్రపక్ష ధర్మం ఒకటి ఉంటుంది, ఇద్దరం కలిసి ఎన్నికల్లో పోటీ చేశాం, ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో రెండింటిలోనూ పోటీ చేశాం, తెలంగాణాలో 20సీట్లు గెలిచాం, 15 సీట్లు

తెలుగుదేశం గెలిస్తే, 5సీట్లు బిజేపి గెలిచారు, ఒక ఎంపి గెలిచారు, 22శాతం సీట్లు వచ్చాయి, తెలంగాణాలో ఒకటి, రెండు సంవత్సరాల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు లేదని మనకు చెప్పకుండా ఏకపక్షంగా (బిజెపి పార్టీని ఉద్దేశించి) నిర్ణయం తీసుకొని అనౌన్స్ చేశారు, ఆరోజు కూడా బాధపడలేదు. నేను బాధపడింది, ఈరాష్ట్రం కోసం నేను ఆలోచించాను, ఇక్కడకి వచ్చి మీరు చెప్పింది, మేము ఎక్కువ డబ్బులు ఇచ్చామని మీరు మాట్లాడారు. ఆరోజు కూడా ఖండించాలనుకున్నాను. కానీ ఒక మిత్రపక్షంగా వచ్చారు, ఎందుకు ఇప్పుడు ఖండించడం అని వదిలేశాను. ఆ తరువాత ఈ రాష్ట్రంలో మేము సీట్లు పెంచుకుంటామని మాట్లాడారు, మేము సీట్లు పెంచుకుంటే మీకు ఇబ్బంది ఏమిటి? అందుకు మీరు differ అయ్యారని అన్నారు, కాదు, అదే ఉద్దేశంతో అయితే మీరు (కేంద్ర ప్రభుత్వంని ఉద్దేశించి) సీట్లు పెరగాలని నా తెలుగుదేశం పార్టీని అప్రతిష్టపాలు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. అంటే మీ సీట్లు పెరగాలంటే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడితే ఇక్కడ పాపులారిటీ పెరిగి మీకు సీట్లు పెరుగుతాయనే ఒక దురుద్దేశం.

రెండవది, దిల్లీకి పోతే, ఏదో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మేము భయపడుతున్నామని.. వాళ్లు అడిగారు కాబట్టి నేను అడిగానని, కాదు, నేను మొదట నుంచే నిలదిశాను. ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, వంద సార్లు అడిగాను, 29సార్లు ఒక ముఖ్యమంత్రి దిల్లీకి వచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాడంటే దానికి కారణం ఈ రాష్ట్ర ప్రయోజనాల్లో నేను ఎక్కడా రాజీ పడలేదు, పడను కూడా. (తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు) బిజేపితో పొత్తు పెట్టుకున్నది ఈ రాష్ట్రం కోసం. లేకపోతే నాకెందుకు, మీరు ఒక పార్టీ, మేము ఒక పార్టీ, ఎన్నికల ముందు మనకు పొత్తు లేదు, పది సంవత్సరాలు విడివిడిగా ఉన్నాం. హైదారాబాదుకి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ వచ్చారు. మీరు (తెలుగుదేశం పార్టీని ఉద్దేశించి) కాంగ్రెస్‌కి వ్యతిరేకం ఉన్నారు కాబట్టి ఈ దేశంలో అవినీతి పెరిగింది. కాబట్టి మీరు ఎందుకు సహకరించకూడదని అడిగారు. అడిగినప్పుడు నేను కూడా ఆలోచించి నష్టపోయిన రాష్ట్రానికి న్యాయం జరగాలని దేశంలో ఒక పార్టీ సహకారం ఉండాలని, పెద్ద పార్టీలు రెండు కాంగ్రెస్, బిజేపి ఉన్నాయి. ఒకరి అండలేకపోతే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేమని ఆరోజు నేను అనుకుంటే ఏమి చేశారు అధ్యక్షా?

మ.4.00

నేను మొన్న కూడా చెప్పాను. ముందుగా స్థానికసంస్థల ఎన్నికలు జరిగాయి, ఆ తరవాత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. బీజేపీవలనే నేను ఎన్నికలలో గెలిచానని నామీద తప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. అందుకోసం చెబుతున్నాను. మీతో పొత్తు పెట్టుకున్నందున మాకు 15సీట్లు

తగ్గిపోయాయి తప్ప మాకు సీట్లు పెరగలేదు. అవన్నీ ఒక ఎత్తు అయితే మా పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలుస్తుందని, మాది అవినీతి ప్రభుత్వమని మామీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మమ్మల్ని దెబ్బతీయాలని, మామీద దాడులు చేయాలనే ఉద్దేశంతో, రాష్ట్రాన్ని అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచనతో వారు ముందుకెళ్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మన రాష్ట్రం దేశంలో మొదటిస్థానానికి వచ్చింది. అలాగే జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల కంటె వృద్ధి రేటులో అగ్రస్థానంలో ఉన్నది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే.

గత నాలుగు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో వృద్ధి రేటు 10.51శాతం ఉంటే జాతీయస్థాయిలో కేవలం 7.31శాతం మాత్రమే ఉంది. ఇది అభివృద్ధి కాదా? ఇంత అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి అండగా ఉండకుండా ఈ రాష్ట్రానికి అన్యాయం చేయాలనే ఆలోచన మీకు వచ్చిందంటే దానినిబట్టే వారి దురుద్దేశం అర్థమవుతుంది. మన రాష్ట్రానికి కోరినది ప్రత్యేక హోదా. కానీ వారు ఇస్తామన్నది స్పెషల్ పర్పస్ వెహికల్. ఆవిధంగా వచ్చే రుణాలు మన రాష్ట్ర ఖాతాలోకి పడతాయి. నేను స్పెషల్ పర్పస్ వెహికల్ క్రియేట్ చేయకపోవడానికి కారణం ఆ విధంగా వచ్చే మొత్తం ఇతర పనులకు మళ్లించడానికి వీలు లేదు. యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించలేదని, కేటాయించిన మొత్తంలో 12శాతానికి మించి ఖర్చు చేయలేదని వారు తెలియజేస్తే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ద్వారా నేను జాతీయస్థాయి మీడియాకు చెప్పాను. అపుడు జాతీయ స్థాయి మీడియా కూడా ఆశ్చర్యపోయింది. కానీ బీజేపీవారు యుటిలైజేషన్ సర్టిఫికెటు నకిలీవని అంటున్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు యుటిలైజేషన్ సర్టిఫికెటు సమర్పిస్తుందా? నేను ప్రధానమంత్రిగారిని, ఆర్థికశాఖమంత్రిగారిని ఆ విషయంలో సమాధానం చెప్పమన్నాను. అవసరమైతే మా అకౌంట్లను చూడమని నేను చాలా స్పష్టంగా చెప్పాను. నేను నీతిమంతంగా ప్రభుత్వంలో పనిచేస్తున్నాను కాబట్టి గత 40సంవత్సరాలుగా ఎవరూ వేలెత్తి చూపలేకపోయారు. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) నేను కేంద్రప్రభుత్వాన్ని నిధులకోసం నిలదీస్తున్నానని, కేంద్రం చెప్పుచేతల్లో ఉండడంలేదని నామీద అభాండాలు వేస్తుందా బీజేపీ ప్రభుత్వం?

నేను చేయవలసిన ప్రయత్నాలన్నీ చేశాను. నేను రాష్ట్రం కోసమే వారితో కలిశాను. రాష్ట్రం కోసం పోరాడాను. రాష్ట్రంకోసమే మీదగ్గరకు వచ్చాను. ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాలో అన్ని విధాలుగా ప్రయత్నించి, ఒక స్థాయి దాటిన తరువాత వారు మోసం చేస్తున్నారని, నమ్మకద్రోహం చేస్తున్నారని, వారు చేయరని గట్టిగా నమ్మిన తరవాతనే నేను కూడా గట్టిగా మాట్లాడడం మొదలుపెట్టాను. నేను విభేదించిన తరవాత మమ్మల్ని బలహీనపరచాలని, మాకు నష్టం చేయాలనే విధంగా లేనిపోని అభాండాలు వేయడం, జాతీయస్థాయిలో విషపూరిత ప్రచారం చేస్తున్నారు, అది చాలా తప్పు.

నేను దిల్లీకి వెళ్లినపుడు మీడియా అందరితో మాట్లాడాను, కొందరికి విడివిడిగా ఇంటర్వ్యూ కూడా ఇచ్చాను. అపుడు మాత్రమే భారతీయ జనతా పార్టీ ఉద్దేశం నాకు అర్థమైనది. నేను పవర్

పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గంటన్నర సేపు పూర్తిగా వివరించాను. జాతీయస్థాయి మీడియా అంత సమయం కేటాయించరు. మా జాతికి అన్యాయం జరిగింది, జాతీయ స్థాయిలో ప్రచారం కావాలి, అందరూ సహకరించాలని కోరగా అందరూ సహకరించారు. పూర్తిగా వివరించిన తరవాత మనకు అన్యాయం జరిగిందని వారు నమ్మారు, బీజేపీ చేసిన విష ప్రచారాన్ని ఎవరూ నమ్మలేదు. నేను మాట్లాడిన తరవాత బీజేపీ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టింది. ఇపుడే కాదు, నేను మాట్లాడిన తరవాత ఎపుడూ కూడా వారు ప్రెస్ కాన్ఫరెన్స్ పెడతారు. అదే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రెస్ మీట్ పెడితే ఎవరూ మాట్లాడరు. ఎప్పటికప్పుడు నామీద పడతారు. వారు జైలు జీవితం గడిపివచ్చినా తిరిగి నామీదే విమర్శలు చేస్తారు. కానీ బీజేపీ గురించి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఇది లాలూచీపడడం, లాలూచీ రాజకీయం కాదా? వారు ఏవిధంగా వక్రీకరిస్తున్నారో చూడమని చెప్పాను.

11కేసుల్లో నిందితులైన వ్యక్తులు రూ.43వేల కోట్ల అవినీతి జరిగిందని సిబిఐ ఎంక్వైరీ ఎదుర్కొంటున్న వ్యక్తులు. మొదటి, రెండో నిందితులుగా ఉన్న వ్యక్తులు ప్రతి శుక్రవారం కోర్టులో ముద్దాయిలుగా నిలబడుతున్న వ్యక్తులు ప్రధానమంత్రి కార్యాలయంలో ఉండడం, వారిని ప్రధాన మంత్రి కార్యాలయం వెనుకేసుకొని రావడాన్ని ప్రశ్నిస్తున్నాను. ఎలా వెనుకేసుకొస్తున్నారని అడిగాను. అందుకు ప్రధానమంత్రి కార్యాలయం ఏమి వివరణ ఇస్తారని అడిగాను. ఏ2గా ఉన్న వ్యక్తి ప్రధానమంత్రి కార్యాలయంలో ఉండగా విలేఖరులు చూడబోగా తలుపులు మూసివేశారు. ఆ సమయంలోనే విలేఖరులు ఫోటో తీయగా, ప్రధానమంత్రి కార్యాలయాధికారులు బయటికి వచ్చి ఎవరైనా ఫోటోలు తీశారా అని, ఎందుకు లోపలకు వచ్చారని గదమాయిస్తున్నారంటే అవినీతిపరులను వెనుకేసుకొచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం అంతగా తాపత్రయపడుతుండడాన్ని నేను ప్రశ్నించాను. అలాంటి వ్యక్తులకు ప్రధానమంత్రి కార్యాలయంలోకి యాక్సెస్ ఇచ్చిన తరవాత సిబిఐకు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు, ఆదాయ పన్నుశాఖకు, కోర్టులకు మీరెటువంటి సందేశం ఇస్తున్నారు? అలాంటి అవినీతిపరులను రక్షించినా, పక్కన పెట్టుకున్నా ఏమి జరుగుతున్నదో ప్రజానీకానికి చెప్పాల్సిన బాధ్యత వీరికి లేదా?

తిరుపతిలో జరిగిన సభలో అప్పటి ప్రధానమంత్రి అభ్యర్థిగా ఏమి మాట్లాడారు? స్కామ్ ఆంధ్రప్రదేశ్ కావాలా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కావాలా అని ప్రశ్నించారు. కేసులన్నీ లాజికల్‌గా తీసుకెళ్లి శిక్ష పడేలా చేస్తామన్నారు. స్విస్ బ్యాంక్‌నుంచి నల్లధనం తీసుకొస్తామని చెప్పారు. కానీ అపుడు అలా చెప్పి ఇపుడు రాజకీయాలకోసం ఇలా చేస్తున్నారు. అవన్నీ మనం ఆలోచించాల్సిన అవసరముంది. ఆ విధంగా చూస్తే నీతి ఆయోగ్ చైర్మన్, సభ్యులు మన రాష్ట్రానికి వచిచనపుడు బెస్ట్ ప్రాక్టీసెస్ ఈ రాష్ట్రంలో ఉన్నాయని మెచ్చుకున్నారు. కానీ అమిత్ షా మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవినీతి ఉన్నదని, గవర్నెన్స్‌లో లోపం ఉన్నదని మాట్లాడుతున్నారు. వారెలా ప్రవరిస్తున్నారో, ఏవిధంగా మాట్లాడుతున్నారనేది ఇవన్నీ ఉదాహరణ. మన రాష్ట్రంకోసం పార్లమెంట్‌లో పోరాడిన అన్ని పక్షాల సభా

నాయకులను, పార్లమెంటు సభ్యులను మనస్ఫూర్తిగా పేరుపేరునా అభినందిస్తున్నాను, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన పార్లమెంట్ సభ్యులు మామూలుగా కాదు, చాలా గట్టిగా పోరాడారు. నిన్న పార్లమెంట్‌లో నిరసన తెలుపుతూ బాగా నీరసపడిపోయిన పార్లమెంట్ సభ్యులు అవంతి శ్రీనివాస్ నా ప్రాణం పోయినా ఫర్వాలేదు, రాష్ట్రంకోసం పోరాడతాం, విజయం సాధిస్తామని వారు చెప్పారు. మన పార్లమెంట్ సభ్యులు ఎక్కడా రాజీపడకుండా, చివరకు ప్రధానమంత్రికి కూడా భయపడకుండా పోరాటం చేస్తున్నారు. మన రాష్ట్రానికి అన్యాయం జరిగింది కాబట్టి అన్యాయం జరిగిన రాష్ట్రానికి న్యాయం కావాలని ఏకైక ధ్యేయంతో వారు పనిచేస్తున్నారు తప్ప మరొకటి కాదు. నేను దిల్లీకి వెళ్లినపుడు ప్రత్యేక హోదా గురించి జాతీయ మీడియాకు గంటన్నర సమయం వివరించగా వారందరూ అందుకు అంగీకరించారు. పోలవరం ప్రాజెక్టుపై మనం ఖర్చుచేసిన రూ.3వేల కోట్లు మన రాష్ట్రానికి ఇవ్వవలసి ఉంది. డిపిఆర్‌లు పంపించాం కాబట్టి డిపిఆర్ 2ను ఆమోదించాల్సి ఉంది. డిపిఆర్ 2కూడా ఆమోదించి నిధులు కేటాయిస్తే 2019 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికి రెండు మూడు సార్లు ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందాలు సందర్శించాయి. ఇటీవలే పార్లమెంటరీ కమిటీ కూడా పోలవరాన్ని సందర్శించింది. ఆ కమిటీ కూడా బ్రహ్మాండంగా ఉందని అప్రిషియేట్ చేశారు. అంతకు ముందు కేంద్ర జలసంఘం కమిటీ కూడా సందర్శించింది. ఇటీవలే ఎస్సీ, ఎస్టీ కమీషన్ కూడా వచ్చింది. ఆ కమిటీ చైర్మన్‌గారు కూడా చాలా బాగుందని, పునరావాసం కూడా చాలా బాగుందని మెచ్చుకున్నారు. గిరిజనులను బాగా చూసుకున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు వారు తెలపగా నేను కూడా చాలా సంతోషించాను.

4.10 PM

అధ్యక్షా, ఎక్కడా కూడా చిన్న తప్పు కూడా మనం చేయడం లేదు. ఇంకొకపక్క రెవెన్యూ డెఫిసిట్. అయితే ఇప్పటికి వీళ్లు రూ.3900 కోట్లు ఇచ్చారు. ఇంకొక విధంగా ఆలోచిస్తే కనీసం దీనికి రావలసిన డబ్బులు కూడా పూర్తిగా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయారు. అమరావతికి అన్ని యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ ఇచ్చాము. దానికి కూడా ఇంకా మనకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. బ్యాక్‌వర్డ్ జిల్లాలక రూ.1500 కోట్లు ఇచ్చి మరో రూ.1000 కోట్లు మనం ఇచ్చిన యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ చూసిన తరువాత రిలీజ్ చేయమని అంటే కావాలని ఈ రూ.1500 కోట్లకు యు.సి.లు ఇవ్వలేదని అడ్డుపుల్ల వేసే పరిస్థితికి వచ్చారు. కనీసం రూ.1000 కోట్లు కూడా ఇవ్వకుండా కావాలని ఆటంకాలు క్రియేట్ చేసే పరిస్థితికి వచ్చారు. ఇది కక్ష కాక మరేమంటారో ఆలోచన చేయవలసిన అవసరముంది. దగ్గర దగ్గర రూ.1050 కోట్లలో రూ.946 కోట్లకు యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ ఇచ్చాం, అకౌంట్స్ సమర్పించాం. నీతి ఆయోగ్ వాళ్లు సంతృప్తి చెందారు. తరువాత కేంద్ర

ప్రభుత్వానికి రికమెండ్ చేశాం. రూ.350 కోట్లు ఆర్‌బిఐ మన అకౌంట్‌కు వేశారు. తరువాత పిఎంఒ ఒప్పుకోలేదని ఆ రూ.350 కోట్లు మరలా తిరిగి తీసుకున్నారు. ఈరోజు దేశంలో అందరికీ ఇచ్చారు. తెలంగాణలో 9 జిల్లాలకు ఇచ్చారు. మన రాష్ట్రంలో 7 జిల్లాలకు ఇచ్చారు. ఈ ఇన్‌స్టాల్‌మెంటు తెలంగాణలో 9 జిల్లాలకు ఇచ్చి, మన రాష్ట్రంలో 7 జిల్లాలకు రూ.350 కోట్లు ఇచ్చి మరలా వెనుకకు తీసుకుని ఇంత వరకూ క్లియర్ చేయలేదంటే ఇది వివక్షత కాక ఏమని చెప్పాలి? మీరు ఎందుకు ఇవ్వరు అని అడుగుతున్నాను. ఆరోజు బుందేల్‌ఖండ్ ప్యాకేజీ ఇస్తామన్నారు. అది కూడా ఇవ్వకుండా మీరు చెప్పింది సంవత్సరానికి రూ.50 కోట్లు అని చెప్పారు. అది కూడా ఇవ్వలేదంటే ఏవిధంగా వీళ్లు సమర్థించుకుంటారో ఆలోచించవలసిన అవసరముంది.

ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించి ఇంకా రెండు బిల్లులు పాస్ కాలేదు. సెంట్రల్ యూనివర్సిటీ గానీ, ట్రైబల్ యూనివర్సిటీలకు సంబంధించి ఇంకా బిల్లులే పాస్ కాలేదు. ఒకవేళ బిల్లు పాసైనా వీళ్లు పెట్టిన డబ్బులు కూడా చాలా తక్కువగా పెట్టారు. సుమారుగా రూ.627 కోట్లు పెట్టారు. మొత్తం దీనికి రూ.12,000 కోట్లు కావలసి వస్తే వీళ్లు రూ.600 కోట్లు పెట్టే పరిస్థితికి వచ్చారు. మనమే దాదాపుగా రూ.11,600 కోట్ల విలువ చేసే భూములిచ్చాం. మనవైపు నుంచి చిన్న తప్పు కూడా లేకుండా ఎప్పటికప్పుడు నేను మా అధికారులకు, మంత్రులకు ఒకటే చెబుతున్నాను. యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ ప్రాపర్‌గా పంపించండి. అకౌంట్స్ ప్రాపర్‌గా పంపించండి. వీళ్లు కావాలని అడ్డుపెట్టే పరిస్థితికి వస్తారు. కావాలనే మనల్ని తప్పుపట్టే పరిస్థితికి వస్తారు. వీళ్లు తప్పు పట్టాలన్నా, పట్టనీయకుండా మన హక్కులు మనం కాపాడుకోవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలని పదే పదే చెప్పాను. కచ్చితంగా ఎవరైనా అడిగితే ఎప్పుడు లెక్కలు కావాలన్నా, ఎక్కడైనా ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నానని నేను మీకు తెలియచేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, దుగ్గరాజపట్నం ఆరు నెలల్లో చేయాలి. ఇంత వరకూ చేయరు. విశాఖ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌ని ముంబయి – దిల్లీ లెవల్లో చేస్తామన్నారు. ఇక్కడ మనమే ఆ డబ్బుల్ని తీసుకున్నాం. అక్కడ మాత్రం వీళ్లు గ్రాంటు ఇచ్చారు. వీళ్లు కూడా పెట్టుబడులు పెట్టారు. ట్యాక్స్ ఇన్సెంటివ్స్ కూడా అదే మాదిరిగా చేశారు. Deferred taxation రూ.3800కోట్లు మన ఏరియాలో ఉండే పరిశ్రమలు తెలంగాణాకు కట్టే పరిస్థితికి వచ్చారు. క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, ఐ.ఆర్.ఆర్.14 శాతం అన్నారు. అంటే ఈరోజు వీళ్లు వ్యాపారం చేసుకుంటే ఇబ్బందుల్లో ఉన్న మన రాష్ట్రం వీళ్లకు లాభాలు వచ్చే విధంగా ఐ.ఆర్.ఆర్. ఇవ్వాలా అని నేను అడుగుతున్నాను. మీరు ఆరోజు యాక్టులో పెట్టి, దానిని అమలు చేయడం కోసం, లాభాల కోసం, మనల్ని squeeze చేసే పరిస్థితికి వస్తే ఇదెక్కడి న్యాయమని అడుగుతున్నాను.

మెట్రో రైల్ ప్రాజెక్టు దేశమంతా ఇస్తారు. విశాఖపట్టణం, మనకు మాత్రం ఇవ్వరు. విశాఖపట్టణం రైల్వేజోన్‌కు సంబంధించి ఒడిశా వాళ్లు కూడా ఒప్పుకున్నారు, అందరూ ఒప్పుకున్నారు. ఎప్పుడూ కన్సల్ట్ చేసే పరిస్థితి లేదు. మొట్టమొదటిసారిగా మనకు ఇవ్వకూడదనే ఉద్దేశంతో మేము ఒడిశాను కన్సల్ట్ చేయాలి, వాళ్లు ఒప్పుకోవాలి, అంత వరకూ ఇవ్వమని అడ్డంపెట్టే పరిస్థితికి వచ్చారు. అవుటర్ రింగురోడ్డుకి గానీ, ఎక్స్‌ప్రెస్ వే టు అనంతపూర్‌కి గానీ ల్యాండ్ ఎక్విజిషన్ మనల్ని ఇవ్వమంటారు. అంటే ల్యాండ్ ఎక్విజిషన్ మొత్తం మనమిస్తే ఇది పిపిఏ ప్రాజెక్టు. అలాంటప్పుడు ల్యాండ్ ఎక్విజిషన్ మనమెందుకు ఇవ్వాలని అంటే నెగోషియేట్ చేస్తూ మొన్న అమిత్‌షా రాసిన లెటర్‌లో 50 శాతం మీరివ్వండి, 50 శాతం వాళ్లిస్తారని, మీరు ఒప్పుకున్నారు కదా అని మాట్లాడుతున్నారు. అసెంబ్లీ సీట్ల పెంపుదల గురించి నేను అడగటం లేదు. ఎందుకంటే దానిమీద బురదచల్లే కార్యక్రమం చేస్తారు. గ్రేహౌండ్స్‌కు రూ.200 కోట్లు ఇచ్చారు. ఇవన్నీ మన హక్కులు. మనకు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది. అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో మనం గుర్తు పెట్టుకోవలసింది ఏదైతే బైఫర్‌కేషన్ జరిగిన తరువాత ఈ యాక్టు గానీ, ప్రత్యేక హోదా, ఈ రెండు హామీలు ఇచ్చిన తరువాత కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల కోపం తగ్గలేదు. 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ పూర్తిగా దెబ్బతినే పరిస్థితికి వచ్చింది. అలాంటి పరిస్థితులను ఈరోజు నరేంద్ర మోదీగారు ఏ విధంగా సమర్ధించుకుంటారని అడుగుతున్నాను. నేను అడిగింది ఏమిటి, కనీసం బైఫర్‌కేషన్ యాక్టులో ఉండే ప్రొవిజన్స్, ప్రత్యేక హోదా ఈ రెండూ మీరివ్వండి, మీరిస్తామని ఒప్పుకున్నారు. మీరివ్వాలని గట్టిగా అడిగితే, అది కూడా ఇవ్వకపోతే ఏ విధంగా సమర్ధించుకుంటారని నేను అడుగుతున్నాను. వారి ఉద్దేశం ఒకటే, ఇక్కడ కొన్ని రాజకీయ పార్టీలున్నాయి. ఆ రాజకీయ పార్టీలు వారికి సహకారం చేస్తాయి. ఎందుకంటే ఒక బలహీనమైన పార్టీ ఉంది. ఎప్పుడూ కోర్టులకు వెళుతుంటారు. అధ్యక్షా, తమిళనాడు రాష్ట్రంలో ఏమైందో మీరు చూశారు. తమిళనాడులో వారి చెప్పుచేతల్లోకి తెచ్చుకోవడానికి ఆ ప్రభుత్వాన్ని ఇష్టానుసారంగా ఆడుకునే పరిస్థితికి వచ్చారు. అక్కడ రాజకీయాల్ని ప్రభావితం చేసి ఇష్టానుసారంగా చేస్తే మొన్న ఎలక్షన్లు పెడితే ఇండిపెండెంట్‌గా డిపాజిట్ కూడా రాకుండా 800 ఓట్లు వచ్చే పరిస్థితి వచ్చింది. ప్రజల మనోభావాలతో ఆడుకుంటే ఎవరూ ఉపేక్షించరు, ఎవరూ సపోర్ట్ చేయరు. కానీ తెలుగుదేశం పార్టీ తరఫున నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. పోరాటంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రాజీపడదు. 1984 ఆగస్టు క్రైసిస్, ఆరోజు ఎన్‌టి రామారావు గారికి మెజారిటీ ఉంటే ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే 30 రోజులు పోరాడి మరలా ఇందిరాగాంధీని మెప్పించడమే కాదు, ఆవిడే భయపడి ఎన్‌టి రామారావు గారిని ముఖ్యమంత్రిగా చేసుకున్న ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానిది.

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, తరువాత జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధీ గారు చనిపోతే దేశమంతా సింపతీ ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 35 సీట్లు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ ఉంది. అదీ ఆరోజు న్యాయం కోసం పోరాటం, ఎన్‌టి రామారావు మీద ఉండే అభిమానం. జరిగిన అన్యాయంపైన ప్రజల్లో ఆక్రోశం అని కూడా నేను మీకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, బోఫోర్స్ కేసు వచ్చినప్పుడు రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం 105 మంది ఎంపీలను రాజీనామా చేయడం కోసం ఎన్‌టి రామారావు గారు చొరవ తీసుకున్నారు. ఆరోజు ఆ చొరవతోనే రాజీవ్ గాంధీ గారు ఎన్నికలను ప్రీపోన్ చేసే పరిస్థితికి వచ్చారు. మొన్న పార్లమెంటులో బైఫర్‌కేషన్ వచ్చినప్పుడు అన్యాయం చేయవద్దని నేను ఆరోజు చెప్పాను. నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను. నామీద మీకు కోపం ఉంటే 10 మందిని ఆ పక్క, ఈ పక్క కూర్చోబెట్టండి. ఇది అన్నదమ్ముల మధ్య విభజన. సున్నితమైన సమస్య, విబేధాలు సృష్టించవద్దు, మీరు చేయాలనుకుంటే చేయండి, ఇద్దరికీ ఆమోదయోగ్యంగా చేయండి అని ఎన్ని చెప్పినా వినకుండా ఏకపక్షంగా చేశారు. 8 వైట్ పేపర్లు పబ్లిసైజ్ చేశాను. ఇప్పుడు మాట్లాడే నాయకులు ఎంత వరకు చేశారో వీళ్లు ఆలోచించుకోవాలి. ఆరోజు పార్లమెంటులో ఇప్పుడుండే ప్రతిపక్ష నాయకుడు నో కాన్ఫిడెన్స్‌ను 9.30 గంటలకు ఇచ్చి 10.00 గంటలకు విత్‌డ్రా చేసుకున్నారు. ఇక్కడున్న వేణుగోపాల్ రెడ్డి గారు వీళ్లంతా ఆరోజు పార్లమెంటులో, వీళ్లపైన అటాక్ చేస్తే ఆయన దాక్కునే పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా, నేనే కాదు, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ, చివరి వరకూ తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా ఒకసారి న్యాయం కోసం నిర్ణయించుకుంటే సాధించే వరకూ పోరాడతారు తప్ప వెనక్కు వచ్చే సమస్యే లేదు.

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, అదే సమయంలో చీటికీ, మాటికీ రోడ్డు మీదకు రాము. అన్యాయంగా ఎప్పుడూ పోరాడము. అందుకే బైఫర్‌కేషన్ అంశాలకు సంబంధించి మీరు చూస్తే 8 రోజులైంది. దిల్లీలో నిరాహారదీక్ష చేశాము. ఎన్నో అవమానాలు అనుభవించాం. తరువాత న్యాయమే గెలిచింది. మనకు ఇబ్బందులు కలిగాయి. కానీ ఎవరైతే తప్పు చేశారో వాళ్లను పనిష్ చేశారు. కానీ మన ఇబ్బందులను మాత్రం అధిగమించలేకపోయాం. దానికి కారణం మనకుండే సమస్యలు అని నేను మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈరోజు నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకు మీరు ముందుకు రారు? ఎందుకు నో కాన్ఫిడెన్స్‌లోనైనా సమాధానం చెప్పి ఈ రాష్ట్రానికి ఏమి చేశారో జాతికి చెప్పండి. నేను పదే పదే అడుగుతున్నాను. అన్యాయాన్ని గురించి అడుగుతున్నాను. నామీద వేరే వాళ్లను పెట్టి అటాక్ చేసి రాష్ట్రానికి అన్యాయం చేయడం కాకుండా మేము ఇది చేశాం, మీరు అడిగేది తప్పు అని చెప్పండి. విభజన చట్టంలో ఇవి ఉన్నాయి. హోదా కోసం హామీ ఇచ్చారు. నేను 18 డిమాండ్స్ అడిగాను. ఒక్కొక్కదానికి సమాధానం చెప్పమనండి.

4.20 PM

సమాధానం చెప్పి అయిదు కోట్ల మంది ప్రజలను కన్విన్స్ చేయమని నేను కోరుతున్నాను. అట్లా కన్విన్స్ చేయకుండా మీరు ఎక్కడికక్కడ ఒంటికాలుతో ఇవన్నీ చేయడం మంచిది కాదు. దీని వల్ల వచ్చేది లాభం కంటే నష్టం తప్ప ఇంకొకటి కాదని నేను మీకు తెలియజేస్తున్నాను. ఈరోజు మన రాష్ట్ర పరిస్థితిని మీరు చూస్తే, అటు లోక్‌సభలో గానీ, ఇటు రాజ్యసభలో గానీ పోయిన సమావేశాల్లో ఇదే మాదిరిగా మనోళ్లు పోరాడారు. ఈసారి మళ్లీ రాజ్యసభలో, లోక్‌సభలో ఇదే మాదిరిగా పోరాడుతున్నారు. నాకు తెలిసినంతవరకు ఒక రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఇన్ని రోజులుగా ఇన్ని గంటలు పార్లమెంటులో రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. మీరు చరిత్రను చూసుకోండి. ఎవ్వరికీ భయపడలేదు. ఆ రోజు అరిచారు, సరిపడేంత మంది లేరు, పట్టించుకోలేదు. ఇప్పుడు నంబర్ ఉంది, వాళ్లకు మంద బలం కూడా ఉంది. నరేంద్ర మోదీ గారికి క్లియర్ మెజారిటీ ఉంది. కాబట్టి ఎవరు చెప్పినా నేను వినను, నా పనిని నేను చేస్తాననే ధీమాతో ఆయన ముందుకు పోతున్నారు. ఇదే coalition గానీ, ఆయనకు మెజారిటీ రాకపోయి ఉంటే మన వాళ్లు 16 మంది గానీ 17 మంది గానీ ఉండి ఉంటే, తప్పకుండా మన మాట వినేవాడు కదా! డెఫినెట్‌గా వినేవాడు. ఎప్పుడైతే వారికి absolute majority వచ్చింది కాబట్టి, తెలుగుదేశం పార్టీ లేకపోయినా పర్వాలేదు. మా దయాదాక్షిణ్యాల పైన ఈ పార్టీ ఉందనే ఉద్దేశంతో ఆయన ముందుకు పోయారు తప్ప ఇంకొకటి కాదు.

రెండో విషయం కూడా మీరు చూస్తే నేను ఎప్పుడు కూడా ట్రబుల్స్ క్రియేట్ చేయను. ఒక పద్ధతి ప్రకారం ఉంటాం. ఆ రోజు ఎన్‌డిఏ – వన్‌లో ఉన్నాం. వాజ్‌పేయ్ గారి ప్రభుత్వంలో 29 మంది తెలుగుదేశం పార్టీ ఎంపీలు, అదే మాదిరిగా రాజ్యసభలో అదనంగా మెంబర్స్ ఉన్నారు. ఆరు మందిని ఈ రాష్ట్రంలో గెలిపిస్తే ఆనాటి ప్రధానమంత్రి గారు మంత్రి పదవులను ఇస్తానంటే, మంత్రి పదవులు మాకొద్దు ఈ దేశ అభివృద్ధి కావాలి, మా రాష్ట్ర అభివృద్ధి కావాలని, మాకు సహకరించమని చెప్పిన ఏకైక పార్టీ, అధికారం వద్దన్న పార్టీ ఈ తెలుగుదేశం పార్టీ. ఒక విలువలతో ముందుకు పోయాం. ఎక్కడా అధికారం కావాలని అడగలేదు. 1953 నుంచి తెలుగు జాతి ఏ విధంగా అవస్థలు పడ్డామనేది మీరు చూస్తే, 1953లో Madras Presidency. 1956లో పొట్టి శ్రీరాములు గారి త్యాగం వల్ల కర్నూల్‌లో మూడేళ్లు ఉన్నాం. అక్కడ నుంచి 2014 వరకు హైదరాబాద్‌లో ఉండి, అందరం కష్టపడి మళ్లా అప్పును నెత్తిన పెట్టుకొని ఇక్కడకు రావడం జరిగింది. కనీసం ఇన్ని పోరాటాలను చేసిన ఈ పార్టీ మీద, ఈ రాష్ట్ర ప్రజల మీద కొంతైనా కనికరం ఉండాల్నా లేదా అని అడుగుతున్నాను. నేను ఈ విషయాలను పదే పదే

చెప్పాను. మెప్పించడానికి ప్రయత్నం చేశాను. కన్విన్స్ చేయడానికి ప్రయత్నం చేశాను. కానీ ఎన్ని చెప్పినా మాకు బలం ఉంది. మీతో మాకు అవసరం లేదనే విధానంతో ముందుకుపోతూ మన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే పరిస్థితికి వచ్చారు. ఈ సమయంలో ఇక్కడ ఉన్న గౌరవ శాసనసభ్యులకు రాష్ట్ర ప్రజలకు నేను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు మనందరం గుర్తు పెట్టుకోవాల్సింది, నేను ఇంతకు మునుపే చెప్పాను. అప్పుడు గానీ, ఇప్పుడు గానీ, నేను పదవుల గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. ఎప్పుడైతే నిన్న కూడా ఒకసారి చూసిన తర్వాత, 29 మంది ఉన్నప్పుడు కూడా నేను పదవులు అడగలేదు. నిన్న కూడా నాలుగు సంవత్సరాలు అయిన తర్వాత ఇద్దరు మంత్రులుంటే ఇక చెయ్యరు, వీళ్లు అన్యాయం చేస్తున్నారని నమ్మినప్పుడు, వెంటనే ఇద్దరు మంత్రులకు చెప్పి రాజీనామా చెయ్యమన్నాం. వాళ్లు ఒక్క మాట కూడా మాట్లాడకుండా, మరుసటి రోజే రాజీనామా చేసే పరిస్థితికి వచ్చారు. ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ పదవుల కోసం ప్రయత్నం చేయలేదు. అదే సమయంలో రాష్ట్రాన్ని నేను ఒక్కటే కోరుతున్నాను. ఈ రోజు కేంద్ర – రాష్ట్ర సంబంధాల విషయంలో ప్రధానమంత్రి గారు ఏదైతే కోఆపరేటివ్ ఫెడరలిజమని మాట్లాడారో, టీమ్ ఇండియా అని మాట్లాడారో, మన రాష్ట్రం పట్ల వారు చూపించిన వివక్షతను బట్టి చూస్తే, టీమ్ ఇండియా అంటే ఏమిటి? కోఆపరేటివ్ ఫెడరలిజమ్ అంటే ఏమిటి? ఇవన్నీ అర్థమయ్యే పరిస్థితి వస్తుంది. నేను ఇప్పుడు కూడా ఈ సభ ద్వారా కేంద్రాన్ని ఒకటే కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని కూడా అందుకే పంపిస్తున్నాం. నేను కోరేది ఒక్కటే, మేము గొంతెమ్మ కోర్కెలను కోరడం లేదు, మీరు దిల్లీలో మీడియా ద్వారా లేనిపోని ప్రచారం చేసి, నేను చాలా అడుగుతున్నాను, మేము ఇవ్వలేకపోతున్నాం, మొత్తం ఒక రాష్ట్రానికే ఇస్తామా? అనే విధంగా తప్పుడు ప్రచారం చేశారు. నేను ఒక్కటే అడిగాను. విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చమని కోరాము. రెండోది ఏదైతే ప్రత్యేక హోదాను 11 రాష్ట్రాలకు ఇచ్చారో దానిని తూచా తప్పకుండా మాకు కూడా అమలు చేయమని, దీని పైనే నేను అడిగాను తప్ప ఇంకొకటి కాదు. అవి చెప్పకుండా మన మీద బురద చల్లే పరిస్థితికి వచ్చారు. నేను రాష్ట్ర ప్రజలందరినీ ఒకటే కోరుతున్నాను. ఇలాంటి పరిస్థితుల్లో అందరం సంఘటితంగా తయారు కావాలి. మనలో కూడా కొంత మంది ఉంటారు. వాళ్ల స్వప్రయోజనాల కోసం, కేసుల మాఫీ కోసం, వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం, ఏదో ఒక హిడెన్ అజెండాను పెట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి తొత్తుల మాదిరిగా పని చేసే పరిస్థితి వస్తోంది. అయితే మనం ఆలోచించాల్సింది, ఈ తెలుగుదేశం పార్టీ రాజీపడం, రాజీపడటం ఎప్పుడూ జీవితంలో లేదు. గతంలో చూశారు, ఇప్పుడూ చూస్తున్నారు, భవిష్యత్‌లో చూస్తారు. న్యాయం జరిగే వరకు ఈ రాష్ట్ర ప్రజానీకం కోసం ఏ త్యాగానికైనా ఈ తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని మరొక్కసారి తెలియజేస్తున్నాను. ఇది పార్టీ మాత్రమే కాదు ఇదొక ప్రభుత్వం. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా నేను హామీనిస్తున్నాను. అభివృద్ధి ఆగిపోతుందేమోనని కొంత

మందికి అనుమానం ఉంది. అభివృద్ధి ఆగిపోనియ్యం, ఆగిపోయే సమస్యే లేదు. సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయి, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి, సజావుగా సుపరిపాలన ఉంటుంది. అదే సమయంలో కేంద్రం పైన పోరాడాల్సిన అవసరం ఉంది. మన న్యాయమైన కోర్కెలు, మనం ట్యాక్స్‌లు కడుతున్నాము, విభజన సమయంలో అన్యాయం జరిగింది. వివక్ష చూపిస్తున్నారు. ఇది మంచిది కాదు. దాని పైన పోరాడాలి. దానికి సంఘటితంగా అందరూ ముందుకు రావాలి. రాష్ట్రమంతా ఒక్కటిగా తయారు కావాలి. ఒకరిద్దరు కాదు అందరూ ఒక్కటి కావాలి. ఈరోజు ముగ్గురు నలుగురు పిల్లల్ని నేను చూశాను. వాళ్లలో ఎంత స్ఫూర్తి ఉంది. వాళ్లను చూస్తే నాకు చాలా ధైర్యం వచ్చింది. నేను వాళ్లతో మాట్లాడలేదు. నన్నెప్పుడూ వాళ్లు కలవలేదు. వాళ్లలో ఒక స్వచ్ఛత, స్వచ్ఛీలత ఉంది. వాళ్లకు మనస్సులో ఇంకేమి లేదు. మీలో అట్లా కాదు. కలుషితం ఉంది. మీకు వ్యక్తిగత స్వార్థాలున్నాయి. అందుకే మీరు వ్యక్తిగత అజెండాతో నన్ను విమర్శిస్తున్నారు. వాళ్లు నన్ను ప్రేమిస్తున్నారంటే నేను చేసే పోరాటం భావితరాల భవిష్యత్తు కోసమని ఆ పిల్లలు నమ్మి నా వెనుకాల పరిగెత్తే పరిస్థితికొచ్చారు. అదే శ్రీరామ రక్ష. వాళ్ల కోసమే నేను పడే ఈ కష్టం. ఈ రాష్ట్రంలో భావితరాలు ఎవ్వరు కూడా కష్టపడకుండా ఉండాలనే ఉద్దేశంతో నేను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. అందుకే నేను ప్రజలందర్నీ కోరేది, ఈ కష్ట కాలంలో ఇంకా ఎక్కువ పని చేద్దాం, కష్టపడి పని చేద్దాం, సిన్సియర్‌గా పని చేద్దాం, సమర్థవంతంగా పని చేద్దాం. తెలివితేటలను ఉపయోగిద్దాం. మన వనరుల్ని మనం సమర్థవంతంగా ఉపయోగించుకుంటాం. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులను తప్పకుండా రాబడతాం. మనం కూడా పన్నులను కడుతున్నాం. మీరు ఈరోజు 14వ ఆర్థిక సంఘం చెప్పింది ఇస్తారు. అది కూడా నిన్నా మొన్నా చూస్తే వీళ్లే ఇచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆ మాట అంటున్నారు కాబట్టి నేను చెబుతున్నాను. మేమే పన్నులు కడుతున్నామని, అన్ని రాష్ట్రాల్లో ఉండే ప్రజానీకం పన్నులను కడుతున్నారు, కేంద్ర ప్రభుత్వం మీరు గవర్నమెంటును రన్ చేస్తున్నారు. అదే కోఆపరేటివ్ ఫెడరలిజమ్. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఫెడరల్ స్ఫూర్తి గురించి తెలుగుదేశం పార్టీ పోరాడింది. ఎన్‌టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర రాష్ట్ర సంబంధాల పైన పోరాడి కడకు సర్కారియా కమీషన్‌ని వేయించి కేంద్ర రాష్ట్ర సంబంధాల పైన రిపోర్టును ఇప్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇంకా ఎక్కువ అటాక్ చేసే దానికి కూడా అవకాశాలు ఉంటాయి. ఇప్పుడు రూ.300 కోట్లు ఇవ్వలేదు. రేపు ఒకటి, రెండు మనంగానీ ఎక్కడైనా చనువిస్తే లెక్కలు కూడా తప్పు చెప్పి మనం యుసిలు ఇచ్చినా ఇవ్వలేదని చెప్పారు. కాదు, ఈ యుసిలన్నీ మేము ఇచ్చామంటే అవి ఫేక్ అని చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇంకొకప్రక్క మీరు డబ్బులు ఖర్చు పెట్టలేదని, మన మీద నిందలు వేసే పరిస్థితికి వచ్చారు. ఇంకొకప్రక్కన లేనిపోని లెక్కలన్నీ చెప్పి మీకు వేల కోట్లు ఇచ్చాం, లక్షల

కోట్లు ఇచ్చేశామని అన్ని తప్పుడు లెక్కలు చూపించే పరిస్థితికి వచ్చారు. దిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల లేనిపోని అపోహలను సృష్టించే పరిస్థితుల్లో అవినీతి గానీ, మనమేదో భయపడుతున్నామని, డబ్బులు ఎక్కువ అడుగుతున్నామని, చివరకు డిఫెన్స్ బడ్జెట్‌ను కూడా అడుగుతున్నామని లేనిపోని అభండాలను వేసే పరిస్థితికి వచ్చారు.

4.30 PM

ఇవన్నీ చూసిన తరువాత ఒకటి అనిపించింది. ఇది మన ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. తప్పకుండా పోరాడతాం. మేమేమి ఎక్కువ డబ్బులు అడగలేదు. డిఫెన్స్ డబ్బులు నాకిమ్మని నేనెప్పుడు కూడా చెప్పలేదు. నేనప్పుడూ గొంతెమ్మ కోరికెలు కోరలేదు. కష్టపడతాం. రాత్రింబవళ్లు కష్టపడతాం. తెలివితేటలు ఉపయోగిస్తాం. నాలుగు సంవత్సరాలలో నంబర్-1 గ్రోత్ ఉన్న రాష్ట్రంగా ఉందంటే, దానికి కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందంటే, దానికి కారణం మా కష్టం. ఇక్కడ ప్రజానీకం యొక్క సహకారం. అందుకనే, ప్రజలందరికీ పిలుపునిస్తున్నాను. పోరాడుదాం. ఎప్పటికప్పుడు కార్యక్రమాలను ఇస్తాం. వదిలిపెట్టం. అదే సమయంలో సంఘటిత శక్తిగా తయారు అవుదాం. ఎవరైతే మన ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తారో వారిని ఎక్కడికక్కడ సమాజం నుండి దూరంగా పెడదాం. వాళ్లను కట్టడి చేద్దాం. అలాంటి వ్యక్తుల్ని ఛీ కొట్టే పరిస్థితుల్లో చర్చలు చేద్దాం. చివరకు మీరు కావాలనుకుంటే, రాజకీయాల్లో గారడి కావాలనుకుంటే మీరు చేసుకోండి నాకేమి బాధలేదు. కానీ, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే మాత్రం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో నన్ను వచ్చి అటాక్ చేస్తే మాత్రం అది సబబు కాదు. నేను ఒక ముఖ్యమంత్రిగా ఐదు కోట్ల ప్రజల ప్రతినిధిగా కేంద్ర ప్రభుత్వం పైన పోరాడుతున్నాను. ప్రధానమంత్రి గారిని నిలదీస్తున్నాను, నరేంద్ర మోది గారిని అడుగుతున్నాను. మాకు న్యాయం చేయమని, న్యాయం చేసే వరకు వదిలిపెట్టము అని గట్టిగా వత్తిడి చేసినప్పుడు మీ బాధ్యత మీరు కూడా మాకు సహకరించడం.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

కానీ, నన్ను బలహీనపర్చాలని, రాష్ట్రాన్ని బలహీనపర్చొద్దండి. మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టెద్దొండి. నేను ఆ విషయమే అడుగుతున్నాను. అందుకనే ప్రజలను కోరేదొక్కటే. మీరందరూ సంఘటితంగా ఉండటమే గాకుండా అవసరమైతే నేను మొన్న ఒక మాట అన్నాను. రాజధానికే కాదు అభివృద్ధికి బ్యాంకుల్లో డబ్బులు తెస్తాం. ఇప్పుడు బ్యాంకుల మీద కూడా ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితి వస్తోంది. ఈ స్కామ్‌లను చూస్తుంటే, బ్యాంకుల మీద నమ్మకం పోయే పరిస్థితి కనబడుతోంది. బ్యాంకుల కంటే మెరుగైన ఇంట్రెస్ట్ ఇస్తాం. అవసరమైతే మీరు ఇక్కడ పెట్టుబడులు పెట్టండి. ఏ విధంగా చేయాలో ఆలోచిస్తాం. కొంతమంది స్వచ్ఛందంగా ముందుకు రండి.

రెండు, మూడు గంటలు ఎక్కువగా పనిచేయండి. స్వచ్ఛందంగా సమాజం కోసం పనిచేసి మనం ఒక తిరుగులేని శక్తిగా తయారు అవుదాం. అయితే కేంద్రం ఇవ్వాల్సిన డబ్బుల్లో రాజీ లేదు, అవి రాబడదాం. అవి రాబడుతూనే, వాళ్లు మన మీద దాడి చేయాలనుకుంటే మాత్రం అందరం ఒకటిగా ఉండి, ఆ దాడి ఏ రూపేణ వచ్చినా దాన్ని ఎదుర్కొనడానికి సంఘటితంగా ఐదు కోట్ల మంది ఏకతాటి మీద ఉండాలని నేను పిలుపునిస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

రేపు రాబోయే రోజుల్లో నా మీదకు రావాలంటే భయపడి ఇంకొకరి మీదకు రావచ్చు. అక్కడక్కడ కలబడుతూ వస్తారు. ఇప్పుడు దేశంలో అవే జరుగుతున్నాయి. రాష్ట్రంలో అవే చేస్తున్నారు. అలాంటివి కూడా చేయవచ్చు. ఇంకొక ప్రక్క మనం అడుగుతున్నాం కాబట్టి మీకు కోపం ఉండవచ్చు. నేనేమి వ్యక్తిగతంగా ఎవ్వరినీ విమర్శించడం లేదు. నేను వ్యక్తిగతంగా ఎవరి మీదకు పోవడం లేదు. నా హక్కుల మీద, ఈ రాష్ట్ర ప్రజల హక్కుల పైన నేను అడుగుతున్నాను, నిలదీస్తున్నాను. ఒక సీనియర్ నాయకుడిగా మాట్లాడుతున్నాను. ప్రజల మనోభావాలతో ఆడుకోవడమనేది ఎవ్వరికీ మంచిది కాదు. ఇది తెలుగువారి సెంటిమెంట్. ఐదు కోట్ల ప్రజల యొక్క మనోభావం. దాని కోసమే గట్టిగా కేంద్రాన్ని అడుగుతున్నానని నేను మీకు తెలియజేస్తున్నాను. అందుకనే ఈరోజు మీ ద్వారా ఒక తీర్మానం కేంద్ర ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించుకున్నాను.

అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాకుండా బాధ్యతగా ప్రజల్లోకి వెళ్లి రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వివరించి, ప్రజలందరినీ జాగృతి చేయాలని, ఒక సంఘటిత శక్తిగా తయారుచేయాలని ఒక ప్రక్క కష్టపడుతూనే ఒక ప్రక్క అభివృద్ధి, సంక్షేమం, పరిపాలన చూసుకుంటూనే, దానికి ఎక్కడ కూడా ఆటంకాలు రాకుండా మరో ప్రక్కన పోరాటాలు చేసి మన న్యాయమైన హక్కులు సాధించే వరకు ప్రజలను సంసిద్ధం చేయాలని మరొక్కసారి కోరుకుంటూ, దీనికి నాయకత్వం ఇవ్వవల్సిందిగా ఈ శాసనసభ, శాసనమండలిలో ఉండే సభ్యులందరినీ కోరుకుంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

MR. SPEAKER: Government Resolution moved by the Chief Minister is before the House…

The question is:

"ప్రత్యేక హోదా, విభజన చట్టం, రాజ్యసభలో ఇచ్చిన హామీల అమలుపై తక్షణ చర్చకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏర్పాటు కోరుతూ -

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం **2014** లోని అంశాలు, రాజ్యసభలో ఆనాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ రాష్ట్ర శాసనసభ తీవ్ర అభ్యంతరాన్ని, నిరసనను వ్యక్తం చేస్తున్నది. ఈ అంశంపై రాష్ట్ర ప్రజానీకం నుంచి వ్యక్తమవుతున్న నిరసన, ఆగ్రహావేశాలను ఏ మాత్రం పట్టించుకోకుండా ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం అవలంబిస్తున్న వివక్ష ధోరణిని, పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఈ శాసనసభ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై జాతీయస్థాయిలో నిజానిజాలు అందరికీ తెలియజేసి, కుట్రలను ఎండగట్టి, ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన నమ్మకద్రోహాన్ని అందరికీ వివరించాలన్న ఉద్దేశ్యంతో ఈనెల **3, 4** తేదీలలో ఢిల్లీ పర్యటనలో వివిధ రాజకీయ పక్షాలు, పత్రికా సంస్థల ద్వారా దేశానికి సమగ్రమైన సమాచారాన్ని అందించాం. రాష్ట్రానికి ఇచ్చిన ప్రతి ఒక్క హామీని, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలను తక్షణం యథాతథంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రజానీకం ముక్తకంఠంతో కోరుతోంది. ఇదే అంశాన్ని ఢిల్లీ పర్యటనలో నాటి విభజన సమయంలో సాక్షులుగా ఉన్న వివిధ జాతీయస్థాయి రాజకీయ పక్షాల దృష్టికి తీసుకువెళ్లాం. ఏపీకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించాం. రాష్ట్రానికి న్యాయం జరిగేందుకు వారి మద్ధతు కావాలని కోరాం. వెనుకబడిన రాయలసీమ, ఉత్తర కోస్తా జిల్లాలకు రూ. **350** కోట్లు అందించి వారం రోజుల వ్యవధిలోనే కేంద్రం మళ్లీ వెనక్కి తీసుకున్న వివక్ష వైనాన్ని ఢిల్లీ పర్యటనలో సాక్షాధారాలతో సహా వివరించాం.

పై అంశాలన్నింటిపై అత్యున్నత చట్టసభలో చర్చ జరపడానికి మన పార్లమెంటు సభ్యులు సెషన్స్ తొలి రోజు నుంచి పట్టుబడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. చివరి ప్రయత్నంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చ జరిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేసినా ఫలితం కనిపించలేదు. వివిధ పార్టీల నుంచి అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన మద్ధతు కూడగట్టినప్పటికీ సభ సజావుగా లేదనే నెపంతో అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది.

పార్లమెంటు చివరి రోజు, చివరి క్షణం వరకు కూడా మన పార్లమెంటు సభ్యులు అలుపెరుగని పోరాటం చేసినప్పటికీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరించి అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది. దీన్ని శాసనసభ తీవ్రంగా ఆక్షేపిస్తున్నది.

భారత రాజ్యాంగంలో పార్లమెంటు అత్యున్నత వ్యవస్థ. ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అభీష్టానికి వ్యతిరేకంగా పార్లమెంటులో ఏపీ విభజన చట్టం చేశారు. ప్రత్యేక హోదా సహా రాజ్యసభలో పలు హామీలు ఇచ్చారు. కానీ, ఈ పార్లమెంటు చేసిన చట్టం, ఇచ్చిన హామీలు కేంద్ర ప్రభుత్వం

అమలు చేయకుండా నమ్మకద్రోహం చేసింది. పార్లమెంటు చేసిన చట్టాన్ని, రాజ్యసభలో ఆనాటి ప్రధానమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. ఇలా చేయని పక్షంలో అది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతంగా ఈ శాసనసభ భావిస్తోంది.

ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కూలంకషంగా చర్చించి న్యాయం చేసేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ఈ శాసనసభ అభిప్రాయపడుతోంది. తద్వారా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను పార్లమెంటు గుర్తించి, ఆనాటి ప్రధానమంత్రి రాజ్యసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో సహా ఇచ్చిన హామీలను, ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం - **2014** లోని అంశాలను సంపూర్ణంగా అమలు చేయడానికి వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది".

(PAUSE)

The motion was adopted and the Resolution was carried.

MR.SPEAKER: I have announcements to make.

ANNOUNCEMENTS

1) I am to announce to the House that as per Rule 364 of the Assembly Rules, Members have to declare their assets and liabilities to the Hon'ble Speaker within thirty days from taking the oath and thereafter, shall declare only whenever there is a change in his/her assets and liabilities before 31st of the next July. Members who have not declared their assets and liabilities are requested to declare the same immediately.

2) I am to announce to the House that the answers pertaining to 43 Starred questions, 2 Unstarred questions, 6 Short Notice Questions, and 6 Notices under Rule 74 which were not included in the Business till 06-04-2018, i.e. today, the last day of the present Session are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

3) I am also to announce to the House that the Ministers concerned are hereby directed to furnish the replies directly to the Members, for the remaining Starred, Un starred, Short Notice Questions and Notices under Rule 74 which were admitted and communicated to the Departments for which answers have not been furnished.

MR. SPEAKER :Now, the statistics of this Session.

1.	Days for which the Assembly sat	:::	19
2.	Hours for which the Assembly worked	:::	113Hrs. 58Mnts.
3.	Starred Questions answered orally	:::	166
4.	Starred Questions Placed on the Table of the House	:::	43
5.	Short Notice Questions Answered orally	:::	26
6.	Short Notice Questions placed on the Table of the House	:::	06
7.	Calling Attention Notices (Rule 74)	:::	16
8.	Notices under Rule 344	:::	13
9.	Statements made by the Ministers	:::	04
10.	Bills Introduced	:::	09
11.	Bills Passed	:::	09
12.	No. of Government Resolutions adopted	:::	05
13.	Speeches made by the Members	:::	103
14.	Reports Presented	:::	02
15.	Short Discussions	:::	7

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 01.04.2018

1.	Telugu Desam Party	:::	103
2.	YSR Congress Party	:::	66
3.	Bharatiya Janata Party	:::	4
4.	Navodayam Party	:::	1
5.	Independent	:::	1
6.	Nominated	:::	1
	Total	:::	176

Now, with the consent of the House, I adjourn the House *sine die*.

(The House then adjourned ***sine die*** at 4.41 p.m.)

అనుబంధం

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Session: XI

(1)

LAQ No.3721 (starred)

Notice given by
Sri Modugula Venu Gopala Reddy, M.L.A.

Will the Minister for Finance & Planning be pleased to state:

Question

a) Whether the data released by the Government of Andhra Pradesh about Gross Domestic Product(GDP) do not match with the actual condition of the economy and if so, the reason therefor;

b) The growth rate of services, manufacturing, mining and agricultural sector respectively during the last three quarters;

c) Whether the Government admits that it has failed in increasing the actual growth rate of the economy and if so, the reasons therefor; and

d) The details of actual GDP growth for financial year 2016-17 in the State, quarterly?

Planning (X) Department
Answer

a) No, Sir

b) The last three quarters data i.e. 2017-18 Q1,2017-18 Q2 and 2017-18(A.E) is furnished at annexure-1.

c) No,Sir

d) Actual GDP growth for financial year 2016-17(FRE) in the State and quarterly is enclosed at annexure-II

ANNEXURE-I & ANNEXURE-II TO LAQ No.3721 (Starred)

ANNEXURE-I

2017-18 Quarter wise GVA growth rates (%) at Constant (2011-12) prices

Sl.No	1st Quarter	2nd Quarter	Half yearly	Annual 2017-18(AE)
Services	8.67	8.10	8.38	9.11
Manufacturing	8.83	7.89	8.36	8.36
Mining	8.23	7.82	8.02	8.90
Agriculture proper		18.41	18.41	15.06
Agriculture and allied sector	27.60	24.05	25.60	17.76
2017-18 GVA	11.72	11.04	11.37	11.39
2017-18 GSDP				11.22

ANNEXURE-II

ACTUAL GDP GROWTH FOR FINANCIAL YEAR 2016-17, QUARTERLY AT CONSTANT (2011-12) PRICES

YEAR	1ST QUARTER	2ND QUARTER	HALF YEARLY	YEAR 2016-17(FRE)
2016-17-GVA (%)	12.26	12.20	12.23	10.35
GSDP (%)				11.07

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

SESSION XI

(2)

L.A.Q. No. 3740 (Starred)

Notice given by:
Sri Dadisetti Ramalingeswara Rao (Raja)
Sri Chirla Jaggi Reddy, Ms.L.A.

Will the Chief Minister be pleased to state:

a. Whether the Government has constituted any Committee to enquire into the stampede incident that took place on the shore of river Godavari in Rajahmundry in July, 2015;

b. If so, whether the said Committee has conducted enquiry into the stampede incident and submitted any report to the Government; and

c. If so, the action taken by the Government in this regard.

GENERAL ADMINISTRATION (SC.I) DEPARTMENT

ANSWER:

a. Yes, Sir. Government have appointed Justice Sri C.Y. Somayajulu, Retired Judge, High Court of Andhra Pradesh, as Commission of Inquiry to inquire into the stampede which occurred on 14.07.2015 at Pushkarams Ghat, Rajahmundry.

b. Report of the Committee is awaited.

c. Does not arise.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Session: XI

(3)

General Administration (Information & Public Relations) Department.

L.A.Q. No. 3844 (Starred).

Given notice by.
Dr. Nimmala Rama Naidu, M.L.A.

Will the Hon'ble Chief Minister for Information and Public Relations (APSFTVTDC) be pleased to State:

QUESTION

a) whether the Government has noticed the necessity of setting up technical training institute for Cine Industry in Palakollu, West Godavari District;

b) if so, the details thereof; and the measures to be taken by the Government to setup such institute?

GENERAL ADMINISTRATION (I & PR) DEPARTMENT ANSWER

a) "No, Sir"
b) Does not arise

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION: XI

L.A.Q. No. 3921 (Starred) **Notice given by**
Sri Anagani Satya Prasad, M.L.A.,

(4)

Will the Deputy Chief Minister (Revenue) be pleased to State:

QUESTION

a) whether it has been brought to the notice of the Government that the land has not been surveyed by the Government in Dindi Revenue village, Nizampatnam Mandal;

b) whether the Government is aware that the ryoths have been carrying on with Salt Farming for the last some hundred years in the said lands;and

c) if so, whether there is any proposal with the Government to handover the land to the said ryoths?

REVENUE (ASSIGNMENT-IV) DEPARTMENT

ANSWER

a) No, Sir

b) Yes, Sir

c) In Gondi Samudram, h/o Kothapalem of Dindi Revenue village, nearly Ac.5.00 cts of un-surveyed Bay of Bengal land, which is called as Mada Adavulu (Reserved Forest) has been encroached by 10 BC Caste people of Kothapalem village and they are using it for Salt Farming unauthorizedly. As per BSO-15, such lands can not be assigned being highly objectionable.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
11TH SESSION

(5)

L.A.Q. No. 3623 (Starred) Notice given by:
Sri Modugula Venu Gopala Reddy, M.L.A.

Will the Chief Minister be pleased to state:

a. Whether there are any reports that certain anti-social elements are trying to give communal and casteist twist to criminal incidents taking place in the State and if so, the details thereof;
b. Whether the media is also presenting / showing these incidents to viewers without verifying the fact;
c. Whether the Government proposes to incorporate any new provision and amend the existing laws to check such cases; and
d. If so, the details of the steps being taken by the Government to promote communal harmony in the State?

GENERAL ADMINISTRATION (SC.I) DEPARTMENT

ANSWER

a. No Sir. No specific reports.

b. Media is being briefed regularly about the incidents without giving scope for presentation of wrong facts.

c. As of now there is no such proposal in Government.

d. Steps taken to promote communal harmony:-

i. Formation of peace committees in communal sensitive areas;
ii. Promotion of community policing in the communal hypersensitive areas;
iii. Involving the youth in constructive and educative activities;
iv. Taking into confidence the community elders on all issues relating to communal issues;
v. Education campaigns to educate the public, etc.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION: XI
***

(6)

Starred Question No.3714

Notice given by
Sri Modugula Venu Gopala Reddy,
M.L.A.

Will the Deputy Chief Minister (Home) be pleased to state:

a. Whether the Government is aware that there is a shortage of breath analyzers in the State;

b. If so, the details thereof and the reasons therefor;

c. The District-wise details of funds allocated for provision of breath analyzers during each of the last three years, ; and

d. The steps taken by the Government to address the shortage of breath analyzers in the State?

HOME(GEN.B) DEPARTMENT
ANSWER

(a) The districts have been supplied with 603 breath analyzers so far. Another 1000 will be supplied soon.

(b), (c) & (d) Procurement of breath analyzers is done at State level for economies of scale. Procurement of 1000 Nos. of Breath Analyzers is in progress.

(THE ARC[illegible]

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION: XI

***

(7)

Starred Question No.3715

Notice given by
Sri Modugula Venu Gopala Reddy,
M.L.A.

Will the Deputy Chief Minister (Home) be pleased to state:

a. Whether there is shortage of police personnel in the State, if so, the details thereof, the details of the sanctioned and existing strength, vacant posts and requirement of State police personnel and IPS Officers in the State:

b. Whether the Government has enrolled the help of other national intelligence agencies to train new and existing personnel at all level in the police to handle cyber terror and crime along with the use of modern sophisticated technology to track miscreants and if so, the details thereof; and

c. Whether the Government has any proposal to increase the number of police personnel in the State and whether the Government has any proposal to conduct special recruitment drive to fill the vacant posts and if so, the details thereof?

HOME(SER.IV) DEPARTMENT
ANSWER

a. Yes Sir.
The following is the details of State Police Personnel including IPS Officers.

Sanctioned Strength	-	70,642
Existing Strength	-	53,760
Vacant Posts	-	16,882 (As on 31.12.2017)

b. Training programs are organized by various agencies of the State and Government of India. The details are shown in the Annexure.

c. Proposal for filling up some of the vacancies is under the consideration of the Government.

ANNEXURE TO STARRED LAQ NO. 3715

THE FOLLOWING TRAINING PROGRAMS ORGANIZED BY VARIOUS AGENCIES OF THE STATE AND GOVERNMENT OF INDIA

Sl. No	Training Programme organized by	Training Programme sponsored by	Name of the Course	Place of Training	From	To
			2015			
1	NCRB	MHA	I-Mot (Terrorist information system)	NCRB, East Block 7, RK Puram, Sector -1, New Delhi	21.05.15	22.05.15
2	RBVRR, APPA	Govt. of AP	Cyber Crime and Hacking	RBVRR, APPA, Hyderabad	04.04.15	07.05.15
3	NIA	IB, MHA	Cyber Issues, Challenges and response	NIA, Dwarka, New Delhi	24.08.15	28.08.15
4	NIA	IB, MHA	Cyber Issues, Challenges and response	NIA, Dwarka, New Delhi	05.09.15	10.09.15
			2016			
5	NIA	IB, MHA	Cyber Issues, Challenges and response	NIA, Dwarka, New Delhi	06.06.16	10.06.16
6	SVP NPA	SVP NPA Hyderabad	IT Applications in Indian Police	SVP NPA Hyderabad	04.07.16	05.07.16
7	SVP NPA	SVP NPA Hyderabad	Mobile Forensics & CDR Analysis	SVP NPA, Hyderabad	07.10.16	07.10.16
8	NIA	IB, MHA	Cyber Issues, Challenges and responses	NIA, Dwarka, New Delhi	17.10.16	21.10.16
9	BPR&D	IB, MHA	ATA-IN 15 MT101-Management of Terrorist Investigation Course	Local Police Academies in India	26.09.16	30.09.16
10	NIA	IB,MHA	Cyber Issues, Challenges and Response	NIA, Dwarka, New Delhi	19.12.16	23.12.16
			2017			
11	NEPA	MHA	Cyber Crime Awareness-Ethical Hacking &	NEPA, Meghalaya	09.01.17	14.01.17

			Cyber Security			
2018						
12	SVP NPA	SVP NPA, Hyderabad	Cyber Crime	SVP NPA, Hyderabad	19.03.18	23.03.18
13	AP Technology Services	Govt. of AP	Course on Cyber Security	CAR, HQRS, Vijayawada	27.01.18	31.01.18

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Session: 11

(8)

L.A.Q. Starred Question No: 3652

Preferred by:

Sri Bugganna Rajendranath , MLA,
Sri Rajanna Dora Peedika, MLA,
Sri Kotamreddy Sridhar Reddy, MLA,
Sri Chevireddy Bhaskar Reddy, MLA,

Will the Minister for Finance be pleased to State:

QUESTIONS

(a). Whether all the promises made by the Central Government on the floor of the Parliament at the time of Bifurcation of the State have been fulfilled ;
(b). If not, the details thereof ; and
(c). The steps being taken by the State Government ensure that all the promises made by the Central Government on the floor of the Parliament be fulfilled expeditiously ?

ANSWERS

(a). No Sir
(b). Sir, Details are given at Annexure – I
(c). Pursuing with Government of India continuously.

Annexure – I

The Assurances given by the them Prime Minister in the Rajya Sabha

S No.	Assurance	Progress
